


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+8 వెల: ₹ 5.50

సంపుటి: 16
సంచిక: 211

శనివారం 21-10-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

ఖజానా జ్యూవలరీ



Follow us on

దీపావళి గొప్ప ఆఫర్

దీపావళి సందర్భంగా మీ ఖజానా జ్యూవలరీ
బంగారం, జెమ్ స్టోన్, యాంటిక్, డైమండ్
మరియు వెండి వస్తువులలో సరికొత్త,
ఆకట్టుకునే డిజైన్లను ఆవిష్కరించింది.
మా అద్వితీయ, అత్యధిక శ్రేణి ఆభరణాలను
ఎంచుకొని మీరు పండుగ శోభతో
మెరిసిపోండి.

* షరతులు వర్తించును.

గోల్డ్	వజ్రాలు	జెమ్ స్టోన్ & ఆంటిక్	వెండి
₹120* తగ్గింపు ప్రతి గ్రాము గోల్డ్ జ్యూవెలరీ పై	20%* వరకు తగ్గింపు వజ్రాలు మరియు తయారీ ఛార్జీలపై	₹280* వరకు తగ్గింపు జెమ్ స్టోన్ మరియు ఆంటిక్ జ్యూవలరీ పై ప్రతి గ్రాముకు	25%* తగ్గింపు మజూరీ ఛార్జీలు పై (వీఏ) వెండి వస్తువులు కోసం పట్టీలు పై మజూరీ ఛార్జీలు లేవు (వీఏ)


ఖజానా జ్యూవలరీ

KHAZANA JEWELLERY

www.khazanajewellery.com

సోమాజిగూడ ✆ 66639900 | KPHB కాలని, కూకట్‌పల్లి ✆ 40204900 | A.S. రావ్ నగర్ మెయిన్ రోడ్ ✆ 24889900
చైతన్యపురి X రోడ్, దిల్‌సుఖ్‌నగర్ ✆ 66461900 | గంగారాం X రోడ్ (మై హోం జ్యూవల్స్ పక్కన), చందానగర్ ✆ 23038900.
(అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)


56 Years of Service | 130+ Showrooms | 20 Cities Across India
vijay sales
Shop On www.vijaysales.com
త్వరలో ప్రారంభం - నూతన షోరూం
పోలీస్ స్టేషన్ ఎదురుగా మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, హైదరాబాద్.
మా నూతన షోరూమ్
మారుతి సుజుకి ఎరేనా ఎదురుగా, కర్మన్‌ఘాట్, హైదరాబాద్.
5 రోజుల దసరా సేల్
20th-24th అక్టోబర్ 2023
NO CIBIL, NO WORRIES
We accept EMI cards
LG
OLED
GET WORLD CUP READY WITH AN LG OLED TV
WATCH ALL THE ACTION COME ALIVE LIKE NEVER BEFORE.
Life's Good.
Brightness Booster Max | Dolby Vision Atmos | AI Sound Pro | Eye Comfort
3 YEAR WARRANTY
Up to 26 % CASHBACK Max ₹26000*
FREE* LG Smart Cam
Upto 30% OFF LG SOUNDBAR*
FIXED EMI Starting from ₹2999*
Get upto ₹5000 Flight Voucher on EMI transaction
Paytm Cashback No Cost EMI
HDB FINANCIAL SERVICES 12%* CASH BACK Plus 5x MY VS Reward Points UPTO ₹12000
Up To ₹15,000/- Instant Discount and Cashback on Banks & Paper Finance
ICICI Bank | HDFC BANK | HSBC | YES BANK | OneCard | IndusInd Bank | Kotak | DBS | RBL BANK | FEDERAL BANK
FREE Delivery
₹1* Down Payment on EMI
VISE
FHD SMART LED TV
PRICE ₹50,000/-
OFFER PRICE ₹19,990/-
Also available 4K UHD LED TV 55
EMI STARTS FROM ₹1,999/-
DOWN PAYMENT ₹1,999/-
SAMSUNG 4K QLED TV 65
EMI STARTS FROM ₹2,990/-
CASHBACK UP TO ₹10,000/-
SONY BRAVIA XR OLED A80L SERIES
Special Festive OFFERS
3 YEARS WARRANTY
INSTANT CASHBACK ₹20,000
UPTO 30% OFF
1 EMI FREE
SOUNDBAR COMBO OFFER SAVE UPTO ₹59,990/-
BUY ANY LED TV & GET BOAT 2.0 SOUNDBAR AAVANTE RHYTHM, PRICE ₹7,990/- OFFER PRICE ₹3,790/-
mi REDMI 12 5G 6GB | 128GB Cashback Upto ₹1,250/-* VSP ₹12,999/- Effective Price ₹11,749/-* Per Day EMI ₹65*
SAMSUNG GALAXY A14 | 5G 6GB | 128GB Cashback Upto ₹1,500* VSP ₹17,999/- Effective Price ₹16,499/-* Per Day EMI ₹91*
SMART WATCH WITH BT CALLING VSP ₹1,999/- | SPECIAL PRICE ₹599/- On purchase of Select Smartphones
vivo VIVO Y17S 4GB | 128GB VSP ₹12,499/- Per Day EMI ₹69*
ONEPLUS NORD CE3 LITE 5G 8GB | 256GB VSP ₹21,499/- Per Day EMI ₹119*
HP PAVILION, VICTUS, SPECTRE, OMEN, ENVY
• Flat ₹4000/- Cashback on HP 14/15 Pavilion/ Victus Series (Min Transaction ₹65000/-)
• Flat ₹10000/- Cashback on Spectre, Omen & Envy Series (Min Transaction ₹80000)
• Exchange Bonus Upto ₹10,000/-
ONE EMI FREE*
LENOVO LEGION GAMING, YOGA SERIES, SLIM 5 & FLEX 5
• YOGA, LEGION: 10% upto ₹10000 Cashback
• Slim 5, Flex 5: 5% upto ₹5000 Cashback
• Exchange Bonus upto ₹10000/-
Per Day EMI ₹81*
ASUS ROG, STRIX, TUFF GAMING, ZEPHYRUS DUO
• Get keyboard and Mouse set @ ₹999/-*
• ROG strix impact III Mouse @ ₹1999/-*
• Marshmallow Mouse @ ₹1/-*
Per Day EMI ₹150*
ACER ASPIRE, SWIFT, SPIN, NITRO, PREDATOR
• Upto ₹4000/- CashBack on Select Banks CC/DC
• Upto 18 months EMI offer on Select Paper Finance
• Extended warranty starting from ₹999/-* on Gaming Laptops
Per Day EMI ₹103*
GET MINI BACKPACK | WIRELESS BT HEADPHONE | WIRELESS MOUSE | 32 GB PEN DRIVE
Worth ₹5,000/-
On purchase of select Laptop
Fully Automatic Top Load Machine (7 kg) EMI START FROM ₹1,500 Cashback Upto ₹3,000*/-
Fully Automatic Top Load Machine (9 kg) EMI START FROM ₹2,167 Cashback Upto ₹7,000*/-
Fully Automatic Front Load Machine (7 kg) EMI START FROM ₹2,708 Cashback Upto ₹2,500*/-
Fully Automatic Front Load Machine (8 kg) EMI START FROM ₹3,000 Cashback Upto ₹3,000*/-
Fully Automatic Front Load Machine (9 kg) EMI START FROM ₹2,333 Cashback Upto ₹7,500*/-
Fully Automatic Washer/Dryer/Refresher (8.5/5.5kg) EMI START FROM ₹4,917 Cashback Upto ₹7,500*/-
1.5T 5 Star Inverter AC
AMSTRAD | BLUE STAR | DAIKIN | Godrej | LG | O GENERAL | MITSUBISHI ELECTRIC | Panasonic | SAMSUNG | VOLTAS
EMI STARTS FROM ₹3,400/-
Direct Cool Refrigerators (200 Ltrs) EMI START FROM ₹1,460 Cashback Upto ₹2,500*/-
Frost-Free Refrigerators (240 Ltrs) EMI START FROM ₹1,833 Cashback Upto ₹2,500*/-
Frost-Free Refrigerators (350 Ltrs) EMI START FROM ₹3,166 Cashback Upto ₹5,000*/-
Frost-Free Refrigerators (400 Ltrs) EMI START FROM ₹2,633 Cashback Upto ₹10,000*/-
Side by Side Refrigerator
EMI START FROM ₹5,000/-
Effective Price Starting From ₹47,990/-* (after cashback)
GET 240 Ltrs Frost-Free Refrigerator | 10kg Top Load Washing Machine | Samsung Mobile Galaxy S23
On Select Side by Side Models
SMALL APPLIANCES
UPTO 60% OFF
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ | వరంగల్ | విజయవాడ | విశాఖపట్నం | రాజమండ్రి | తిరుపతి | కాకినాడ | ముంబై | ఢిల్లీ | థానే | నవీ ముంబై | పూనే | సూరత్ | వడోదర
అహ్మదాబాద్ | గురుగ్రామ్ | ఫరీదాబాద్ | నోయిడా | ఇందిరాపురం
ఏ.ఎస్.రావు నగర్ | అత్తాపూర్ | బీహెచ్ఈఎల్ | పీర్జాదిగూడ (బోడుప్పల్) | హస్తినాపురం | కర్మన్‌ఘాట్ | చంపాపేట్ | కొత్తపేట | కొండాపూర్ | కూకట్‌పల్లి | మలక్‌పేట్ | మదీనాగూడ | మెహదీపట్నం | నాగోల్ | నల్లకుంట
| నాచారం | శాలిబండ | సుచిత్ర X రోడ్స్ | సన్ సిటీ | టోలీచౌకి | వనస్థలిపురం | వరంగల్ | హన్మకొండ
SCAN FOR STORES
MY VS Rewards SHOP.EARN.REDEEM
Scan to Shop Online www.vijaysales.com
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. Payment via EMI transactions on the Paytm Pos to avail the Flight Offer. For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com.


'మట్టిని నమ్ముకున్న వ్యక్తి రాబోయే రోజుల్లో ధనవంతుడు కావాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+8 | వెల: ₹ 5.50 | సంపుటి: 16 | సంచిక: 211

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

మీకోసం ఢిల్లీలో సైనికుడిలా ఉంటా!

ఎప్పుడు అవసరమొచ్చినా వెంటనే వచ్చేస్తా

విజయభేరి కార్నర్ మీటింగుల్లో రాహుల్ గాంధీ

- ఇండియానే నా ఇల్లు... తెలంగాణలోని ప్రతి పల్లె, పట్టణం నా ఇల్లే..
- దేశంలో అత్యంత అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్... బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడూ ఒక్కటే
- రాష్ట్రంలో బీజేపీ దెబ్బతింది.. కారు టైరు పగిలింది
- అధికారంలోకి రాగానే కులగణన
- తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు కులగణన తొలి అడుగు
- ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తాం..
- పసుపు మద్దతు ధర రూ.15 వేలకు పెంచుతాం... రాహుల్‌తో టీజేఎస్ అధినేత కోదండరాం భేటీ


నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ. చిత్రంలో ఉత్తమ్

సాక్షి ప్రతినిధి, కరీంనగర్/ సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: 'బీజేపీ, ఎంఐఎం, బీఆర్ఎస్ మూడూ ఒక్కటే. వీరంతా కలిసి పనిచేస్తారు. ఢిల్లీలో, లోక్‌సభలో బీజేపీకి బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతుంది. తెలంగాణలో బీజేపీ, ఎంఐఎంలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తాయి. దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా ఎంఐఎం పోటీ చేసి బీజేపీకి సాయపడుతోంది. ఈ ముగ్గురి లక్ష్యం కేవలం ప్రజాధనం దోచుకోవడం మాత్రమే. నేను బీజేపీతో పోరాటం చేస్తున్నందుకు నాపై కేసులు పెడుతున్నారు. నా లోక్‌సభ సభ్యత్వం రద్దు చేసి నా ఇంటిని లాక్కున్నారు. నేను సంతోషంగా ఇంటిని అప్పగించాను. అసలు నాకు ఇల్లే అక్కర్లేదు. మొత్తం ఇండియానే నా ఇల్లు. తెలంగాణలో ప్రతి పల్లె, పట్టణం నా ఇల్లే. కోట్లాది ప్రజల

మిగతా 8వ పేజీలో ▶

'గ్రూప్-2' గెట్ రెడీ

ఏపీలో పది రోజుల్లో నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం

8లో

- ఫిబ్రవరిలో ప్రిలిమ్స్‌కు యోచన
- ఇప్పటికే 508 పోస్టుల భర్తీకి అనుమతి.. తాజాగా మరో 212 పోస్టులకూ ఓకే

యాసంగి సాగుకు సిద్ధం

అందుబాటులో ఎరువులు, విత్తనాలు

- వచ్చే నెలలో రైతుబంధు సాయం!
- ఇప్పటికే 80 లక్షల ఎకరాల్లో వరిసాగు
- ఎన్నికల సమయంలోనే రైతుబంధు?



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో యాసంగి సీజన్‌కు సన్నాహాలు మొదలయ్యాయి. గత సీజన్‌కంటే ఎక్కువగా పంటలు సాగు చేసేందుకు వ్యవసాయశాఖ సిద్ధమైంది. దాదాపు 80 లక్షల ఎకరాల వరకు పంటలు సాగు అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు ఆయా వర్గాలు వెల్లడించాయి. అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో యూరియా 9.2 లక్షల మెట్రిక్ టన్నులు. గత యాసంగి సీజన్‌లో

మిగతా 13వ పేజీలో ▶

సాక్షి బిజినెస్
శనివారం
21-10-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
232	82
65,398	19,543

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	13,063	▽ 123
డోజోన్స్	33,308	▽ 106
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,402	▽ 97
డాక్స్	14,798	▽ 247
షాంఘై	2,983	▽ 22
నికాయ్	31,259	▽ 171

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై

బంగారం (24 క్యారెట్)	60,250
బంగారం (22 క్యారెట్)	57,380
వెండి (కేజీ)	77,550

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	82.43	84.10
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	99.44	102.75
€	యూరో	ఎస్‌బీఐ	86.54	89.63
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	54.73	56.44
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	51.55	53.84
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	59.70	61.63
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.21	22.83
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.73	23.53
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.24	12.31

తాన్లా లాభం 29% జంప్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: తాన్లా ప్లాట్‌ఫామ్స్ సెప్టెంబర్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో నికరలాభం అంతక్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 29 శాతం ఎగసి రూ.143 కోట్లు సాధించింది. ఈపీఎస్ రూ.8.14 నుంచి రూ.10.61లకు చేరింది. ఎబిటా 41 శాతం అధికమై రూ.197 కోట్లను తాకింది. ఎబిటా మార్జిన్ 312 బేసిస్ పాయింట్లు పెరిగింది. టర్నోవర్ 19 శాతం దూసుకెళ్లి రూ.1,009 కోట్లకు చేరింది. తాన్లా షేరు ధర క్రితం ముగింపుతో పోలిస్తే బీఎస్‌ఈలో శుక్రవారం 4.21 శాతం పెరిగి రూ.1,067.50 వద్ద స్థిరపడింది.

లారస్ ల్యాబ్స్ లాభం తగ్గింది

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: లారస్ ల్యాబ్స్ సెప్టెంబర్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో నికరలాభం అంతక్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 84 శాతం తగ్గి రూ.37 కోట్లకు చేరింది. ఎబిటా 58 శాతం క్షీణించి రూ.188 కోట్లకు పడిపోయింది. ఎబిటా మార్జిన్ 28.5 నుంచి 15.3 శాతంగా ఉంది.



టర్నోవర్ 22.3 శాతం తగ్గి రూ.1,224 కోట్లు నమోదైంది. ఒక్కో షేరుకు 40 పైసలు మధ్యంతర డివిడెండ్ చెల్లించాలన్న ప్రతిపాదనకు కంపెనీ ఆమోదం తెలిపింది. ఫలితాల నేపథ్యంలో లారస్ షేరు ధర క్రితం ముగింపుతో పోలిస్తే బీఎస్‌ఈలో శుక్రవారం 0.95 శాతం అధికమై రూ.399.65 వద్ద స్థిరపడింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

21-2-2023	
విశాఖ	540-00
చిత్తూరు	563-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	528-00
విజయవాడ	528-00
రిటైల్ ధర (డజను)	72.00
20-10-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	505-00
వరంగల్	507-00
రిటైల్ ధర	5.65

హిందుస్తాన్ జింక్ లాభం డౌన్

క్యూ2లో రూ. 1,729 కోట్లు

న్యూఢిల్లీ: వేదాంతా గ్రూప్ దిగ్గజం హిందుస్తాన్ జింక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) రెండో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై-సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 35 శాతంపైగా క్షీణించి రూ. 1,729 కోట్లకు పరిమితమైంది. ఆదాయం నీరసించడం ప్రభావం చూపింది. గతేడాది(2022-23) ఇదే కాలంలో రూ. 2,680 కోట్ల నికర లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 8,703 కోట్ల నుంచి రూ. 7,014 కోట్లకు వెనకడుగు వేసింది. ఈ కాలంలో మైన్డ్ మెటల్ ఉత్పత్తి 1.4 శాతం క్షీణించి 2,52,000 టన్నులకు పరిమితం కాగా.. రిఫైన్డ్ మెటల్ తయారీ సైతం 2 శాతం తగ్గి 2,41,000 టన్నులకు చేరింది. సమీకృత జింక్ ఉత్పత్తి 2.3 శాతం నీరసించి 1,85,000 టన్నులను తాకింది. శుద్ధిచేసిన లెడ్ ఉత్పత్తి ఫ్లాట్‌గా 57,000 టన్నులుగా నమోదైంది. సెరెంటికా రెనెవబుల్స్ ఇండియాలో కంపెనీకిగల 26 శాతం వాటా



తనఖాకు బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు కంపెనీ వెల్లడించింది. రూ. 2,648 కోట్ల క్యాష్ ఫ్లో సాధించినట్లు తెలియజేసింది. హింద్ జింక్‌లో వేదాంతాకు 64.9 శాతం, ప్రభుత్వానికి 29.5 శాతం చొప్పున వాటా ఉంది.

ఫలితాల నేపథ్యంలో హింద్ జింక్ షేరు ఎన్‌ఎస్‌ఈలో 2% నీరసించి రూ. 309 వద్ద ముగిసింది.

భవిష్యత్ తరాలపై రుణభారం మోపం..

- ద్రవ్య లోటు కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక స్థిరత్వం కోసం ద్రవ్య లోటును కట్టడి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెడుతోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. భవిష్యత్ తరాలపై రుణాల భారం మోపకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకుంటోందని ఆమె వివరించారు. కౌటిల్య ఆర్థిక సదస్సు 2023లో పాల్గొన్న సందర్భంగా మంత్రి ఈ విషయాలు తెలిపారు. ప్రభుత్వ రుణభారాన్ని తగ్గించుకునేందుకు తోడ్పడే చర్యలన్నింటినీ పరిశీలిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. 'దేశ స్థూల ఆర్థిక స్థిరత్వానికి సంబంధించిన అంశాలు, అలాగే ద్రవ్య నిర్వహణపరమైన బాధ్యతల గురించి, నేడు తీసుకునే నిర్ణయాల ప్రభావం భవిష్యత్ తరాలపై ఎలా ఉంటుందనే అంశం గురించి ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉంది. తదనుగుణంగానే చర్యలు తీసుకుంటున్నాం'



అని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఇతర దేశాలతో పోలిస్తే ప్రభుత్వ రుణభారం మరీ ఎక్కువగా లేకపోయినప్పటికీ, దాన్ని కూడా తగ్గించుకునే క్రమంలో మిగతా దేశాలు ఎలాంటి ప్రయోగాలు చేస్తున్నాయనేది పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. డిజిటల్ ఎకానమీ ద్వారా దేశీయంగా మరింత పారదర్శకత పెరుగుతోందని మంత్రి చెప్పారు. అందరినీ ఆర్థిక సేవల పరిధిలోకి తేవడంలో జన్ ధన్ ఖాతాలు కీలక సాధనాలుగా మారాయని వివరించారు. 2014లో ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు బోలెడన్ని సందేహాలు వ్యక్తమయ్యాయని, ఆ ఖాతాల్లో పైసా కూడా ఉండకుండా ప్రభుత్వ రంగ బ్యాంకులకు నిర్వహణపరంగా భారమవుతాయనే విమర్శలు వచ్చాయని ఆమె చెప్పారు. అయితే, నేడు జన్‌ధన్ ఖాతాల్లో మొత్తం రూ. 2 లక్షల కోట్ల పైగా బ్యాలెన్స్ ఉందని మంత్రి తెలిపారు. కోవిడ్ పరిస్థితుల్లో నిరుపేదలు ఈ ఖాతాల ద్వారానే ప్రభుత్వం నుంచి నిధులు పొందగలిగారని వివరించారు.

'ఉగ్ర' ముప్పును కూడా పరిగణనలోకి తీసుకున్నాకే పెట్టుబడులు..

పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకునేటప్పుడు అంతర్జాతీయంగా ఉగ్రవాద ముప్పు ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వ్యాపారవర్గాలకు నిర్మలా సీతారామన్ సూచించారు. ఉగ్రవాదం ప్రస్తుతం యావత్ ప్రపంచంపైనా ప్రభావం చూపుతోందని, ఏ ఒక్క ప్రాంతమూ మినహాయింపుగా లేదని ఆమె పేర్కొన్నారు. వ్యాపారపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో భారీ స్థాయి రిస్కులు నెలకొన్నప్పుడు పెట్టుబడుల విషయంలో అనిశ్చితి నెలకొనే అవకాశం ఉందని మంత్రి చెప్పారు.

మూడో రోజూ నష్టాలే

- ఎఫ్‌ఎంసీజీ, ఇంధన షేర్లలో భారీ అమ్మకాలు
- సెన్సెక్స్ నష్టం 232 పాయింట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ వరుసగా మూడో రోజూ నష్టాలతో ముగిసింది. బలహీన అంతర్జాతీయ ప్రతికూలతల ప్రభావం కొనసాగింది. దేశీయంగా ఇటీవల వెలువడిన కీలక కార్పొరేట్ క్యూ2 ఆర్థిక ఫలితాలు నిరాశపరిచాయి. క్రూడాయిల్ ధరలు, అమెరికా బాండ్లపై రాబడులు పెరగడం కూడా ఒత్తిడిని పెంచాయి. ఫలితంగా సెన్సెక్స్ 232 పాయింట్లు పతనమై 65,398 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 82 పాయింట్లు నష్టపోయి 19,543 వద్ద నిలిచింది. ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలో నెలకొన్న ట్రెండ్‌కు అనుగుణంగా సూచీలు రోజంతా పరిమిత శ్రేణిలో బలహీనంగా కదలాడాయి. ఒక దశలో సెన్సెక్స్ 321 పాయింట్లు క్షీణించి 65,309 వద్ద, నిఫ్టీ 106 పాయింట్లు పతనమై 19,519 వద్ద ఇంట్రాడే కనిష్టాలకు దిగివచ్చాయి. ఇంధన, వినిమయ, మెటల్, టెలికం, ఎఫ్‌ఎంసీజీ, కమోడిటీ షేర్లలో భారీగా అమ్మకాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు వరుసగా 1.02%,



0.76% చొప్పున పెరిగాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ. 456 కోట్లు, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.9 కోట్ల షేర్లను కొన్నారు. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 885 పాయింట్లు, నిఫ్టీ 208 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

- సెప్టెంబర్ క్వార్టర్‌లో మార్జిన్లు క్షీణించడంతో హిందుస్థాన్ యూనిలివర్(హెచ్‌యూఎల్) షేరు 2% నష్టపోయి రూ.2,495 వద్ద నిలిచింది. ట్రేడింగ్‌లో రెండున్నరశాతం పతనమైన రూ. 2,485 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది. షేరు పతనంతో కంపెనీకి రూ.12,418 కోట్ల నష్టం వాటిల్లింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5.86 లక్షల కోట్లుగా నమోదైంది.
- ఆశించిన స్థాయిలో క్యూ2 ఆర్థిక ఫలితాలు నమోదుకాకపోవడం ఐటీసీ షేరు 3% క్షీణించి రూ.438 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.15,027 కోట్లు తగ్గి రూ.5.47 లక్షల కోట్లుగా నమోదైంది.
- క్యాబ్ అగ్రిగేటర్లు, డెలివరీ సర్వీసు సంస్థలకు విద్యుత్ వాహనాల విధానానికి ఢిల్లీ ప్రభుత్వం అనుమతినివ్వడం ఇంద్రప్రస్థ గ్యాస్ కంపెనీ షేరుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఫలితంగా బీఎస్‌ఈలో 12% నష్టపోయి రూ.403 వద్ద స్థిరపడింది. పలు రేటింగ్ సంస్థలు ఈ షేరు కొనుగోలు టార్గెట్ ధరను తగ్గాయి.
- చివరి రోజు నాటికి ఐఆర్‌ఎం ఎనర్జీ ఐపీఓకు 27.05 రెట్ల స్పందన లభించింది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా కంపెనీ 76.24 లక్షల ఈక్విటీలను జారీ చేయగా 20.62 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. సంస్థాగతేతర విభాగం 48.34 రెట్లు, క్యూఐబీ కోటా 44.73 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల విభాగం 9.29 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. రెండు ఎక్స్ఛేంజీలలో అక్టోబర్ 31న షేర్లు లిస్ట్ కానున్నాయి

రూ. 66 వేల కోట్లతో సెమీకాన్ పరిశోధన కేంద్రం

కేంద్రానికి నిపుణుల కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ: దేశీయంగా సెమీకండక్టర్ల విభాగానికి మరింత ఊతమిచ్చే దిశగా పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రానికి నిపుణుల కమిటీ సూచించింది. ఇందుకు ప్రాథమికంగా వచ్చే అయిదేళ్లలో 8 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 66,500 కోట్లు) వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి



రాజీవ్ చంద్రశేఖర్‌కు కమిటీ ఈ మేరకు ఓ నివేదికను సమర్పించింది. ప్రతిపాదిత భారత్ సెమీకండక్టర్ రీసెర్చ్ సెంటర్ వచ్చే ఏడాది నుంచి రూపుదిద్దుకోగలదని మంత్రి తెలిపారు.

ఘనంగా ఆర్.ఎస్.బ్రదర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్: ఆర్.ఎస్.బ్రదర్స్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు తిరుపతిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నటి అనుపమ పరమేశ్వరన్ జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా యాజమాన్యం రూ.1,000 విలువ చేసే కొనుగోలుపై తక్షణ బహుమతులు, ఎస్‌బీఐ కార్డుపై 5% క్యాష్ బ్యాక్ ఆఫర్లు ప్రకటించింది.

వన్‌ప్లస్ ఓపెన్ ఫోల్డబుల్ ఫోన్‌పై రిలయన్స్ డిజిటల్ ఆఫర్లు



ముంబై: వన్‌ప్లస్ ఓపెన్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌పై రిలయన్స్ డిజిటల్ ఆఫర్లు ప్రకటించింది. ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులపై రూ.5వేల వరకు తక్షణ తగ్గింపు, దాదాపు రూ.8వేల వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌లు అందిస్తుంది. రిలయన్స్ డిజిటల్ అవుట్‌లెట్‌లో ముందస్తు బుకింగ్ చేసుకోవచ్చు. అక్టోబర్ 27న విడుదలయ్యే ఈ ఫోన్ ధర రూ.1,39,999. 'అద్భుతమైన వన్‌ప్లస్ ఓపెన్ స్మార్ట్‌ఫోన్ ప్రత్యేకమైన ఆవిష్కరణ కోసం వన్‌ప్లస్‌తో జట్టుకట్టడం ఆనందంగా ఉంది. భారత కస్టమర్లకు సరికొత్త టెక్నాలజీని అందించడమే మా లక్ష్యం' రిలయన్స్ డిజిటల్ సీఈఓ బ్రియాన్ బాడే అన్నారు.

సాక్షి స్పోర్ట్స్



రష్మిక అలవోక విజయం

అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య మహిళల టోర్నీలో హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లోకి అడుగు పెట్టింది. బ్యాంకాక్‌లో శుక్రవారం జరిగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో రష్మిక 6-1, 6-3తో నాలుగో సీడ్ హిరోకో కవాటా (జపాన్)పై గెలిచింది. 70 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక ఎనిమిది ఏస్‌లు సంధించడం విశేషం.

రాణించిన త్రిష: హైదరాబాద్ ఘనవిజయం

బీసీసీఐ సీనియర్ మహిళల టి20 టోర్నీలో శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఇ' మ్యాచ్‌లో హైదరాబాద్ 83 పరుగులతో ఒడిశాను ఓడించింది. రాయ్‌పూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 158 పరుగులు చేసింది. గొంగడి త్రిష (54 బంతుల్లో 72: 11 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు అర్ధసెంచరీతో చెలరేగింది. అనంతరం ఒడిషా 16.5 ఓవర్లలో 75 పరుగులకే కుప్పకూలింది.



చెలరేగిన వార్నర్, మార్ష్

- భారీ సెంచరీలు చేసిన ఓపెనర్లు
- పాకిస్తాన్‌పై 62 పరుగుల తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా
- రాణించిన జంపా, స్టొయినిస్

బెంగళూరు: వరుస ఓటమిల నుంచి తేరుకున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పుంజుకుంది. వార్నర్, మార్ష్‌ల మెరుపులతో పాటు స్టొయినిస్ సూపర్ స్పెల్, ఆడమ్ జంపా స్పిన్ ఆసీస్‌ను గెలిపించాయి. శుక్రవారం జరిగిన ప్రపంచకప్ పోరులో ఆస్ట్రేలియా 62 పరుగుల తేడాతో పాకిస్తాన్‌పై ఘనవిజయం సాధించింది. తొలుత ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 367 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డేవిడ్ వార్నర్ (124 బంతుల్లో 163; 14 ఫోర్లు, 9 సిక్సర్లు), మిచెల్ మార్ష్ (108 బంతుల్లో 121; 10 ఫోర్లు, 9 సిక్సర్లు) శతక్కొట్టారు. షాహిన్ అఫ్రిదికి 5 వికెట్లు దక్కాయి. తర్వాత పాకిస్తాన్ 45.3 ఓవర్లలో 305 పరుగుల వద్ద ఆలౌటై ఓడిపోయింది. ఓపెనర్లు ఇమాముల్ హక్ (71 బంతుల్లో 70; 10 ఫోర్లు), అబ్దుల్లా షఫిక్ (61 బంతుల్లో 64; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. జంపా 4, స్టొయినిస్ 2 వికెట్లు తీశారు.

సిక్సర్ల హోరు

వార్నర్ లాంటి డాషింగ్ ఓపెనర్‌కు 10, 105 స్కోర్ల వద్ద ఏకంగా రెండుసార్లు లైఫ్‌లు వస్తే ఎంత విధ్వంసం సృష్టిస్తాడో పాక్‌కు తెలిసొచ్చేలా చేశాడు. మరోవైపు మార్ష్ కూడా ఆకాశమే హద్దుగా చెలరేగడంతో మైదానం సిక్సర్లతో హోరెత్తింది. వార్నర్ 85 బంతుల్లో వన్డేల్లో 21 సెంచరీని పూర్తి చేసుకోగా, మార్ష్ 100 బంతుల్లో రెండో శతకం సాధించాడు. 259 స్కోరు వద్ద మార్ష్‌ను షాహిన్ అవుట్ చేయడంతో పాక్ ఊపిరి పీల్చుకుంది. మ్యాక్స్‌వెల్ (0), స్మిత్ (7)లు నిరాశ పరిచినా... వార్నర్ ధాటి కొనసాగింది. 325 స్కోరు వద్ద రవూఫ్ అతని జోరుకు బ్రేకులేయడంతో 38 పరుగుల స్వల్ప వ్యవధిలో ఆసీస్ 6 వికెట్లను కోల్పోయింది.



వార్నర్

అప్పుడు... ఇప్పుడు...

12 ఏళ్ల క్రితం భారత ఉపఖండంలో జరిగిన 2011 ప్రపంచకప్‌లో జింబాబ్వేపై పల్లెకెలెలో లంక ఓపెనర్లు దిల్షాన్, తరంగ 282 పరుగులతో అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం నమోదు చేశారు. మళ్లీ ఇప్పుడు భారత్‌లో రెండో అత్యధిక భాగస్వామ్యాన్ని ఆసీస్ ఓపెనర్లు వార్నర్, మార్ష్‌లు సాధించారు. తొలి వికెట్‌కు 259 పరుగులు జోడించారు. మొత్తం 13 వరల్డ్‌కప్‌ల చరిత్రలో ఓపెనర్లు శతక్కొట్టడం ఇది నాలుగోసారి మాత్రమే!

పాక్ జోడీదీ అదే బాట

పాకిస్తాన్‌తో పోల్చితే ఆస్ట్రేలియా బౌలింగ్ దళం పదునైంది. కమిన్స్, స్టార్క్, హాజల్‌వుడ్ అంతా నిప్పులు చెరిగే సమర్థులే! కానీ ఈ త్రయం పాక్ ఓపెనింగ్ జోడీని 21 ఓవర్లదాకా ప్రభావమే చూపలేకపోయింది. స్పిన్నర్లు జంపా, మ్యాక్స్‌వెల్‌లను బరిలోకి దించినా... షఫిక్-ఇమాముల్ జోడీ యథేచ్ఛగా తమ పరుగుల జోరు కొనసాగించడంతో వీరి ఇన్నింగ్స్ కూడా ఆసీస్ ఇన్నింగ్స్‌లా పరుగుల పట్టాలెక్కింది.





మార్ష్

షఫీక్ 52 బంతుల్లో, ఇమాముల్ 54 బంతుల్లో ఫిఫ్టీలు సాధించారు. అయితే స్టొయినిస్‌కు బంతిని అప్పగించాక పరిస్థితి మారింది. 134 స్కోరు వద్ద ఓపెనింగ్ జోడీని స్టొయినిస్ తొలి బంతికే విడగొట్టాడు. తన వరుస ఓవర్లలో షఫిక్, ఇమాముల్‌లను పెవిలియన్ చేర్చడంతో ఆట రూటు మారింది. జంపా స్పిన్ తిరగడంతో కెప్టెన్ బాబర్ ఆజమ్ (18), రిజ్వాన్ (40 బంతుల్లో 46; 5 ఫోర్లు), ఇఫ్తికార్ (20 బంతుల్లో 26; 3 సిక్సర్లు) ఎంతో సేపు నిలువలేదు. దీంతో పాక్ పరాజయం ఖాయమైంది.

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
న్యూజిలాండ్	4	4	0	8	1.923
భారత్	4	4	0	8	1.659
దక్షిణాఫ్రికా	3	2	1	4	1.385
ఆస్ట్రేలియా	4	2	2	4	-0.193
పాకిస్తాన్	4	2	2	4	-0.456
ఇంగ్లండ్	3	1	2	2	-0.084
బంగ్లాదేశ్	4	1	3	2	-0.784
నెదర్లాండ్స్	3	1	2	2	-0.993
అఫ్గానిస్తాన్	4	1	3	2	-1.250
శ్రీలంక	3	0	3	0	-1.532

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

ప్రపంచకప్‌లో నేడు

శ్రీలంక X నెదర్లాండ్స్
వేదిక: లక్నో
ఉదయం గం. 10:30 నుంచి

ఇంగ్లండ్ X దక్షిణాఫ్రికా
వేదిక: ముంబై

మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (సి) షాదాబ్ (సబ్) (బి) రవూఫ్ 163; మార్ష్ (సి) ఉసామ మీర్ (బి) షాహిన్ 121; మ్యాక్స్‌వెల్ (సి) బాబర్ (బి) షాహిన్ 0; స్మిత్ (సి అండ్ బి) ఉసామ మీర్ 7; స్టొయినిస్ (ఎల్బీడబ్ల్యూ) (బి) షాహిన్ 21; ఇంగ్లిస్ (సి) రిజ్వాన్ (బి) రవూఫ్ 13; లబుషేన్ (సి) షాదాబ్ (సబ్) (బి) రవూఫ్ 8; కమిన్స్ (నాటౌట్) 6; స్టార్క్ (సి) షకీల్ (బి) షాహిన్ 2; హాజల్‌వుడ్ (సి) రిజ్వాన్ (బి) షాహిన్ 0; జంపా (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 25; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 367. వికెట్ల పతనం:** 1-259, 2-259, 3-284, 4-325, 5-339, 6-354, 7-360, 8-363, 9-363. **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 10-1-54-5, హసన్ అలీ 8-0-57-0, ఇఫ్తికార్ 8-0-37-0, రవూఫ్ 8-0-83-3, ఉసామ మీర్ 9-0-82-1, నవాజ్ 7-0-43-0.

పాకిస్తాన్ ఇన్నింగ్స్: షఫీక్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) స్టొయినిస్ 64; ఇమాముల్ (సి) స్టార్క్ (బి) స్టొయినిస్ 70; బాబర్ (సి) కమిన్స్ (బి) జంపా 18; రిజ్వాన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) జంపా 46; షకీల్ (సి) స్టొయినిస్ (బి) కమిన్స్ 30; ఇఫ్తికార్ (ఎల్బీడబ్ల్యూ) (బి) జంపా 26; నవాజ్ (స్టంప్డ్) ఇంగ్లిస్ (బి) జంపా 14; ఉసామ మీర్ (సి) స్టార్క్ (బి) హాజల్‌వుడ్ 0; షాహిన్ అఫ్రిది (సి) లబుషేన్ (బి) కమిన్స్ 10; హసన్ అలీ (సి) ఇంగ్లిస్ (బి) స్టార్క్ 8; రవూఫ్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 19; **మొత్తం (45.3 ఓవర్లలో ఆలౌట్) 305. వికెట్ల పతనం:** 1-134, 2-154, 3-175, 4-232, 5-269, 6-274, 7-277, 8-287, 9-301, 10-305. **బౌలింగ్:** మిచెల్ స్టార్క్ 8-0-65-1, హాజల్‌వుడ్ 10-1-37-1, ప్యాట్ కమిన్స్ 7.3-0-62-2, ఆడమ్ జంపా 10-0-53-4, గ్లెన్ మ్యాక్స్‌వెల్ 5-0-40-0, స్టొయినిస్ 5-0-40-2.

హెచ్‌సీఏ కొత్త అధ్యక్షుడిగా జగన్‌మోహన్ రావు ఎన్నిక

ఒక ఓటు తేడాతో విజయం

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కొత్త అధ్యక్షుడిగా అరిశనపల్లి జగన్‌మోహన్ రావు ఎన్నికయ్యారు. శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఎన్నికల్లో యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ ప్యానెల్‌కు చెందిన జగన్‌మోహన్ రావు ఒక ఓటు తేడాతో తన సమీప ప్రత్యర్థి అమర్‌నాథ్ (క్రికెట్ ఫస్ట్ ప్యానెల్)పై విజయం సాధించారు. జగన్‌మోహన్‌కు 63 ఓట్లు రాగా, అమర్‌నాథ్‌కు 62 ఓట్లు లభించాయి. అధ్యక్ష పదవికి బరిలో నిలిచిన అనిల్‌కుమార్‌కు 34, పీఎల్ శ్రీనివాస్‌కు 10 ఓట్లు దక్కాయి. మొత్తం 173 ఓట్లు అందుబాటులో ఉండగా నలుగురు ఓటర్లు గైర్హాజరయ్యారు. దాంతో 169 ఓట్లు పోలయ్యాయి. ఆరు పదవుల కోసం నాలుగు ప్యానెల్‌ల నుంచి 24 మంది పోటీ పడ్డారు. తాజా ఫలితాలతో హెచ్‌సీఏలో ఎట్టకేలకు అధికారికంగా ఎన్నికైన కార్యవర్గం బాధ్యతలు చేపట్టనుంది. అక్షర గ్రూప్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ అయిన జగన్‌మోహన్ రావు భారత హ్యాండ్‌బాల్ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్ల క్రితం హెచ్‌సీఏ నిర్వహించిన తెలంగాణ ప్రీమియర్ లీగ్‌లో మెదక్ మావెరిక్స్ జట్టుకు యజమానిగా ఆయన క్రికెట్ వ్యవహారాల్లోకి అడుగుపెట్టారు. యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ నుంచి ఇద్దరు, క్రికెట్ ఫస్ట్ ప్యానెల్ నుంచి ఇద్దరు, గుడ్ గవర్నెన్స్ ప్యానెల్‌ను ఇద్దరు చొప్పున విజయం సాధించగా, ఆనెస్ట్ హార్డ్ వర్కింగ్ హెచ్‌సీఏ ప్యానెల్ నుంచి ఎవరూ నెగ్గలేదు.



హెచ్‌సీఏ కొత్త కార్యవర్గం: ఎ.జగన్‌మోహన్ రావు (అధ్యక్షుడు), దల్జీత్ సింగ్ (ఉపాధ్యక్షుడు), ఆర్.దేవరాజ్ (కార్యదర్శి), బసవరాజు (సంయుక్త కార్యదర్శి), సీజే శ్రీనివాస్ (కోశాధికారి), సునీల్ కుమార్ (కౌన్సిలర్).

న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో గాయపడిన భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా న్యూజిలాండ్‌తో ఆదివారం ధర్మశాలలో జరిగే తదుపరి మ్యాచ్‌కు దూరమయ్యాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో తన బౌలింగ్‌లోనే బంతిని ఆపే ప్రయత్నంలో గురువారం పాండ్యా చీలమండకు గాయమైంది. వెంటనే బౌలింగ్ నుంచి తప్పుకున్న అతడిని స్కాన్‌ల కోసం ఆస్పత్రికి పంపించారు. గాయం తీవ్రమైంది కాదని కెప్టెన్ రోహిత్ ఇప్పటికే ప్రకటించాడు. అయితే ముందు జాగ్రత్తగా విశ్రాంతి కోసం తర్వాతి మ్యాచ్‌ను పక్కన పెట్టినట్లు బీసీసీఐ ప్రకటించింది. తదుపరి చికిత్స కోసం అతను బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీకి వెళతాడు. అనంతరం ఈ నెల 29న ఇంగ్లండ్‌తో భారత్ ఆడే మ్యాచ్ కోసం పాండ్యా నేరుగా లక్నో చేరుకుంటాడు.

సెమీస్‌లో సింధు



ఒడెన్స్: డెన్మార్క్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ -750 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో భారత స్టార్ పీవీ సింధు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సింధు 21-19, 21-12తో సుపనిద కటెథోంగ్ (థాయ్‌లాండ్)పై గెలిచింది. 47 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధుకు తొలి గేమ్‌లో గట్టిపోటీ ఎదురైంది. అయితే రెండో గేమ్‌లో సింధు పూర్తి ఆధిపత్యం చలాయించి విజయాన్ని ఖాయం చేసుకుంది. నేడు జరిగే సెమీఫైనల్లో కరోలినా మారిన్ (స్పెయిన్)తో సింధు తలపడుతుంది. ముఖాముఖి రికార్డులో సింధు 5-10తో వెనుకబడి ఉంది. క్వార్టర్ ఫైనల్లో కరోలినా మారిన్ 19-21, 21-15, 21-18తో తై జు యింగ్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించింది.

శనివారం 21-10-2023

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+8 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 211



'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'



'నమో భారత్' అదిరెన్.. హైదరాబాద్‌లోనే డిజైన్!

- 13లో



ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలే ఎక్కువ..!

- 13లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'నమో భారత్'కు పచ్చజెండా

దేశంలోనే తొలి నమో భారత్ రైలు (ర్యాపిడ్ రైలు సర్వీసు)కు ప్రధాని మోదీ శుక్రవారం పచ్చజెండా ఊపారు.

- వివరాలు 6లో



అచ్యుతానందన్‌కు 100 ఏళ్లు

కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ సీఎం వెలిక్కకత్తు శంకర్ అచ్యుతానందన్ శుక్రవారంతో 100 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.

- వివరాలు 6లో



ప్రయోగానికి సర్వం సిద్ధం

ఇస్రో శనివారం ఉదయం తొలిసారి స్పేస్‌లోకి పంపే గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ మొదలైంది.

- వివరాలు 6లో



గాజాలో తీరని వ్యథ

ఇజ్రాయెల్-హమాస్ మధ్య అనూహ్యంగా మొదలైన యుద్ధం సాధారణ పాలస్తీనియన్ల ఉసురు తీస్తోంది.

- వివరాలు 6లో

ఎమర్జెన్సీ పెట్టినోళ్లు.. దొరల పాలన అంటారా?



గెలుపు గుర్రాలకు గ్రీన్ సిగ్నల్!

- అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ ఆమోదం
- 55 నియోజకవర్గాలపై చర్చ
- సీఈసీ భేటీలో పాల్గొన్న ప్రధాని మోదీ, నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్
- తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, సంజయ్, అరుణ, ఈటల హాజరు

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాకు ఆమోద ముద్ర పడింది. గెలుపు గుర్రాలను ఎంపిక చేస్తూ రాష్ట్ర నాయకత్వం సిద్ధంచేసిన ఈ జాబితాను బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) పరిశీలించి, చర్చించిన అనంతరం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బీసీలు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ.. మొత్తంగా 55 మంది అభ్యర్థులతో బీజేపీ తొలిజాబితాను విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. శుక్రవారం రాత్రి ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలంగాణతో పాటు రాజస్తాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిటీ విడివిడిగా సమావేశాలు నిర్వహించింది. సీఈసీ సభ్యులు.. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, భూపేంద్రయాదవ్, పార్టీ జాతీయ

మిగతా 2వ పేజీలో ▶

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు హాస్యాస్పదం: కేటీఆర్

- అభివృద్ధి గురించి మాట్లాడే కనీస అర్హత కాంగ్రెస్‌కు లేదు
- ఒక గుజరాతీ రాష్ట్రానికి విముక్తి కలిగిస్తారని మోదీ అంటున్నారు
- ఢిల్లీ గులాములు, గుజరాత్ బానిసలతో కేసీఆర్ పోరాటం
- అన్ని పార్టీల నేతలు కేసీఆర్‌కు అండగా నిలబడాలని పిలుపు
- బీఆర్‌ఎస్‌లో చేరిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా, మామిండ్ల రాజేందర్



శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన చేరికల కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో జిట్టా బాలకృష్ణారెడ్డి, మామిండ్ల రాజేందర్ తదితరులు

సాక్షి, హైదరాబాద్: దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రజలను రాచిరంపాన పెట్టిన ఇందిరాగాంధీ మనవడు తెలంగాణలో దొరల పాలన ఉందంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు విమర్శించారు. 70 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలు ఏం వెలగబెట్టారని మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని ప్రశ్నించారు. నిజాం కబంధ హస్తాల నుంచి ఒక గుజరాతీ విడిపించాడంటూ, ఇప్పుడు మరో గుజరాతీ తెలంగాణకు విముక్తి కలిగిస్తాడంటూ ప్రధాని మోదీ వ్యాఖ్యలు చేస్తున్నారని.. మరోవైపు సోనియా తెలంగాణ ఇవ్వకపోతే బిర్లామందిర్, నాంపల్లిదర్గా దగ్గర అడుక్కునే వారంటూ ఓ కాంగ్రెస్ నాయకుడు అంటున్నారని మండిపడ్డారు. ఇది తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం మీద దాడి అని పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన వేర్వేరు కార్యక్రమాల్లో... టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి, భువనగిరి నేత జిట్టా బాలకృష్ణారెడ్డి, టీఎస్జీఓల మాజీ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ తదితరులు కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

కేసీఆర్‌ను చూసి ఆ పార్టీలకు భయం

కాంగ్రెస్‌కు బీటీమ్ అని ఒకరు, బీజేపీకి బీటీమ్ అని మరొకరు బీఆర్‌ఎస్‌ను విమర్శిస్తున్నారని.. ఎవరికో గులాములా ఉండాల్సిన అవసరం తమకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ జాతీయ శక్తిగా ఎదుగుతారని ఆ రెండు పార్టీలు భయపడుతున్నాయని.. అందుకే తెలంగాణలో తొక్కేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఢిల్లీ గులాములు, గుజరాత్ బానిసలతో కేసీఆర్ చేస్తున్న పోరులో ప్రజలు ఎటువైపు ఉండాలో తేల్చుకోవాలని కోరారు. సోనియాను బలిదేవత అని విమర్శించిన రేవంత్ ఇప్పుడు కాళీమాత అంటున్నారని.. ఇది హంతకుడే నివాళులు

మిగతా 2వ పేజీలో ▶



సఫాయి కార్మికుల కుటుంబాలకు రూ. 30 లక్షల పరిహారమివ్వాలి

ప్రభుత్వ యంత్రాంగానికి సుప్రీంకోర్టు ఆదేశం

6లో

క్లుప్తంగా...

తెలంగాణను అణచివేసింది కాంగ్రెస్ పార్టీయే: కవిత



నిజామాబాద్ నాగారం: ఏళ్ల తరబడి తెలంగాణను అణచివేసింది కాంగ్రెస్ పార్టీయేనని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నెహ్రూ నుంచి సోనియాగాంధీ వరకు అడుగడుగునా తెలంగాణను అడ్డుకున్నారన్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రాలో కలిపింది నెహ్రూనే అని తెలిపారు. 1969 ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేస్తున్న వారిపై ఇందిరాగాంధీ హయాంలోనే కాల్పులు జరిగాయని, 369 మంది అమరులయ్యారని కవిత ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణకు చెందిన ఉమ్మడి రాష్ట్ర సీఎం అంజయ్యను హైదరాబాద్ విమానాశ్రయంలో రాజీవ్‌గాంధీ అవమానించి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీశారన్నారు. 2009లో సోనియాగాంధీ తెలంగాణ ఇస్తున్నామని ప్రకటించి వెనక్కి వెళ్లిన కారణంగా వందలాది మంది అమరులయ్యారని కవిత గుర్తుచేశారు. చివరకు కేసీఆర్ సారథ్యంలో పోరాడితే భయపడి తెలంగాణ ఇచ్చారన్నారు. సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా, నగర మేయర్ దండు నీతూకిరణ్ పాల్గొన్నారు.

ఓటర్లు నిరక్షరాస్యులు కాదు

- కారును పోలిన గుర్తును కేటాయించవద్దన్న బీఆర్ఎస్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు



సాక్షి, న్యూఢిల్లీ: ఎన్నికల గుర్తులు గుర్తించడంలో భారతీయ ఓటర్లు నిరక్షరాస్యులు కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కారు గుర్తును పోలిన గుర్తులు కేటాయించకుండా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. మునుగోడు ఎన్నికల నాటి ఈ పిటిషన్‌లో హైకోర్టు ఆదేశాలు సవాల్ చేస్తూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం విచారించింది. 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టానికి విరుద్ధంగా పిటిషన్ ఉందని పైగా హైకోర్టు తీర్పు తర్వాత చాలా ఆలస్యంగా సుప్రీంకోర్టుకు వచ్చారని ధర్మాసనం పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేసింది.

త్రిపుర గవర్నర్‌కు అభినందనలు



సాక్షి, హైదరాబాద్ : త్రిపుర గవర్నర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్‌నేత నల్లు ఇంద్రసేనారెడ్డిని పెద్దసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు అభినంది స్తున్నారు. శుక్రవారం మలక్‌పేటలోని కార్యా లయంలో, బంజారాహిల్స్‌లోని నివాసంలో ఆయనను పలువురు కార్యకర్తలు, ప్రజలు విశ్రాంత వైస్ చాన్సలర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్లతో పాటు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, ఎం.ధర్మారావు, ఎస్సీ కమిషన్ మాజీసభ్యుడు రాములు, సీనియర్ నాయ కులు చింతాసాంబమూర్తి, డా.ఎస్.మల్లారెడ్డి కలుసుకుని అభినందించారు. కాగా, ఈ నెల 26న త్రిపుర గవర్నర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్టు సమాచారం.



శుక్రవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ-ఫారం అందుకుంటున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్



ఎవరు వేశారో చూసుకోకుండా తినేయడమేనా..!?


ఆ సీట్లలో రూ.కోట్ల వరద

ఒక్కో అభ్యర్థి రూ.50-75 కోట్ల ఖర్చు • ఒక్కో సెగ్మెంట్‌లో కనిష్ట వ్యయం రూ.150 కోట్లు

గత ఎన్నికలతో పోలిస్తే రెట్టింపు కానున్న వ్యయం • గ్రేటర్‌లో ఆ ఖరీదైన నియోజకవర్గాలపై పార్టీల ఫోకస్

మహిళా ఓటర్లకు వెండి, బంగారం, చీరలు, గృహోపకరణాలు • యువత కోసం స్కూటర్లు, ఫోన్లు, క్రీడాసామగ్రి

సాక్షి, హైదరాబాద్: ఓట్ల పండగకు కొత్త నిర్వచనం నోట్ల పండగ. ఎన్నికలు వచ్చాయంటే గ్రేటర్‌లో నోట్ల వర్షమే కురుస్తోంది. తాజాగా జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థి కనిష్టంగా రూ.50–75 కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి అనివార్యంగా మారింది. అంటే ఒక్కో నియోజకవర్గంలో కనిష్టంగా రూ.150–200 కోట్ల వరకు వ్యయం కానుందని విశ్లేషకుల అంచనా. ఈ మేరకు వెచ్చించగల సత్తా, ఆర్థిక పరిపుష్టి కలిగిన వారినే అభ్యర్థులుగా ఆయా రాజకీయ పార్టీలు ఖరారు చేశాయి గ్రేటర్ హైదరాబాద్‌లో 29 నియోజకవర్గాలు ఉన్నాయి. పాతబస్తీ, రిజర్వ్ స్థానాలు మినహా మిగిలిన గ్రేటర్ నియోజకవర్గాల్లో ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో నోట్ల వరద పారనుంది. ఇప్పటికే ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల తాయిలాలు పంపిణీ మొదలైంది. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందు నుంచే ప్రతి రోజు కార్యకర్తలు, అనుచరుల బాగోగులు చూసుకోవడం తప్పనిసరిగా మారింది. పెట్రోల్ బంక్‌లలో ఇంధనం వైన్స్, బెల్ట్ షాపులలో మద్యాన్ని పద్దు రూపేణా ఆయా దుకాణాలు, బంకుల యజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇవేగాకుండా నియోజకవర్గ కేంద్రం సహా మండలం, వార్డుకు, పంచాయితీకో క్యాంపు ఆఫీసును ఏర్పాటు చేశారు. ఇక్కడ పార్టీ శ్రేణులకు బ్రేక్ ఫాస్ట్ మొదలు రాత్రి విందు, మందు వరకు ఫ్రీ. మరోవైపు ప్రచారరథాలు, ప్రజలను సమీకరణకు లారీలు, డీసీఎం వంటి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు.



ఖరీదైన ఎన్నికలకు కేరాఫ్

దేశంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలకు తెలంగాణ పేరుగాంచింది. గతేడాది నవంబర్‌లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికలలో రెండు ప్రధాన పార్టీలు నువ్వా నేనా అనే స్థాయిలో పోటాపోటీగా ఖర్చు పెట్టాయి. ఒక్కో ఓటుకు రెండు పార్టీలు కలిపి రూ.10 వేల వరకూ ఓటర్‌కు అందించినట్లు, మొత్తంగా రూ.600 కోట్లకు పైగానే ఖర్చు చేసినట్లు రాజకీయ వర్గాలలో చర్చ నడిచింది. ఇలాంటి పరిస్థితులలో వచ్చే నవంబర్‌లో జరగనున్న శాసనసభ ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు అధికారం చేజిక్కించుకునేందుకు ఎంతైనా ఖర్చు చేసేందుకు వెనకాడట్లేదు. అన్ని రాజకీయ పార్టీలు ఆర్థికంగా బలమైన అభ్యర్థులకే టికెట్లను కేటాయించడమే ఇందుకు నిదర్శనం. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సీఎంఎస్) ప్రకారం.. ఇటీవల కర్నాటక అసెంబ్లీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు రూ.9,500 కోట్ల నుంచి రూ.10,500 కోట్ల మధ్య ఖర్చు చేశాయని తెలిపింది. 2013 ఎన్నికల వ్యయం కంటే ఇది రెండింతలు అని పేర్కొంది.

విభాగాల వారీగా తాయిలాలు..

ఒక్కో అభ్యర్థి ఎన్నికల సంఘం నిర్దేశించిన రూ.40 లక్షలకు మించి వ్యయం చేయకూడదు. ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్–77 ప్రకారం ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చులకు సంబంధించి ప్రత్యేకంగా కరెంట్ ఖాతాను తెరవాలి. వ్యయ, నిర్వహణ రికార్డులను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాల్సి ఉంటుంది.అయితే ఈసీ నిర్ణయించిన మొత్తానికి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వంద రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తారనేది జగమెరిగిన సత్యం. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఓటర్లను వర్గాల వారీగా విభజించి వారిని ఆకట్టుకుంటున్నాయి. మహిళలకు చీరలు, వెండి, బంగారం, కుట్టు మిషన్లు, కుక్కర్లు, మిక్సీలు వంటి గృహోపకరాలను అందిస్తుంటే... యువత కోసం గిఫ్ట్ కూపన్లు, ఆట వస్తువుల పంపిణీ, డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నారు. ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఫోన్లు బహుమతులుగా ఇస్తున్నారు. వృద్ధుల కోసం వైద్య శిబిరాలు, దసరా, దీపావళి బహుమతులు, బాణాసంచాలు అందిస్తున్నారు.

ఆ సెగ్మెంట్లపై ఈసీ స్పెషల్ ఫోకస్

గ్రేటర్‌లో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాలపై రాజకీయ పార్టీలతో పాటు ఎన్నికల సంఘం కూడా ప్రత్యేక దృష్టి పెట్టింది. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈ సెగ్మెంట్లలో అభ్యర్థులు అత్యధిక వ్యయం ఖర్చు చేయనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలోని ఈ నియోజకవర్గాలలో సగటున ఐదు లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ ఓటింగ్ శాతం తక్కువే అయినప్పటికీ రాజకీయ పార్టీలు వెచ్చించే సొమ్ము మాత్రం ఎక్కువగా ఉంటుంది.

ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం



అందుకే కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేస్తున్నా

- ఎంపీ కోమటిరెడ్డిని కొండా లక్ష్మణ్ బాపూజీ వారసుడని చెప్పి మమ్మల్ని అవమానపరిచారు
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌కు రాజీనామా లేఖ
- త్వరలో బీఆర్ఎస్‌లోకి చెరుకు సుధాకర్!

సాక్షి, హైదరాబాద్/నల్లగొండ: ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనమని టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్ పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపించారు. దొరల తెలంగాణ కోసం బీఆర్ఎస్, ప్రజల తెలంగాణ కోసం కాంగ్రెస్ అని పైకి చెబుతున్నప్పటికీ అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న భూస్వామ్య పోకడలకు ఇటీవలి పరిణామాలు అద్దం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడి పదవి ఇచ్చి గౌరవం ఇచ్చినప్పటికీ నల్లగొండ జిల్లాలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విపరీత ప్రవర్తనను నిలువరించడంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని తెలిపారు. ఉత్తమ్, జానారెడ్డి కూడా ఈ ప్రయత్నం చేయకపోవడంతో కోమటిరెడ్డి మరింత చెలరేగిపోయారని ఇలాంటి పరిస్థితుల్లో మెరుగ్గా ఉన్న రాజకీయ వేదిక వెతుకులాటలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు. తనపై జరుగుతున్న దాడిని నిలువరించకపోగా నల్లగొండలో జరిగిన సభలో కోమటిరెడ్డిని కొండా లక్ష్మణ్ బాపూజీ వారసుడిగా పోల్చడం ద్వారా తమను అవమానపరిచారని పేర్కొన్నారు.

వెక్కిరించినట్లు మాట్లాడారు: ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 55 మంది అభ్యర్థుల్లో 12 బీసీలకు కేటాయించారని, అయినా కోమటిరెడ్డి 12 సీట్లు ఇచ్చామంటూ వెక్కిరించినట్లుగా మాట్లాడుతున్నారని సుధాకర్ తన రాజీనామా లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య రాజీనామా నేపథ్యంలో ఆయనను ఉద్దేశించి మాట్లాడిన తీరు యావత్ తెలంగాణను ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. తనతో కలిసి ప్రయాణించిన వారికి ఈ లేఖలో కృతజ్ఞతలు తెలిపారు. కాగా, చెరకు సుధాకర్‌తో ఇప్పటికే రాష్ట్ర మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డిలు చర్చలు జరిపారని, శని, ఆది వారాల్లో ఆయన బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

ప్రగతిభవన్‌లో బీ ఫారాల పంపిణీపై విచారణ!

కాంగ్రెస్ ఫిర్యాదుపై స్పందించిన ఈసీ

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక నివాసం ప్రగతిభవన్‌లో అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు సీఎం కేసీఆర్ బీ ఫారాలు అందజేశారంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఫిర్యాదుపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. దీంతో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తాజాగా ప్రగతిభవన్‌కు నోటీసులు జారీ చేసినట్టు తెలిసింది. 24 గంటల్లోగా రాతపూర్వకంగా వివరణ సమర్పించాలని కోరినట్లు సమాచారం. కాగా ప్రగతిభవన్ నుంచి అందనున్న వివరణ, జీహెచ్ఎంసీ కమిషనర్ సమర్పించే నివేదిక ఆధారంగా ఈసీ తదుపరి నిర్ణయం తీసుకోనుంది. ఇలావుండగా ప్రగతిభవన్‌కు నోటీసులు జారీ చేయడంపై రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ స్పందించారు. దీనికి సంబంధించిన ప్రక్రియ నడుస్తోందని, అవసరమైతే కోర్టుకు వెళ్తామని శుక్రవారం మీడియాకు తెలిపారు. రాష్ట్ర సీఈఓ వికాస్‌రాజ్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు.

ఆ అధికారులపై చర్యలు తీసుకోండి



- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీజేపీ విజ్ఞప్తి
- అధికార పార్టీ ఒత్తిళ్లతో పక్షపాతం చూపుతున్నారని ఆరోపణ

సాక్షి, హైదరాబాద్: అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్, సత్తుపల్లి రిటర్నింగ్ ఆఫీసర్ పక్షపాత ధోరణిలో వ్యవహరిస్తున్నారని.. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)కి బీజేపీ ఈసీ వ్యవహారాల కమిటీ చైర్మన్ మర్రిశశిధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ అధికారుల తీరుపై విచారణకు ఆదేశించాలని, వెంటనే బదిలీ చేయాలని కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందే ఈ నెల 9న కేంద్ర మంత్రి బీఎల్ వర్మ ఖమ్మం జిల్లా పర్యటన ఖరారైందని.. కానీ షెడ్యూల్ వెలువడటంతో ఎస్‌సీసీఎల్ అధికారులు, గ్రీన్‌ఫీల్డ్ హైవేస్ అథారిటీ, ఇతర ప్రభుత్వ అధికారులతో ఆ సమావేశాన్ని విరమించుకున్నారని సీఈవోకు వివరించారు. కేంద్రమంత్రి సమావేశం జరగకపోయినా కూడా.. ఆ సమావేశంలో పాల్గొని ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వీరం రాజుపై అధికారులు కేసు పెట్టారని మండిపడ్డారు. దీనిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు.

సీఎస్ఆర్ నిధులతో ప్రలోభమంటూ..

స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ నుంచి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులను పూర్తిగా మంత్రి ఎర్రబెల్లి నియోజకవర్గంలోని డెయిరీ, టైలరింగ్ యూనిట్లకు ఖర్చు చేస్తున్నారని ఢిల్లీలోని చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో ఇది సరికాదని.. స్త్రీనిధి సంస్థ ఎండీ, ఇతర రిటైర్డ్ అధికారులను వారి బాధ్యతల నుంచి రిలీవ్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు.

గెలుపు గుర్రాలకు గ్రీన్ సిగ్నల్!

▶ మొదటి పేజీ తరువాయి

ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) బీఎల్ సంతోష్, పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌తోపాటు.. తెలంగాణ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు బండి సంజయ్, తరుణ్ ఛుగ్, సునీల్ బన్సల్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఈటల రాజేందర్, రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్ తదితరులు కూడా పాల్గొన్నారు. ఈ భేటీలో తెలంగాణకు సంబంధించి పార్టీ రాష్ట్ర నాయకత్వం సమర్పించిన జాబితాను ప్రధాని మోదీ ప్రత్యేకంగా పరిశీలించారని పార్టీ వర్గాలు తెలిపాయి. 55 నియోజకవర్గాలకు సంబంధించి చర్చించినట్లు వెల్లడించాయి.

గెలిచే స్థానాలు.. గెలవగలిగే నేతలతో..

ఇంతకుముందు మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల సమయంలో అభ్యర్థుల జాబితా ప్రకటన కోసం అనుసరించిన విధానాన్నే తెలంగాణ అభ్యర్థుల జాబితాను ప్రకటనలోనూ అనుసరించాలని బీజేపీ అధిష్టానం నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ ఎంపీలు, సీనియర్ నాయకులు, మాజీ మంత్రులను బరిలో దింపాలని ఇప్పటికే నిర్ణయించింది. దీనికి తోడు పార్టీ బలంగా ఉండి ఒకరే ఆశావహులున్న చోట్ల అభ్యర్థుల ప్రకటనకు సీఈసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 55 మందితో తొలి జాబితాను పార్టీ కేంద్ర కార్యాలయం ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనుందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఒకే స్థానం సాధించగా.. ఈసారి గణనీయమైన సంఖ్యలో సీట్లు గెలుచుకునే దిశగా వ్యూహాలను సిద్ధం చేస్తోందని అంటున్నాయి.

..దొరల పాలన అంటారా?

▶ మొదటి పేజీ తరువాయి

అర్పించినట్టుగా ఉందని విమర్శించారు.

అంతా కేసీఆర్ వెంట నిలవాలి..

"తెలంగాణను ఆగం చేసేందుకు కొన్ని గద్దలు, తోడేళ్లు, నక్కలు ఎదురుచూస్తున్నాయి. ఉద్యమ సమయంలో తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారే మనకు నీతులు చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను నక్కల పాలు చేయొద్దు. ఉద్యమ సమయంలో మనం చూపిన తెగింపు, చొరవ ఈ మధ్య కొంత మరిచిపోయినట్టు అనిపిస్తోంది. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వం మీద దాడి జరుగుతుంటే తెగువలేనట్టు కాంగ్రెస్ కాళ్ల దగ్గర పడి ఉందామా? జెండా ఏదైనా గుండెల నిండా తెలంగాణ పౌరుషం ఉండాలి. అన్ని పార్టీల్లోని తెలంగాణ నాయకులు సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలి.."అని కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సరికొత్త విప్లవం ఆవిష్కృతమైందని.. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిపై దసరా పండుగ రోజు ఊరూరా చర్చ పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీపై ఎవరూ ఆందోళన చెందవద్దని, త్వరలోనే పూర్తవుతుందని హామీ ఇచ్చారు.



కేసీఆర్‌ను కలసిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి

ముదిరాజ్‌లకు కేసీఆర్‌తోనే న్యాయం

ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన బండా ప్రకాశ్‌ను రాజ్యసభ సభ్యుడిగా చేసినదే కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. ముదిరాజ్‌లకు కేసీఆర్‌తోనే న్యాయం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో వారికి ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లుగా అవకాశం ఇస్తారని చెప్పారు. కాగా.. రావుల చంద్రశేఖర్‌రెడ్డి చేరికతో మహబూబ్‌నగర్ బీఆర్ఎస్‌కు వంద ఏనుగుల బలం వచ్చిందని, పార్టీ ఆయనకు తగిన గౌరవం ఇస్తుందని కేటీఆర్ పేర్కొనగా.. పాలమూరు అభివృద్ధి కోసం తాను బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు రావుల చెప్పారు. ఇక పోగొట్టుకున్న చోటే గౌరవం, గుర్తింపు దక్కుతుందనే భావనతో తిరిగి బీఆర్ఎస్‌లో చేరానని, ఉద్యమకారులు ఒకచోటకు వచ్చి తెలంగాణను రక్షించుకోవాలని జిట్టా బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యోగులు, పెన్షనర్లు, ముదిరాజ్ సామాజికవర్గం సేవ కోసం బీఆర్ఎస్‌లో చేరినట్టు మామిండ్ల రాజేందర్ చెప్పారు.

కేసీఆర్ సమక్షంలో టీడీపీ నేతల చేరిక

సాక్షి, హైదరాబాద్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మెదక్ మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఏకే గంగాధరరావు శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గంగాధరరావుతోపాటు మెదక్ నియోజకవర్గ టీడీపీ నేత మైనంపల్లి రాధాకిషన్‌రావు, రాష్ట్ర తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ ఏకే రమేశ్‌చందర్ కూడా బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రజాకార్ సినిమా ద్వారా చరిత్ర వక్రీకరణకు బీజేపీ ప్రయత్నం

- ఎన్నికల సంఘం, సెన్సార్ బోర్డుకు సీపీఐ నేతల ఫిర్యాదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు పొందేందుకు బీజేపీ కుయుక్తులంటూ ఆరోపణ

సాక్షి, న్యూఢిల్లీ: 'రజాకార్'సినిమా ద్వారా ప్రజల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టి చరిత్రను వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని సీపీఐ పార్లమెంటరీపక్ష నాయకుడు బినాయ్ విశ్వం, ఆ పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆరోపించారు. ఈ సినిమాపై ఎన్నికల సంఘం, సెన్సార్ బోర్డు స్పందించి విడుదల కాకుండా అడ్డుకోవాలని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో శుక్రవారం ఎన్నికల సంఘం, సెన్సార్ బోర్డు చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆంధ్రభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బీజేపీ నేత గూడూరు నారాయణరెడ్డి ఈ రజాకార్ సినిమాకు పెట్టుబడి పెట్టారని తెలిపారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్న టీజర్‌ను సెప్టెంబర్ 19న యూట్యూబ్‌లో విడుదల చేశారని, అందులోని కంటెంట్ సోషల్ మీడియాలోని వివిధ ప్లాట్‌ఫామ్‌లలో చక్కర్లు కొడుతోందని, ఇది త్వరలో జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లపై ప్రభావం చూపే ప్రమాదముందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమయంలో కమ్యూనిస్ట్ పార్టీ నిజాం తిరోగమన శక్తులకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సినిమాలో బీజేపీ రెచ్చగొట్టే కంటెంట్ ద్వారా ప్రజల నుంచి ఓట్లు రాబట్టుకునేందుకు కుయుక్తులు పన్నుతోందంటూ ఆరోపించారు. ఎన్నికల సంఘం, సెన్సార్ బోర్డు ఈ సినిమాపై స్పందించి యూట్యూబ్, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలలో ఉన్న కంటెంట్‌ను తొలగించి, సినిమా రిలీజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

తటస్థులు, మేధావులకూ బీజేపీ సీట్లు!

పార్టీ నేతలతోపాటు ప్రముఖులకూ పోటీ అవకాశం కల్పించే యోచన

మేనిఫెస్టో విడుదల చేయగానే ఒక్కసారిగా దూకుడుగా వెళ్లే వ్యూహం

అన్ని మాధ్యమాల ద్వారా భారీగా ప్రచారం చేపట్టాలని కాషాయ పెద్దల నిర్ణయం

మొత్తం 119 సెగ్మెంట్లకు వర్తించేలా కామన్ ఎజెండాతో ముందుకెళ్లాలనే యోచన

సీనియర్లు–జూనియర్లు, పాత–కొత్తల కలబోతగా కార్యక్రమాలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వినూత్న వ్యూహంతో కమలదళం ముందుకు వెళ్లనుంది. ఎన్నికల నోటిఫికేషన్ గడువు సమీపిస్తున్నా టికెట్లు ఖరారు కాలేదంటూ, మేనిఫెస్టో, ప్రచార వ్యూహమే ఖరారు కాలేదంటూ వస్తున్న విమర్శలకు చెక్ పెడుతూ.. ఒక్కసారిగా అన్ని వైపుల నుంచీ దూకుడు పెంచేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. పార్టీలోని పాత, కొత్త నేతలతోపాటు తటస్థులు, మేధావులు, ప్రముఖులకు ఈసారి పోటీ అవకాశం కల్పించాలని జాతీయ నాయకత్వం ఆలోచన చేస్తున్నట్టు వివరిస్తున్నాయి. మొత్తం 119 స్థానాల్లో ఎస్సీ 19, ఎస్టీ 12 సీట్లుపోగా మిగతా 88 సీట్లలో యాభై శాతానికిపైగా బీసీలు, ఇంతవరకు శాసనసభలో అడుగుపెట్టని ఎంబీసీ కులాల వారికి టికెట్లు ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయం జరిగిందని పేర్కొంటున్నాయి. మొత్తంగా అన్నివర్గాలకు ప్రాధాన్యత కల్పించి ఎన్నికల గోదాలోకి దిగాలనే ఆలోచనతో ఉన్నట్టు వివరిస్తున్నాయి.



దూకుడుగా ప్రచారం చేపట్టేలా..

అన్ని ప్రసార, ప్రచార సాధనాలు, మీడియా, సోషల్, డిజిటల్ మీడియాలలో ఒకేసారి దూకుడుగా ప్రచారం చేపట్టాలని నిర్ణయించినట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. ప్రాధాన్యతా అంశాల వారీగా.. ముఖ్యంగా అందులో బీసీలు, ఎంబీసీలు, మహిళలకు సంబంధించిన సమస్యలు, అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు వివరిస్తున్నాయి. ఒక్కో నియోజకవర్గం, ప్రాంతానికి అన్నట్టుగా కాకుండా మొత్తంగా 119 సీట్లకు వర్తించేలా కామన్ ఎజెండాతో ముందుకెళ్లాలనే యోచనలో పార్టీ నేతలు ఉన్నట్టు తెలిసింది. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ సర్కారు పాలన లోపాలు, వివిధ వర్గాల ప్రజల్లో అసంతృప్తి, సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరు, అవినీతి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నట్టు సమాచారం.

అంతా కలసి ముందుకు..

ప్రస్తుతం రాష్ట్ర బీజేపీలోని పాత, కొత్త, జూనియర్, సీనియర్ నేతలు అంతా కలసి ముందుకు సాగుతున్నారని ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ఇందులో దశాబ్దాలుగా పార్టీలో ఉంటూ బీజేపీ సిద్ధాంతాలను నమ్ముకుని పనిచేస్తున్నవాళ్లు, ఇతర పార్టీల నుంచి చేరి ప్రధానమైన బాధ్యతల్లోని వారూ ఉన్నారని అంటున్నాయి. ముఖ్యంగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీబోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, సీనియర్ నేత, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు, రాష్ట్ర పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, విజయశాంతి, సీనియర్ నేతలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్.రామచంద్రరావు తదితరులు కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నాయి.

తిరుపతిలో హెలికాప్టర్ సేవలు!

తిరుపతి రూరల్

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో ఇకపై హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర సమయాల్లో ఎయిర్ అంబులెన్స్‌గా మిగతా సమయంలో ఉల్లాసం, ఉత్సాహం కోసం జాయ్ రైడ్లతో నగర వాసులను అలరించనుంది. చెన్నైకి చెందిన ఏరోడాన్ సంస్థ ఇటీవల తిరుపతి నుంచి జాయ్ రైడ్ నిర్వహించి నగర వాసులకు ఆకాశంలో వినోదాన్ని పంచింది. తాజాగా కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేసి దేవదేవుని ఆశీస్సుల కోసం తిరుపతికి తీసుకునివచ్చారు ఏరోడాన్ సంస్థ ప్రతినిధులు. తుమ్మలగుంట సమీపంలోని వైఎస్సార్ క్రీడా ప్రాంగణం వద్ద ల్యాండ్ చేసిన హెలికాప్టర్‌కు శుక్రవారం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పూజలు చేసి ప్రారంభించారు. ప్రపంచ దేశాల నుంచి స్వామి దర్శనం కోసం ఎందరో ప్రముఖులు తరలివస్తుంటారని, ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా హెలి కాప్టర్ అందుబాటులో ఉంటుందని ఏరోడాన్ ప్రతినిధులు తెలిపారు.



Reliance
Growth is Life
Reliance digital
PERSONALISING TECHNOLOGY
ఫెస్టివల్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్
ఈ దసరాకు
#UnlimitedCelebrations
₹10000 వరకు ఇన్‌స్టెంట్ డిస్కౌంట్*
ICICI Bank క్రెడిట్ డెబిట్ కార్డులు మరియు ఈఎంఐలపై వర్తిస్తుంది
రూ. 2000 విలువ గల అజియో వౌచర్స్ పొందండి*
#MakeFriendsWithTechnology
MATCH DAY DEALS
TCL 4K UHD TV
216cm (85) UHD TV
144Hz VRR
₹149990*
146CM (58) ₹31990*
165CM (65) ₹42990*
189CM (75) ₹65990*
*Price after Cashback
SAMSUNG Neo QLED
3 Year
Starting from ₹99990*
BENEFITS FREEBIES WORTH UPTO ₹124990/-*
*Price after Cashback
LG NanoCell ULTRA BRIGHT PANEL
139CM (55) 55NANO83 ₹99990 ₹59990*
165CM (65) 65NANO83 ₹159990 ₹89990*
SONY X90L Series XR Full Array LED
139CM (55) EMIs OFF ₹5500*
165CM (65) EMIs OFF ₹6500*
189CM (75) EMIs OFF ₹7500*
SONY 5.1 CH Soundbar 600 W HT-S40R
₹34990 ₹21990*
ADDITIONAL MAX 20% CASHBACK UP TO ₹20000* ON LEADING BANK
OnePlus Open
Open for Everything
Pre-book Now | Exclusively with Reliance Digital
Pre Book Now
OPPO FIND N3 FLIP
₹99999 Starting from ₹82999*
NEW LAUNCH
VIVO V29 5G
Starting from ₹32999*
BENEFIT 10% CASHBACK ON SELECT CREDIT CARDS
DEAL PRICE
SAMSUNG
A34 5G ₹28999 Starting from ₹23999*
A54 5G ₹38899 Starting from ₹33499*
iPhone
13 128GB ₹59900 Starting from ₹33900*
14 128GB ₹69900 Starting from ₹39900*
boAt TWS Airdopes 138
₹2990 ₹899*
AIRPODS PRO 1st Gen
₹26300 ₹15990*
Intel Core i3
Everyday Laptop
Starting at ₹29999*
Intel Core i5
Multi-Tasking Laptop
Starting at ₹39999*
Gaming Laptop
Starting at ₹40999*
AMD R5
Multi-Tasking Laptop
Starting at ₹39999*
Gaming Laptop
Starting at ₹40999*
PRICE AFTER PROMO, CASHBACK & EXCHANGE BONUS AS APPLICABLE*
Macbook Air
Supercharged by the Apple M1 chip
EMI Starting from ₹1790*
LENOVO M10 3rd Gen 6GB/128GB LTE
₹34600 ₹15299*
HP Wi-Fi Smart Tank 585 Printer
Print | Scan | Copy
₹14299*
Noise Ultra 3
₹8099 ₹3299
WATCH S9
₹1359*
FROST FREE
LG 260L ₹22990* EMIs of ₹1916
HAIER 237L ₹23490* EMIs of ₹1958
SAMSUNG 301L ₹30490* EMIs of ₹2541
FROST FREE
WHIRLPOOL 231L ₹23190* EMIs of ₹1933
LG 340L ₹30490* EMIs of ₹2541
SAMSUNG 385L ₹38490* EMIs of ₹3208
SIDE BY SIDE
HAIER 630L ₹57990* EMIs of ₹4833
LG 655L ₹74990* EMIs of ₹6249
SAMSUNG 653L ₹97990* EMIs of ₹8166
FREE** 10 KG TOP LOAD WASHING MACHINE WORTH ₹32500 (ON SELECT SAMSUNG SBS*)
FRONT LOAD
IFB 6.5 Kg ₹30490* EMIs of ₹2541
LG 8 Kg ₹33490* EMIs of ₹2791
SAMSUNG 8 Kg ₹33990* EMIs of ₹2833
FRONT LOAD
SAMSUNG 9 Kg ₹34490* EMIs of ₹2874
LG 9 Kg ₹36490* EMIs of ₹3041
IFB 8 Kg ₹36990* EMIs of ₹3083
BREAKFAST COMBO
HAVELLS HOT AND COLD BOTTLE & SANDWICH MAKER
WONDERCHEF ELECTRIC KETTLE
COMBO OFFER ₹1999*
WATER PURIFIER
AQUAGUARD UV+UF ₹9499*
AQUAGUARD RO+UV ₹18299*
LG RO ₹21590*
MIXER & GRINDER
BAJAJ 750W 3J ₹2999*
PHILIPS 750W 3J ₹3499*
BOSCH 1000W 4J ₹6499*
CONVECTION MICROWAVES
LG 20L SOLO ₹6950*
IFB 30L CONVECTION ₹16300*
SAMSUNG 28L CONVECTION ₹16600*
PRESTIGE 2 BURNER ₹4399*
BUTTERFLY 3 BURNER ₹4499*
PREETHI 3 BURNER ₹5499*
HDFC BANK FESTIVE TREATS రూ. 10000 వరకు క్యాష్‌బ్యాక్ కన్స్యూమర్ ఫైనాన్స్‌పై
Paytm ₹1000*
Reliance resQ పర్సనలైజ్డ్ గాడ్జెట్స్ | సర్వీస్ | మెయింటెనెన్స్ 1800 889 1044
ఇక్కడ కూడా షాపింగ్ చేయగలరు
reliancedigital.in
SHOP ANY ELECTRONICS AT MY JIO STORE
Jio DIGITAL LIFE
NOW OPEN AT:
RC PURAM, BESIDE D-MART
SANGAREDDY: OPP. ITI GOVT. COLLEGE
VISIT US AT: RC PURAM, CINEMART, BESIDE D MART • NARSINGI, NEXT TO OM CONVECTION • NEXUS HYDERABAD MALL, GROUND FLOOR, KPHB • MIYAPUR, OPP. K.S. BAKERS, NEAR MIYAPUR X ROAD • KONDAPUR X ROADS, BESIDE RATNADEEP SUPER MARKET • TOLICHOWKI, NEXT TO RELIANCE SMART BUILDING • NAGOLE, KINARA GRAND BUILDING, NEAR ALKAPURI X ROAD, OPP. GREEN HONDA CAR SHOWROOM • DILSHUKNAGAR • GOWLIDODDY • NALLAGANDALA • MADINAGUDA • KUKATPALLY • BALANAGAR • NSL MALL • INORBIT MALL • KONDAPUR • GACHIBOWLI • ATTAPUR • SUN CITY • BANJARA HILLS • S R NAGAR • PUNJAGUTTA • SECUNDRABAD • EAST MARREDPALLY • VIKRAMPURI • SUCHITRA • ASRAO NAGAR • NAGARAM • SHIVALAYAM TEMPLE • NACHARAM • SHIVAM ROAD • KACHIGUDA • HIMAYAT NAGAR • MALAKPET • SANTOSH NAGAR • RK PURAM • KOTHAPET • HASTINAPURAM • VANASTHALIPURAM • UPPAL • RAMANTHAPUR • NARAPALLY • SIDDIPET • SANGAREDDY: OPP. ITI GOVT. COLLEGE | TO LOCATE YOUR NEAREST MYJIO STORE, SMS LOCATE <PINCODE> TO 561611



దేని చేత ఈ ప్రపంచం యావత్తు వ్యాపించబడి ఉన్నదో ఆ సత్తు నాశరహితమైనదని తెలుసుకో. నాశరహితమైన దానిని ఎవరూ నాశనం చేయలేరు.

– హిందూ ధర్మం

సాక్షి

శనివారం, 21 అక్టోబర్ 2023

నిఠారి హంతకులెవరు?

కనీవినీ ఎరుగని ఘోరం జరుగుతుంది. పత్రికల్లో పతాక శీర్షికవుతుంది. చానెళ్లలో ప్రధాన చర్చ నీయాంశంగా మారుతుంది. సమాజంలో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయి. కారకులను ఉరికంబం ఎక్కించాలంటూ జనం డిమాండ్ చేస్తారు. ఇప్పటికిప్పుడు ఎన్‌కౌంటర్ చేయాలని గొంతెత్తుతారు. తీరా కాలం గడిచాక, న్యాయస్థానాల్లో విచారణలు వాయిదాల్లో సాగాక నిందితులు నిర్దోషులుగా విడుదలవుతారు. అన్ని కేసుల్లోనూ కాకపోవచ్చుగానీ, కొన్నింటి విషయంలో ఇలాగే జరుగుతోంది. బాధిత కుటుంబాలకు న్యాయం దక్కలేదని ఆక్రోశించాలో, అమాయకులకు విముక్తి లభించిందని భావించాలో తెలియని అయోమయ స్థితి ఏర్పడుతోంది. మరి దోషులెవరన్న ప్రశ్న తలెత్తుతోంది. సరిగ్గా పదిహేడేళ్ల క్రితం పెనుసంచలనం సృష్టించిన 'నిఠారీ హత్యల' కేసుల్లో నిందితులుగా భావించిన సురేందర్ కోలీ, మోనిందర్ సింగ్ పంధేర్‌లు తాజాగా అలహాబాద్ హైకోర్టు తీర్పుతో నిర్దోషులుగా బయటపడటం బహుశా ఎవరూ ఊహించని ముగింపు. ఎందుకంటే 2005–06 మధ్య వారిద్దరూ చేశారని చెప్పిన నేరాల జాబితా చాలా పెద్దది. వారి చేతుల్లో ఏకంగా 18 మంది బాలికలు, మహిళలు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తేల్చారు. ఒంటరిగా కనబడిన నిరుపేద బాలికలకూ, మహిళలకూ మాయమాటలు చెప్పి బంగ్లాలోకి తీసుకెళ్లటం, వారిని హతమార్చటం నేరగాళ్లు అనుసరించిన విధానం. హత్యల తర్వాత మృతదేహాలపై కోలీ, పంధేర్‌లు లైంగికదాడి జరిపేవారనీ, నరమాంస భక్షణ చేసేవారనీ వచ్చిన కథనాలు వెన్నులో వణుకు పుట్టించాయి. మృతదేహాలపై లైంగిక దాడి తర్వాత శరీర భాగాలను ఇంటి వెనకున్న కిటికీ నుంచి విసిరేసేవారని కూడా ఆ కథనాల సారాంశం. ఎప్పటికప్పుడు వీరందరి అదృశ్యంపైనా ఫిర్యాదులొచ్చినా పోలీసులు నిర్లక్ష్యం వహించటంవల్లే ఇన్ని హత్యలు జరిగాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. తీరా ఇన్నేళ్లు గడిచాక పోలీసులు సరైన సాక్ష్యాధారాలను చూపలేకపోయారనీ, వారి దర్యాప్తు ఆద్యంతం అస్తవ్యస్థంగా సాగిందనీ హైకోర్టు తేల్చింది.

వీధిలో ఆడుకుంటున్న పిల్లలకు మురికి కాల్వలో పుర్రె భాగం దొరకటంతో ఈ కేసుల డొంక కదిలింది. ఆ తర్వాత 8 మంది పిల్లల ఎముకలు ఇంటి వెనుక దొరికాయి. నిందితులపై 2009లో బ్రెయిన్ మ్యాపింగ్, నార్కో అనాలిసిస్, సైకలాజికల్ అసెస్‌మెంట్స్ వంటి శాస్త్రీయ పరీక్షలు చేశారని వార్తలొచ్చాయి. 'హఠాత్తుగా నాలో దయ్యం నిద్ర లేచేది. ఎవరినో ఒకరిని మట్టుబెట్టాలన్న వాంఛ పుట్టుకొచ్చేది' అని కోలీ చెప్పినట్టు కూడా మీడియా కథనాలు తెలిపాయి. నిందితులిద్దరిపైనా 19 కేసులు నమోదుకాగా, వీటిని విచారించిన సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 12 కేసుల్లో కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించగా, రెండు కేసుల్లో పంధేర్ దోషిగా తేలాడు. అతనికి కూడా మరణశిక్ష పడింది. దోషులు అప్పీల్ చేసుకోగా యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న ఒక కేసులో మినహా అన్నింటిలోనూ కోలీ నిర్దోషిగా బయటపడ్డాడు. పంధేర్‌కు అన్ని కేసుల నుంచీ విముక్తి లభించింది. వీరిద్దరిపైనా బలమైన సాక్ష్యాధారాలూ లేవని ఉన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.

నోయిడా సెక్టార్‌లోని నిఠారి అప్పట్లో ఒక చిన్న గ్రామం. ఇప్పుడు పట్టణంగా మారింది. మన నేర న్యాయవ్యవస్థ మాత్రం ఎప్పట్లాగే లోపభూయిష్టంగా ఉంది. అలహాబాద్ హైకోర్టు తీర్పు దాన్నే నిర్ధారించింది. మీడియాలో ప్రముఖంగా ప్రచారంలోకొచ్చి, ఆందోళనలు మిన్నంటే కేసుల్లో పోలీసులపై వాటి ప్రభావం, ఒత్తిళ్లు అధికంగా వుంటాయనటంలో సందేహం లేదు.వాటిని సాకుగా చూపి ఆదరాబాదరాగా ఎవరో ఒకరిని నిందితులుగా తేల్చాలనుకోవటం సరికాదు. సాక్ష్యాధారాల సేకరణలో కూడా పోలీసులు కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారనీ, నిందితులపై థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించి తేల్చటానికే ఉత్సాహం ప్రదర్శించారనీ హైకోర్టు తప్పుబట్టిందంటే దర్యాప్తు ఎలా అఘోరించిందో అర్థం చేసుకోవచ్చు. చాన్నాళ్లక్రితం కేంద్ర ప్రభుత్వ కమిటీ మనుషుల అదృశ్యాల వెనక శరీర అవయవాల వ్యాపారం సాగించే సంఘటిత ముఠాల హస్తం ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది. నిఠారి హత్యల విషయంలో ఆ కోణంలో దర్యాప్తు సాగలేదు. థర్డ్ డిగ్రీ విధానాలను ఉపయోగించటం ద్వారా పోలీసులు కేసు తేల్చేశారన్న అభిప్రాయం జనంలో కలిగించవచ్చుగానీ, న్యాయస్థానాల్లో విచారణ సమయానికి ఇవన్నీ మటుమాయమవుతాయి. సంశయాతీతంగా సాక్ష్యాధారాలుండకపోతే, మమ్మల్ని కొట్టి ఒప్పించారని నిందితులు చెబితే చివరికి కేసు వీగి పోతుంది. కేవలం ఒక వ్యక్తి లేదా ఇద్దరు ఇంతమందిని హతమార్చారనీ, మరెవరి ప్రమేయమూ ఇందులో లేదనీ నిర్ధారించాలంటే అందుకు దీటైన సాక్ష్యాధారాలుండాలి. అవి శాస్త్రీయంగా సేకరించాలి. ఎక్కడ అశ్రద్ధ చేసినా, ఏ చిన్న లోపం చోటుచేసుకున్నా మొత్తం కుప్పకూలిపోతుంది. దానికి తోడు ప్రతీకారంతో రగిలిపోతూ తక్షణ న్యాయం కావాలని రోడ్డెక్కే ధోరణులు మొత్తం దర్యాప్తును అస్తవ్యస్థం చేస్తున్నాయి. జనాన్ని సంతృప్తిపరచటం కోసం దొరికినవారిని నిందితులుగా తేల్చి పోలీసులు చేతులు దులుపుకొంటున్నారు. సుప్రీంకోర్టులో ఎటూ సీబీఐ అప్పీల్ చేస్తుంది. అక్కడేమవుతుందన్నది చూడాల్సివుంది. అత్యాధునిక ప్రమాణాలతో భారీ ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం. అంతరిక్షంలో ఘన విజయాలు నమోదు చేస్తున్నాం. కానీ పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దటంలో, దానికి వృత్తిగత నైపుణ్యాలను అలవాటు చేయటంలో విఫలమవుతున్నాం. క్రిమినల్ కేసుల్లో సత్వర దర్యాప్తు, పకడ్బందీ సాక్ష్యాధారాల సేకరణ ప్రాణప్రదం. వాటిని విస్మరిస్తే కేసులు కుప్ప కూలుతాయి. నేరగాళ్లు తప్పించుకుంటారు. నిఠారి నేర్పుతున్న గుణపాఠాలివే.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు
ఆశ్వయుజమాసం, తిథి: శు.సప్తమి రా.7.22 వరకు
తదుపరి అష్టమి, నక్షత్రం: పూర్వాషాఢ సా.6.31 వరకు
తదుపరి ఉత్తరాషాఢ, వర్జ్యం: రా.2.04 నుండి 3.34 వరకు,
దుర్ముహూర్తం: ఉ.5.56 నుండి 7.28 వరకు,
అమృతఘడియలు: ప.1.55 నుండి 3.24 వరకు.

సూర్యోదయం : 5.56
సూర్యాస్తమయం: 5.34
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సమస్య తొమ్మిది నెలలేనా?

అభిప్రాయం



శ్రేయ శ్రీ

ఇటీవలే ఓ వివాహిత 26 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. గర్భం దాల్చిన తొలినాళ్లలోనే అబార్షన్ చేయించుకోవాలని అనుకున్నప్పటికీ కొంతమంది మహిళలు న్యాయ, వైద్యపరమైన అడ్డంకులను దాటలేకపోతున్నారు. వేర్వేరు పరిస్థితుల కారణంగా మహిళలకు లేటైనా అబార్షన్ అవసరమవుతుంది. సరైన సమయంలో వైద్యం అందకపోవడం, లైంగికదాడి, గృహహింస, జైలు వంటివి ఎన్నో దీనికి కారణాలు. గర్భం ధరించిన తరువాత పరిస్థితుల్లో వచ్చే మార్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా మార్గదర్శకాల ప్రకారం... ప్రభుత్వాలు అబార్షన్‌ను నేరంగా పరిగణించడాన్ని నిలిపి వేయాలి. గర్భం వయసుపై పరిమితులు తొలగించాలి.

ప్రత్యేక పరిస్థితుల్లో అబార్షన్ చేయించుకునే విషయంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం 2021లో ఒక తీర్పునిచ్చింది. పిండం వయసు గరిష్ఠంగా 24 వారాలున్నా పీడిత మహిళలు అబార్షన్ చేయించుకునేందుకు వీలు కల్పించింది. వైకల్యమున్నప్పుడు మాత్రమే మెడికల్ బోర్డు సిఫారసుతో అబార్షన్‌కు అనుమతించే పాత చట్టం నుంచి వీరికి విముక్తిని ప్రసాదించింది. సుప్రీంకోర్టు, హైకోర్టుల ముందు అబార్షన్‌కు అనుమతించే విషయంపై అనేక పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో ఈ మార్పులు వచ్చాయి. అంతకుముందు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (ఎంటీపీ) యాక్ట్ (1971) ప్రకారం, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఆర్ఎంపీలు) గర్భం ధరించిన 20 వారాల వరకూ అబార్షన్ చేసేందుకు అనుమతులుండేవి.

2021 నాటి సవరణ తీర్పు తరువాత కూడా చాలామంది మహిళలు వైద్యులు అబార్షన్‌కు నిరాకరించిన సందర్భాల్లో... కోర్టు నిర్దేశించిన సమయం దాటినా అబార్షన్‌కు అనుమతించాలని కోరుతూ న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. ఇటీవలే ఓ వివాహిత మహిళ 26 వారాల వయసున్న గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం, విచారణ తరువాత కోర్టు అందుకు నిరాకరించడం తెలిసిన విషయాలే. పాలిచ్చే సమయంలో కొంతకాలం రుతుస్రావం జరగదు. అయితే ఈ మహిళ పాలిచ్చే సమయంలోనే గర్భం ధరించింది. ఇది సహజం అనుకోవడంతో గర్భం ధరించినట్లు గుర్తించలేకపోయింది. ఏడాది క్రితమే బిడ్డకు జన్మనిచ్చి పోస్ట్‌పార్టమ్ సైకోసిస్‌కు చికిత్స తీసుకుంటున్న ఈ మహిళ మరోసారి గర్భం ధరించడం గమనార్హం. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బి.వి. నాగరత్న ధర్మాసనం అంతకుముందు పిటీషన్‌ను అనుమతిస్తూ, ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)ను ప్రక్రియ చేపట్టాలని నిర్దేశించింది.

2021 సవరణలకు ముందు అబార్షన్ కోసం కోర్టుకు ఎక్కిన కేసుల్లో అత్యధికం మానభంగం లేదా పిండాల వైకల్యం ఉన్నవారికి సంబంధించినవి. పైగా చాలావాటిల్లో గర్భం వయసు 20 వారాల కంటే ఎక్కువే. వేర్వేరు పరిస్థితుల కారణంగా మహిళలకు కొంచెం లేటైనా అబార్షన్ అనేది అవసరమవుతుంది. తొలినాళ్లలోనే అబార్షన్ చేసేందుకు వైద్యపరంగా అవకాశాల్లేకపోవడం వీటిల్లో ఒకటి. లైంగిక దాడి, గృహహింస, జైలు వంటివి ఇతర కారణాలు. గర్భం ధరించిన తరువాత పరిస్థితుల్లో వచ్చే మార్పులు (భాగస్వామి సాయం లేకపోవడం, ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉద్యోగం వంటివి), శారీరక, మానసిక ఆరోగ్యం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. మెనోపాజ్ లేదా లాక్టేషనల్ అమెనోరియా (పాలిచ్చే సమయంలో రుతుస్రావం నిలిచిపోవడం) కూడా అబార్షన్‌కు తగిన కారణాలని చెప్పాలి. అబార్షన్లకు సంబంధించి 2021 నాటి సుప్రీంకోర్టు సవరణ గర్భం తాలూకూ వయో పరిమితిని పెంచింది మినహా ఇతర మార్పులేవీ చేయలేదు. దీనివల్ల ప్రయోజనం కొద్దిమందికే. తల్లి ప్రాణాలు కాపాడాల్సిన పరిస్థితి వస్తే ఓ ఆర్ఎంపీ ఏ దశలోనైనా గర్భాన్ని తొలగించేందుకు అవకాశం ఉండగా చాలామంది కేసుల భయంతో ఆ పని చేసేందుకు జంకుతున్నారు. ఫలితంగా మహిళలు గత్యంతరం లేని పరిస్థితుల్లో కోర్టు మెట్లు ఎక్కాల్సి వస్తోంది. కోర్టులకు వెళ్లడం ఇష్టం లేని వారైతే గర్భాన్ని కొనసాగిస్తున్నారు లేదా ముతక పద్ధతులతో అబార్షన్‌కు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.



గర్భం దాల్చిన తొలినాళ్లలోనే అబార్షన్ చేయించుకోవాలని అనుకున్నప్పటికీ కొంతమంది మహిళలు న్యాయ, వైద్యపరమైన అడ్డంకులను దాటలేకపోతున్నారు. పలుమార్లు వైద్యపరీక్షల అవసరం ఉండటం కూడా ప్రతిబంధకంగా మారుతోంది. ఒకవేళ న్యాయస్థానాన్ని ఆశ్రయించినా న్యాయవాదుల ఇబ్బందికరమైన ప్రశ్నలను ఎదుర్కోవడం కూడా ఒక సమస్య. గత వారం సుప్రీంకోర్టులోనూ ఇలాంటి స్థితి ఎదురు కావడం చెప్పుకోవాల్సిన అంశం. అబార్షన్ కోరిన మహిళ మానసిక పరిస్థితి బాగాలేదనీ, కౌన్సెలింగ్ తీసుకోవాలనీ పలుమార్లు న్యాయవాదులు సూచించారు. ఇంతటి కష్టానికి, ఇబ్బందికి ఓర్చినా తుది ఫలితం అనుకూలంగా ఉంటుందన్న గ్యారెంటీ లేకపోవడం గమనార్హం. అయితే ఒక్క విషయం. ఇతర దేశాలతో పోలిస్తే అబార్షన్‌కు సంబంధించి భారతీయ చట్టాలు కొంత ఉదారంగానే ఉన్నాయని చెప్పాలి. అయినా అంతర్జాతీయ మానవ హక్కుల ప్రమాణాలు, అబార్షన్‌లో అత్యుత్తమ విధానాల విషయంలో మాత్రం అంత గొప్పగా ఏమీ లేవన్నదీ సుస్పష్టం.

గత ఏడాది 'ఎక్స్' వర్సెస్ ఢిల్లీ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి మధ్య జరిగిన ఒక కేసు విషయంలో వైద్యపరమైన చట్టాలను అవసరాలకు తగ్గట్టుగా అర్థ వివరణ తీసుకోవచ్చునని సుప్రీంకోర్టు సూచించింది. ఆ కేసులో 24 వారాల వయసు గర్భంతో ఉన్న అవివాహిత మహిళకు అబార్షన్ చేయించుకునే హక్కు కల్పించింది. ఈ కేసులో సుప్రీంకోర్టు ఆ మహిళకు ఉన్న హక్కుల ఆధారంగా వైద్యపరమైన పరీక్షలకు అతీతంగా నిర్ణయం తీసుకోవడం, ఎంటీపీ చట్టాలపై లక్ష్యాధారిత అర్థ వివరణ తీసుకోవడం గమనార్హం. మహిళల వాస్తవిక జీవన పరిస్థితులు, సామాజిక వాస్తవాలను అర్థం చేసుకుని మరీ సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుందని అనుకోవాలి.

అబార్షన్‌కు సంబంధించి ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం... ప్రభుత్వాలు అబార్షన్‌ను నేరంగా పరిగణించడాన్ని నిలిపివేయాలి. గర్భం వయసుపై పరిమితులు, ఇతర నియంత్రణలను కూడా తొలగించాలి. దీనివల్ల అందరికీ వివక్ష లేని అబార్షన్ సేవలు అందుతాయి. ఏ సమయంలోనైనా సురక్షితంగా గర్భాన్ని తొలగించేందుకు ఉన్న పద్ధతులను ఉపయోగించాలని కూడా ఈ మార్గదర్శకాలు సూచించాయి. అబార్షన్‌పై అడ్డంకులు విధానపరమైన అడ్డంకులుగా మారుతున్నాయనీ, ఏ రకమైన శాస్త్రీయ ఆధారాలు లేనివిగా మారాయనీ కూడా అవి వ్యాఖ్యానించాయి.

గత వారం జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ బి.వి. నాగరత్నల ముందు విచారణకు వచ్చిన కేసులో జస్టిస్ నాగరత్న, జస్టిస్ హిమా కోహ్లీ తీర్పుతో విభేదించిన విషయం తెలిసిందే. 'ఎక్స్' కేసును ప్రస్తావించిన జస్టిస్ నాగరత్న గర్భం విషయంలో ఆ మహిళకు ఉన్న హక్కును గుర్తు చేశారు. మహిళ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ఆ గర్భం అవాంఛితమైతే తొలగించుకునే హక్కు ఆ మహిళకు ఉందని స్పష్టం చేశారు. గర్భాన్ని కొనసాగించాలని కోరడం ఆ మహిళ ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం అవుతుందనీ, ఇది ఆర్టికల్ 21, 15 (3)లను అతిక్రమించినట్లు అనీ వివరించారు. అయితే చివరకు ఈ మహిళకు 'ఎక్స్' మాదిరిగా అబార్షన్ చేయించుకునే అవకాశం కలగకపోవడం గమనార్హం. 'ఎక్స్' కేసులో అవాంఛిత గర్భం తాలూకూ ప్రభావాన్ని అర్థం చేసుకున్న కోర్టు... ఇంకో మహిళ విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరించింది. అబార్షన్‌ను తొమ్మిది నెలల వ్యవహారానికి పరిమితం చేసేసింది. అవాంఛిత గర్భం కారణంగా ఆ మహిళ కాన్పు తరువాత కూడా ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నది గుర్తించకపోవడం దురదృష్టకరం. వాదనల సందర్భంగానూ న్యాయమూర్తులు, ప్రభుత్వం పలుమార్లు ఈ కేసుకు ఇతర కేసులకు మధ్య తేడాలను ఎత్తి చూపే ప్రయత్నం చేశారు. అబార్షన్‌కు గల కారణాల విలువ ఒకరికి ఎక్కువ? ఇంకొరికి తక్కువగా ఉంటాయా?

వ్యాసకర్త బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్ఎల్ఎస్ఐయూ) బోధకులు

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

ఒక ఆశ



మా పొరుగువాళ్లు ఇప్పుడే నేను పాలస్తీనియన్ అని తెలుసుకుని, తర్వాతి నిరసన ప్రదర్శన ఎప్పుడో తమకు చెప్పమన్నారు. అంతులేని వినాశనంలో చిన్నపాటి సంఘీభావం.

– రెమీ కనాజీ, (న్యూయార్క్) కవి

ఆగాలి కాల్పులు



గాజాలో కాల్పుల విరమణ కోసం బైడెన్ ప్రభుత్వం ఒత్తిడి తేవాలని వందలాది యూదులు నిరసనలు జరిపారు. 'క్యాపిటల్' (యూఎస్) దగ్గర నిరసన చేస్తూ అరెస్టు అయిన 300 మంది యూదుల్లో నేనూ ఒకరిగా ఉన్నందుకు గర్వపడతాను.

– ఎమిలీ వైల్డర్, యాక్టివిస్ట్

చెప్పకోవడానికే...



ప్రపంచ కప్‌లో సచిన్ టెండుల్కర్ చాలా 100లు కొట్టాడు. అయినప్పటికీ, బాగా ఇష్టంగా గుర్తుండిపోయేది 98 (2003 ప్రపంచ కప్; పాకిస్తాన్‌తో). ధోనీ కొట్టిన చాలా సెంచరీలు మరిచిపోతాం. కానీ 91 నాట్ ఔట్ (2011 ప్రపంచ కప్ ఫైనల్; శ్రీలంకతో) మరిచిపోగలమా? ఈ మైలురాళ్లు అర్థం లేనివి.

– నితిన్ సుందర్, క్రికెట్ రచయిత

హీరోలకు థాంక్యూ



ఈ ఏడాది విదేశాల్లో స్మరణీయ విజయాలను సొంతం చేసుకున్న 'రా', ఇంకా ఇతర శాఖల సైలెంట్ హీరోలకు ప్రశంసగా ఈ ట్వీట్! మీ విజయాలు ఎప్పటికీ బహిరంగంగా అంగీకరించలేనివి. కానీ మీ వైఫల్యాలను మాత్రం బహిరంగంగా విచ్ఛేదించి చూస్తారు. భారత సాహసిక సైనికులకు ధన్యవాదాలు.

– అభిజిత్ అయ్యర్ మిత్రా, విశ్లేషకుడు

అంటే హుషారే!



ఒకసారి, 'కొంచెం నెమ్మదిగా ఆడు, క్రీజులో ఉండు' అని నేను చెప్పగానే, 'ఓకే' అన్నాడు; తర్వాతి బంతినే ఫోర్ కొట్టాడు. నేను చెప్పిందానికి పూర్తి విరుద్ధంగా చేసే మనిషికి హేపీ బర్త్ డే. కాబట్టి, ఇలా చెప్తున్నా: వీరూ (వీరేంద్ర సెహ్వాగ్), నీకు బోరింగ్ బర్త్ డే జరగాలి.

– సచిన్ టెండుల్కర్, మాజీ క్రికెటర్

ఈమాత్రం తెలీదా?



అక్టోబర్ 7 నాటి జనవధకు ఇజ్రాయిల్ ఇలా స్పందిస్తుందని తెలిసీ హమాస్ ముందుకు వెళ్లిందంటే, గాజా పాలస్తీనియన్ల రక్తం హమాస్ చేతులకు అంటుకున్నట్టు. ఇజ్రాయిల్ ఇలా స్పందిస్తుందని ఊహించలేదంటే హమాస్ మూర్ఖపుదనుకోవాలి. ఏ రకంగానైనా పాలస్తీనాకు నాయకత్వం వహించడానికి హమాస్ తగినది కాదు.

– హుస్సేన్ అబ్దుల్–హుస్సేన్, రీసెర్చ్ ఫెలో

ఆగదు పోరాటం



ఇటీవలి హెచ్.డి. దేవెగౌడ వ్యాఖ్యలకు నేను పూర్తిగా విస్మయం చెందాను. జేడీఎస్–బీజేపీ కూటమికి నేను మద్దతిస్తానన్న ఆలోచన అసలు రావడమే భ్రాంతిమయ కల్పనకు తక్కువేమీ కాదు. దేవెగౌడ్ లాంటి సీనియర్ నాయకుడు ఇలాంటి అబద్ధాలను సృష్టించడం సిగ్గుచేటు. సంఘ్ పరివార్‌కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతూనే ఉంటుంది.

– పినరయి విజయన్, కేరళ ముఖ్యమంత్రి

ఇన్ బాక్స్


అమరవీరులకు జోహార్లు

భారత, చైనా సరిహద్దులో 1959లో జరిగిన ఓ సంఘటనలో దేశ భద్రత కొరకు ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని 'పోలీస్ సంస్మరణ దినం'గా జరుపుకొంటున్నాం. ఈ సంవత్సరం నుండి ఈ సంస్మరణ దినాన్ని 'పోలీస్ ఫ్లాగ్ డే'గా కూడా అక్టోబర్ 21 తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహ శక్తుల చేతుల్లో 264 మంది పోలీసులు అమరులయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఒక్కరికి కూడా ప్రాణాపాయం జరగ లేదు. అసలు, తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రంలో కేవలం ఒక పోలీసు అధికారి మాత్రమే తీవ్రవాదుల చేతిలో మరణించారనేది గమనార్హం. రాష్ట్రావిర్భావ అనంతరం పీపుల్స్ ఫ్రెండ్లీగా, 'పోలీసులు అంటే ప్రజల సేవకులు, ప్రజలే మాకు బాస్‌లు' అనే విశ్వాసం కలిగే విధంగా పోలీస్ శాఖ ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఆధునిక టెక్నాలజీతో పోలీస్ శాఖను ఆధునీకీకరించడం అందులో ఒకటి. మొత్తం మీద రాష్ట్రావతరణ తరువాత శాంతి భద్రతలు పెద్ద ఎత్తున మెరుగుపడటంలో పోలీసుల పాత్ర అమోఘమని చెప్పాలి.

పోలీసు వృత్తి అంటేనే త్యాగాలకు ప్రతీక. ఈ విషయాన్ని పోలీసు సిబ్బంది తమ మనస్సులో ఉంచుకోవాలి. ప్రజలకు శాంతి భద్రతలు అందించే క్రమంలో ఎప్పటికప్పుడు స్ఫూర్తివంతంగా పనిచేయడం అమర పోలీసులకు అందించే అసలైన నివాళి అవుతుంది.

– కన్నెకంటి వెంకట రమణ, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి
(అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం)

సిరివెన్నెల సమగ్ర సాహిత్యం




ప్రముఖ సినీ గీత రచయిత, 'పద్మశ్రీ' సిరివెన్నెల సీతారామశాస్త్రి కలం నుండి జాలువారిన సినీసాహిత్యం (నాల్గు సంపుటాలు: సినిమా పాటలు), సినీయేతర సాహిత్యం (రెండు సంపుటాలు) మొత్తం ఆరు సంపుటాలను సిరివెన్నెల కుటుంబ సభ్యుల సహకారంతో 'తానా' సంస్థ సాహిత్యవిభాగం – 'తానా ప్రపంచ సాహిత్య వేదిక' ప్రచురించింది.

తానా అధ్యక్షులు (2021–2023) అంజయ్య చౌదరి లావు నిర్వహణలో, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా॥ ప్రసాద్ తోటకూర గౌరవ సంపాదకులుగా, ప్రముఖ సాహితీవేత్త కిరణ్‌ప్రభ ప్రధాన సంపాదకులుగా ఈ గ్రంథాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు 'సిరివెన్నెల సీతారామశాస్త్రి సమగ్ర సాహిత్యం' ఆరు సంపుటాలు ఇటు అమెరికాలోనూ, అటు భారతదేశంలోనూ లభ్యమవుతున్నాయి.

దీర్ఘ కవితల నుండి దీర్ఘ కావ్యం దాకా...

సందర్భం



రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి


'తెలంగాణ కవులు సోక్రటీస్ వారసులు.'
– (జూలూరు పథం: పుట 43)

తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీ శంకర్ రాస్తే దీర్ఘకవితే రాస్తారు అని రూఢి అయ్యింది. 'ఎలియాస్', 'పాదముద్ర', 'చెకిముకిరాయి', 'నాలుగో కన్ను' నుండి దాదాపు 20 దీర్ఘ కవితలు రాసిన కవి గౌరీశంకర్. వాటి పరిణతి రూపంగా ఇప్పుడు 'జూలూరు పథం' వచన మహాకావ్యం రాశారు. ఇది 200 పుటల కావ్యం. ఇది 'తెలంగాణ' (కుందుర్తి),' నా దేశం నా ప్రజలు' (శేషేంద్ర), 'కొయ్యగుర్రం' (నగ్నముని), 'ఆసుపత్రి గీతం' (కె. శివారెడ్డి), 'విశ్వంభర' (సినారె), 'జలగీతం' (ఎన్. గోపి) వంటి వచన మహాకావ్యాల కోవకు చెందిన కావ్యం.

'జూలూరు పథం' కావ్య విశిష్టత కేవలం దీర్ఘ కావ్యం కావడమే కాదు, అది ఆయన స్వీయ చరిత్రాత్మక కావ్యం. గుర్రం జాషువ తన జీవితాన్ని 'నా కథ' అని పద్యకావ్యంగా రాశారు. శీలా వీర్రాజు తన జీవితాన్ని 'పడుగు పేకల మధ్య జీవితం' అన్న వచన కావ్యంగా రాశారు. ఆ తానులో గౌరీశంకర్ తన జీవితాన్ని వచన కావ్యంగా రాశారు.

ఇది కేవలం గౌరీశంకర్ సొంతగోల వర్ణనకే పరిమితమైన కావ్యం కాదు. ఇందులో ఆయన జీవిత చిత్రణ కొంతభాగమే. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజాయుద్ధ వర్ణనే 'జూలూరు పథం'గా రూపుదిద్దుకొంది. తెలంగాణ తన నేలలో తాను పరాయీకరణకు గురై ఇతర ప్రాంతాల దోపిడీకి గురై తనను తాను విముక్తం చేసుకొని, తన రాష్ట్రం తాను ఏర్పాటు చేసుకున్న క్రమానికి ఈ కావ్యం విమర్శనాత్మక కళాత్మక ప్రతిబింబం.

'తెలంగాణలో ఒక్కొక్కరు ఒక మహాకావ్యం' అని తెలంగాణ ఔన్నత్యాన్ని నిర్వచించారు గౌరీశంకర్. కవి, కవిత్వం అంటే ఏమిటో వర్ణించి, తెలంగాణ కవుల సౌందర్యాన్ని నోరారా వర్ణించి తన జీవితాన్ని క్లుప్తంగా పరిచయం చేశారు మొదట.



'జై తెలంగాణ అంటే నా జన్మ ధన్యమైంది' అని పులకరించిపోతారు కవి. జై తెలంగాణ అంటేనే భార్య మెడలో తాళి కడతానన్న వరుని సంఘటనను పరిచయం చేశారు. 1956 అక్టోబర్ 31న అర్ధరాత్రి జరిగింది కొత్త ఆధిపత్యమని, కొత్త ఆక్రమణ అని నిర్వచించి దాని ముద్దుపేరు 'సమైక్యత' అని తన కంఠాన్ని స్పష్టంగా వినిపించారు. తెలంగాణ ఆహారం, తెలంగాణ సంస్కృతి ఈ కావ్యంలో కావ్య గౌరవం పొందాయి. తనను కవిగా, ఉద్యమకారునిగా నిలబెట్టిన తెలంగాణ గడ్డను గౌరీశంకర్ కృతజ్ఞతతో కీర్తించారు. కవిగా కవిత్వ శక్తి తెలిసిన గౌరీశంకర్, కవిత్వం ఏమి సాధిస్తుందంటే 'ఒక రాష్ట్రాన్ని సాధించి పెడ్తది' అన్నారు. తెలంగాణ రాష్ట్రోద్యమంలో కళారంగం నిర్దేశించిన చారిత్రక పాత్రను కవి గర్వంగా వర్ణించారు. 'తెలంగాణ కవులు విముక్తి పోరు వారసులు' అని నిర్వచించారు. తెలంగాణ రాష్ట్రోద్యమం విజయం సాధించడాన్ని 'యుద్ధ మిప్పుడు గెలిచిన కల' అని పరవశించి చెప్పారు.

గౌరీశంకర్ కవిత్వం ఒక ఉప్పెనలాగా ఉంటుంది. ఆవేశం, ఆవేదన, ఆగ్రహం ముప్పేట దాడితో ఆయన కవిత్వం నడుస్తుంది. మార్క్సిజం, అంబేద్కరిజం సమన్వయ సిద్ధాంతంగా సాగుతున్న తీరును కవిత్వీకరించారు. ఆయన నడిగూడెం వడ్లబజారు నుంచి ప్రారంభించి అస్తిత్వ సాహిత్య ఉద్యమ జెండాలను పట్టుకుని తెలంగాణ నడిబొడ్డు నడిగడ్డ దాకా దీర్ఘకవితల్ని నడిపించాడు. తెలుగు సాహిత్యంలో దీర్ఘకవితల పథం 'జూలూరు పథం.'

వ్యాసకర్త సాహితీ విమర్శకులు
(రేపు హైదరాబాద్ రవీంద్రభారతిలో 'జూలూరు పథం' ఆవిష్కరణ)

నవరాత్రులు

నవరాత్రుల్లో తొమ్మిది అనేది చాలా విశిష్టమైనది. గర్భస్థ శిశువుగా ఉండేది తొమ్మిది మాసాలు. తొమ్మిది రోజులు శ్రద్ధతో పూజిస్తే గర్భవాసం మళ్లీ పొందక్కర్లేదు. కాశీలో 9 మాసాలో, 9 వారాలో, 9 రోజులో, కనీసం 9 రాత్రులో ఉండాలంటారు. నవగ్రహాలకు కూడా సంకేతమే. లోకంలో మనుషులంతా ఈ తొమ్మిది గ్రహాల కారకత్వాల లక్షణాలలోనే ఇమిడిపోతారు కాబట్టి తొమ్మిది రోజులు అమ్మవారిని ప్రార్థించడం ద్వారా నవగ్రహాల అనుగ్రహాన్ని పొందగలుగుతాము. తద్వారా మళ్లీ జన్మించనక్కరలేని పరిస్థితిని కల్పించుకో గలుగుతాము.

నవగ్రహాల్లో రాహు కేతువులను మినహాయిస్తే మిగిలిన ఏడు గ్రహాలు మనలోని ఏడు చక్రాలకు సంకేతం. ఈ ఏడు చక్రాలు శక్తిమంతమై సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతాము. ఇలా శక్తిని ఇంకా పెంచుకోగలిగితే కుండలినీ ప్రసారం బాగా జరిగి దైవత్వాన్నీ, అలాగే మోక్షాన్నీ సాధించడానికి ఉపయోగపడుతుంది. ఎలాగంటే అమ్మవారిని పూజించేటప్పుడు 'నేనే అమ్మవారిని' అన్న ఏకాత్మ భావన పొందడం ద్వారా దైవత్వ సాధనకు ఉపకరిస్తుంది.

కలశ స్థాపన అనేది పరిపూర్ణతకు సంకేతం. విగ్రహంలో జీవాన్ని సాక్షాత్కరింప చేసుకోవడానికి ప్రత్యేకంగా కలశంలో నీళ్లు పెట్టి, పండ్లు పెట్టి ప్రార్థన చేయడం చాలా మంచిది.

ఇలా నవ విధాలుగా సమస్త ప్రాకృతిక జీవశక్తితో మనల్ని రీఛార్జ్ చేసుకోవడమే నవ రాత్రుల పరమార్థం!

– ఆచార్య సి. వి. బి. సుబ్రహ్మణ్యం

క్లుప్తంగా...

అవతలి పక్షంతో సంప్రదింపులా?

న్యూఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా పరువు నష్టం కేసులో అవతలి పక్షంతో సంప్రదింపులకు దిగినందుకు ఆమె తరపు సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణన్‌ను ఢిల్లీ హైకోర్టు మందలించింది. దాంతో ఆయన కేసు నుంచి తప్పుకున్నారు. లోక్‌సభలో పారిశ్రామికవేత్త అదానీ గ్రూప్‌పై ప్రశ్నలడిగేందుకు వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని నుంచి మహువా డబ్బులు తీసుకున్నారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే, సుప్రీంకోర్టు లాయర్ జై అనంత్ దేహద్రాయ్ తదితరులు ఆరోపించడం తెలిసిందే. వారిపై ఆమె పరువు నష్టం దావా వేశారు. లాయర్ నారాయణన్ గురువారం తనకు ఫోన్ చేసి, ఆమెపై దాఖలు చేసిన సీబీఐ ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని కోరినట్టు దేహద్రాయ్ హైకోర్టుకు తెలిపారు. దాంతో న్యాయమూర్తి జస్టిస్ సచిన్ దత్తా ఆగ్రహించారు. ''ఇది విని నేను నిజంగా షాకయ్యాను. ఇలా మధ్యవర్తిత్వం చేసేందుకు ప్రయత్నిస్తే ఈ కేసులో వాదించేందుకు మీరెలా అర్హులవుతారు?''అని ప్రశ్నించారు. దేహద్రాయ్, మహువా కొంతకాలం పాటు సహజీవనం చేసినట్టు తృణమూల్ వర్గాలు చెబుతుంటాయి. ఆయన తమ ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించేందుకు ప్రయత్నించారని, అసభ్యకర మెసేజీలు పంపుతున్నారని, చోరీకి యత్నించారని గత ఆర్నెల్లలో మహువా పలు కేసులు పెట్టారు.

నేడు స్వదేశానికి నవాజ్ షరీఫ్

లాహోర్: పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్(73) దాదాపు నాలుగేళ్ల తర్వాత శనివారం స్వదేశానికి రానున్నారు.లండన్ నుంచి దుబాయ్‌కి, అక్కడి నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు చేరుకున్నారు. అక్కడి నుంచి చార్టెర్డ్ విమానంలో శనివారం పాకిస్తాన్‌కు చేరుకుంటారు. లాహోర్‌లో శనివారం సాయంత్రం తమ పార్టీ పాకిస్తాన్ ముస్లిం లీగ్ -నవాజ్(పీఎంఎల్-ఎన్) నిర్వహించే బహిరంగ సభలో షరీఫ్ పాల్గొంటారు. అయితే, ఆయన భద్రతకు ముప్పు ఉందన్న నిఘా సమాచారం మేరకు పంజాబ్ పోలీస్ యంత్రాంగం హై అలెర్ట్ ప్రకటించింది.

రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరణపై పిల్ కొట్టివేత

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. పిల్ వేసిన న్యాయవాది అశోక్ పాండేకు రూ.1 లక్ష జరిమానా విధించింది. రాహుల్ ఎంపీ సభ్యత్వ పునరుద్ధరణ కారణంగా పిటిషనర్ ప్రాథమిక హక్కులకు ఎటువంటి భంగం కలుగలేదని, చట్టప్రక్రియను పిటిషనర్ ఉల్లంఘించారని జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ధర్మాసనం పేర్కొంది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్ పదవీ విరమణ

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్ రిటైరయ్యారు. ఆఖరి పనిదినమైన శుక్రవారం ఆయనకు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ మాట్లాడుతూ..న్యాయవ్యవస్థ కోసం ముఖ్యంగా రాజ్యాంగ సంబంధ అంశాల్లో ఆయన అందించిన సేవలు నిరుపమానమని కొనియాడారు. 1979 నుంచి ఆయనతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆదిష్ అగర్వాల్ పాల్గొన్నారు. 2019 సెప్టెంబర్ 23న జస్టిస్ భట్ సుప్రీంకోర్టులో నియమితులై నాలుగేళ్లపాటు సేవలందించారు. పలు చారిత్రక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. 1958లో మైసూరులో జన్మించిన జస్టిస్ భట్ 1982లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్నారు.

కేసుల పరిష్కారం ఆలస్యమైతే

న్యాయవ్యవస్థపై కక్షిదారులకు విశ్వాసం తగ్గుతుంది

న్యూఢిల్లీ: న్యాయ ప్రక్రియ నత్తనడకన సాగితే కక్షిదారులు నిరుత్సాహానికి గురవుతారని సుప్రీంకోర్టు పేర్కొంది. కొన్ని కేసులు 50 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయన్న విషయంపై విస్మయం వ్యక్తం చేసింది. పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యూపీల్లో 65 ఏళ్లకు పైగా అపరిష్కృతంగా కేసులుండటాన్ని ప్రస్తావించింది. పెండింగ్ కేసులను త్వరితి గతిన పరిష్కరించాలంటూ ఆయా రాష్ట్రాల హైకోర్టులకు శుక్రవారం 11 మార్గదర్శకాలను జారీ చేసింది.

కాన్సులేట్ సేవలు నిలిపేసిన కెనడా

న్యూఢిల్లీ: ఖలిస్తానీ వేర్పాటువాది హర్‌ప్రీత్‌సింగ్ నిజ్జర్ హత్య విషయమై భారత్, కెనడా మధ్య నెలకొన్న విభేదాలు కొత్త మలుపు తిరుగుతున్నాయి. కెనడాలోని మన దౌత్యవేత్తలను ఆ దేశం బహిష్కరించడం, బదులుగా 41 మంది దౌత్యవేత్తలను దేశం వీడాల్సిందిగా కేంద్రం ఆదేశించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో చండీగఢ్, ముంబై, బెంగళూరుల్లోని కాన్సులేట్లలో ఇన్ పర్సన్ సేవలను నిలిపేయాలని కెనడా నిర్ణయించింది. విదేశాంగ మంత్రి మెలానీ జోలీ గురువారం ప్రకటించారు. 41 మంది దౌత్య సిబ్బందిని వెనక్కు పిలవాల్సి రావడంతో సిబ్బంది కొరత ఏర్పడ్డ కారణంగా ఈ చర్యకు దిగాల్సి వచ్చిందని ఆమె చెప్పడం విశేషం. ప్రస్తుతం 21 మంది కెనడా దౌత్యవేత్తలు, వారి కుటుంబాలు మాత్రమే భారత్‌లో ఉన్నట్టు వివరించారు. భారత్‌లో థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ల ద్వారా కొనసాగుతున్న 10 వీసా దరఖాస్తు కేంద్రాలపై తమ నిర్ణయం ప్రభావం పడబోదని తెలిపారు. ఇంతేకాకుండా, చండీగఢ్, ముంబై, బెంగళూరుల్లోని కాన్సులేట్లలో ఇన్ పర్సన్ సేవలను నిలిపేయడమే గాక, ఆ నగరాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలంటూ కెనడా తాజాగా తమ పౌరులకు అడ్వైజరీ కూడా జారీ చేసింది.

గాజాలో తీరని వ్యథ

ఆగని ఇజ్రాయెల్ వైమానిక దాడులు | దక్షిణ గాజా నుంచి వెనక్కి వస్తున్న జనం

- క్షతగాత్రులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు
- గాజాలో 4,137కి చేరిన మృతుల సంఖ్య
- ఇజ్రాయెల్‌లో 1,400 మందికిపైగా బలి

ఖాన్ యూనిస్/టెల్ అవీవ్/వాషింగ్టన్: ఇజ్రాయెల్-హమాస్ మధ్య అనూహ్యంగా మొదలైన యుద్ధం సాధారణ పాలస్తీనియన్ల ఉసురు తీస్తోంది. బతికి ఉన్నవారికి కడుపు నిండా అన్నం లేదు, కంటికి నిద్రలేదు. ఆకలి, అగచాట్లే మిగులుతున్నాయి. సేఫ్‌జోన్ అని భావించే దక్షిణ గాజాలో కూడా ఇప్పుడు భద్రత లేకుండాపోయింది. ఇజ్రాయెల్ సైన్యం ఆదేశాలతో ఉత్తర గాజా నుంచి దక్షిణ గాజాకు వలస వెళ్లిన జనం మళ్లీ వెనక్కి వచ్చేస్తున్నారు. దక్షిణ గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు ఉధృతంగా కొనసాగుతుండడమే ఇందుకు కారణం. శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ గాజాపై విరుచుకుపడింది. క్షిపణుల వర్షం కురిపించింది. ప్రధానంగా ఖాన్ యూనిస్ నగరంలో నష్టం అధికంగా జరిగింది. హమాస్‌కు చెందిన 100కుపైగా టార్గెట్లపై దాడులు చేశామని, మిలిటెంట్ల సొరంగాలు, ఆయుధ డిపోలను ధ్వంసం చేశామని ప్రకటించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం శుక్రవారం 14వ రోజుకు చేరింది. ఇరు వైపులా ప్రాణ, ఆస్తి నష్టం పెరుగుతోంది. ఈ యుద్ధంలో గాజాలో ఇప్పటివరకు 4,137 మంది మృతిచెందారని, 12,500 మందికిపైగా జనం క్షతగాత్రులుగా మారారని గాజా ఆరోగ్య శాఖ తెలియజేసింది. మరో 1,300 మంది ఇంకా శిథిలాల కిందే ఉన్నారని, వారు బతికి ఉన్నారో లేదో చెప్పలేమని వెల్లడించింది. హమాస్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో 1,400 మందికిపైగా జనం మరణించారు. మిలిటెంట్ల ఆధీనంలో 203 మంది బందీలు ఉన్నట్లు గుర్తించామని ఇజ్రాయెల్ అధికారులు చెప్పారు.

గాజాలో సేఫ్ జోన్లు లేవు

తమ లక్ష్యం కేవలం హమాస్ మిలిటెంట్లు మాత్రమేనని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి యోవ్ గల్లాంట్ చెప్పారు. గాజాలో హమాస్ గ్రూప్‌ను నిర్మూలించిన తర్వాత సాధారణ ప్రజలను తమ నియంత్రణలోకి తీసుకురావాలన్న ఉద్దేశం ఏదీ లేదని అన్నారు. గాజాలో ఇప్పుడు సేఫ్ జోన్లు అంటూ ఏవీ లేవని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి నిర్ దినార్ చెప్పారు. గాజా అంతటా మిలిటెంట్ల స్థావరాలు, సొరంగాలు ఉన్నాయని, వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ సైన్యం ఇప్పుడు దక్షిణ గాజాపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో అక్కడ పరిస్థితులు దిగజారుతున్నాయని, జనజీవనం స్తంభించిపోతోందని, ఉత్తర గాజా నుంచి వచ్చినవారు వెనక్కి మళ్లుతున్నారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం అధికార ప్రతినిధి రవీనా శామ్‌దాసానీ చెప్పారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడుల కారణంగా క్షతగాత్రుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. గాజాలోని ఆసుపత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. పరిమితంగా ఉన్న ఔషధాలు ఏ మూలకూ చాలడం లేదు. హాస్పిటళ్లలో కరెంటు లేకపోవడంతో డాక్టర్లు మొబైల్ ఫోన్ల వెలుగులో ఆపరేషన్లు చేస్తున్నారు. ఈజిప్టు నుంచి ఔషధాలు, నిత్యావసరాలు దిగుమతి చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నామని గాజా అధికారులు చెప్పారు.

ఇద్దరు అమెరికన్ల విడుదల!

తమ ఆధీనంలో ఉన్న బందీల్లో ఇద్దరు అమెరికన్లను విడుదల చేశామని హమాస్ సైనిక విభాగం అధికార ప్రతినిధి ఒకరు శుక్రవారం ప్రకటించారు. మానవతా దృక్పథంతో వారిని వదిలేసినట్లు తెలిపారు. అయితే, హమాస్ చెర నుంచి ఇద్దరు అమెరికన్లు విడుదలయ్యారా? లేదా? అనేది అమెరికా ప్రభుత్వం ఇంకా నిర్ధారించలేదు. హమాస్ ఆధీనంలో దాదాపు 200 మంది బందీలు ఉన్నట్లు సమాచారం.

క్షిపణులు, డ్రోన్లను కూల్చివేసిన అమెరికా సైన్యం

మధ్యప్రాచ్యంలో అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాద సంస్థలు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగిస్తున్నాయి. గురువారం ఇజ్రాయెల్ దిశగా దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్లను ఉత్తర ఎర్ర సముద్రంలోని తమ యుద్ధనౌక యూఎస్ఎస్ కార్నీ కూల్చివేసిందని అమెరికా సైన్యం వెల్లడించింది. యెమెన్‌లోని హౌతీ ఉగ్రవాద శక్తులు ఈ ఆయుధాలను ప్రయోగించాయని ఆరోపించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలైన తర్వాత అమెరికా నుంచి జరిగిన తొలి ప్రతిదాడి ఇదే కావడం గమనార్హం.

హమాస్ అగ్రనేత హసన్ యూసఫ్ అరెస్టు

హమాస్ మిలిటెంట్ సంస్థ అధికార ప్రతినిధి హసన్ యూసఫ్‌ను గురువారం వెస్ట్ బ్యాంక్‌లో అరెస్టు చేసినట్లు ఇజ్రాయెల్ అంతర్గత భద్రతా సంస్థ షిన్‌బెట్ ప్రకటించింది. వెస్ట్‌బ్యాంక్‌లో నిర్వహించిన దాడుల్లో హమాస్‌కు చెందిన 60 మంది కీలక సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేసింది. హమాస్ కోసం హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న ఆరోపణలపై హసన్ యూసఫ్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించింది.



హసన్ యూసఫ్ పాలస్తీనాలో ప్రభావవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం హమాస్ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నాడు. వెస్ట్‌బ్యాంక్ చట్టసభలో సభ్యుడుగా వ్యవహరిస్తున్నాడు. హసన్ యూసఫ్ గతంలో 24 ఏళ్లు జైల్లో ఉన్నాడు. అంతర్జాతీయ మీడియాలో హమాస్ ప్రతినిధిగా ప్రముఖంగా కనిపించేవాడు.



ఇజ్రాయెల్ దాడుల్లో గాయపడి ఖాన్ యూనిస్‌లోని నాసెర్ ఆస్పత్రికి చేరిన చిన్నారి



ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ధ్వంసమైన గాజా సిటీలోని భవనాలు

ఇజ్రాయెలీలకు వీసా లేకుండా అమెరికా యానం

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం చాలారోజులు కొనసాగే అవకాశం ఉండడంతో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ ప్రజల కోసం వీసా రద్దు పథకాన్ని ప్రకటించింది. దీని ప్రకారం ఇజ్రాయెలీలు వీసాకు దరఖాస్తు చేసుకోకుండానే అమెరికాకు చేరుకొని, 90 రోజులపాటు ఇక్కడ నివసించవచ్చు. ఈ పథకం గురువారం నుంచే అమల్లోకి వచ్చిందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకటించింది.

డ్రగ్స్ మత్తులో ఇజ్రాయెల్‌పై మిలిటెంట్ల దాడి!

హమాస్ మిలిటెంట్లు ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేశారు. వారు ఆ సమయంలో మాదక ద్రవ్యాల మత్తులో ఉన్నారని 'ద జెరూసలేం పోస్టు' పత్రిక వెల్లడించింది. కాప్టాగాన్ అనే డ్రగ్స్ మాత్రలు తీసుకున్నారని, ఒళ్లు తెలియని స్థితిలో రెచ్చిపోయారని, సాధారణ ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం జరిపిన ఎదురుదాడిలో పలువురు మిలిటెంట్లు మరణించారు. మృతదేహాలను సోదా చేయగా కాప్టాగాన్ డ్రగ్స్ మాత్రలు లభించాయని ఆ పత్రిక వివరించింది. హమాస్ నాయకత్వమే మిలిటెంట్లకు ఈ మాత్రలు ఇచ్చినట్లు తెలిపింది. కాప్టాగాన్‌ను పేదల కొకైన్‌గా పిలుస్తుంటారు. అన్నం దొరకని సందర్భాల్లో ఆకలి వేయకుండా, మత్తులో మునిగి ధైర్యం పొందడం కోసం కాప్టాగాన్ తీసుకుంటూ ఉంటారు.

ఇజ్రాయెల్, ఉక్రెయిన్ విజయం అమెరికాకు రక్ష: బైడెన్

ప్రత్యర్థులతో ప్రస్తుతం సాగిస్తున్న యుద్ధాల్లో ఇజ్రాయెల్, ఉక్రెయిన్ దేశాలు విజయం సాధించాలని కోరుకుంటున్నానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌ల విజయం అమెరికా జాతీయ భద్రతకు చాలా కీలకమని అన్నారు. ఆయన గురువారం రాత్రి శ్వేతసౌధంలోని ఓవల్ ఆఫీసు నుంచి అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. సైనిక సాయం కింద ఇజ్రాయెల్, ఉక్రెయిన్‌తోపాటు తైవాన్‌కు బిలియన్ల డాలర్లు ఇవ్వాలని, అందుకోసం మనం సిద్ధం కావాలని సూచించారు. నిధుల మంజూరు కోసం కాంగ్రెస్‌ను విజ్ఞప్తి చేశానని, రాబోయే ఏడాది వ్యవధిలో 100 బిలియన్ డాలర్లు కావాలని చెప్పారు. ఇదొక తెలివైన పెట్టుబడి అవుతుందని, దీనివల్ల అమెరికాలో భవిష్యత్తు తరాలకు భద్రమైన జీవితం లభిస్తుందని, అదే మనకు లభించే సత్ఫలితమని స్పష్టం చేశారు.

స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు కావాలి: సౌదీ యువరాజు

1967 నాటి సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయాలని సౌదీ అరేబియా యువరాజు, ప్రధానమంత్రి మొహమ్మద్ బిన్ సల్మాన్ అన్నారు. శుక్రవారం జీసీసీ, ఆసియాన్ ఉమ్మడి శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. గాజాలో హింసాకాండ, అమాయక ప్రజల మరణంపై ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ పౌరులపై దాడులను ఖండిస్తున్నామని చెప్పారు.

సర్వం సిద్ధం

నేడు గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ ప్రయోగం

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) శనివారం ఉదయం మొట్టమొదటగా ప్రయోగించనున్న గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ (టీవీ-డీ1) ప్రయోగానికి శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు కౌంట్‌డౌన్ మొదలైంది. 12.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం శనివారం ఉదయం 8 గంటలకు ప్రయోగాన్ని చేపట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. షార్‌లోని మొదటి ప్రయోగవేదిక నుంచి సింగిల్ స్టేజీతో (ఒకే దశతో) ప్రయోగాన్ని నిర్వహిస్తున్నారు. 531.8 సెకన్లకు ప్రయోగాన్ని పూర్తి చేయనున్నారు. టీవీ-డీ1ను 17 కిలోమీటర్లు ఎత్తుకు తీసుకెళ్లి రాకెట్ శిఖరభాగాన అమర్చిన క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టంను మళ్లీ కిందకు తీసుకొచ్చే ప్రక్రియను చేపట్టడం ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. రాకెట్ శిఖరభాగంలో అమర్చిన క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం భూమికి 17 కిలోమీటర్లు దూరంలో అంతరిక్షంలో వదిలిపెట్టిన తరువాత దానికి పైభాగంలో అమర్చిన 10 ప్యారాచూట్ల సాయంతో బంగాళాఖాతంలో దించి సురక్షితంగా తీసుకువచ్చే ప్రక్రియను చేపడుతున్నారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో కోస్టల్ నేవీ సిబ్బంది ఒక ప్రత్యేక బోట్‌లో వేచి ఉండి సముద్రంలో క్రూమాడ్యూల్ పడిన తరువాత దాన్ని సురక్షితంగా తీసుకొస్తారు. భవిష్యత్తులో వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి క్షేమంగా తీసుకువచ్చే ప్రక్రియను పరిశీలించే ప్రయోగం ఇదే కావడం విశేషం.



సఫాయి కార్మికుల కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారమివ్వాలి

ప్రభుత్వ యంత్రాంగానికి సుప్రీంకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా సఫాయి కార్మికులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆదేశించింది. అదేవిధంగా, డ్రెయినేజీలను శుభ్రం చేస్తూ శాశ్వత వైకల్యానికి గురయ్యే వారికి కనీసంగా రూ.20 లక్షల పరిహారం చెల్లించాలని కూడా పేర్కొంది. మాన్యువల్ స్కావెంజింగ్ విధానాన్ని పూర్తిగా లేకుండా చేయాలని జస్టిస్ ఎస్.రవీంద్ర భట్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఒకవేళ సఫాయి కార్మికులు విధుల్లో ఇతర అవకరాలకు గురయిన సందర్భాల్లో రూ.10 లక్షలను పరిహారంగా చెల్లించాలని కూడా ఈ సందర్భంగా జస్టిస్ భట్ పేర్కొన్నారు.



పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోదీ

అచ్యుతానందన్‌కు 100 ఏళ్లు



అలప్పుజ: కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ సీఎం వెలిక్కకత్తు శంకర్ అచ్యుతానందన్ శుక్రవారంతో 100 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 2006-11 సంవత్సరాల్లో ఆయన సీఎంగా చేశారు. 1991 నుంచి 2016 దాకా మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు. వీఎస్‌గా ప్రసిద్ధుడైన ఆయన 82 ఏళ్ల వయసులో సీఎం పదవి చేపట్టిన నేతగానూ రికార్డు సృష్టించారు. స్ట్రోక్ నేపథ్యంలో ఐదేళ్లుగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. చివరికి 2016 ఎన్నికల్లో కూడా కేరళలో వామపక్ష కూటమి వీఎస్‌నే ముందు పెట్టుకుని ప్రచారం చేసింది. కాంగ్రెస్‌ను ఓడించి అధికారం చేపట్టింది. అభిమానులు ఆయన్ను ఫిడెల్ క్యాస్ట్రో ఆఫ్ కేరళ అని పిలుచుకుంటారు. అలప్పుజ జిల్లా పున్నప్ర గ్రామంలో 1923లో జన్మించిన వీఎస్ 11 ఏళ్లప్పుడే కన్నవారిని పోగొట్టుకున్నారు. మరుసటేడే స్కూలు మానేసి అన్న టైలరింగ్ షాపులో పనికి కుదురుకున్నారు. 15 ఏళ్ల వయసులో కాంగ్రెస్‌లో చేరారు. రెండేళ్ల తర్వాత సీపీఐలోకి మారి పార్టీలో చకచకా ఎదిగారు. 1964లో సీపీఐ నుంచి బయటికొచ్చి సీపీఎంను ఏర్పాటు చేసిన 32 మంది నేతల్లో వీఎస్ ఒకరు. పుట్టినరోజు సందర్భంగా పలువురు నాయకులు, ప్రముఖులు వీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'నమో భారత్'కు ప్రధాని మోదీ పచ్చజెండా

సాహిబాబాద్: దేశంలో మొట్టమొదటి నమో భారత్ రైలు(ర్యాపిడ్ రైలు సర్వీసు)కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పచ్చజెండా ఊపారు. ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ మార్గంలో నిర్మిస్తున్న రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఆర్ఆర్‌టీఎస్)లో 17 కిలోమీటర్ల మేర పూర్తయ్యింది. ఈ 17 కిలోమీటర్ల కారిడార్‌తోపాటు ఇదే మార్గంలో 'నమో భారత్' రైలును మోదీ శుక్రవారం ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్ నుంచి దుహాయి డిపో వరకు ఆయన నమో భారత్ రైలులో ప్రయాణించారు. రైలులో పాఠశాల విద్యార్థులు, రైల్వే సిబ్బందితో మాట్లాడారు. ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ ఆర్ఆర్‌టీఎస్ మొత్తం పొడవు 82.15 కిలోమీటర్లు. మిగిలిన మార్గం మరో ఏడాదిన్నరలో పూర్తవుతుందని, దాన్ని తానే ప్రారంభిస్తానని మోదీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌తోపాటు హరియాణా, రాజస్తాన్‌లో నగరాలు, పట్టణాలను అనుసంధానించేలా మరికొన్ని నమో భారత్ ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఈస్ట్-వెస్ట్ కారిడార్, బెంగళూరు మెట్రో రైలును కూడా ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు.

గాజా కింద మరో గాజా!

గాజాస్ట్రిప్‌లో శత్రుదుర్భేద్య సొరంగాలు • హమాస్ మిలిటెంట్ల తిరుగులేని అస్త్రాలు

- వాటిని కనిపెట్టడం అంత ఈజీ కాదు
- ఇజ్రాయెల్ ఆర్మీకి తీవ్ర ప్రతిఘటన తప్పదు
- మిలటరీ నిపుణుల హెచ్చరికలు

సరిహద్దులు దాటి మెరుపు దాడులతో భయోత్పాతం సృష్టించిన హమాస్ పనిపట్టే లక్ష్యంతో ఇజ్రాయెల్ ఆర్మీ దూకుడుగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతానికి గాజాస్ట్రిప్‌పై భారీ వైమానిక దాడులతో వందలాదిగా భవనాలను ఇజ్రాయెల్ ఆర్మీ నేలమట్టం చేస్తూ పోతోంది. సరిహద్దుల్లో యుద్ధ ట్యాంకులను మోహరించింది. దాని దృష్టంతా ఇప్పుడు హమాస్ శ్రేణులపైనే ఉంది. ఇజ్రాయెల్ ఆర్మీ అత్యాధునిక సాంకేతికత, ఆయుధ బలంతో హమాస్ ఏమాత్రం సరితూగదు. అయితే, గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ ఆర్మీ పని అనుకున్నంత సులువు కాదన్నది నిపుణుల మాట. ఏళ్లపాటు శ్రమించి ఏర్పాటు చేసుకున్న రహస్య భూగర్భ సొరంగాల విస్తారమైన నెట్‌వర్క్ హమాస్‌కు పెట్టని కోటగా మారింది. గత వారం నరమేధం సృష్టించిన హమాస్ మిలిటెంట్లు సరిహద్దులు దాటేందుకు సముద్ర, భూ, ఆకాశ మార్గాలతోపాటు ఈ సొరంగమార్గాలను కూడా వాడుకున్నారనే అనుమానాలున్నాయి. శత్రుదుర్భేద్యమైన టన్నెల్ నెట్ వర్క్ ఎలా, ఎక్కడుందన్నది ఇజ్రాయెల్ ఆర్మీకి అంతుచిక్కడం లేదు. ఈ టన్నెళ్లలోనే హమాస్ ఆయుధ సామగ్రి, నెట్‌వర్క్ అంతా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ బందీలను అండర్‌గ్రౌండ్‌లోనే దాచినట్లు ఆర్మీ అంటోంది. ఇజ్రాయెల్ 2014 నుంచి గాజా స్ట్రిప్‌తో ఉన్న 60 కిలోమీటర్ల సరిహద్దుల్లో భూగర్భంలో బారియర్లను ఏర్పాటు చేసింది. ఇందుకోసం రూ.7,500 కోట్లకు పైగా ఖర్చు చేసింది. సరిహద్దులకు అవలి వైపు ఏర్పాటయ్యే సొరంగాలను సైతం గుర్తించేందుకు ఎల్బిట్ సిస్టమ్స్, రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ రెండు సంస్థలే ఇజ్రాయెల్‌కు క్షిపణి దాడులను అడ్డుకునే ఐరన్ డోమ్‌ను సమకూర్చాయి. ఐరన్‌వాల్, ఐరన్ స్పేడ్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ఇవి సాంకేతికతలను అభివృద్ధి పరిచాయి. అయితే, అవేవీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. టన్నెళ్ల మధ్య లింకులను అవి కనిపెట్టలేకపోయాయి. 'గాజా స్ట్రిప్‌లో రెండు లేయర్లున్నాయి. ఒకటి పౌరులది కాగా, రెండోది హమాస్‌ది. హమాస్ నిర్మించుకున్న ఆ రెండో లేయర్ ఎక్కడుందో కనిపెట్టేందుకు మేం ప్రయత్నిస్తున్నాం'అని ఇజ్రాయెల్ రక్షణ శాఖ ప్రతినిధి జొనాథన్ కొనిక్రస్ చెప్పారు. అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌ను ఛేదించడం అంత సులువు కాదు. గతంలోనూ ఇజ్రాయెల్ అనేక మార్లు ప్రయత్నించి భంగపడింది. 2021లో గాజాపై భారీ చేపట్టిన బాంబు దాడులతో 100 కిలోమీటర్ల పరిధిలోని టన్నెళ్లను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే, తమకు 500 కిలోమీటర్ల అండర్‌గ్రౌండ్ నెట్‌వర్క్ ఉన్నట్లు హమాస్ ఆ తర్వాత ప్రకటించుకోవడం గమనార్హం.

భూగర్భ మార్గాలు ప్రమాదకరమా?

సాంకేతికత ఎంతగా వృద్ధి చెందినప్పటికీ భూతల పోరాటంలో ఆధిపత్యం సాధించిన వారిని అక్షరాలా అణగదొక్కేందుకు టన్నెలింగ్ అత్యంత ప్రభావ వంతమైన మార్గంగా మారిపోయిందని స్కాట్ సవిట్జ్ అనే మిలటరీ నిపుణుడు అంటున్నారు. సొరంగాలు ఉన్నాయా, ఉంటే ఎన్ని ఉన్నాయి? అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వాటిని నిర్మించిన వారికే తప్ప ప్రత్యర్థికి తెలిసే అవకా శాలు చాలా తక్కువని ఆయన చెబుతు న్నారు. సైనిక పరమైన నష్టాన్ని తగ్గించేందుకు రోబోట్‌లను పంపి సంక్లిష్టమైన సొరంగాలను కనిపెట్టొచ్చు. అయితే, లోపల జాగా తక్కువగా ఉండటం, బూబీ ట్రాప్‌లు, ఇతర ఆత్మరక్షణ ఏర్పాట్లను మిలిటెంట్లు ఏర్పాట్లు చేసుకొని ఉండే ఉంటారు. భూగర్భ టన్నెళ్ల వాతావరణం వారికే తప్ప ఇతరులకు తెలిసే అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో ఇజ్రాయెల్ బలగాలు అందులోకి ప్రవేశించి తీవ్ర ప్రతికూలతను ఎదుర్కోవాల్సి రావచ్చు'అని సవిట్జ్ హెచ్చరించారు.



ఎన్నో ఏళ్లుగా టన్నెళ్లను ఉపయోగించుకుంటున్న హమాస్

'అత్యంత జనసాంద్రత కలిగిన గాజాలో హమాస్ ఎన్నో ఏళ్లుగా టన్నెళ్లను ఉపయోగించుకుంటోంది. ఆయుధాలు, కమాండ్ వ్యవస్థలు, ఫైటర్లను వాటిలోనే దాచిపెడుతోంది. వాటిలోకి వెంటిలేషన్ మార్గాలు, విద్యుత్ తదితర సౌకర్యాలను సైతం సమకూర్చుకుంది. కొన్ని టన్నెళ్లయితే 35 మీటర్ల లోతులో కూడా ఉన్నాయి. రైల్ రోడ్ మార్గాలు, కమ్యూనికేషన్ గదులూ ఉన్నాయి. వాటి ప్రవేశ మార్గాలు ఎక్కువగా నివాస భవనాలు, కార్యాలయాల్లోనే ఉన్నాయి'అని నిపుణులు అంటున్నారు. మొదట్లో ఈ సొరంగాలను ఈజిప్టు నుంచి దొంగచాటుగా ఆయుధాలు, సరుకులను తరలించేందుకు వాడారు. సరిహద్దుల అవతల దాడులు జరిపేందుకు సైతం వీటిని ఉపయోగించుకున్నారు. 2006లో గిలాడ్ షలిట్ అనే ఇజ్రాయెల్ జవానును మిలిటెంట్లు సొరంగం ద్వారా దాడి చేసి, ఎత్తుకుపోయారు. అయిదేళ్ల తర్వాత వెయ్యి మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేశాక అతడిని వదిలిపెట్టారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

రాజీయే రాచమార్గం

భారం తీరింది..

నిజామాబాద్‌కు చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు అల్లంరాజు రాజారావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కారు నడిపిన వ్యక్తి అజాగ్రత్తగా వ్యవహరించడంతో తన భర్త మృతిచెందారంటూ రాజారావు భార్య మోటార్ వెహికల్ యాక్సిడెంట్ ట్రిబ్యునల్‌లో 2022, డిసెంబర్ 5న కేసు వేశారు. రూ.కోటి 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అప్పటి నుంచి కేసు విచారణ సాగుతోంది. జూన్‌లో జరిగిన లోక్ అదాలత్‌లో బాధిత కుటుంబం, బీమా కంపెనీతో చర్చించిన న్యాయమూర్తులు రూ.90 లక్షలు బాధిత కుటుంబానికి అందజేసి కేసును పరిష్కరించారు.

బంధం నిలిచింది..

రంగారెడ్డి జిల్లా మజీద్‌పూర్ గ్రామానికి చెందిన నారోజు నాగభూషణం, భారతమ్మ దంపతులకు ఏడుగురు సంతానం. వీరిలో రెండో కూతురు పార్వతి అలియాస్ జయంతి పెళ్లి సమయంలో తల్లిదండ్రులు కట్నంగా ఇచ్చిన ఓ స్థిరాస్తి విషయంలో ఆమెకు, ఆమె సోదరుడు రాజా రాంచారితోపాటు మిగిలిన కుటుంబ సభ్యుల మధ్య మనస్పర్థలొచ్చాయి. పోలీసు కేసు కూడా నమోదైంది. ఈ నెల రెండో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో వీరి మధ్య రాజీ కుదిరింది. అనంతరం అన్నకు చెల్లి రాఖీ కట్టడంతో బంధం నిలిచింది.

లోక్ అదాలత్‌లకు దేశవ్యాప్తంగా అపూర్వ స్పందన

- ఏటా కోట్లలో కేసుల పరిష్కారం
- ఉచిత, సత్వర న్యాయంతో పెద్దఎత్తున జనాదరణ
- ఒక్క రోజులోనే వివాదాలకు చెల్లుచీటి
- కక్షిదారులిద్దరూ విజయం పొందే వేదిక

సాక్షి, హైదరాబాద్: ఆట ఏదైనా ఇద్దరిలో ఒకరే గెలుస్తారు. గెలిచిన వాడు ఆనందిస్తాడు. ఓడిన వాడు బాధపడతాడు. మరి ఇద్దరూ గెలిస్తే.. అది చరిత్ర లిఖిస్తుంది. ఇదే న్యాయస్థానాల్లోని కేసులకూ వర్తిస్తుంది. కేసుల్లో ఒకరు గెలవడం ఓకే.. ఇద్దరూ గెలవడం ఎలా అనుకుంటున్నారా? దీనికున్న మార్గమే 'లోక్‌అదాలత్'. ఇందులో బంధాలు నిలబడతాయి.. ఆర్థిక భారం తగ్గుతుంది. సమయం ఆదా అవుతుంది. రాజీ మార్గమే రాచ మార్గం అన్న నానుడిని నిజం చేస్తూ అదాలత్‌లో పరిష్కార కేసుల సంఖ్య వందలు.. వేలు.. దాటి లక్షల్లో ఉంటోంది. దీనికి ప్రజల్లో చైతన్యం రావడం, ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు దోహదం చేస్తున్నాయి.



ఏమిటీ లోక్ అదాలత్...

ప్రత్యామ్నాయ వివాద పరిష్కార యంత్రాంగాల్లో ఒకటి ఈ లోక్ అదాలత్. ప్రజా కోర్టు అని అర్థం. రాజీకి ఇది ఒక వేదిక. న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులను, కొన్ని రాజీపడదగిన క్రిమినల్ కేసులతోపాటు కోర్టుల్లో నమోదు కాని కేసులను కూడా ఇక్కడ పరిష్కరిస్తారు. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 ప్రకారం లోక్ అదాలత్‌ల నిర్వహణ ఉంటుంది. ఈ చట్టం ప్రకారం ఇక్కడ ఇచ్చే అవార్డు (తీర్పు) సివిల్ కోర్టు డిక్రీగా పరిగణిస్తారు. ఈ అవార్డుపై సవాల్ చేయడం అనేది ఉండదు.. ఇది అంతిమం. తీర్పు ఇవ్వడంలో లోటుపాట్లు ఉంటే మాత్రం హైకోర్టును ఆశ్రయించవచ్చు తప్ప మెరిట్స్‌ను సవాల్ చేయలేం.

ప్రి-లిటిగేషన్ కేసులు అంటే...
(కోర్టుల్లో ఇంకా నమోదుగాని కేసులు)

- సెక్షన్ 13 కింది ఎన్‌ఐ యాక్ట్ కేసులు (చెక్కులు, ప్రామిసరీ నోట్లకు సంబంధించినవి)
- బ్యాంక్ రికవరీ కేసులు
- కార్మిక వివాద కేసులు
- విద్యుత్, నీటి బిల్లుల కేసులు
- కొన్ని ఇతర కేసులు

పెండింగ్ కేసులు...
(కోర్టులో నమోదై.. విచారణ స్థాయిలో ఉన్నవి)

- సెక్షన్ 138 కింద ఎన్‌ఐ యాక్ట్ కేసులు
- బ్యాంక్ రికవరీ కేసులు
- క్రిమినల్ కాంపౌండబుల్ నేరాలు
- ఎంవీ యాక్ట్ కేసులు
- కార్మిక వివాద కేసులు
- విద్యుత్, నీటి బిల్లుల కేసులు
- దాంపత్య వివాదాలు
- భూ సేకరణ కేసులు
- ఇతర సివిల్ కేసులు

ఉచిత, సత్వర న్యాయం





'ఇరు పార్టీలకు న్యాయం దక్కే వేదిక ఇది. ఇక్కడ కేసులను నిర్ణయించేవారిని లోక్ అదాలత్ సభ్యులు అంటారు. వీరిది చట్టబద్ధమైన రాజీదారుల పాత్ర మాత్రమే. జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయితోపాటు హైకోర్టు స్థాయిలోనూ లోక్ అదాలత్‌లు నిర్వహిస్తారు. ప్రతీ స్థాయిలోనూ శాశ్వత లోక్ అదాలత్‌లు ఉంటాయి. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా మూడు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి నుంచి జాతీయ లోక్ అదాలత్‌కు భారీ స్పందన వస్తోంది. కేసులు లక్షల్లో పరిష్కారం అవుతున్నాయి. పరిష్కార మొత్తం కూడా వేల కోట్లలో ఉంటోంది. ఇవేగాక రోజువారీ కేసులు వేరు. బ్యాంకులు తమ కేసులను ప్రత్యేక అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ముందుకొస్తున్నాయి. ఈ సంవత్సరం ఇలాంటి ఒక అదాలత్‌ను కూడా నిర్వహించగా మంచి స్పందన వచ్చింది. కక్షిదారులెవరైనా తమ సమీపంలోని లోక్ అదాలత్ కేంద్రాలను సంప్రదించి లబ్ధి పొందవచ్చు. ఈ సెప్టెంబర్ రెండో వారంలో మూడో అదాలత్ జరిగింది. డిసెంబర్ మరో అదాలత్ జరగాల్సి ఉంది.


– గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యకార్యదర్శి

ప్రయోజనాలు...

- ఇక్కడ కేసుల పరిష్కారానికి ఎలాంటి రుసుము ఉండదు.
- ఇప్పటికే రుసుము చెల్లించినట్లయితే లోక్ అదాలత్‌లో వివాదాన్ని పరిష్కరించుకుంటే మొత్తం తిరిగి పొందవచ్చు.
- వివాదాలు అత్యంత వేగంగా, సౌలభ్యంగా పరిష్కారమవుతాయి.
- ఇక్కడ క్లెయిమ్‌ను అంచనా వేసేటప్పుడు ఇద్దరికీ ఆమోదయోగ్యమైన చట్టాలను అమలు చేస్తారు.
- కక్షిదారులు వారి న్యాయవాది ద్వారా నేరుగా న్యాయమూర్తితో సంభాషించవచ్చు. ఇది సాధారణ కోర్టుల్లో సాధ్యం కాదు.
- లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే అవార్డు కక్షిదారులకు కట్టుబడి, వారి నిర్ణయం మేరకే ఉంటుంది.







ఒకే రోజు రూ.42.93 కోట్ల జప్తు

రూ.286.74 కోట్లకు చేరిన జప్తుల విలువ



వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న పో లీసులు శుక్రవారం రూ.42.93 కోట్ల విలువ చేసే నగదు, మద్యం, ఇతర వస్తువులను జప్తు చేశారు. దీంతో ఇప్పటి వరకు రాష్ట్రంలో జప్తు చేసిన నగదు, ఇతర సొత్తు మొత్తం విలువ రూ. 286.74 కోట్ల కు చేరింది. ఒక్క రోజులో రూ.16.56 కోట్ల నగ దు ను జప్తు చేయగా, ఇప్పటివరకు స్వాధీనం చేసుకు న్న మొత్తం నగదు రూ.96 కోట్లకు పెరిగింది. తా జాగా రూ. 8.67 కోట్లు విలువ చేసే మద్యం జప్తు చేశారు. దీంతో ఈ నెల 9 నుంచి ఇప్పటి వరకు జ ప్తు చేసిన మొత్తం మద్యం 3.22 లక్షల లీటర్లు కాగా, దీని విలువ రూ. 12.21 కోట్లు. శుక్రవారం రూ. 1.99 కోట్లు విలువ చేసే 729.16 కిలోల గంజాయి, ఇతర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకోగా, ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న మొత్తం 3672. 79 కిలోలకు పెరిగింది. దీని విలువ రూ. 9.74 కోట్లు.

రూ.28.73 కోట్ల బంగారం, వెండి, వజ్రాలు స్వాధీనం

శుక్రవారం రూ. 28.73 కోట్లు విలువ చేసే బంగారం, వెండి, ఇతర వస్తువులు పట్టుకున్నారు. అందులో 38.24 కిలోల బంగారం, 189.75 కిలోల వెండి, 186.195 క్యారట్ల వజ్రాలు, 5.35 గ్రాముల ప్లా టినం ఉంది. అదేవిధంగా రూ. 2.11 కోట్లు విలువ చేసే ల్యాప్‌టాప్‌లు, వాహనాలు, కుక్కర్లు, చీరలు, క్రీడా సామాగ్రి తదితర వస్తువులను పట్టుకున్నారు.

హవాలా నగదు పట్టివేత

గన్‌ఫౌండ్రీ: అబిడ్స్ తాజ్‌మహల్ హోటల్ వద్ద సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మనోజ్‌కుమార్ శర్మ అనే వ్యక్తి నుంచి రూ.45.90 లక్షల హవా నగదును పట్టుకున్నారు. అతని వద్ద నుంచి హోండా యాక్టివా, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా అదే సమయంలో మరో ఇద్దరు ఏజెంట్లు సయ్యద్‌షా రహీముద్దీన్ ఖాద్రీ నుంచి రూ.26.40 లక్షలను, మహ్మద్ జాకీర్ హుస్సేన్ నుంచి రూ.7.40 లక్షలను స్వాధీనం చేసుకుని ఈ ఇద్దరు నిందితులను సైతం అదుపులోకి తీసుకున్నారు.

లెక్క చూపని రూ.1.56 కోట్లు పట్టివేత

హస్తినాపురం: వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విజయవాడ రహదారిపై మహేశ్వరం జోన్ ఎస్‌వోటీ పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు, లెక్క చూపని రూ.1.56 కోట్ల నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

ఏపీలో సీపీఎస్ ఉద్యోగులకు శుభవార్త

- పెన్షన్ గ్యారంటీ బిల్లుకు గవర్నర్ ఆమోదంతో చట్టబద్ధత
- చట్టం 31 2023ను గెజిట్‌లో ప్రకటించిన ప్రభుత్వం
- గ్యారంటీ పెన్షన్ అమలుతో ఆర్థిక స్థిరత్వానికి భరోసా

సాక్షి, అమరావతి: జాతీయ పెన్షన్ స్కీమ్‌గా వ్యవహరించే కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. సీపీఎస్ ఉద్యోగులకు పదవీ విరమణ తరువాత ఎంత పెన్షన్ వస్తుందన్నది మార్కెట్ ఆధారంగా ఉన్నందున వారికి గ్యారంటీడ్ పెన్షన్‌ను అమలు చేసేందుకు ఇటీవల అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ ఆమోదించడంతో చట్ట రూపం దాల్చింది. ఈమేరకు గ్యారంటీ పెన్షన్ స్కీము చట్టం 31, 2023ను శుక్రవారం గెజిట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పదవీ విరమణ అనంతరం గ్యారంటీ పెన్షన్ స్కీమ్ ద్వారా ఉద్యోగి చివరి మూల వేతనంలో 50 శాతం మేర పెన్షన్ వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వానికి భరోసా ఇచ్చింది. సీపీఎస్ ఉద్యోగులకు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తూ ఈ చట్టం చేసింది. గ్యారంటీ పెన్షన్ స్కీము అమలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వంపై 2040 నాటికి రూ.2,500 కోట్ల ఆర్థిక భారం పడుతుందని అంచనా వేశారు.

ఏపీలో 'కాంట్రాక్టు' ఉద్యోగులకు కానుక

- ప్రభుత్వ శాఖల్లో 10,117 మంది సర్వీసు క్రమబద్ధీకరణ
- గవర్నర్ ఆమోదంతో గెజిట్‌లో ముద్రించిన ప్రభుత్వం
- మరో ఎన్నికల హామీని నెరవేర్చిన సీఎం జగన్ సర్కారు

సాక్షి, అమరావతి: గత ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం కార్యరూపంలోకి తెచ్చింది. వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగు లను రెగ్యులరైజ్ చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఈమేరకు ఇటీవల అసెంబ్లీ సమా వేశాల్లో బిల్లును ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ బిల్లుకు గవర్నర్ ఆమోదం లభించడంతో చట్టం రూపం సంతరించుకుంది. ఈ చట్టానికి సంబంధించి శుక్రవారం ప్రభుత్వ గెజిట్‌లో ముద్రించింది. దీనిద్వారా 02--06- 2014కు ముందు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న దాదాపు 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ జరగనుంది. దీనివల్ల ప్రభుత్వంపై ఏటా దాదాపు రూ.311 కోట్ల ఆర్థిక భారం పడనుంది. మాట ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తరఫున హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఫెడరేషన్ చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్ వెలుగులు నింపారని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ విడుదల చేయటంపై ప్రభుత్వ కళాశాలల ఏపీ కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఇచ్చిన హామీకి కట్టుబడ్డ సీఎం జగన్, మంత్రివర్గం, అధికార పార్టీ ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేష్, కో చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని ఏపీ గవర్నమెంట్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ ఫెడరేషన్ యూనియన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్‌రెడ్డి, కోశాధికారి పఠాన్ కరీంఖాన్ హర్షం వ్యక్తం చేశారు.

సైనికుడిలా ఉంటా!

▶ మొదటి పేజీ తరువాయి

హృదయాల నుంచి నన్ను దూరం చేయలేరు. ఢిల్లీలో, కేంద్రంలో ఇందిర, రాజీవ్, సోనియాల తరహాలోనే రాహుల్ గాంధీ అనే మీ సైనికుడు అక్కడ ఉంటాడు. మీకు ఎప్పుడు అవసరమైనా వెంటనే వచ్చేస్తాడు..'ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజలకు హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి రాగానే కులగణన చేపడతామన్నారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు కులగణన తొలి అడుగు అని పేర్కొన్నారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని, పసుపు మద్దతు ధర రూ.15 వేలకు పెంచుతామని కూడా హామీ ఇచ్చారు. దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆరోపించారు. తెలంగాణలో ఇసుక, భూ, లిక్కర్ మాఫియాలను కేసీఆర్ కుటుంబమే నడుపుతోందన్నారు. కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్ర మూడోరోజు శుక్రవారం.. కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో రాహుల్ పర్యటించారు. జగిత్యాల, మోర్తాడ్, ఆర్మూర్ పట్టణాల్లో జరిగిన కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు.

మోదీ రహస్య ఒప్పందం..

'ఈ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఒక కుటుంబమే రాజ్యమేలుతోంది. ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణను విడిపించుకుందాం. సోనియాగాంధీ ప్రజా తెలంగాణను ఆకాంక్షించి రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వనరులను, ప్రజలను విచ్చలవిడిగా దోచుకుంటోంది. దేశంలో ప్రతిపక్ష సీఎంలను వెంటాడుతున్న మోదీ.. కేసీఆర్ విషయంలో మాత్రం రహస్య ఒప్పందంతో వ్యవహరిస్తున్నారు. తెలంగాణలో బీజేపీ తనకు తెలియకుండానే దెబ్బతింది. ఆ పార్టీ నేతలు కాంగ్రెస్‌లో చేరేందుకు వరుస కడుతున్నారు. బీఆర్ఎస్ కారు టైరు వారికి తెలియకుండానే పగిలింది. కాంగ్రెస్ గెలిస్తేనే ప్రజా తెలంగాణ సాధ్యం. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్ల తలుపులు ప్రజల



వేల్పూర్ మండలం పడిగెల్ వద్ద హోటల్‌లో చిన్నారితో ముచ్చటిస్తున్న రాహుల్



జగిత్యాల వెళ్లే దారిలో టిఫిన్ సెంటర్‌లో దోశలు వేస్తున్న రాహుల్‌గాంధీ

కోసం నిరంతరం తెరిచి ఉంటాయి. రైతాంగానికి అండగా నిలబడతాం. నిజాం షుగర్స్ తెరిపిస్తాం. వరి తరహాలోనే అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు అదనంగా రూ.500 చెల్లింపు విషయాన్ని ఆలోచిస్తున్నాం. కేసీఆర్ కుటుంబం దోచుకున్న డబ్బును సంక్షేమం రూపంలో ప్రజలకు పంచుతాం..'అని రాహుల్ చెప్పారు.

కాంగ్రెస్ బెబ్బులి పులుల సర్కారు ఏర్పడబోతోంది..

'కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కులగణన ఆధారంగానే బడ్జెట్ కేటాయింపులు చేస్తాం. హక్కులు కల్పిస్తాం. నేను పార్లమెంటులో కులగణన ప్రస్తావన తెస్తే.. ప్రధాని సమాధానం ఇవ్వలేకపోయారు. ఇక్కడ సీఎం కూడా కులగణనపై ఆసక్తి చూపడం లేదు. దేశంలో శ్రామిక శక్తి ఓబీసీలే. దామాషా ప్రకారం ఓబీసీలకు ఇవ్వాల్సిన హక్కులు ఇచ్చేందుకు వారు సిద్ధంగా లేరు. దేశ జనాభాలో 50% ఓబీసీలే. కానీ కేవలం 5% బడ్జెట్ మాత్రమే ఓబీసీల చేతుల్లో ఉంది. ఈ నిజాన్ని దాచి మీ జేబుల్లోనుంచి డబ్బులు కొట్టేసి అదాని లాంటి వ్యక్తులకు వెళ్లేలా చేస్తున్నారు. కులగణన ఎక్స్‌రే లాంటిది. గాయం ఎక్కడ తగిలిందో ఎక్స్‌రే చెబుతుంది..' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ప్రజల సర్కారు, కాంగ్రెస్ బెబ్బులి పులుల (కార్యకర్తలు) సర్కారు ఏర్పడబోతోందని చెప్పారు. జీవన్‌రెడ్డి అనువాదం బాగుందంటూ..జగిత్యాల నుంచి జీవన్‌రెడ్డిని, ధర్మపురి నుంచి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను అసెంబ్లీకి పంపాలని కోరారు. రాహుల్ వెంట పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మధుయాష్కీ, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.

మరిచిపోలేని అనుభూతి

వెనుక నుండి వచ్చి, భుజంపై చేయి వేసి, తమ్ముడూ ఎలా ఉన్నావు? అంటూ రాహుల్ గాంధీ పలుకరించడం జీవితంలో మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందని పోతారం గ్రామానికి చెందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు వావిలాల శివగౌడ్ చెప్పాడు. తాను దోశలు వేసి తినడంతో పాటు తనకు తినిపించారని అన్నాడు. రాహుల్ గాంధీని టీవీలో తప్ప నేరుగా ఎప్పుడూ చూడలేదంటూ ఆనందం వ్యక్తం చేశాడు. ఎంతో పెద్ద రాజకీయ నాయకుడు అయినా చాలా సాదాసీదాగా ఉన్నారని వ్యాఖ్యానించాడు.

టీ తాగి.. దోశలు వేసి.. తిని

మల్యాల: వేల్పూర్ మండలం పడిగెల్ క్రాస్ రోడ్డులోని ఓ హోటల్ వద్ద టీ తాగుతూ రాహుల్ స్థానికులతో మాట్లాడారు. టీ అమ్ముకుంటున్న వృద్ధురాలి సమస్యలను తెలుసుకున్నారు. సోనియమ్మ కొడుకు, ఇందిరమ్మ మనుమడు నువ్వేనా అంటూ రాహుల్‌ను వృద్ధ దంపతులు ఆప్యాయంగా పలకరించారు. అక్కడి చిన్నారులతో సరదాగా సంభాషించిన రాహుల్ వారికి చాక్లెట్లు ఇచ్చారు. కాగా పర్యటన షెడ్యూలులో మార్పుల కారణంగా రాహుల్ గంగాధర, కొండగట్టు పర్యటన రద్దయ్యింది. దీంతో నేరుగా జగిత్యాల వెళుతూ మధ్యలో రాజారంలోని ఓ టిఫిన్ సెంటర్ వద్ద ఆగారు. దోశలు ఎలా వేయాలో యజమానిని అడిగి తెలుసుకున్నారు. దోశలు వేసి కస్టమర్లకు ఇచ్చారు. తాను కూడా రుచి చూసి అద్భుతంగా ఉంది తమ్ముడూ అని అభినందించారు. అక్కడి పిల్లలకు కూడా చాక్లెట్లు ఇచ్చారు. టిఫిన్ తినేందుకు వచ్చిన వారితో ముచ్చటించారు. రాహుల్ రాకతో రోడ్డుపై వాహనాలు కిలోమీటర్ మేర నిలిచిపోయాయి.

ప్రజాస్వామిక తెలంగాణపై చర్చించాం: కోదండరాం

ఓ హోటల్‌లో బస చేసిన రాహుల్‌గాంధీని శుక్రవారం ఉదయం టీజేఎస్ అధినేత కోదండరాం కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితిపై తమకు ఉన్న సమాచారాన్ని రాహుల్‌తో పంచుకున్నామని చెప్పారు. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి హైదరాబాద్‌లో ప్రకటన విడుదల చేస్తామని, సీట్లు, పొత్తుల విషయం రాహుల్‌తో మాట్లాడలేదని తెలిపారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన పోయి, ప్రజాస్వామిక తెలంగాణ రావాలి అన్న విషయంపై చర్చించామని, ఈ క్రమంలో తమ మద్దతు అడిగారని వివరించారు. రాజకీయాల్లో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల భాగస్వామ్యం పెంచాలని, అందుకోసం కలిసి రావాలని అన్నారని చెప్పారు.



రాహుల్‌గాంధీని కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న కోదండరాం

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే రేఖానాయక్

ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు.



రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రేఖానాయక్

విమర్శల బాణం .. ఆత్మీయ రాగం

- రాష్ట్రంలో ముగిసిన రాహుల్ మూడురోజుల పర్యటన
- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో సభలు, సమావేశాలు
- ప్రత్యర్థి పార్టీలపై విమర్శల దాడి..
- కాంగ్రెస్‌తోనే ప్రజా తెలంగాణ సాధ్యమంటూ ప్రచారం
- సింగరేణి కార్మికులతో ముచ్చట్లు..టీ, టిఫిన్ సెంటర్లలో కబుర్లు

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్‌పై వాగ్బాణాలు.. బీజేపీకి చురకలు.. ఎంఐఎం పార్టీపై విమర్శలు. అసలా మూడు పార్టీలూ ఒక్కటేనంటూ ఆరోపణలు. మరోవైపు ఇందిర, రాజీవ్, సోనియాగాంధీల పేర్లను ప్రస్తావిస్తూ..తనది తెలంగాణతో కుటుంబ బంధమంటూ ఆత్మీయత పంచే ప్రయత్నం. అంతేకాదు ఎక్కడికక్కడ స్థానిక ప్రజలతో మమేకం. సింగరేణి కార్మికులకు భరోసా.. టీ షాపు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులతో కులాసా కబుర్లు.. సమస్యలపై ఆరా.. ఎక్కడ కనబడితే అక్కడ చిన్నారులకు చాక్లెట్లు..ఇదీ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రంలో మూడురోజుల పర్యటన సాగిన తీరు.

ఆశలు రేపిన రాహుల్: రాష్ట్రంలో రాహుల్ తొలివిడత విజయభేరి యాత్ర శుక్రవారంతో ముగిసింది. ఎన్నికల వేళ ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు రాహుల్ ప్రయత్నించారు. ములుగు, భూపాలపల్లి, మంథని, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, బోధన్, ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా ఆయన మూడురోజుల బస్సుయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యలు, వ్యవహార శైలి, సామాన్యుడిలా కలిసి పోయేందుకు ప్రయత్నించడం మంచి ప్రభావం చూపుతుందనే చర్చ ఆ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ప్రజలను ఆకట్టుకోవడంలో రాహుల్ సఫలీకృతులయ్యారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ బలంగా ఉండే వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో రాహుల్ పర్యటన స్థానిక కాంగ్రెస్ కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపిందని అంటున్నారు. నేతల్లోనూ ఆయన జోష్ నింపారని, ఇదే ఊపు కొనసాగిస్తే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇటు 'యుద్ధం'.. అటు 'బంధం'

రాహుల్ ముఖ్యంగా రెండు అంశాలపై దృష్టి పెట్టారనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ముఖ్యంగా ఇది దొరల తెలంగాణకు, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న యుద్ధమని పదే పదే చెప్పడం ద్వారా ప్రజల్లో ఆలోచన రేకెత్తించగలిగారని అంటున్నారు. అదే సమయంలో తెలంగాణలో ప్రజల ప్రభుత్వం ఏర్పడుతుందంటూ వ్యాఖ్యానించడం ద్వారా ప్రజల్లో కాంగ్రెస్‌పై విశ్వాసం పెంచే ప్రయత్నం చేశారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో పాటు తెలంగాణతో తమ కుటుంబానికి ఉన్నది కేవలం ఎన్నికల బంధం, రాజకీయ బంధమే కాదని, ప్రేమానురాగాల అనుబంధమని, అందుకే చెల్లి ప్రియాంకను తెలంగాణకు తీసుకువచ్చానని చెప్పిన రాహుల్..తెలంగాణపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని బలంగా చెప్పే ప్రయత్నం చేశారనే చర్చ కూడా జరుగుతోంది. మరోవైపు సామాజిక న్యాయం అంశాన్ని కూడా రాహుల్ చర్చకు తెచ్చే ప్రయత్నం చేశారు. తెలంగాణలోని మెజార్టీ బీసీ వర్గాలకు కేవలం 3 మంత్రి పదవులే ఇచ్చారని, 18 శాఖలు కేసీఆర్ కుటుంబం చేతుల్లోనే ఉన్నాయని ధ్వజమెత్తారు. కులగణన దేశానికి ఎక్స్‌రే లాంటిదంటూ తాము అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కులగణన చేపడతామంటూ గట్టి హామీ ఇవ్వడం ద్వారా బీసీ వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారని అంటున్నారు. అయితే రాహుల్‌తో పాటు వచ్చిన ప్రియాంకా గాంధీ కేవలం ఒక్కరోజు మాత్రమే రాష్ట్రంలో ఉండడం పార్టీ శ్రేణులను కొంత నిరుత్సాహానికి గురిచేసింది. ఎన్నికల ప్రచారం ముగిసేలోపు మరో రెండు దఫాలుగా యాత్ర సాగుతుందని, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెపుతున్నాయి.

స్కిల్ కుంభకోణం వివరాలు బహిర్గతం చేయకుండా ఆదేశాలివ్వండి

- ఈ కేసు, ఇతర కేసుల సంబంధిత వివరాలు చెప్పకుండా చూడండి
- కేసు వివరాలు బహిర్గతం చేయడం తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది
- సమావేశాలు పెట్టిన పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సంజయ్‌పై చర్యలకు ఆదేశించండి
- ఏపీ హైకోర్టులో పిల్

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా న్యాయస్థానాల్లో వాదనలు వినిపిస్తున్న న్యాయవాదులను, దర్యాప్తు చేస్తున్న అధికారులను లక్ష్యంగా చేసుకుంటూ భౌతిక దాడులకు, తీవ్ర ఆరోపణలకు దిగిన తెలుగుదేశం పార్టీ వర్గాలు ఇప్పుడు మరో అడుగు ముందుకు వేశాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో చంద్రబాబుకు ఎలాంటి ఊరట రాకుండా న్యాయస్థానాల్లో గట్టిగా వాదనలు వినిపిస్తున్న అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డిని, సీఐడీ చీఫ్ సంజయ్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. అందులో భాగంగా స్కిల్ కుంభకోణం గురించిన వాస్తవాలను పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు వివరించేందుకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, ఎన్.సంజయ్‌లపై ఆ వర్గాలు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశాయి. స్కిల్ కుంభకోణం కేసు లేదా ఇతర ఏ కేసుకు సంబంధించిన సమాచారాన్ని కూడా బహిర్గతం చేయకుండా, ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండా సుధాకర్‌రెడ్డి, సంజయ్‌ను ఆదేశించాలని కోరుతూ ఏపీ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ అధ్యక్షుడు ఎన్.సత్యనారాయణ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. పత్రికా సమావేశాలు పెట్టడం తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వారిద్దరిపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని ఆయన తన పిటిషన్‌లో కోర్టును కోరారు. అంతేకాక సుధాకర్‌రెడ్డి, సంజయ్ నిర్వహించిన సమావేశంపై విచారణ జరిపేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టును కోరారు. ఈ వ్యాజ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, హోం శాఖ ముఖ్య కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చారు. అలాగే పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, సంజయ్‌ను వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. సమావేశాలు పెడుతూ, హోటళ్లలో ఉంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని సత్యనారాయణ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సెంట్రల్ సివిల్ సర్వెంట్ రూల్స్‌కు విరుద్ధంగా వీరు వ్యవహరిస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు వివరాలను రహస్యంగా ఉంచాల్సింది పోయి సమావేశాలు పెట్టి బహిర్గతం చేయడం నైతిక విలువలకు విరుద్ధమన్నారు. చంద్రబాబుతో పాటు ఇతర నిందితుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధికార పార్టీకి అనుకూలంగా మాట్లాడుతూ, స్టేట్‌మెంట్లు ఇస్తున్నారని వివరించారు. స్కిల్ కేసులో నిర్వహించిన సమావేశాల కోసం ఖర్చు చేసిన మొత్తాన్ని సుధాకర్‌రెడ్డి, సంజయ్ నుంచి వసూలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని సత్యనారాయణ తన పిటిషన్‌లో కోర్టును కోరారు.

'గ్రూప్-2' గెట్ రెడీ

ఏపీలో పది రోజుల్లో నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం

- ఫిబ్రవరిలో ప్రిలిమ్స్ నిర్వహించే యోచన
- ఆగస్టులోనే 508 పోస్టుల భర్తీకి అనుమతి.. తాజాగా మరో 212 పోస్టులకూ ఓకే
- గత నోటిఫికేషన్‌లోవి, క్యారీ ఫార్వార్డ్ పోస్టులు మరో 230 కూడా భర్తీ
- మొత్తం 950 పోస్టులను భర్తీ చేసే అవకాశం
- ఏపీపీఎస్సీకి అనుమతి ఇస్తూ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ
- నిరుద్యోగ యువత వినతిపై సానుకూలంగా స్పందించిన సీఎం జగన్
- వీలైనంత ఎక్కువ పోస్టుల భర్తీ చేపట్టాలని అధికారులకు ఆదేశం

సాక్షి, అమరావతి: విజయ దశమి వేళ నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న దాదాపు 950 గ్రూప్-2 పోస్టుల భర్తీకి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈమేరకు ఏపీపీఎస్సీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 28వతేదీన 508 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ఆర్థిక శాఖ తాజాగా మరో 212 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఏపీపీఎస్సీకి అనుమతినిస్తూ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఆర్) చిరంజీవి చౌదరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతోపాటు గత నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు పొంది చేరని పోస్టులు, క్యారీ ఫార్వార్డ్ పోస్టులు మరో 230 వరకు ఈ నోటిఫికేషన్‌లోనే భర్తీ చేయాలని ఏపీపీఎస్సీ భావిస్తోంది. తద్వారా గ్రూప్-2 కింద దాదాపు 950 పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉంది. మరో పది రోజుల్లోనే నోటిఫికేషన్ జారీ చేసి ఫిబ్రవరిలో ప్రిలిమ్స్ నిర్వహించాలని సర్వీస్ కమిషన్ యోచిస్తోంది.

యువత వినతిపై స్పందించిన సీఎం

గ్రూప్స్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ పలు సందర్భాల్లో అభ్యర్థుల నుంచి వినతులు రావడం



తో వీలైనంత వేగంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గతంలో అనుమతినిచ్చిన పోస్టులతో పాటు వీలైనంత ఎక్కువ సంఖ్యలో భర్తీ చేయాలని స్పష్టం చేయడంతో తాజాగా గ్రూప్ 2 విభాగంలో 212 పోస్టులకు అనుమతి ఇచ్చారు. ఆయా శాఖల నుంచి పోస్టుల ఖాళీలను నిర్ధారించుకున్న వెంటనే భర్తీకి చర్యలు తీసుకోవాల్సిందిగా సర్వీస్ కమిషన్‌కు ఉత్తర్వుల్లో సూచించారు. రోస్టర్ పాయింట్లతో పాటు విద్యార్హతల ఆధారంగా నిబంధనల మేరకు ఈ పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్థికశాఖ కోరింది. గ్రూప్స్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఇది చక్కటి అవకాశం. నోటిఫికేషన్ నాటికి ఆయా శాఖల్లో ఉన్న మరిన్ని ఖాళీలను సైతం కలపనున్నారు. దీంతోపాటు గత నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు పొంది చేరని పోస్టులు, క్యారీ ఫార్వార్డ్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్‌లోనే భర్తీ చేయాలని ఏపీపీఎస్సీ భావిస్తోంది.

శాఖల వారీగా పోస్టుల సంఖ్య ఇలా..

శాఖ	పోస్టులు
వ్యవసాయ, మార్కెటింగ్ కమిషనరేట్	02
వ్యవసాయ, సహకార కమిషనరేట్	07
పశుసంవర్థక శాఖ డైరెక్టరేట్	07
మత్స్య శాఖ డైరెక్టరేట్	03
పౌరసరఫరాల కమిషనరేట్	08
ఏపీపీఎస్సీ	30
డీజీపీ కార్యాలయం	08
జైళ్ల డీజీ	02
ప్రాసిక్యూషన్స్ డైరెక్టరేట్	02
సైనిక సంక్షేమ డైరెక్టరేట్	02
ఏపీ అడ్వొకేట్ జనరల్ కార్యాలయం	08
ఆర్కైవ్స్ అండ్ రీసెర్చ్ డైరెక్టరేట్	01
పబ్లిక్ హెల్త్, కుటుంబ సంక్షేమశాఖ	19
సెకండరీ హెల్త్ డైరెక్టరేట్	02
కార్మిక కమిషనరేట్	03
ఫ్యాక్టరీస్ డైరెక్టరేట్	04
బాయిలర్స్ డైరెక్టరేట్	01
ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టరేట్	03
పరిశ్రమ ట్రిబ్యునల్ కం లేబర్ కోర్టు	02
మున్సిపల్ పరిపాలన కమిషనరేట్	07
పబ్లిక్ హెల్త్ ఈఎన్సీ	02
మైనారిటీ సంక్షేమ డైరెక్టరేట్	02
పంచాయతీరాజ్ ఈఎన్సీ	05
ఆర్థిక, గణాంకశాఖ డైరెక్టరేట్	05
సీసీఎల్ఏ	31
పాఠశాల విద్య కమిషనరేట్	12
వయోజన విద్య డైరెక్టరేట్	01
పరీక్షల డైరెక్టరేట్	20
సాంఘిక సంక్షేమ కమిషనరేట్	01
రహదారులు-భవనాలు (ఈఎన్సీ)	07
మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్	02
భూగర్భ జలాల డైరెక్టరేట్	01
యువజన సర్వీసుల కమిషనరేట్	01
ఆర్కియాలజీ మ్యూజియం కమిషనరేట్	01
మొత్తం	212

ఆగస్టులో అనుమతినిచ్చిన 508 పోస్టులు ఇవీ..

డిప్యూటీ తహసీల్దార్స్ గ్రేడ్ 2 (సీసీఎల్ఏ)	114
సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్ 2(స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్)	16
మున్సిపల్ కమిషనర్స్ గ్రేడ్-3	04
ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్స్	150
అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్	18
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఫైనాన్స్)	23
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (సాధారణ పరిపాలన)	161
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (లా)	12
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (లెజిస్లేచర్)	10

చంద్రబాబుకు 25 వరకు రోజుకు 2 ములాఖత్‌లు

- విజయవాడ ఏసీబీ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: స్కిల్ స్కామ్‌లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబుపై వివిధ కోర్టుల్లో పలు కేసులు విచారణలో ఉన్నందున ఆయనకు ఈ నెల 25 వరకు రోజుకు రెండు లీగల్ ములాఖత్‌లకు అవకాశం ఇవ్వాలని విజయవాడ ఏసీబీ న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. చంద్రబాబుకు రోజుకు మూడు లీగల్ ములాఖత్‌లకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం శుక్రవారం విచారించింది. మొదట ప్రతివాదులను చేర్చకుండా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. సరైన ఫార్మాట్‌లో పిటిషన్ దాఖలు చేయాలని ఆదేశించింది. దాంతో చంద్రబాబు తరఫు న్యాయవాదులు శుక్రవారం సాయంత్రం సరైన ఫార్మాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణ వరకు అంటే ఈ నెల 25 వరకు చంద్రబాబుకు రోజుకు రెండు ములాఖత్‌లు ఇవ్వాలని మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీ న్యాయవాదులను ఆదేశించింది.

ఫైబర్ నెట్ కేసులో పీటీ వారంట్ కేసు నవంబర్ 10కి వాయిదా: ఫైబర్ నెట్ టెండర్ల కుంభకోణంలో నిందితుడు చంద్రబాబును అరెస్ట్



చేసేందుకు అనుమతించాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ న్యాయస్థానం నవంబర్ 10కి వాయిదా వేసింది. స్కిల్ స్కామ్‌లో అరెస్టయి రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయన్ను అరెస్ట్ చేసేందుకు అనుమతించాలని కోరుతూ గతంలోనే సీఐడీ పీటీ వారంట్‌ను దాఖలు చేసింది. కాగా, ఫైబర్ నెట్ కేసుపై చంద్రబాబు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు నవంబర్ 9న విచారించనుంది. విజయవాడ ఏసీబీ న్యాయస్థానంలో శుక్రవారం విచారణ సందర్భంగా సీఐడీ న్యాయవాదులు ఈ విషయాన్ని తెలుపుతూ మెమో దాఖలు చేశారు. దీంతో న్యాయస్థానం ఈ కేసును నవంబర్ 10కి వాయిదా వేసింది.

కాల్ డేటా పిటిషన్‌పై విచారణ 26కు వాయిదా

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసిన సిట్ అధికారుల కాల్ డేటాను ఇవ్వాలన్న ఆయన పిటిషన్‌పై విచారణను విజయవాడ ఏసీబీ న్యాయస్థానం ఈ నెల 26కు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీ న్యాయవాదులను న్యాయమూర్తి ఆదేశించారు. కౌంటర్ దాఖలు చేసేందుకు గడువు కావాలని సీఐడీ న్యాయవాదులు న్యాయస్థానాన్ని కోరడంతో ఆ మేరకు వాయిదా వేశారు.

31న ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 31వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఉదయం 11 గంటలకు సచివాలయం మొదటి బ్లాక్‌లోని కేబినెట్ సమావేశ మందిరంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కేబినెట్ సమా వేశంలో ప్రస్తావించే ప్రతిపాదనలు ఈనెల 27వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా సాధారణ పరిపా లన (కేబినెట్) విభాగానికి పంపాల్సి ఉంటుందని అన్ని శాఖల ఉన్నతాధికారులను సీఎస్ ఆదేశించారు.

సాక్షి హైదరాబాద్

శనివారం । 21 । అక్టోబర్ । 2023



శిల్పారామంలో దేవీ స్తుతి నృత్య రూపకం

నాంపల్లిలో టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



కూకట్‌పల్లిలో..





కూకట్‌పల్లి హనుమాన్ చౌక్‌లో..



అంబర్‌పేట ఎన్‌ఐఎఫ్‌డీలో విద్యార్థినులు..

బతుకమ్మా.. బంగారు బతుకునివ్వమ్మా!

నగరంలో ఇటు బతుకమ్మ వేడుకలు, అటు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. శుక్రవారం కూకట్‌పల్లి, అంబర్‌పేట తదితర ప్రాంతాల్లో మహిళలు, యువతులు బతుకమ్మ ఆటాపాటలతో అలరించారు. శిల్పారామంలో 'దేవీ స్తుతి' నృత్య రూపకం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది.

మరో రెండింటిపై మజ్లిస్ నజర్

- జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్‌లపై ఆశలు
- వారం రోజుల్లో అభ్యర్థుల ఖరారు

సాక్షి, సిటీబ్యూరో: పాతనగరానికే పరిమితమైన మజ్లిస్ పార్టీ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మరో రెండు స్థానాలను తన ఖాతాలో వేసుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మజ్లిస్– బీఆర్ఎస్ మధ్య స్నేహపూర్వక పోటీ ఉంటుందని, తాము పోటీ చేయని స్థానాల్లో మాత్రం అధికార బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ స్వయంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తమ రెండు పార్టీల మధ్య ఓట్లు చీలకుండా మజ్లిస్ అడుగులేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ముస్లిం మైనారిటీ ఓట్లు మళ్లకుండా చేయడంతో పాటు పాతబస్తీ పార్టీగా ఉన్న పేరును చెరిపివేసుకునేందుకు కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాతబస్తీలో తాము కచ్చితంగా గెలిచే 7 స్థానాలతో పాటు మరో రెండింటిలో బలమైన అభ్యర్థులు, మిగతా స్థానాల్లో మొక్కుబడిగా రంగంలోకి దింపాలని యోచిస్తున్నట్లు సమాచారం.

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాతబస్తీ స్థానాలతో పాటు జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ స్థానాలను లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ రెండు స్థానాల్లో పార్టీకి బలమైన పట్టు ఉంది. వాస్తవంగా కూడా ఈ నియోజకవర్గాల్లో అభ్యర్థి గెలుపు, ఓటములలో మైనార్టీ ఓటర్లు కీలక పాత్ర పోషిస్తాయి. ముస్లిం సామాజికవర్గం ఓటర్లు ఎవరికి మొగ్గు చూపితే వారినే విజయం వరించనుంది. కాగా.. రాజేంద్రనగర్ నుంచి శాస్త్రిపురం కార్పొరేటర్ మహమ్మద్ ముబీన్, సులేమాన్‌నగర్ కార్పొరేటర్ అబేదా సుల్తానా భర్త నవాజుద్దీన్, అహ్మద్‌నగర్ కార్పొరేటర్ సోదరుడు గోల్డెన్ హైట్స్ కాలనీ నివాసి సర్ఫరాజ్ సిద్దిఖీ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

కొబ్బరి నీళ్లు పంచినా అభ్యంతరమేనట!?



లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ విజయలక్ష్మిని ప్రశ్నిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

బంజారాహిల్స్: ఎన్నికల సంఘం అధికారులు డబ్బులు పట్టుకుంటున్నారు.. నగలు పట్టుకుంటున్నారు.. బంగారం పట్టుకుంటున్నారు.. తాజాగా ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నిస్సహాయులకు, రోడ్లపై విధులు నిర్వర్తించే పోలీసులకు కొబ్బరి నీళ్లు పంచుతుండగా అభ్యంతరం చెప్పిన ఘటన చర్చనీయాంశమైంది. రహదారులపై విధులు నిర్వర్తిస్తున్న పోలీసుల దప్పిక తీర్చడం కూడా తప్పేనా? ఇవేం రూల్స్ అంటూ ఆ మహిళా ప్రతినిధి నిట్టూరుస్తూ వెళ్లిపోవడం గమనార్హం. వివరాలు ఇలా ఉన్నాయి. సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 11.30 గంటల సమయంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ విజయలక్ష్మి రోడ్లపై విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు కొబ్బరినీళ్ల సీసాలను అందిస్తున్నారు. ఆ సమయంలో అటుగా వెళ్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ ఎన్నికల అధికారులు ఆమె వాహనాన్ని ఆపి 'ఏం పంపిణీ చేస్తున్నారు'? అని ప్రశ్నించారు. ఆమె చెప్పిన జవాబు విన్న అధికారులు ఎన్నికల సమయంలో అవేవీ కుదరవమ్మా అంటూ హితవు పలికారు. మంచినీళ్లు ఇవ్వాలన్నా, అన్నదానాలు చేయాలన్నా, కొబ్బరినీళ్లు పంచాలన్నా ఎన్నికల సంఘం నుంచి అనుమతులు తీసుకోవాలంటూ చెప్పడంతో ఆమె అవాక్కయ్యారు. తాను 15 ఏళ్ల నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని.. ఇవేం దిక్కుమాలిన రూల్స్ అంటూ కారెక్కి వెళ్లిపోయారు.

పోటెత్తిన దసరా రద్దీ

సొంతూళ్లకు భారీగా తరలిన నగరవాసులు

- కిక్కిరిసిన రైళ్లు, బస్సులు
- ప్రైవేట్ బస్సుల్లో అదనపు వసూళ్లు
- సొంత వాహనాలపైనా జనం పల్లెబాట



ఎల్బీనగర్ చౌరస్తాలో..

సాక్షి, సిటీబ్యూరో: దసరా రద్దీ పోటెత్తింది. రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లు, నగర శివారు కూడళ్లలో శుక్రవారం ప్రయాణికుల రద్దీ నెలకొంది. హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరే రైళ్లు, బస్సులు కిక్కిరిశాయి. సొంత వాహనాలపైనా నగరవాసులు పెద్ద సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఆదివారం సద్దుల బతుకమ్మ, సోమవారం దసరా కావడంతో సొంతూరి బాట పట్టారు. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో మహాత్మాగాంధీ, జూబ్లీబస్‌స్టేషన్ల వద్ద పెద్ద ఎత్తున రద్దీ కనిపించింది. ఉప్పల్, ఎల్బీనగర్, మెహిదీపట్నం తదితర ప్రాంతాల్లో జిల్లాలకు వెళ్లే బస్సులు కిక్కిరిసి బయలుదేరాయి.

ఆర్టీసీ 5,250కి పైగా ప్రత్యేక బస్సులు..

దసరా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ 5,250కి పైగా బస్సులను నడిపేందుకు ప్రణాళికలను రూపొందించింది. రోజువారీ రాకపోకలు సాగించే సుమారు 3,500 బస్సులతో పాటు ఇప్పటి వరకు 1,700కు పైగా బస్సులను అదనంగా నడిపినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మరో మూడు రోజుల పాటు ప్రయాణికుల రద్దీ కొనసాగనుంది. నాంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరే రైళ్లు కూడా కిటకిటలాడాయి. రెగ్యులర్ రైళ్లలో చాలా రోజుల క్రితమే రిజర్వేషన్లు బుక్ కావడంతో చాలామంది జనరల్ బోగీలను ఆశ్రయించారు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లే సాధారణ బోగీలు సైతం ప్రయాణికులతో నిండిపోయాయి.

అదనంగా 600 రైళ్లు..

సాధారణంగా ప్రతి రోజు సుమారు 85 ఎక్స్‌ప్రెస్ రైళ్లు హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తాయి. మరో వంద ప్యాసింజర్ రైళ్లు నడుస్తాయి. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సంక్రాంతి వరకు సుమారు 600 సర్వీసులను అదనంగా నడిపేందుకు దక్షిణమధ్య రైల్వే ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే మార్గాలను గుర్తించి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి కాకినాడ, నర్సాపూర్, తిరుపతి, కర్నూలు, విశాఖ, భువనేశ్వర్ తదితర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు సుమారు 1.85 లక్షల మంది రైళ్లలో ప్రయాణం చేస్తారు. పండుగ సెలవుల దృష్ట్యా గత మూడు రోజులుగా ప్రతి రోజు సుమారు 25వేల మంది అదనంగా ప్రయాణం చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ప్రైవేట్ బస్సుల దోపిడీ..

ప్రయాణికుల రద్దీని సొమ్ము చేసుకొనేందుకు ప్రైవేట్ బస్సులు రంగంలోకి దిగాయి. ఆర్టీసీ బస్సులు, రైళ్లలో రిజర్వేషన్లు లభించని దూర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ప్రైవేట్ బస్సుల్లో వెళ్తున్నారు. దీంతో సాధారణ రోజుల్లో విధించే చార్జీలను రెట్టింపు చేసి వసూలు చేస్తున్నట్లు ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్ నుంచి విశాఖకు రూ.980 వరకు చార్జీ ఉంటే రూ.1600కు పైగా వసూలు చేస్తున్నారు. విజయవాడకు రూ.450 నుంచి రూ.800కు పెంచారు. ఒక్కో ట్రావెల్ సంస్థ ఒక్కో విధమైన చార్జీ వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ప్రైవేట్ బస్సుల్లో చార్జీలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో అడ్డగోలుగా వసూలు చేస్తున్నారు.

సొంత వాహనాల్లోనూ..

బస్సులు, రైళ్లతో పాటు కార్లు, బైక్‌లు వంటి సొంత వాహనాల్లోనూ నగరవాసులు పల్లెబాట పట్టారు. టాటాఏస్, మ్యాక్సీ క్యాబ్‌లు భారీగా బయలుదేరాయి. దీంతో పలు టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరాయి. గంటలతరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరో రెండు, మూడు రోజుల పాటు ఇదే రద్దీ కొనసాగనుంది. రహదారులపై వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు జాగ్రత్తగా నడపాలని ఆర్టీఏ అధికారులు సూచించారు.

ఈవీఎంల తొలి ర్యాండమైజేషన్ పూర్తి

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ తెలిపారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, వీవీప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, డిప్యూటీ ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి సమక్షంలో పూర్తి చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శంకరయ్య, జాయింట్ కమిషనర్ మంగతాయారు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ రాధాకిషన్‌రావు రిలీవ్

సాంకేతిక కారణాలతో తప్పించిన ఈసీ

సాక్షి, సిటీబ్యూరో: నగర కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా (ఓఎస్డీ) పని చేస్తున్న రిటైర్డ్ నాన్-కేడర్ ఎస్పీ పి.రాధాకిషన్‌రావును రిలీవ్ చేస్తూ ఎన్నికల సంఘం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ విరమణ పొందిన ఆయన ప్రస్తుతం ఎక్స్‌టెన్షన్‌లో ఉన్నారు. అదనపు ఎస్పీ నుంచి నాన్-కేడర్ ఎస్పీగా పదోన్నతి పొందిన రాధాకిషన్‌రావు 2017 నవంబర్ 3న హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా బాధ్యతలు చేపట్టారు. 2020 ఆగస్టు 31న ఈయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే.. రాధాకిషన్‌రావు సేవల్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం అప్పట్లో మూడేళ్ల పాటు ఓఎస్డీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఆగస్టు 31తో ఆ గడువు ముగిసింది. మరో రెండేళ్ల పాటు ఎక్స్‌టెన్షన్ ఇస్తూ ప్రభుత్వ మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. 2018 నాటి ఎన్నికల సమయంలోనూ రాధాకిషన్‌రావు ఇదే పోస్టులో డీసీపీ హోదాలో విధులు నిర్వర్తించారు. ఒక అధికారి ఒకే పోస్టులో రెండు ఎన్నికలకు పని చేయకూడదనే నిబంధన ఉంది. దీంతో పాటు ఇతర సాంకేతిక కారణాల నేపథ్యంలో ఆయనను రిలీవ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది.

పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎన్నికల అధికారి



గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు పోలింగ్ స్టేషన్లను రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి తనిఖీ చేశారు. శుక్రవారం రాయదుర్గంలోని హుస్సేనీ షావలీ దర్గా మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, ఖాజాగూడ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన 12 పోలింగ్ స్టేషన్లలో ఆమె తనిఖీ చేపట్టారు. పోలింగ్ స్టేషన్లలో తాగు నీరు, ఎలక్ట్రిసిటీ, ఫర్నిచర్, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులు, వికలాంగుల సౌకర్యార్థం ర్యాంప్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ రంజిత్ రెడ్డి, ఈఈ శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎక్కడ.. ఏం చేసినా పక్కాగా లెక్క!



ఎమ్మెల్యే దానం కార్యక్రమాన్ని చిత్రీకరిస్తున్న వీడియో సర్వైలెన్స్ టీమ్

బంజారాహిల్స్: మాకింకా టికెటే ఇవ్వలేదు.. మేమింకా నామినేషనే వేయలేదు.. అధికారికంగా పర్యటించడం లేదు అంటే ఇక నుంచి కుదరదు. ప్రచారంలో పాల్గొంటున్న ఆయా పార్టీల అభ్యర్థులకు, ఆశావహులకు తెలియకుండానే ఎన్నికల సంఘం తన పని తాను చేసుకుపోతోంది. ఎక్కడ ప్రచారం జరిగితే అక్కడ వారు ప్రత్యక్షమవుతున్నారు. పలు పార్టీలు సభలు, సమావేశాలు, పర్యటనలు అన్నీ కూడా ఎన్నికల సంఘం నియమించిన నిఘా నీడలోకి వచ్చేశాయి. గడిచిన వారం రోజులుగా ఖైరతాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యక్రమాలు, సభలు, పర్యటనలను వీడియో సర్వైలెన్స్ బృందాలు కెమెరాల్లో బంధిస్తున్నాయి. ఆయా కార్యక్రమాల్లో ఎంత మంది పాల్గొంటున్నారు. నియోజకవర్గానికి ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను అధికారులు ఏర్పాటు చేశారు. వారం రోజులుగా సంబంధిత వీడియో సర్వైలెన్స్ సిబ్బంది తీస్తున్న వీడియోలు ఈ నేతలకు అధికారికంగా లెక్కల్లోకి రానున్నాయి. అంతేకాదు తమ పార్టీల గ్యారంటీలు, హామీలు, మేనిఫెస్టోలను ప్రచారం చేసే కరపత్రాలను కూడా లెక్కల్లోకి వస్తాయన్న విషయం తెలియని చాలా మంది నేతలు యథావిధిగా వాటిని పంచుకుంటూ పోతున్నారు. వీటిని కూడా సంబంధిత సిబ్బంది లెక్కగడుతున్నట్లు సమాచారం.

జీహెచ్‌ఎంసీ, పోలీసు శాఖ సమన్వయంతో విధులు నిర్వర్తించాలి: రోనాల్డ్ రాస్

వెంగళరావునగర్: జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ సూచించారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఇందులో భాగంగా డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్ (డీఆర్‌సీ)ను పరిశీలించారు. ఇందులో ఏసీ కొన్ని ప్రాంతాల్లో పని చేయడం లేదని సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలకు సంబంధించి జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎం బాక్స్‌లను భద్ర పరిచే గదులు అత్యంత పటిష్టంగా ఉండాలని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఏసీతో పాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ, పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం ఇక్కడ పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి చిన్న తప్పిదం కూడా లేకుండా పూర్తిగా అధికారుల కంట్రోల్‌లో స్టేడియం ఉండాలని స్పష్టం చేశారు. స్టేడియం ప్రధాన గేటు నుంచి ఔట్ గేటు ప్రదేశాలు, తలుపులు, కిటికీలు, మంచినీటి వసతి, బాత్రూంలు, సిబ్బందికి కేటాయించే గదులు తదితర ప్రాంతాల్లో ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. వివిధ రకాల సూచనలు చేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి రవి, ఏఈఆర్ఓ సేవా ఇస్లావత్, ఏసీపీ హరిప్రసాద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్, ఏఎంఓహెచ్ డాక్టర్ ప్రవీణ, శానిటరీ సూపర్‌వైజర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సాగర్ తీరాన మరోసారి రయ్ రయ్

- ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఫార్ములా–ఈ రేసింగ్
- ట్రాక్ పునరుద్ధరణకు హెచ్‌ఎండీఏ సన్నాహాలు



సాక్షి, సిటీబ్యూరో: ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఫార్ములా–ఈ కార్ రేసింగ్ పోటీలకు హైదరాబాద్ మరోసారి వేదిక కానుంది. హుస్సేన్‌సాగర్ తీరంలో సుమారు 2.8 కిలోమీటర్ల నెక్లెస్‌రోడ్డు మార్గంలో ఎలక్ట్రిక్ కార్లు రయ్‌రయ్‌మంటూ పరుగులు తీయనున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10న ఈ పోటీలను నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి నుంచి జూలై వరకు పలు అంతర్జాతీయ నగరాల్లో జరగనున్న ఫార్ములా–ఈ పోటీలకు సంబంధించిన సీజన్-10 కేలండర్‌ను హెచ్‌ఎండీఏ కమిషనర్ అరవింద్‌కుమార్ 'ఎక్స్' ద్వారా ట్వీట్ చేశారు. మరోవైపు పోటీలకు ముందు జరగనున్న ఇండియన్ కార్ రేసింగ్ పోటీలను నవంబర్‌లో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. నవంబర్ 10, 11 తేదీల్లో ఈ పోటీలను నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీలకు అన్నివిధాలుగా ట్రాక్ సిద్ధంగా ఉందని హెచ్‌ఎండీఏ అధికారులు తెలిపారు. ట్రాక్ మార్గంలో బారికేడ్లు వంటివి ఏర్పాటు చేసి త్వరలోనే పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు. ఐమాక్స్‌తో పాటు ట్రాక్ మార్గంలో ప్రేక్షకుల కోసం ప్రత్యేక గ్యాలరీలను, స్క్రీన్‌లను ఏర్పాటు చేయనున్నారు.

ఘనంగా మెట్రో ఫెస్ట్ ప్రారంభం

22 వరకు అమీర్‌పేట్ స్టేషన్‌లో వేడుకలు



సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ ఆధ్వర్యంలో మెట్రో ఫెస్ట్- 2023 వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 22 వరకు కొనసాగనున్న వేడుకలను ఎల్‌అండ్‌టీ మెట్రో సీఈవో కేవీబీ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ సీఓఓ సుధీర్ చిప్లూంకర్, చీఫ్ స్ట్రాటజిక్ అధికారి మురళీ వరదరాజన్ తదితరులు పాల్గొన్నారు. మెట్రో రైల్ ప్రయాణికులు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేవీబీ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పండుగ సీజన్‌లో మెట్రో ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఆహ్లాదకర, ఆనందకరమైన సేవలను అందజేయడమే తమ లక్ష్యమని చెప్పారు. ఆర్ట్, కల్చర్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మెహిందీ వేడుకలనూ ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు. మరో రెండు రోజుల పాటు అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ వేడుకలు జరగనున్నాయి.

క్వారీ గుంతలో పడి ఇంటర్ విద్యార్థి మృతి

కీసర: క్వారీ గుంతలోపడి ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన శుక్రవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కుషాయిగూడ చక్రిపురం మారుతికాలనీకి చెందిన లచ్చిబుక్క చంద్రసిద్దేశ్వరరావు (17) ఈసిఐఎల్‌లోని నారాయణ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు సెలవులు ఉండటంతో మిత్రులు తోడేటి దినేష్, పుట్ట శైల భార్గవ్‌తో కలిసి శుక్రవారం ఉదయం కీసరగుట్టకు వచ్చిన వారు సాయంత్రం సమీపంలోని మహాలక్ష్మి క్రషర్ మిషన్ క్వారీ వద్దకు వెళ్లారు. ఈత కొట్టేందుకు గుంతలో దిగిన చంద్రసిద్దేశ్వర్ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు. అతడి మిత్రులు ఈ విషయాన్ని స్థానికులకు తెలియజేయగా వారి సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాలింపు చేపట్టి చంద్రసిద్దేశ్వర్ మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి నారాయణరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



చంద్రసిద్దేశ్వర్ (ఫైల్)



చంద్రసిద్దేశ్వర్ మృతదేహం



చంద్రసిద్దేశ్వర్ మృతదేహాన్ని వెలికితీస్తున్న దృశ్యం

బాయ్స్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం

- హాస్టల్ గదుల్లో ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం
- మంటల్లో కాలి బూడిదైన విద్యార్థుల సర్టిఫికెట్స్, ఫర్నిచర్

హిమాయత్‌నగర్: బొగ్గులకుంటలోని కామినేని ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ఒక బాయ్స్ హాస్టల్‌లో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అడ్మిన్ ఎస్ఐ జి.నరేష్ కుమార్ కథనం మేరకు శుక్రవారం సాయంత్రం బొగ్గులకుంటలోని కామినేని ఆసుపత్రికి ఎదురుగా ఉన్న శ్రీనివాస బాయ్స్ హాస్టల్‌లోని మొదటి, రెండో అంతస్తుల్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పంటుకుని అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీనిపై సమాచారం అందడంతో నారాయణగూడ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. హాస్టల్ గదుల్లో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో విద్యార్థుల సర్టిఫికెట్స్, హాస్టల్ గదుల్లోని ఫర్నిచర్, కుర్చీలు, బెడ్స్, పుస్తకాలు, దుస్తులు కాలి బూడిదయ్యాయి. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

24 వరకు సెలవులు

ఉస్మానియా యూనివర్సిటీ: ద ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ సెంట్రల్ యూనివర్సిటీ (ఇఫ్లూ)కు ఈ నెల 24 వరకు అధికారులు సెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇఫ్లూ క్యాంపస్‌లోని కార్యాలయాలు, తరగతి గదులు, హాస్టల్స్, మెస్‌లు మూసివేశారు. ఈ నెల 18న రాత్రి ఓ విద్యార్థినిపై లైంగిక దాడి యత్నాన్ని నిరసిస్తూ గురువారం తెల్లవారుజాము నుంచి శుక్రవారం రాత్రి 2 గంటల వరకు ఇఫ్లూ పాలన భవనం ఎదుట విద్యార్థులు ఆందోళన చేపట్టారు. పాలన భవనం ప్రవేశ ద్వారం వద్ద విద్యార్థులు బైఠాయించి అమ్మాయిలకు రక్షణ కల్పించలేని వీసీ ప్రొ.సురేష్‌కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ధర్నా కారణంగా వీసీ ప్రొ.సురేష్ కుమార్ తన ఛాంబర్ నుంచి బయటకు రాలేకపోయారు. చివరకు పోలీసుల సహకారంతో రాత్రి 2 గంటల ప్రాంతంలో తన వాహనంలో ఇంటికి వెళ్లారు. ఇదిలా ఉండగా ఆందోళనలో ప్రధాన పాత్ర పోషించిన 11 మంది విద్యార్థులపై ఓయూ పోలీసులు కేసులు నమోదు చేశారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య



అనంత్‌కుమార్ (ఫైల్)

రహమత్‌నగర్: సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్న ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కామల్ల రవికుమార్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్‌నగర్‌కు చెందిన అనంత్‌కుమార్(44) సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. అతనికి భార్య, కుమార్తె ఉన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలైనా భర్త బెడ్ రూం నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన అతడి భార్య అరుణ కిటికీలోంచి చూడగా అనంత్ తన గదిలోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. దీంతో ఆమె చుట్టుపక్కల వారి సాయంతో తలుపులు పగులగొట్టి అనంత్‌ను కిందకు దించి, చూడగా అప్పటికే ఆయన మృతి చెందాడు. బోరబండ పీఎస్ సెక్టార్ ఎస్ఐ స్వప్నారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

డాక్టర్లు, క్రీడాకారులపై కేసులు నమోదు

ఉప్పల్ స్టేడియంలో సామగ్రి కొనుగోలు కేసులో రోజుకో మలుపు

ఉప్పల్: ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సామగ్రి కొనుగోలు విషయం రోజుకో మలుపు తిరుగుతోంది. భారీ కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ ప్రస్తుత సీఈవో సునీల్ కంటె ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ కేసులపై విచారణ చేపట్టిన పోలీసులు నాలుగు సంస్థలతో పాటు అండర్ -19, అండర్ 23 క్రికెట్ టీంలో చోటు దక్కించుకున్న వారిపై కూడా కేసులు నమోదు చేశారు. ఆధార్, నకిలీ ఏజ్ సర్టిఫికెట్లను సమర్పించినందుకు గాను క్రీడాకారులు లితిక్ కార్తీక్, శశాంక్ మల్హోత్ర, మహ్మద్ బిన్ హుస్సేన్‌లతో పాటు వారికి ధృవపత్రాలు అందజేసిన డాక్టర్లు కె. వెంకటేశ్వర్ రెడ్డి, అజీజ్ ఖాసీంలపై కూడా చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ కొనుగోళ్ల విషయంలో జరిగిన కుంభకోణంలో హెచ్‌సీఏ మాజీ అధ్యక్షులు మహ్మద్ అజహరుద్దీన్, మాజీ కార్యదర్శి విజయానంద్, మాజీ కోశాధికారి సురేందర్ అగర్వాల్‌ల పై పలు సెక్షన్ల కింద కేసులు బుక్ చేసి విచారణ ప్రారంభించారు.

టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీగా తొలి మహిళ

- సైబరాబాద్ మహిళా విభాగం డీసీపీ నిఖితా పంథ్ బదిలీ
- తొలిసారిగా మహిళా ఐపీఎస్ అధికారి నియామకం

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ)గా తొలిసారిగా ఓ మహిళా ఐపీఎస్ అధికారి నియమితుయ్యారు. సైబరాబాద్ మహిళా భద్రతా విభాగం డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్న నిఖితా పంథ్.. టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీగా బదిలీ అయ్యారు. సాధారణంగా ఓఎస్‌డీగా నాన్-కేడర్ ఎస్పీలు నియమితులవుతుంటారు. అయితే గతంలో టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీగా ఐపీఎస్ అధికారి కే రఘురామి రెడ్డి బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా నిఖితా పంథ్ నియామకంతో ఒక ఐపీఎస్ ఓఎస్‌డీగా బదిలీ కావడం ఇది రెండో సారి కాగా.. ఒక మహిళా ఐపీఎస్ అధికారి ఎంపిక కావడం ఇదే తొలిసారి.

జలసౌధలో బతుకమ్మ వేడుకలు



పంజగుట్ట: ఎర్రమంజిల్‌లోని సాగు నీటి శాఖ ప్రధాన కార్యాలయం జలసౌధలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో చీఫ్ ఇంజినీర్ స్థాయి నుంచి క్లరికల్ స్థాయి ఉద్యోగులు, నాలుగవ తరగతి ఉద్యోగుల వరకు అందరూ పాల్గొన్నారు. ఉత్సవాలను సాగునీటి శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (పరిపాలనా విభాగం) అనీల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ నాగేందర్, ముఖ్యమంత్రి ఓఎస్డీ శ్రీధర్ దేశ్‌పాండే ప్రారంభించారు. బతుకమ్మలను అందంగా అలంకరించిన వారిలో మొదటి బహుమతిగా సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ వారికి రూ. 5 వేలు, రెండవ బహుమతిగా జలసౌధ బిల్డింగ్ నిర్వహణ యూనిట్ వారికి, మూడవ బహుమతి ఇంజినీర్ ఇన్ చీఫ్ పరిపాలనా విభాగం వారికి అందించారు. చీఫ్ ఇంజినీర్లు అనిత, శ్రీదేవి, ప్రమీళ, ఈఈ శారద, డీఈఈ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XI ADDL. DISTRICT JUDGE.
R.R.DISTRICT, AT: L.B. NAGAR
I.A.No. 136 OF 2023
IN
O.S.No. 306 OF 2014

Between :
Burra Saikanth ...Petitioner/ Plaintiff
AND
Burra Kumar and others ...Respondents/Defendants/ Proposed Defendant No. 7 to 15

To,

7. Rajesh Khanna, S/o. Late Ramesh Khanna, aged 34 years, occ: Business, R/o. 3-6-168, Flat No.102, Roopsagar Apartments, Hyderguda, Hyderabad- 29.

8. Smt. Manju Khanna, W/o. Late Ramesh Khanna, aged 52 years, Occ: House Wife, R/o. 3-6-168, Flat No. 102, Roopsagar Apartments, Hyderguda, Hyderabad- 29.

9. Smt. Veena Singhvee. W/o. Kushalchand Singhvee, aged 56 years, Occ : House Wife, R/o. 4-1-942, Singhvee Bhavan, Tilak Road, Abids, Hyderabad.

10. Naman Singhvee, S/o. Late Rakesh Singhvi, aged 23 years. Occ: Business, R/o. 4-1-942, Singhvee Bhavan, Tilak Road, Abids, Hyderabad.

11. Smt Barkha Singhvee, W/o. Prashant Singhvee, aged 30 years, Occ: House Wife, R/o. 4-1-942, Singhvee Bhavan, Tilak Road, Abids, Hyderabad.

12. Smt. Sarika Singhvee, W/o. Praneet Singhvee, aged 28 years. Occ: House Wife, R/o. 4-1-942, Singhvee Bhavan, Tilak Road, Abids, Hyderabad.

13. M/s. RADHA REALTY CORP. (INDIA) PRIVATE LIMITED., office at Plot No. 824, Road No.40, Jubilee Hills, Hyderabad, represented by its Director, SRI J. RAJASHEKHARA REDDY, S/o. LATE J. SUBBA REDDY, Aged about 38 years. Occupation: Business, R/o. 6-3-595/54, Sivani Residency, Nagar Colony, Khairatabad, Hyderabad

14. M/S. RADHA REALTY CORP. (INDIA) PRIVATE LIMITED, office at Plot No. 824, Road No. 40, Jubilee Hills, Hyderabad, represented by its Director. SRI Y. ASHOK, S/o. SRI Y. MALLAIAH, aged about 44 years, R/o. H.No. 1-9-277/60, Lalitha Nagar, Adikmet, Hyderabad, Vide Board Resolution dated: 07.04.2016.

15. M/S. RRL SPACES VENTURES PVT.LTD Registered Office At H.No. 6-3-609/96/A. Anand Nagar Colony, Khairatabad, Hyderabad - 500 004, Represented By Mr. V. PRAVEEN KUMAR REDDY S/o V. CHANDRAMOHAN REDDY, aged About 40 Years, Occ: Business, R/o, Hyderabad, Aadhar No. 6708 0690 5676 & Pan: AAGCR2850L.

Please take notice that the plaintiff filed the above case against Respondants/ defendants for partition and separate possession of Land in Sy.No 98/ అ, Adm. Ac.1-20 gts, situated at Hyderguda Village, Rajendranagar Mandal, R.R.District, in O.S.No. 306 of 2014 on the file of Hon'ble XIth Addl. District Judge, R.R.District at L.B. Nagar and the above impleading petition in I.A.No. 136 of 2023 in O.S.No. 306 of 2014 is posted for the appearance of the Respondents No.7 to 15 on 31-10-2023 before the Hon'ble XIth Addl.District Judge, R.R. District at L.B. Nagar at 10:30 a.m. Hence, you are required to appear before the above said court on the above said date and time in the above said case either in person or through an advocate duly authorised by you. Inspite of this notice if you do not appear before the above said court, the matter will be decided on merits.

//BY ORDERS OF THE COURT//

Sd/- K.LAXMINARAYANA GOUD, Advocate, 1-63, Chanda Nagar Village, Moinabad Mandal, R.R.District. Cell No. 9848410207

Date: 20-10-2023
Place: Moinabad

పెద్దమ్మగుడిలో దేవాదాయ శాఖ కమిషనర్

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో దేవాదాయ శాఖ కమిషనర్ వి. అనిల్‌కుమార్ పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసరాజుకు ఆయన పలు సూచనలు చేశారు. పటిష్టమైన బారికేడ్లను నిర్మించాలని తెలిపారు.

వెంకటేశ్వరనగర్ అభివృద్ధి శూన్యం



నాయుడునగర్‌లో పర్యటిస్తున్న చింతల రామచంద్రారెడ్డి

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్ పని తీరు స్థానికులు, స్థానికేతరులు అనేలా విభజించు, పాలించు సిద్ధాంతంతో పని చేస్తున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు. బూత్ దర్శన్‌లో భాగంగా గడపగడపకు బీజేపీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన వెంకటేశ్వరనగర్ డివిజన్ పరిధిలోని నాయుడునగర్ బస్తీలో చేపట్టారు. అయిదు సంవత్సరాలు వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లో, నాయుడు నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలు శూన్యమన్నారు. ప్రగతిపై దృష్టిసారించకుండా ఆయన విద్వేషరాజకీయాలకు పాల్పడుతున్నారని ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని ఆరోపించారు. పాలనను గాలికి వదిలేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.

క్లుప్తంగా...

ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుకగా డీఏ



సాక్షి, అమరావతి: దసరా పండుగ సందర్భంగా ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన ప్రకారం దసరా పండుగ ముందు ఒక డీఏను శనివారం విడుదల చేయనుంది. ఈ మేరకు డీఏ 3.64 శాతం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ డీఏను 2022 జూలై ఒకటో తేదీ నుంచి ఇస్తారు. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

మేమొస్తే తొలి కేసు.. ఇంగ్లిష్ మీడియంపైనే

సర్కారు స్కూళ్లలో టోఫెల్, ఐబీ విధానంపైనా కేసులు పెడతాం: పవన్



సాక్షి, అమరావతి: ప్రభుత్వ స్కూళ్లలో పేద పిల్లలకు ఇంగ్లిష్ మీడియం చదువులను అడ్డుకుంటూ న్యాయస్థానాలను ఆశ్రయించిన పెత్తందారులు ఎదురుదెబ్బలు తగలడం, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకడంతో గత్యంతరం లేక వెనక్కి తగ్గారు. సర్కారు స్కూళ్లను అన్ని సదుపాయాలతో తీర్చిదిద్ది కార్పొరేట్‌కు దీటుగా మార్చడాన్ని చంద్రబాబు – రామోజీ ద్వయం మొదటి నుంచీ అడ్డుకుంటుండగా తాజాగా వారి పార్ట్‌నర్ పేద పిల్లల పై తన అక్కసును చాటుకున్నారు. ఎన్నికల అనంతరం జనసేన – టీడీపీ ప్రభుత్వం అధి కారంలోకి రాగానే తాము పెట్టే మొదటి కేసు ఇంగ్లిష్ మీడియం విద్య, ప్రభుత్వ పాఠశాలల్లో టోఫెల్ శిక్షణ, ఐబీ విధానం పైనే అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రకటించారు. ఇంగ్లిష్ నేర్చుకుంటే కానీ ఎదగలేమంటూ ఈ ప్రభుత్వం ఓ తప్పుడు భావనను సృష్టిస్తోందని, అవగాహన లేమితో చేస్తున్నారో? లేక ఇందులో స్కామ్ ఉందో తెలియడం లేదని వ్యాఖ్యానించారు. 'ఈ స్కామ్ చేసిన అందరినీ జైలుకు పంపించాలి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై మేం వేసే మొదటి కేసు ఇదే అవుద్ది. వీటిలో కచ్చితంగా స్కామ్ జరుగుతోందనే బలమైన అనుమానాలున్నాయి. మంత్రి బొత్స సత్యనారాయణ మాపై వ్యంగ్యంగా మాట్లాడటం కాకుండా మేం చెప్పిన దాంట్లో సదుద్దేశాన్ని చూడాలి' అని పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో నాదెండ్ల మనోహర్‌తో కలసి పార్టీ నేతలతో, మీడియాతో సమావేశాల్లో పవన్ మాట్లాడారు.

ఆసియా క్రీడల్లో సత్తా చాటారు

పతకాల విజేతలకు సీఎం జగన్ అభినందనలు

- క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భరోసా
- బకాయిలతో కలిపి రూ.4.29 కోట్ల ప్రోత్సాహకాలు విడుదల
- క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసిన కోనేరు హంపి, జ్యోతి, అనూష



సీఎం వైఎస్ జగన్‌తో క్రీడాకారిణులు జ్యోతి యర్రాజీ, హంపి, అనూష, చిత్రంలో మంత్రి రోజా తదితరులు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించి పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల చైనాలోని హాంగ్జౌ నగరంలో జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన కోనేరు హంపి (చెస్), జ్యోతి యర్రాజీ (అథ్లెట్), బి.అనూష (క్రికెట్) శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ప్రపంచ క్రీడా వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెడుతూ రాష్ట్రానికి, దేశానికి గుర్తింపు తెచ్చారని సీఎం జగన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు తాము గెలుచుకున్న పతకాలను సీఎంకు చూపించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించేలా క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు.

ఏపీకి 11 పతకాలు..

ఆసియా క్రీడల్లో మన దేశం తొలిసారిగా 107 పతకాలను సాధించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 13 మంది క్రీడాకారులు దేశం తరఫున వివిధ క్రీడాంశాల్లో ప్రాతినిధ్యం వహించారు. వీరిలో ఎనిమిది మంది క్రీడాకారులు 11 పతకాలను (5 గోల్డ్, 6 సిల్వర్) సాధించారు. రాష్ట్ర స్పోర్ట్స్ పాలసీ ప్రకారం ఆసియా క్రీడల్లో పతకాల విజేతలకు ప్రభుత్వం రూ.2.70 కోట్ల నగదు ప్రోత్సాహకాలను విడుదల చేసింది. వీటితో పాటు గతంలోని ప్రోత్సాహక బకాయిలతో కలిపి మొత్తం రూ.4.29 కోట్లు క్రీడాకారుల ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. ఈ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖల మంత్రి ఆర్కే రోజా, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఎండీ హెచ్.ఎం. ధ్యానచంద్ర, శాప్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆసియా క్రీడల్లో విజేతలకు నగదు ప్రోత్సాహకాలు ఇలా..

పేరు	క్రీడ	నగదు ప్రోత్సాహకం
మైనేని సాకేత్ సాయి(విశాఖపట్నం)	టెన్నిస్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
వెన్నం జ్యోతి సురేఖ (ఎన్టీఆర్ జిల్లా)	ఆర్చరీలో 3 గోల్డ్ మెడల్స్	రూ. 90 లక్షలు
కిడాంబి శ్రీకాంత్ (గుంటూరు)	బాడ్మింటన్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
ఆర్. సాత్విక్ సాయిరాజ్ (రాజమహేంద్రవరం)	బాడ్మింటన్‌లో గోల్డ్, సిల్వర్ మెడల్	రూ. 50 లక్షలు
యర్రాజీ జ్యోతి (విశాఖపట్నం)	అథ్లెటిక్స్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
బొమ్మదేవర ధీరజ్	ఆర్చరీలో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
కోనేరు హంపి (ఎన్టీఆర్ జిల్లా)	చెస్‌లో సిల్వర్ మెడల్	రూ. 20 లక్షలు
బి.అనూష (అనంతపురం)	క్రికెట్‌లో గోల్డ్ మెడల్	రూ. 30 లక్షలు

పుష్పక విమానంలో పురుషోత్తముడు



పుష్పక విమానంలో విహరిస్తున్న స్వామివారు

తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గోవర్ధనగిరిధారి అయిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని అలంకారంలో శ్రీమలయప్పస్వామి వారు పుష్పక విమానంలో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం శ్రీరామచంద్రుని రూపంలో మలయప్ప స్వామి తన భక్తశిఖామణి హనుమంతుని వాహనంగా మలుచుకుని ఊరేగుతూ దర్శనమిచ్చారు. ధనుర్బాణాలు చేతపట్టిన శ్రీరామచంద్రుడిని ఆంజనేయుడు తన భుజంపై ఉంచుకుని ఆలయ పురవీధుల్లో అశేష భక్త జనులకు కనువిందు చేశారు. రాత్రి గజ వాహనంపై శ్రీనివాసుడు ఊరేగుతూ భక్తులకు సాక్షాత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి పాల్గొన్నారు. కాగా, గురువారం రాత్రి శ్రీవారి గరుడ వాహన సేవ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి తెలిపారు.



దుర్గమ్మకు పట్టు వస్త్రాలు | సమర్పించిన సీఎం వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, విజయవాడ: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ప్రాశస్త్యమైన మూలా నక్షత్రం సందర్భంగా శుక్రవారం సరస్వతీ దేవి అలంకారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మకు రాష్ట్ర ప్రజల తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించారు. మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆహ్లాదకర వాతావరణం మధ్య క్యాంప్ కార్యాలయం నుంచి ఇంద్రకీలాద్రి చేరుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఆలయం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు సాదర స్వాగతం పలికారు. ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద్‌శర్మ పరివేష్టితం నిర్వహించారు. పరివేష్టితం ధారణతో అమ్మ వారి పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమలను ముఖ్యమంత్రి తలపై పెట్టుకుని మంగళవాయిద్యాలు, వేద మంత్రాల మధ్య ఆలయంలోకి ప్రవేశించారు. అంతరాలయంలో శ్రీసరస్వతీ దేవిగా దర్శనమిస్తున్న అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వైదిక కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు లింగంభట్ల దుర్గాప్రసాద్, ఇతర అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు సీఎం వైఎస్ జగన్‌ను వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

1,896 వీఏహెచ్‌ఏ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

ఉత్తర్వులిచ్చిన స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది

- పశుసంవర్ధక శాఖ ద్వారా భర్తీకి చర్యలు
- నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 1896 గ్రామ పశుసంవర్ధక సహాయకుల(వీఏహెచ్‌ఏ) పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఈ మేరకు భర్తీకి అనుమతినిస్తూ ఆ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. సచివాలయాలకు అనుబంధంగా గ్రామ స్థాయిలో 10,778 వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలుత స్థానికంగా ఉండే పశుసంపద ఆధారంగా 9,844 వీఏహెచ్‌ఏలు అవసరమని గుర్తించి ఆ మేరకు నోటిఫికేషన్ ఇచ్చారు. రెండు విడతల్లో 4,643 ఆర్బీకేల్లో వీహెచ్‌ఏలను నియమించారు. కాగా, రేషనలైజేషన్ ద్వారా ఒకే గ్రామంలో 2, 3 ఆర్బీకేలున్న చోట గ్రామాన్ని యూనిట్‌గా వీఏహెచ్‌ఏలను నియమించి, అదనంగా ఉన్న వీహెచ్‌ఏలను వీహెచ్‌ఏలు లేని ఆర్బీకేలకు సర్దుబాటు చేశారు. వెటర్నరీ డిస్పెన్సరీలు, ఆస్పత్రులున్న గ్రామాల్లోని ఆర్బీకేల్లో వీఏహెచ్‌ఏలను కూడా ఇతర ఆర్బీకేలకు సర్దుబాటు చేశారు. ఆ విధంగా 1,395 గ్రామాల్లో వెటర్నరీ డిస్పెన్సరీలు, 1,218 గ్రామాల్లో రూరల్ లైవ్ స్టాక్ యూనిట్స్ ఉండగా, ఆ మేరకు సిబ్బందిని సర్దుబాటు చేశారు. తద్వారా 6,539 ఆర్బీకేల పరిధిలో వీఏహెచ్‌ఏలు అవసరమవుతారని గుర్తించారు. వాటిలో ఇప్పటికే 4,643 ఆర్బీకేల్లో వీఏహెచ్‌ఏలు పనిచేస్తున్నందున.. మిగిలిన 1896 ఆర్బీకేల పరిధిలో ఖాళీగా ఉన్న వీఏహెచ్‌ఏలను నియమించాలని గుర్తించారు. ఈ పోస్టుల భర్తీకి అనుమతి కోరుతూ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ రెడ్నం అమరేంద్రకుమార్ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణకు లేఖ రాశారు. ఈ మేరకు అనుమతినిస్తూ స్పెషల్ సీఎస్ ఉత్తర్వులిచ్చారు. 1896 పోస్టుల భర్తీ ద్వారా 2030 ఆర్బీకేల్లో పశువైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. కాగా పశుసంవర్ధక శాఖ ద్వారా ఈ పోస్టుల భర్తీ కోసం నవంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్రకుమార్ సాక్షికి తెలిపారు.

నేడు నలుగురు న్యాయవాదులు | న్యాయమూర్తులుగా ప్రమాణం

- ప్రమాణం చేయించనున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- హాజరుకానున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి: హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన నలుగురు న్యాయవాదులు నూనేపల్లి హరినాథ్, మండవ కిరణ్మయి, జగడం సుమతి, న్యాపతి విజయ్ శనివారం ప్రమాణం చేయనున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ వీరి చేత ప్రమాణం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటారు. హైకోర్టు న్యాయమూర్తులు, మంత్రులు, న్యాయవాదులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. హరినాథ్, కిరణ్మయి, సుమతి, విజయ్‌ను హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా నియమిస్తూ రాష్ట్రపతి ఈ నెల 18న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

నగర వార్తలు

224 కేసులు నమోదు

సాక్షి,సిటీబ్యూరో: ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా శుక్రవారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు రూ. 4,04,000 నగదు సీజ్ చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ద్వారా ఇప్పటివరకు మొత్తం రూ.1,04,12,250 నగదును సీజ్ చేయగా. పోలీసులు శుక్రవారం రూ.16,64,143 స్వాధీనం చేసుకున్నార న్నారు. ఇప్పటివరకు మొత్తం రూ. 35,45,12,858 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం 19 ఎఫ్ఆర్ఐలు నమోదు కాగా, ఇప్పటి వరకు మొత్తం 224 ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు ఆయన వివరించారు.

కారు ఢీకొని చిన్నారి మృతి




సాధన (ఫైల్)

దుండిగల్: అపార్ట్‌మెంట్ ఎదుట ఆడుకుంటున్న చిన్నారిని గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మెదక్ జిల్లాకు చెందిన దశరథ్ బతుకుదెరువు నిమిత్తం కుటుంబంతో సహా నగరానికి వలస వచ్చాడు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట సింహపురి కాలనీలోని స్పాటియల్ సఫైర్ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటూ అక్కడే వాచ్‌మెన్‌గా పని చేస్తూనే ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దశరథ్‌కు భార్య జ్యోతి, ముగ్గురు పిల్లలు. అతని కుమార్తె సాధన (1.5) ఈ నెల 19న రాత్రి సాధన అపార్ట్‌మెంట్ ఎదుట ఆడుకుంటుండగా గుర్తు తెలియని కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కాగా ప్రమాదానికి కారణమైన కారును గుర్తించేందుకు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బతుకమ్మకు దేశవ్యాప్త గుర్తింపు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ అన్నారు. రేఖ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో టెన్నిస్ క్రీడాకారిణి బి.రేఖ నిర్మించిన పాటలను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు బోయపల్లి అగస్త్య తదితరులు పాల్గొన్నారు.



నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలి

- జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్
- సెక్టోరియల్ అధికారులకు శిక్షణ
- ఓటర్ల వివరాలపై ఇంటింటికీ స్టిక్కర్లు



మాట్లాడుతున్న రోనాల్డ్ రాస్

బంజారాహిల్స్: ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ అన్నారు. శుక్రవారం బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన సెక్టోరియల్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లకు ఒక సెక్టోరియల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్లను మూడు సార్లు సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులను పరిశీలించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాంప్‌లు, తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, ఇంటర్నెట్, సాకెట్స్, మరుగుదొడ్లు తదితర సౌకర్యాల కల్పనకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి ఒక రోజు కేటాయించి వారికి పోస్టల్ బ్యాలెట్‌ను అందించి అదే రోజు వాటిని తిరిగి స్వీకరిస్తామని తెలిపారు. మహిళా పోలింగ్ సిబ్బంది పోలింగ్ రోజు ఉదయం 5 గంటలకు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లో రిపోర్ట్ చేసేలా కేంద్ర ఎన్నికల సంఘం వెసలుబాటు కల్పించినట్లు తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలోని పోలింగ్ సిబ్బంది సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సెక్టోరియల్ అధికారులకు పోలింగ్‌కు వారం ముందు నుంచి మెజిస్టీరియల్ పవర్స్ ఉంటాయని, తద్వారా ఎన్నికలకు భంగం కలిగించిన వారిపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రూట్ మ్యాప్‌ను రూపొందించుకుని సిద్ధంగా ఉండాలన్నారు. నవంబర్ 10 తర్వాత బి.ఎల్.ఓ లు ఓటరు స్లిప్ లను పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ సారి కొత్తగా ఓటరు సంబంధిత సమాచారాన్ని స్టిక్కర్స్ రూపంలో ప్రతి ఇంటికి అతికిస్తారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి సమస్య తలెత్తినా సెక్టోరియల్ అధికారులే సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు పై ప్రిసైడింగ్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈవీఎం లపై త్వరలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పోల్ రోజు ముందుగా మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సమయం ముగిసిన అనంతరం క్యూ లో నిలబడిన వారందరూ ఓటు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ రోజు మాక్ పోల్ రిపోర్ట్, ఓటరు టర్న్ అవుట్ రిపోర్ట్ ఇతర రిపోర్ట్ లను ప్రిసైడింగ్ అధికారి సెక్టోరియల్ ఆఫీసర్‌కు అందించడం ద్వారా డి.ఈ.ఓ కు చేరుతుందని తెలిపారు.

- డిప్యూటీ డీఈఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... సెక్టోరియల్ అధికారులు జిల్లా మిషనరీ, ఆర్.ఓ, పోలింగ్ బూత్ సిబ్బందికి వారధిలా పని చేస్తారని తెలిపారు. సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పోలింగ్ రోజు గంట నుండి గంటన్నర వ్యవధిలో పూర్తిగా సందర్శించే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజు ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడానికి సెక్టోరియల్ అధికారులు గైడ్ చేయాలని సూచించారు. మాక్ పోలింగ్ సమయంలో 50 ఓట్లను ప్రతి ఒక్క అభ్యర్థికి, నోటా కు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతకు ముందు జరిగిన శిక్షణ కార్యక్రమాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై అవగాహన కల్పించినట్లు తెలిపారు.
- హైదరాబాద్ డీఆర్ఓ యాకత్ పుర ఆర్.ఓ వెంకటచారి మాట్లాడుతూ... సెక్టోరియల్ అధికారులకు ప్రి పోల్, పోల్ ఈవ్, పోల్ డే రోజుల్లో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రీ పోల్‌లో భాగంగా వల్నరేబుల్ మ్యాపింగ్, ఓటరు అవేర్‌నెస్, కనీస వసతులపై చర్యలు తీసుకోవాలని, పోల్ ఈవ్‌లో భాగంగా రాజకీయ పార్టీల ఏజెంట్లు ఉండేలా, ఎలక్షన్ మెటీరియల్, సెక్యూరిటీ పర్సనల్, ఎన్ ఫోర్స్‌మెంట్ ఆఫ్‌లా, పోల్‌డే రోజు రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలని తెలిపారు. ఈ.వీ.ఎం, వి.వి ప్యాట్ రీప్లేస్ మెంట్, ఓటరు నమోదు శాతం, రిపోర్ట్ లపై పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 1500 ఓటర్లకు మించిన వాటిని ఆగ్జలరి పోలింగ్ కేంద్రాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు దగ్గరలో పార్కింగ్ సౌకర్యాన్ని కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్టోబర్ 4న ప్రచురించిన తుది ఓటరు జాబితాలో ఓటరు పేరు నమోదుతో పాటు సప్లిమెంటరీ ఓటరు లిస్ట్ లో కూడా ఓటరు పేరు ఉన్న వారు ఓటు హక్కు కు అర్హులని తెలిపారు.
- రాజకీయ పార్టీల ఏజెంట్ల ఫోన్ నెంబర్లు కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల లోపు రాజకీయ పార్టీల ఆఫీస్‌లు ఉండకూడదని, పోలింగ్ రోజు ఎటువంటి ప్రచారం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో తమ పేరును మరోసారి రీచెక్ చేసుకోవాలని పేరు లేని వారు ఈ నెల 31వ వరకు తమ ఓటును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్‌ల సమక్షంలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు.
- సమావేశంలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్, ఆర్.ఓ వెంకటేష్ దోత్రె, అడిషనల్ కమిషనర్ ఎలక్షన్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

'గట్ హెల్త్' పరిష్కారం కోసం స్టూల్ బ్యాంక్‌లు



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

- మద్యం తాగకపోయినా... డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే గట్ హెల్త్ ఉన్నట్లే
- ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి




రీతూ షాకు జ్ఞాపిక అందజేస్తున్న ఏఐజీ హాస్పటల్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి

హఫీజ్‌పేట్ : మద్యం తాగకపోయినా... డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే...గట్ హెల్త్ ఉన్నట్లేనని, గట్ హెల్త్ పరిష్కారం కోసం రక్తం, బ్రెస్ట్ మిల్క్ బ్యాంకులాగే స్టూల్ బ్యాంకులు వస్తున్నాయని ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్‌లో ఎఫ్ఐసీసీఐ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ), హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆరోగ్యకరమైన మహిళలు, ఆరోగ్యవంతమైన సమాజం అంశంపై సంభాషణ నిర్వహించారు. ఎఫ్ఎల్ఓ చైర్మపర్సన్ రీతూ షా అధ్యక్షతలన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మెడిసిన్‌లో గట్ మైక్రో బయోమ్ అనేది చాలా ముఖ్యమైందన్నారు. గట్ మనం తినే ఆహారాన్ని విచ్ఛిన్నం చేస్తుందని, శరీర పనితీరుకు మద్దతు ఇచ్చే పోషకాలను గ్రహిస్తుందన్నారు. ఆరోగ్యానికి గట్ ప్రాముఖ్యత ఇప్పుడు వైద్య సమాజంలో పెరుగుతున్న పరిశోధనల అంశమని, గట్ మైక్రో బయోమ్ మన శరీరంలోని ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుందని పరిశోధనలు పేర్కొంటున్నాయన్నారు. తన స్నేహితుడి కుమార్తె ఒకసారి డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారని, అయితే ఆమె జీవితంలో ఎప్పుడూ మద్యం ముట్టలేదన్నారు. కానీ ఇది అందరినీ ఆశ్చర్యపరిచిందన్నారు. తదనంతరం 'ఆటో బ్రూవరీ సిండ్రోమ్' అనే వైద్య పరిస్థితి కారణంగా ఇది జరిగిందని తాము గుర్తించామన్నారు. అంటే ఆమె కడుపులో బ్రూవరీ ఫ్యాక్టరీ ఉందని, తర్వాత కోర్టులో హాజరుపరిచి సమస్యను అధిగమించినట్లు తెలిపారు. ఇప్పుడు గట్ హెల్త్ అనేది ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందన్నారు. మన పొట్ట నిండా మంచి, చెడు బాక్టీరియా ఉంటుందన్నారు. కడుపులో కోట్లాది బ్యాక్టీరియా ఉందన్నారు. ప్రేగులలో వెయ్యి జాతులను కలిగి ఉందని, మన శరీరం కంటే పది రెట్లు ఎక్కువ అన్నారు. మహిళల్లో చాలా మందికి అనవసరమైన సిజేరియన్ చేయడం వల్ల, బిడ్డకు పాలివ్వకపోవడం వల్లనో, యాంటీ బయాటిక్స్ ఎక్కువగా వాడడం చెడు బ్యాక్టీరియా వ్యాపిస్తుందన్నారు. పొట్టలో ఉండే మంచి, చెడు అనే బ్యాక్టీరియా రెండు ఒకదానితో ఒకటి పోరాడి చెడు బ్యాక్టీరియా గెలిస్తే అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. మలాన్ని పరీక్షించడం ద్వారా మంచి, చెడు బ్యాక్టీరియాలను కనుగొనవచ్చన్నారు. ప్రోబయోటిక్స్ మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు మూలమన్నారు. స్థూలకాయంతో బాధపడుతున్న వారు కఠినమైన ఆహార నియమాలు పాటించడం, తగినంత వ్యాయామం చేయాలన్నారు. బరువు తగ్గకపోతే చెడు బ్యాక్టీరియా కారణమన్నారు. ప్రస్తుతం బ్లడ్, బ్రెస్ట్ మిల్క్ బ్యాంక్‌ల తరహాలో స్టూల్ బ్యాంక్‌లు కూడా ఏర్పాటవుతున్నాయన్నారు. స్టూల్ బ్యాంకులు రోగి పరిస్థితిని మెరుగుపరిచే దాత మలాన్ని నిల్వ చేస్తాయన్నారు. స్టూల్ బ్యాంకులు చికిత్స కోసం స్టూల్ ఉత్పత్తులను సురక్షితంగా సేకరించి, నిల్వ చేసి పంపిణీ చేస్తున్నాయన్నారు. తదనంతరం మహిళల ఆరోగ్యంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో రొమ్ము కేన్సర్ ప్రమాదకర స్థాయిలో ఎందుకు వ్యాపిస్తోందనే విషయంపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి, డాక్టర్ సుజన ప్రియ, డాక్టర్ ఇంద్రజ సిరిపురపు, డాక్టర్ శ్వేత, అర్జియా అఫ్సర్, సుమారు 100 మందికి పైగా ఎఫ్ఎల్ఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా పెట్ టెలీ మెడిసిన్..

- సిటీలో పెట్ టెలీ మెడిసిన్ సేవలు ప్రారంభించిన వెట్ బీస్
- ఇంటి వద్దకే జంతు ఆరోగ్య సంరక్షణ సేవలు..



సాక్షి, సిటీబ్యూరో: పెంపుడు జంతువులను పెంచుకోవడంలో నగరవాసుల ఆసక్తి ఇటీవలి కాలంలో మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ అనేది కీలకంగా మారింది. జంతువులకు అనువుకాని నగర వాతావరణంలో వాటి అనారోగ్య సమస్యలకు తక్షణ సహకారం అందించడంలో భాగంగా ప్రముఖ పెంపుడు జంతువుల ఆరోగ్య సంరక్షణ సంస్థ వెట్ బీస్ ఆధ్వర్యంలో వినూత్నంగా పెట్ టెలీ మెడిసిన్ వేదికను రూపొందించారు. బంజారాహిల్స్‌లోని వెట్ బీస్ క్లినిక్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ పెట్ టెలీ మెడిసిన్ వేదికను ప్రముఖ డాగ్ ట్రైనింగ్ సర్వీస్ సంస్థ కమాండో కెన్నెల్స్ ఎండీ ఫిలిప్ బట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెట్ బీస్ వ్యవస్థాపకులు డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ., పెట్ లవర్స్ సౌకర్యవంతమైన, సురక్షితమైన పశువైద్య సలహాలు, సంరక్షణను వారి గృహాల వద్దే పొందేందుకు వీలు కల్పిస్తున్నామన్నారు. పెట్ టెలీ మెడిసిన్ సేవలు జంతు ఆరోగ్య సంరక్షణ ప్రపంచంలో ఈ విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిందన్నారు. టీకాలు, మందుల నిర్వహణ, గాయాల సంరక్షణ తదితర సేవల కోసం వెట్ బీస్ ఆధ్వర్యంలో సమగ్ర డోర్‌స్టెప్ ట్రీట్‌మెంట్‌ను పరిచయం చేస్తున్నామని, ఇందులో భాగంగా జంతువుల ఆరోగ్య సమస్యలను చర్చించడానికి, లైసెన్స్ పొందిన పశువైద్య నిపుణుల సూచనలను పొందడానికి 24/7 గంటల వీడియో కాల్ మాధ్యమాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రారంభ ఆఫర్‌గా జంతు యజమానులకు 10 రోజుల ఉచిత సేవలు అందిస్తున్నామని, వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 080–69330000 పై సంప్రదించాలని కోరారు. ఆన్‌లైన్ ప్రిస్క్రిప్షన్ మేనేజ్‌మెంట్ సౌలభ్యంతో పెట్స్‌కు అవసరమైన మందులను వెంటనే అందేలా చూస్తుందన్నారు.

మిధానిని సందర్శించిన సీవీసీ కార్యదర్శి

సంతోష్‌నగర్: కంచన్‌బాగ్‌లోని మిధానిని శుక్రవారం సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) కార్యదర్శి పి.డేనియల్ సందర్శించారు. ఈ సందర్భంగా మిధానిలోని 8టీ వీఐఎం, న్యూ టైటానియం షాప్, 6000 టీ ఫోర్జ్ ప్రెస్ తదితర వాటితో పాటు మిధాని ప్లాంట్‌లో ఆధునికీకరించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు మిధాని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఝా సౌకర్యాలు, పని తీరును వివరించారు. అనంతరం పి.డేనియల్ మిధాని సీఎండీ ఎస్.కె.ఝాతో కలిసి సీవీసీ సర్క్యులర్ సంగ్రహం–2023ను విడుదల చేశారు. రక్షణ రంగంలో వ్యూహాత్మక అవసరాలను బలోపేతం చేసేందుకు మిధాని అందిస్తున్న సహకారాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మిధాని (ఫైనాన్స్) డైరెక్టర్ ఎస్.గౌరీ శంకర్ రావు, ప్రొడక్షన్ అండ్ మార్కెట్ డైరెక్టర్ టి. ముత్తు కుమార్, ఐపీఓఎస్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఉపేందర్ వెన్న తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఐదుగురు ఐపీఎస్ అధికారుల బదిలీ

సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం ట్రైనింగ్ ఐజీగా పనిచేస్తున్న తరుణ్ జోషిని రాచకొండ కమిషనరేట్ జాయింట్ సీపీగా బదిలీ చేశారు. గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ బిరుదు రాజు రోహిత్ రాజును హైదరాబాద్ సిటీ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా బదిలీ చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా పనిచేస్తున్న బాలస్వామి హైదరాబాద్ సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా బదిలీ అయ్యారు. సైబరాబాద్ కమిషనరేట్ ఉమెన్స్ సేఫ్టీ డీసీపీగా పనిచేస్తున్న నితిక పంత్‌ను హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా బదిలీ చేశారు. ఏసీబీ జాయింట్ డైరెక్టర్ చేతన పెద్దపల్లి డీసీపీగా బదిలీ అయ్యారు. కాగా, పోస్టింగుల కోసం వెయిటింగ్‌లో ఉన్న ఐపీఎస్ అధికారులు ఏవీ రంగనాథ్, రాజేంద్రప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లుకు నూతన పోస్టింగులు ఇవ్వాల్సిందిగా ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు వెళ్లినట్లు సమాచారం.

ప్రతినెలా 27న 'నిధి ఆప్కే నికత్ 2.0పై అవగాహన

సాక్షి, హైదరాబాద్: 'నిధి ఆప్కే నికత్–2.0' (నాన్)పై యజమానులు, ఉద్యోగులకు ప్రతినెల 27న అవగాహన కల్పించనున్నామని ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ కమిషనర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. పీఎఫ్ చందాదారుల ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ఈ నెల 27న ఉదయం 9 నుంచి సాయంత్రం 5.45 గంటలకు వరకు వికారాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నాగర్‌కర్నూల్, హైదరాబాద్, నారాయణపేట, గద్వాల్, వనపర్తి, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయంలో నాన్‌పై అవగాహన కల్పించనున్నామని శుక్రవారం ఒక ప్రకటనలో వివరించారు.

సివిల్ సప్లై ఉద్యోగులకు త్వరలో తీపికబురు

సీనియారిటీ సమస్యపై ఏపీ సంస్థ ఎండీతో చైర్మన్ రవీందర్‌సింగ్ చర్చ



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ పౌర సరఫరాల సంస్థ ఉద్యోగుల సీనియారిటీ అంశానికి త్వరలో పరిష్కారం లభించనుందని ఆ సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ తెలిపారు. శుక్రవారం విజయవాడకు వెళ్లిన ఆయన ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల సంస్థ(ఏపీఎస్‌సీఎస్‌సీఎల్) వైస్ చైర్మన్, ఎండీ జి.వీరపాండ్యన్‌ను ఆయన కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ పౌరసరఫరాల సంస్థలోని సుమారు 200 మంది ఉద్యోగుల సీనియారిటీకి సంబంధించిన సమస్య తలెత్తింది. ఏపీ పౌరసరఫరాల సంస్థతో సంబంధమున్న ఈ అంశాన్ని పరిష్కరించాలని ఉద్యోగులు దీర్ఘకాలంగా తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో చైర్మన్ రవీందర్‌సింగ్ విజయవాడలో ఏపీకి వెళ్లి సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీతో భేటీ కావడం చర్చనీయాంశమైంది. కాగా, ఏపీఎస్‌సీఎస్‌సీఎల్ ఎండీని కలిసి ఉద్యోగుల సీనియారిటీ అంశం పరిష్కారంపై చర్చించిన విషయాన్ని చైర్మన్ రవీందర్ సింగ్ సంస్థకు సంబంధించిన వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయడంతో ఇది వైరల్‌గా మారింది.

పోలీసు అకాడమీని సందర్శించిన అమెరికన్ అధికారులు

శిక్షణ వివరాలు తెలిపిన అకాడమీ డైరెక్టర్ ఏఆర్ శ్రీనివాస్

సాక్షి, హైదరాబాద్: అమెరికా దౌత్య కార్యాలయానికి చెందిన ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ విభాగం అధికారులు శుక్రవారం తెలంగాణ పోలీసు అకాడమీని సందర్శించారు. కేసుల దర్యాప్తులో సహకారంపై అమెరికన్ అధికారుల బృందంతో పోలీసు అకాడమీ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. అకాడమీలో అందించే శిక్షణ వివరాలను సంస్థ డైరెక్టర్ ఏఆర్ శ్రీనివాస్, యూఎస్ మిషన్ ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ అధికారులు అబ్రహం రామి రేజ్, హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సులేట్ ఓవర్సీస్ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్స్ హెడ్ ఎరిన్ ఫిషర్‌లకు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అమెరికన్ కాన్సులేట్ అధికారులు తెలంగాణ పోలీసు అకాడమీని సందర్శించడం గొప్ప విషయం అన్నారు. అకాడమీలోని వసతులు, శిక్షణకు సంబంధించిన అంశాలను డిప్యూటీ డైరెక్టర్ అనసూయ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా దర్యాప్తునకు సంబంధించిన అంశాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో అకాడమీ మహిళా అధికారులు, సిబ్బంది, ట్రైనీ అధికారులతో కలసి పాల్గొన్నారు. అమెరికన్ అధికారులతో జరిగిన సమావేశంలో జాయింట్‌డైరెక్టర్ నవీన్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్లు డా.జానకి షర్మిల, శరత్‌చంద్ర పవార్, నర్మద, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

'నమో భారత్' అదిరెన్..

హైదరాబాద్‌లోనే డిజైన్!

రూపకర్త నగరంలోని ఆల్‌స్టోమ్ ఇంజనీరింగ్ కేంద్రం • ఏరోడైనమిక్ నోస్ నమూనాలో ఆకట్టుకుంటున్న రూపం

సాక్షి, హైదరాబాద్: వందే భారత్ రైలు తర్వాత మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న రైలు సర్వీసు 'నమో భారత్'. మెట్రో రైళ్ల కంటే చాలా ఎక్కువ వేగంతో దూసుకుపోయే ఈ రైళ్లు.. వసతుల్లోనూ వాటికంటే మెరుగ్గా ఉంటాయి. బుల్లెట్ రైలు మాదిరిగా ముందు భాగం ఏరోడైనమిక్ డిజైన్‌తో ఉండటం దీని ప్రత్యేకత. నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే.. ఢిల్లీ, రాజస్తాన్, హరియాణా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని పట్టణాలతో అనుసంధానించే ఈ ప్రాజెక్టు మొదటి దశను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించిన విషయం తెలిసిందే. సాహిబాబాద్–దుహై స్టేషన్ల మధ్య ఈ సేవలు మొదలయ్యాయి. దాదాపు 160 కి.మీ. వేగాన్ని అందుకునే ఈ రైళ్లు ఇప్పుడు దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.



ఆల్‌స్టోమ్ కంపెనీలో సిద్ధమైన నమో భారత్ తొలి రైలు (ఫైల్)

భాగ్యనగరంతో బంధం...

ఎన్నో ప్రత్యేకతలతో పట్టాలెక్కిన ఈ రైళ్లకు భాగ్యనగరంతోనూ ఓ బంధం ముడిపడి ఉంది. చూడగానే ఆకట్టుకునే రూపం, అత్యధిక వేగం, మెట్రో రైళ్లకంటే వెడల్పు, ఎత్తుగా ఉండటంతో విశాలమైన కోచ్‌లు.. ఇలా పలు ప్రత్యేకలతో ఉన్న ఈ రైలును డిజైన్ చేసింది ఆల్‌స్టోమ్ అనుబంధ విభాగం ఉన్న హైదరాబాద్‌లోనే కావటం విశేషం. ఫ్రాన్స్‌కు చెందిన బహుళజాతి కంపెనీ ఆల్‌స్టోమ్ ప్రపంచ వ్యాప్తంగా రైలు రోలింగ్‌స్టాక్ తయారీలో నిమగ్నమై ఉంది. ఈ కంపెనీ బెంగళూరు కేంద్రంగా మన దేశంలో ఆల్‌స్టోమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఏర్పాటై, మెట్రో రైళ్లను తయారు చేస్తోంది. దీనికి హైదరాబాద్‌లో ఉన్న ఇంజనీరింగ్ కేంద్రం నమో భారత్ రైలును డిజైన్ చేసింది. ఎరోడైనమిక్ నోస్ మోడల్‌తో రూపొందించిన ఈ డిజైన్ టెండర్ ద్వారా అమోదం పొందింది.

ఎన్నో ప్రత్యేకతలు...

- గంటకు దాదాపు 180 కి.మీ. వేగంతో దూసుకుపోయే సామర్థ్యంతో దీన్ని రూపొందించారు. అంత వేగంతో వెళ్లేప్పుడు గాలి ఒత్తిడిని తట్టుకునేందుకు బుల్లెట్ రైలు తరహాలో ఎరోడైనమిక్ నోస్ మోడల్‌ను రూపొందించారు.
- దేశంలో సాధారణ మెట్రో రైళ్లు 2.8 మీటర్ల నుంచి 3 మీటర్ల వెడల్పు ఉంటాయి. కానీ నమో భారత్ ఏకంగా 3.2 మీటర్ల వెడల్పుతో ఉంది. మెట్రో రైళ్లలో బెంచీల తరహాలో సీటింగ్ సిస్టం ఉండగా, ఇందులో వందేభారత్ చైర్ కార్ తరహా వ్యవస్థను ఏర్పాటు చేశారు.
- ఆరోగ్య అత్యవసర పరిస్థితిలో ఉన్నవారిని వేగంగా ఢిల్లీ నగరంలోని ఆసుపత్రులకు తరలించేందుకు కూడా అనుకూలంగా వీటిని డిజైన్ చేశారు. రోడ్డు మార్గాన రెండు గంటల్లో వెళ్లే దూరాన్ని ఈ రైలు కేవలం అరగంటలో చేరుతుంది. స్ట్రెచర్‌తో సహా రోగిని రైలు కోచ్‌లో ఉంచేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. స్ట్రెచర్‌ను అటాచ్ చేసే సిస్టమ్ ఉంది.

ఆ కంపెనీ టేకోవర్..

నమో భారత్ రైలు డిజైన్‌ను హైదరాబాద్‌లో రూపొందించగా, గుజరాత్‌లోని సావ్లీ గ్రామంలో ఉన్న బాంబార్డియర్ ట్రాన్స్‌పోర్టేషన్ అనే మరో బహుళజాతి కంపెనీకి చెందిన యూనిట్‌లో ఈ రైళ్లను తయారు చేశారు. 2021లో ఈ కంపెనీని కూడా ఆల్‌స్టోమ్ కంపెనీ టేకోవర్ చేయటం విశేషం. త్వరలో చేపట్టనున్న హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుకు కూడా ఈ సంస్థ బిడ్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతోందని సమాచారం. ప్రస్తుతం నగరంలో 90 కి.మీ. వేగంతో తిరుగుతున్న మెట్రో రైళ్ల కంటే ఎయిర్‌పోర్టు మెట్రో రైళ్లు కనీసం 30 కి.మీ. అధిక వేగంతో తిరుగుతాయని అధికారులు చెబుతున్నారు. కాస్త ఎరో డైనమిక్ లుక్‌తో ఉండనున్న ఈ రైళ్ల తయారు కోసం ఈ కంపెనీ సిద్ధమవుతోందని తెలుస్తోంది.



అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ

పూల పండుగలో స్మృతీ ఇరానీ సందడి

అంబర్‌పేట(హైదరాబాద్): అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. శుక్రవారం రాత్రి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మరో కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ ముఖ్యఅతిథిగా హాజరై సందడి చేశారు. వందలాదిగా తరలివచ్చిన మహిళలతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా స్మృతీ ఇరానీ మాట్లాడుతూ బతుకమ్మ అంటే పూల పండుగ అని, అందరి మనసు పూలలాగా స్వచ్ఛంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ బతుకమ్మ సంబురాల్లో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, నల్లకుంట కార్పొరేటర్ అమృత పాల్గొన్నారు.

జలసౌధలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

సాక్షి, హైదరాబాద్: జలసౌధలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలను సాగునీటిశాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ పరిపాలన అనిల్, ఇంజనీర్ ఇన్ చీఫ్ నాగేందర్‌రావు, సీఎం ఓఎస్‌డీ శ్రీధర్‌రావుదేశ్‌పాండే ప్రారంభించారు. సంబురాల్లో చీఫ్ ఇంజనీర్లు అనిత, శ్రీదేవి, ప్రమీల, శారద, డీఈ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. సాగునీటిశాఖ యూనిట్ పేర్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

బతుకమ్మ ఉత్సవాల్లో రెరా చైర్మన్ సత్యనారాయణ

సాక్షి, హైదరాబాద్: బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానమని రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) చైర్మన్ ఎన్.సత్యనారాయణ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలిచిందని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని శుక్రవారం రెరా సిబ్బంది డీటీసీపీ కార్యాలయ భవన సముదాయంలోని రెరా కార్యాలయంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రజలంతా జరుపుకోవడం విశేషమని తెలిపారు. సత్యనారాయణ స్వయంగా బతుకమ్మ ఆటపాటలతో అలరించారు.

మహిళా కోటాను సమాంతరంగా అమలు చేయండి


ఉపాధ్యాయ పోస్టుల భర్తీపై ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ–2023లో సమాంతర రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్లు లేవనెత్తిన ఇతర అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ, విచారణను నవంబర్ 15కు వాయిదా వేసింది. డీఎస్సీ ద్వారా 5,089 పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చిందని, అయితే మహిళా కోటాలో సమాంతర రిజర్వేషన్ కాకుండా వర్టికల్ రిజర్వేషన్ పాటిస్తోందంటూ బోడ శ్రీనివాసులు సహా 23 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'డీఎస్సీలో మహిళలకు 33.33 శాతానికి బదులు 51శాతం పోస్టులను కేటాయించారు. గ్రూప్–1, గ్రూప్–2 తదితర పోస్టుల్లో మహిళా రిజర్వేషన్లను సమాంతరంగా అమలు చేయాలని గతంలోనే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను విద్యా శాఖ పాటించడం లేదు. ఉపాధ్యాయ నియామకాల్లో కూడా మహిళలు, వికలాంగులు, ఎక్స్ సర్వీస్ మెన్ రిజర్వేషన్లను సమాంతరంగా అమలు చేయాలి. ఈ మేరకు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలి'అని పిటిషన్‌లో కోరారు. దీనిపై జస్టిస్ పి.మాధవీదేవి విచారణ చేపట్టారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి.. సమాంతర రిజర్వేషన్ పాటించాలని ఆదేశిస్తూ, విచారణ వాయిదా వేశారు.

విజయదశమిపై అయోమయం

- 23న కొందరు..
- 24న మరికొందరు
- సోమవారం ఖరారు చేసిన ప్రభుత్వం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన విజయదశమిని జరుపుకొనే రోజు విషయంలో కొంత అయోమయం నెలకొంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో దసరాను ఈనెల 24న జరపనుండగా, అధికారికంగా తెలంగాణలో 23న జరుపుతున్నారు. కొందరు పండితులు 23నే జరుపుకోవాలని సూచిస్తుండగా, కొందరు 24నే పండుగని స్పష్టం చేస్తుండటంతో ప్రజల్లో కొంత అయోమయం నెలకొంది. ధృక్ గణితాన్ని అనుసరించే పంచాంగకర్తలు మంగళవారం పండుగ నిర్వహించుకోవాలని సూచిస్తున్నారు. దశమి తిథి మధ్యాహ్న వ్యాప్తి మంగళవారమే ఉన్నందున.. ఆ రోజే పండుగ జరుపుకోవాలన్నది వారి అభిప్రాయం. కానీ, పూర్వ గణితాన్ని అనుసరించే పంచాంగకర్తల్లో చాలామంది సోమవారమూ పండుగ చేసుకోవాలని పేర్కొంటున్నారు. దశమి తిథి, శ్రవణ నక్షత్రం కలిసి ఉన్నరోజే దసరా అన్న ప్రామాణికాన్ని కొన్ని పంచాంగాల్లో సూచిస్తున్నారు. మరికొన్ని పంచాంగాల్లో మాత్రం ఆరోజు ఆ రెండూ కలవలేదని పేర్కొంటుండటం విశేషం. ఇక తెలంగాణ ప్రాంతంలో సాయంత్రం వేళ శమీ (జమ్మి) వృక్షానికి పూజించటం, పాలపిట్టను దర్శించటం లాంటి పద్ధతులు ఆచరణలో ఉన్నాయి. దశమి తిథి సోమవారం రోజు మాత్రమే సాయంత్రం వేళలో కొనసాగుతోంది. మంగళవారం రోజు దశమి తిథి మధ్యాహ్నం 3.20 గంటల వరకు మాత్రమే ఉంది. దీంతో సాయంత్రం వేళ దశమి తిథి సోమవారం రోజే ఉన్నందున ఆరోజే పండుగన్న విషయాన్ని కూడా కొందరు బలంగా చెబుతుండటం విశేషం. పూర్వ గణితం, ధృక్ గణితాల మధ్య ఉన్న తేడాలు చాలా ఏళ్లుగా పండుగల్లో భిన్న రోజులను సూచిస్తున్నాయి. ఫలితంగా రెండు రకాల పంచాంగాల్లో పండుగ తేదీల్లో తేడాలుంటూ ప్రజల్లో అయోమయానికి కారణమవుతున్నాయి. దీన్ని దూరం చేయాలన్న ఉద్దేశంతో తెలంగాణలో కొన్నేళ్లుగా తెలంగాణ విద్వత్సభ పేరుతో పండిత్ ఓ సమూహం ఏర్పాటు చేసుకుని ఉమ్మడిగా తేదీలను ఖరారు చేస్తున్నారు. ఈసారి ఆ సభ 23నే దసరా అని సూచించింది. తొలుత 24నే పండుగని పేర్కొన్న ప్రభుత్వం, ఈ విద్వత్సభ సూచన మేరకు 23కు మార్చింది. దీంతో దాన్నే ప్రామాణికంగా తీసుకుని ఎక్కువ మంది సోమవారం రోజే పండుగ జరుపుకోనున్నారు. సద్దుల బతుకమ్మను కొన్ని ప్రాంతాల్లో శనివారం చేస్తుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఆదివారం నిర్వహించనున్నట్లు సమాచారం.

యాసంగి సాగుకు సిద్ధం

▶ మొదటి పేజీ తరువాయి

వరి సాధారణ సాగు విస్తీర్ణం 33.53 లక్షల ఎకరాలు కాగా, ఏకంగా 56.44 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. అంటే 168 శాతం విస్తీర్ణంలో వరి సాగైంది. ఈసారి కూడా పెద్దఎత్తున వరి సాగవుతుందని అధికారులు అంటున్నారు. గత యాసంగి సీజన్‌లో మొక్కజొన్న సాధారణ సాగు విస్తీర్ణం 4.63 లక్షల ఎకరాలు కాగా, ఏకంగా 6.48 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈసారి కూడా మొక్కజొన్న సాగు పెరుగుతుందని చెబుతున్నారు. అప్పుడు వేరుశనగ సాధారణ సాగు విస్తీర్ణం 3.02 లక్షల ఎకరాలు కాగా, కేవలం 2.42 లక్షల ఎకరాల్లోనే (80.17%) సాగైంది. ఈసారి వేరుశనగ విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచాలని రైతులకు చెబుతున్నారు.

ఎన్నికల సమయంలోనే రైతుబంధు?

ఈ నెల ఒకటో తేదీ నుంచి యాసంగి సీజన్ ప్రారంభమైంది. రైతులు ఇప్పుడిప్పుడే పంటల సాగు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో రైతులకు రైతుబంధు సాయం కూడా ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంటుంది. సీజన్ మొదలైన నేపథ్యంలో రైతులకు అవసరమైన పెట్టుబడి సాయాన్ని అందించాలని వ్యవసాయశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు సమాచారం. ఆ ప్రకారం వచ్చే నెలలో రైతుబంధు నిధులు పంపిణీ చేయవచ్చని చెబుతున్నారు. అయితే ఎన్నికలు ఉన్నందున రైతుబంధు నిధుల పంపిణీ జరుగుతుందా లేదా అన్న అనుమానాలు రైతులకు ఉన్నాయి. అయితే ఇది ఎప్పటి నుంచో అమలవుతున్న కార్యక్రమం కాబట్టి ఎన్నికలకు, దీనికి సంబంధం ఉండదని వ్యవసాయశాఖ చెబుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సమయంలోనే రైతుబంధు నిధులు విడుదలయ్యే సూచనలు ఉన్నట్లు చెబుతున్నారు. కాగా, గత వానాకాలం సీజన్‌లో 1.52 కోట్ల ఎకరాలకు చెందిన 68.99 లక్షల మంది రైతులకు రూ. 7,625 కోట్లు రైతుబంధు సాయాన్ని ప్రభుత్వం అందజేసింది. ఇప్పుడు కూడా అంతేమొత్తంలో ఆ సొమ్ము అందుతుందని చెబుతున్నారు. ఇప్పటివరకు మొత్తం 11 విడతల్లో రూ. 72,815 కోట్ల నిధులు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది.

• ఆన్‌లైన్‌లో

ఆర్థిక మోసాలే ఎక్కువ..!

- 77.41 శాతం ఇవే నేరాలు
- సోషల్ మీడియాకు సంబంధించినవి 12.02 శాతం
- ఎఫ్‌సీఆర్‌ఎఫ్ (ఫ్యూచర్ క్రైం రీసెర్చ్ ఫౌండేషన్) నివేదికలో వెల్లడి



సాక్షి, హైదరాబాద్: అత్యాశ, అవగాహన లేమి కారణం ఏదైతే ఏంటి.. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలు గణనీయంగా పెరిగాయి. ఏసీ గదుల్లో కూర్చుని మన బ్యాంకు ఖాతాలు కొల్లగొట్టే సైబర్ నేరగాళ్లు పెరుగుతున్నారు. జనవరి 2020 నుంచి ఈ ఏడాది జూన్ వరకు దేశవ్యాప్తంగా నమోదైన సైబర్ నేరాలపై ఫ్యూచర్ క్రైం రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఫ్‌సీఆర్‌ఎఫ్) ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో పలు కీలక విషయాలు వెల్లడయ్యాయి. సైబర్ నేరాల్లో ఆన్‌లైన్ ఆర్థిక మోసాలే 77.41 శాతం ఉన్నట్టుగా తేలింది. ఆన్‌లైన్ ఆర్థిక మోసాల్లో ప్రత్యేకించి యూపీఐ(యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) సంబంధిత మోసాలు 47.25 శాతం ఉన్నట్టు నివేదిక వెల్లడించింది. నమోదైన సైబర్ నేరాలు కేటగిరీల వారీగా పరిశీలిస్తే..

ఆన్‌లైన్, సోషల్ మీడియా సంబంధిత నేరాలు..

సబ్ కేటగిరి	నేరాల నమోదు శాతంలో
సైబర్ బుల్లీయింగ్, స్టాకింగ్	3.87
ఈమెయిల్ ఫిషింగ్	0.13
నకిలీ ప్రొఫైల్‌తో మోసాలు	4.09
నకిలీ ఈమెయిల్స్ ద్వారా మోసాలు	0.05
ఆన్‌లైన్‌లో ఉద్యోగాల పేరిట మోసాలు	0.94
ఆన్‌లైన్ మ్యాట్రిమోనియల్ మోసాలు	0.1
ప్రొఫైల్ హ్యాకింగ్, ఐడెంటిటీ థెఫ్ట్	2.37
రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా	0.47

ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలు 77.41 శాతం

సబ్ కేటగిరి	నేరాల నమోదు శాతంలో
బిజినెస్ ఈమెయిల్ హ్యాకింగ్	0.24
డెబిట్, క్రెడిట్ కార్డు మోసాలు, స్కిమ్ స్వాప్ మోసాలు	11.27
డీమ్యాట్, డిపాజిటరీ మోసాలు	0.61
ఈ-వ్యాలెట్ సంబంధిత మోసాలు	3.45
ఫ్రాడ్‌కాల్స్, విషింగ్ కాల్స్	5.32
ఇంటర్నెట్ బ్యాంకింగ్ సంబంధిత మోసాలు	9.28
యూపీఐ సంబంధిత మోసాలు	47.25

హ్యాకింగ్, కంప్యూటర్ సిస్టంలను డ్యామేజ్ చేయడం: 1.57 శాతం

సబ్ కేటగిరీ	నేరాల నమోదు శాతంలో
కంప్యూటర్ సిస్టంలో సాఫ్ట్‌వేర్ డ్యామేజీ చేయడం	0.11
ఈ–మెయిల్ హ్యాకింగ్	0.38
కంప్యూటర్‌లోని డాక్యుమెంట్లను ట్యాంపరింగ్ చేయడం	0.05
డేటా బ్రీచ్	0.92
వెబ్‌సైట్ హ్యాకింగ్	0.11
మొత్తం	1.57
ఆన్‌లైన్ సైబర్ ట్రాఫికింగ్	0.13
ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్	0.30
రామ్సన్‌వేర్	0.07
క్రిప్టోకరెన్సీ క్రైమ్	0.16
సైబర్ టెర్రరిజం	0.16
ఇతర సైబర్ నేరాలు	8.18
మొత్తం	9

'చాక్‌పీస్ టెంపుల్'

యాదాద్రి ఆలయ నమూనా తయారు చేసిన సూరం సంపత్



చాక్‌పీస్‌లతో తయారు చేసిన యాదాద్రి ప్రధానాలయ నమూనా

యాదగిరిగుట్ట: ఎనిమిది వేల చాక్‌పీసులు.. మూడు నెలల కష్టం.. పట్టువదలని సంకల్పం.. అద్భుతమైన కళానైపుణ్యం.. వెరసి సుందరమైన సుద్దముక్కల ఆలయ నమూనా ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌కు చెందిన సూరం సంపత్‌కుమార్ అనే యువకుడు 8 వేల చాక్‌పీసులతో యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ నమూనాను తయారుచేశాడు. శ్రీస్వామి వారి ప్రధానాలయం ఉద్ఘాటన తరువాత శ్రీస్వామిని దర్శించుకొని, ఇక్కడి నిర్మాణాన్ని చాక్‌పీస్‌లతో తయారు చేయాలని సంకల్పించాడు. మూడు నెలలు కష్టపడి తన కళానైపుణ్యంతో అష్టభుజి ప్రాకార మండపం, వేంచేపు, కల్యాణ మండపాలు, క్యూలైన్, రిటర్నింగ్ వాల్‌ను చాక్‌పీస్‌లతో తీర్చిదిద్దాడు. ఎంతో ఆకర్షణీయంగా ఉన్న ఈ నమూనాను శుక్రవారం ఆలయ ఈవో గీతారెడ్డికి సంపత్ తన కుటుంబసభ్యులతో కలిసి అందజేశాడు. అనంతరం ఆయనను ఈవో సన్మానించి, లడ్డూప్రసాదం అందజేశారు.

సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లింపు

42 వేల మంది బ్యాంకు ఖాతాల్లో జమ

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు సంస్థ యాజమాన్యం లాభాల వాటాను చెల్లించింది. 2021–22 ఆర్థిక సంవత్సరంలో సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు 32% వాటాగా రూ.711.18 కోట్లను యాజమాన్యం శుక్రవారం విడుదల చేసింది. ఈ మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈనెల 16వ తేదీనే లాభాల వాటా చెల్లించాల్సి ఉంది. అయితే ఎన్నికల కోడ్ అమలులోకి రావటంతో చెల్లించాలా, వద్దా? అనే విషయాన్ని సింగరేణి యాజమాన్యం ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. చెల్లింపులకు కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సంస్థలో ఉన్న 42 వేల మంది అధికారులు, కార్మికుల ఖాతాల్లో సొమ్ము జమైంది. ఒక్కో కార్మికుడికి అత్యధికంగా రూ. 2.86 లక్షలు, అత్యల్పంగా రూ.53 వేలు వచ్చినట్లుగా అధికారులు తెలిపారు. లాభాల వాటా చెల్లింపు ఆలస్యం కావడంతో కార్మిక సంఘాలు ఆందోళనలు చేయడంతోపాటు టోకెన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. కాగా, యాజమాన్యం లాభాల వాటా చెల్లించడంతో సమ్మెను విరమించినట్లు ఏఐటీయూసీ ప్రకటించింది. బతుకమ్మ, దసరా పండుగలకు ముందే లాభాల వాటా చెల్లించడంతో కార్మిక కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

నేడు దసరా అడ్వాన్స్

సింగరేణి యాజమాన్యం శనివారం కార్మికులకు దసరా పండుగ అడ్వాన్స్‌ను చెల్లించనుంది. ఒక్కో పర్మినెంట్ కార్మికునికి రూ.25 వేలు రికవరీ పేరుతో అడ్వాన్స్‌ను బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. ఇందులో బదిలీ వర్కర్లకు రూ.12,500 చెల్లించనుంది.

గీత కార్మికులకు చెట్టుపై హక్కు కల్పించాలి



కల్లుగీత కార్మిక సంఘం 66 ఏళ్ల ఉత్సవంలో అభివాదం చేస్తున్న నాయకులు

- కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలరాజ్‌గౌడ్
- ఘనంగా కల్లుగీత కార్మిక సంఘం 66 ఏళ్ల ఉత్సవాలు


సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గీత కార్మికులకు చెట్టుపై హక్కును కల్పించాలని గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం 66 ఏళ్ల ఉత్సవాలు శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు వైన్స్‌షాపుల్లో గౌడలకు 50 రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిపూజ్ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. సమన్వయ కమిటీ కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు గౌడల సమస్యలను తమ మేనిఫెస్టోల్లో పొందుపరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ 1957 అక్టోబర్ 20న సంఘం మొదటి రాష్ట్ర మహాసభ మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిందన్నారు. అంబాల నారాయణగౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం ఉపాధి కల్పించడంతో పాటు అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కల్లు గీత కార్మిక సంఘం వ్యవస్థాపకులు ధర్మభిక్షం, ఎస్.ఆర్.దాట్ల, పోట్ల మల్హార్, వర్దెల్లి బుచ్చిరాములు, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర ప్రముఖులకు నాయకులు నివాళుల ర్పించారు. తాటి, ఈత ఉత్పత్తులు, స్వచ్ఛమైన కల్లు, సేఫ్టీ మోకు, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రాల ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నీరాను పంపిణీ చేస్తూ కల్లుగీత కార్మికులకు ప్రధాన ఆదాయ వనరైన కల్లుకు డిమాండ్‌కు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టీపీఎస్‌కే కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు, ఇతర నేతలు వెంకటనర్సయ్య, ఎం.కృష్ణస్వామిగౌడ్, సుధాకర్‌గౌడ్, గానీ వెంకన్న, వెంకటమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్ కోర్సులపై యూనివర్సిటీలు ప్రత్యేక దృష్టి పెట్టాయి. కొత్తగా వచ్చిన కోర్సులకు సంబంధించిన అధ్యాపకుల వివరాలు తెలియజేయాలని కాలేజీలకు సూచిస్తున్నాయి. కొన్ని కాలేజీల్లో పెరిగిన సీట్లకు సరిపడా ఫ్యాకల్టీ లేదని, సంబంధిత సబ్జెక్టుల్లో నైపుణ్యం ఉన్న వారు అస్సలు లేరని పలు సంఘాల నుంచి ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించడం గమనార్హం. మరోవైపు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) సైతం కంప్యూటర్ కోర్సుల్లో నాణ్యత పెంచాలని సూచించింది. వివిధ రంగాల నుంచి నిపుణులను బోధకులుగా తీసుకోవాలని తెలిపింది. వాస్తవానికి అనుబంధ గుర్తింపు ఇచ్చే సమయంలో ఇలాంటి వాటిపై యూనివర్సిటీలు దృష్టి సారించాయి. అయితే, తమకు కొంత సమయం కావాలని, సీట్లు పెరిగిన తర్వాత అర్హత గల అధ్యాపకులను నియమించుకుంటామని కాలేజీలు తెలిపాయి. కానీ ఇది ఆచరణలో కనిపించడం లేదని యూనివర్సిటీ అధికారులు సైతం అంగీకరిస్తున్నారు.

–సాక్షి, హైదరాబాద్

కొత్త కోర్సులు సరే..

ఫ్యాకల్టీ ఎక్కడ?



అధ్యాపకుల వివరాలపై విశ్వవిద్యాలయాల ఆరా

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బోధనపై ప్రత్యేక దృష్టి
- ఫ్యాకల్టీ నైపుణ్యాలపై పెరుగుతున్న ఫిర్యాదులు
- సీఎస్‌సీ అధ్యాపకులతోనే టీచింగ్
- దసరా తర్వాత యూనివర్సిటీ బృందాల పరిశీలన

ఈ విద్యా సంవత్సరంలో కంప్యూటర్ సైన్స్ కోర్సులు భారీగా పెరిగాయి. వందకుపైగా కాలేజీలు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచీల్లో డిమాండ్ లేదని గుర్తింపు ఇచ్చే వర్సిటీలకు తెలిపాయి. వీటిని తగ్గించి, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటాసైన్స్ వంటి బ్రాంచీల్లో సీట్లు పెంచుకున్నాయి. నిజానికి ఈ ఏడాది కొత్తగా కంప్యూటర్ సైన్స్ కోర్సులో 7,635 సీట్లు మంజూరయ్యాయి.

భారీగా పెరిగిన సీట్లు

డిమాండ్ లేని కోర్సులను రద్దు చేసుకోవడం వల్ల మరో 6,390 సీట్లు అదనంగా మార్పిడి రూపంలో పెరిగాయి. ఈ విధంగా 14,565 సీట్లు కంప్యూటర్ సైన్స్, దాని అనుబంధ విభాగాల్లో అదనంగా వచ్చి చేరాయి. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి బ్రాంచీలను బోధించే వారు అవసరమైన మేర ఉన్నారు. కానీ కొత్తగా వచ్చిన కంప్యూటర్ కోర్సులను బోధించే అనుభవజ్ఞుల కొరత రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీలను వేధిస్తోంది. సరైన ఫ్యాకల్టీ లేకపోవడంతో సీఎస్ఈ బ్రాంచీలో బోధించే వారినే కొత్త కోర్సులకు వాడుతున్నారు. వారికి అవసరమైన శిక్షణ కూడా ఇవ్వకపోవడంతో కొత్త కోర్సుల్లో బోధన నాణ్యత లోపిస్తోందని కాలేజీ అధ్యాపక సంఘూ నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.


అనుభవంపై ఆరా

కొత్త కోర్సుల్లో మాస్టర్ డిగ్రీ చేసిన వారితోనైనా బోధించేలా చూడాలని యూనివర్సిటీలు కోరుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ విభాగాల్లో కంప్యూటర్ కోర్సులు చేసిన వాళ్లు అధ్యాపకులుగా పనిచేయడానికి ముందుకు రావడం లేదు. వారంతా సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. ఈ కారణంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) బోధించే అధ్యాపకులున్న కాలేజీల్లో అదనపు కొత్త సబ్జెక్టులనైనా ప్రొఫెషనల్స్‌తో బోధించేందుకు ప్రయత్నించాలని వర్సిటీలు సూచిస్తున్నాయి. ఎంఎస్, ఇతర మాస్టర్ డిగ్రీలు చేసి, కనీసం అయిదేళ్లుగా సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తున్న వారితో బోధన సమంజసమని యూనివర్సిటీలు భావిస్తున్నాయి. ఇలాంటి మార్పు ఎన్ని కాలేజీలకు అవసరమనేది క్షేత్రస్థాయి కాలేజీల వివరాలు పరిశీలించాక ఓ అవగాహనకు వచ్చే వీలుందని ఓ యూనివర్సిటీ వీసీ తెలిపారు. కొత్త కోర్సులను నిర్వహిస్తున్న కొన్ని కాలేజీలను దసరా తర్వాత ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్ణయం తీసుకునే ఆలోచనలో ఉన్నట్టు చెప్పారు.

సారూ... జర జాగ్రత్త!

టీచర్ల కదలికలపై నిఘా పార్టీలకు కొమ్ముగాస్తే శిక్ష • సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినా చర్య • జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాలు

సాక్షి, హైదరాబాద్: ఇప్పుడంతా 'సోషల్' మయం.. ప్రచారమేదైనా సోషల్ మీడియాదే హవా! ఎన్నికల సీజన్ కావడంతో రాజకీయ పార్టీలు, అభ్యర్థులతో పాటు ఎవరికి నచ్చినట్లుగా వారు సోషల్ మీడియా పోస్టులతో చెలరేగిపోతున్నారు. అయితే, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం ఈ విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలంటోంది ఎన్నికల కమిషన్. వారిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించింది. ప్రతి ఎన్నికల సందర్భంగా ఇది సర్వసాధారణమే అయినప్పటికీ, ఈసారి సోషల్ మీడియాలో చేసే పోస్టులపైనా నిఘా పెట్టాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించింది. సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వ ఉద్యోగుల పోస్టింగ్‌లు, ప్రచార కోణాన్ని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఉద్యోగి అనుసరించాల్సిన విధివిధానాలపై ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో కొంతమందికి శిక్షణ ఇచ్చారు. వారు జిల్లా స్థాయిలో, వారి ద్వారా మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.



ఉద్యోగులపై వచ్చే ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాలని కలెక్టర్లను కోరింది. ఏదైనా పార్టీకి అనుకూలంగా పనిచేసినట్టు రుజువైతే తక్షణం సస్పెండ్ చేయాలని నియమావళి పేర్కొంటోంది.

మీటింగ్‌లకు వెళ్లినా నేరమే..

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఈ కారణంగా ఒక పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనే సంకేతాలు వారి నుంచి రాకుండా ఉండాలని ఎన్నికల నియమావళి పేర్కొంటోంది. పార్టీల బహిరంగ సభలు, సమావేశాలు, ప్రచార కార్యక్రమాల్లో ఉద్యోగులు పాల్గొన్నట్టు ఫిర్యాదులొస్తే తేలికగా తీసుకోవద్దని పేర్కొంటూ పరిశీలనకు కొన్ని సూచనలు చేసింది. సభ జరిగినప్పుడు తీసిన వీడియోలు, ఫొటోలను పరిశీలించాలని, క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్నట్టు భావిస్తే ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. కరపత్రాలు పంచడం, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ ద్వారా ప్రచారం చేయడాన్ని సీరియస్‌గా పరిగణించాలని, ఆధారాలుంటే తక్షణమే సస్పెండ్ చేసే అవకాశం కూడా ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

తస్మాత్ జాగ్రత్త



ప్రతీ ఉద్యోగికి వ్యక్తిగత అభిప్రాయం ఉండటంలో తప్పులేదు. ఇది విధి నిర్వహణపై ప్రభావం చూపడానికి వీల్లేదు. ఎన్నికల నియామవళి ప్రకారం పారదర్శకంగానే వ్యవహరించాలి. పూర్తి సాంకేతికతతో నిఘా వ్యవస్థ పనిచేస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

– చావా రవి
(యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి)

కోడ్ కూత 'కంగాళీ'

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి నో బ్రేక్

- కోడ్ రాగానే బాధ్యతలు పక్కన పెట్టేయలేమంటున్న సీనియర్ ఐఏఎస్‌లు
- సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకానికి కోడ్ సాకు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచి అమల్లోకి వచ్చిన 'ఎన్నికల ప్రవర్తనా నియమావళి' (కోడ్) ఏయే పథకాలకు వర్తిస్తుందనే అంశంపై ప్రభుత్వ వర్గాల్లో గందరగోళం నెలకొంది. గతంలో ఉన్న పథకాలే అయినప్పటికీ ఆ పథకం కింద కొత్తగా లబ్ధిదారులను ఎంపిక చేసే వెసులుబాటు కోడ్ అమల్లో ఉంటే సాధ్యం కాదు. కానీ, ఈ కోడ్ సాకుగా కొన్ని పాత పథకాలు, ఇప్పటికే లబ్ధిదారులను ఎంపిక చేసిన పథకాలను అమలు చేయడంలో కొందరు అధికారుల గందరగోళ వైఖరి చర్చకు దారితీస్తోంది.

రెవెన్యూ కార్యకలాపాలు 'యథాతథం'

ఇక, కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత రెవెన్యూ కార్యకలాపాల్లో ఎలాంటి అవాంతరాలు ఉండవని, రెవెన్యూ సిబ్బంది ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమవుతారే తప్ప దైనందిన రెవెన్యూ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతాయని ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ధ్రువీకరణ పత్రాల మంజూరు, ధరణి దరఖాస్తుల పరిష్కారం లాంటివి కోడ్ కారణంగా ఆగిపోవని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే అమల్లో ఉన్న జీవో 58, 59ల ద్వారా భూముల క్రమబద్ధీకరణ కూడా ఆగదని అంటున్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి కూడా ఒక విడత నిధులు మంజూరైన లబ్ధిదారునికి రెండో విడత నిధులు మంజూరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కూడా అధికారులు చెబుతున్నారు.

జిల్లాకో తీరుగా గొర్రెల పంపిణీ

సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం విషయంలో ఎన్నికల కోడ్‌ను జిల్లాకో రీతిలో అమలుపరుస్తున్న తీరు విస్మయపరుస్తోంది. ఆరేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు రెండో విడత రాష్ట్రంలో అమలవుతోంది. మొత్తం 3.5లక్షలకు పైగా లబ్ధిదారులను ఎంపిక చేయగా, అందులో 1.25లక్షల మందికి పైగా లబ్ధిదారులు వారి వాటా మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేశారు. ఇందులో కోడ్ అమల్లోకి వచ్చే నాటికి కేవలం 28వేల మందికి మాత్రమే గొర్రెలు పంపిణీ చేశారు. ఇక కోడ్ అమల్లోకి వచ్చిందే తడవుగా ప్రభుత్వం నుంచి స్పష్టత తీసుకోకుండా చేతులెత్తేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు నిర్ణయాధికారాన్ని పూర్తిగా కలెక్టర్లకు వదిలేశారు. దీంతో కొన్ని జిల్లాల కలెక్టర్లు గొర్రెలను పంపిణీ చేయవద్దని ఆదేశాలు జారీ చేస్తుండడంతో ఆయా జిల్లాల్లో గొర్రెల కొనుగోళ్ల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పశుసంవర్ధక శాఖ అధికారులు వెనక్కు వచ్చేస్తున్నారు. మరికొన్ని జిల్లాల్లో మాత్రం కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా యథావిధిగా కొనుగోళ్లు చేస్తుండడం గమనార్హం. కొసమెరుపేమిటంటే... 2018 ఎన్నికల సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయిన తర్వాత గొర్రెల పథకం అమలు కావడం గమనార్హం.

డబ్బుల్లేవని కోడ్ మాట చెపుతున్నారు

'అసలు కోడ్‌కు గొర్రెల పథకానికి సంబంధం లేదు. 2018లో ఎన్నికలు జరిగే రోజున కూడా గొర్రెలు పంపిణీ చేశారు. ఇప్పుడు కూడా కోడ్ సమస్య కాదు. సరిగా నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసి గొల్లకుర్మలను మోసం చేసింది. ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓట్లేస్తారనే భయంతో కోడ్ అనే సాకు చూపెడుతున్నారు.'

– ఉడుత రవీందర్,
జీఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆ బాధ్యత అధికారులదే..

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలుపై సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు 'సాక్షి'తో మాట్లాడుతూ 'కోడ్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ప్రజలపై ఉంది. కోడ్ అడ్డురాని పథకాలను, కార్యక్రమాలను, జీవోలను, రోజువారీ కార్యకలాపాలను యథాతథంగా అమలు చేసే బాధ్యత అధికారులదే. ఈ విషయంలో అధికారులదే తుది నిర్ణయం' అని స్పష్టం చేశారు.

'డిజిటల్'తో సైబర్ నేరాలు పెరుగుతున్నాయి

సీఐడీ చీఫ్ మహేశ్ భగవత్



సాక్షి, హైదరాబాద్: డిజిటల్ లావాదేవీల వినియోగం పెరుగుతుండటంతో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగిపోతున్నాయని సీఐడీ చీఫ్ మహేశ్ భగవత్ ఆందోళన వ్యక్తంచేశారు. సైబర్ నేరగాళ్లు వినూత్న మార్గాల్లో మోసం చేస్తున్నారని తెలిపారు. పేమెంట్ గేట్‌వేస్ ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు పేటీఎమ్ పేమెంట్ సర్వీసెస్ ప్రతినిధులతో మహేశ్‌భగవత్ శుక్రవారం భేటీ అయ్యారు. 'ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్, ఫ్రాడ్ ప్రివెన్షన్' పేరుతో వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో పేటీఎమ్ పేమెంట్ గేట్‌వే సర్వీసెస్ సౌత్ రీజనల్ డైరెక్టర్ వీవీఆర్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ మోహనజ్ పర్వీన్ సహా రాష్ట్ర సీఐడీ అధికారులు పాల్గొన్నారు. డిజిటల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్‌ల ద్వారా జరిగే మోసాలను గుర్తించడం, వాటిని నిరోధించడం తదితర అంశాలపై చర్చించారు. పేమెంట్ గేట్‌వే సంస్థలు, నిర్వాహకులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

సాక్షి, విశాఖపట్నం: ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో శుక్రవారం అల్పపీడనం ఏర్పడింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ అల్పపీడనం వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం (22) నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది

వేప తెగులు స్వల్పకాలికమే

కాయల ఉత్పత్తికి నష్టం లేదు!

- చైనాలో తప్ప మరే దేశంలోనూ ఈ సమస్య ఉన్నట్లు సమాచారం లేదు
- లోతైన అధ్యయనం జరగాల్సి ఉంది

'సాక్షి'తో కేంద్రీయ ఆగ్రో ఫారెస్ట్రీ పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా.అరుణాచలం



సాక్షి, సాగుబడి డెస్క్



వాతావరణంలో, వర్షపాతంలో చోటు చేసుకుంటున్న పెను మార్పులే వేప చెట్లకు శాపంగా మారినా, దీని వల్ల వేప కాయల ఉత్పత్తికి విఘాతం కలగటం లేదని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ప్రాథమిక అధ్యయనంలో నిర్ధారణకు వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో ప్రతి ఏటా వేప చెట్ల చిగుర్లు మాడిపోతుండటం, మరికొన్ని చోట్ల చెట్లు నిలువునా ఎండిపోతుండటం గత కొన్నేళ్లుగా రివాజుగా మారిన విషయం తెలిసిందే. టీ మస్కిటో పురుగు (టిఎంబి) సోకటం వల్ల కొన్ని నెలల పాటు (మే–సెప్టెంబర్) వేప చెట్ల కొమ్మలు ఎండిపోతూ.. తిరిగి వాటికవే తిప్పుకుంటున్నాయి. ఇది నైరుతి రుతుపవనాల కాలం ముగిసిన తర్వాత తగ్గిపోయే సమస్యేనని, దీని వల్ల వేప కాయల దిగుబడికి పెద్దగా నష్టం లేదని ఉత్తరప్రదేశ్ ఝాన్సీలోని ఐసీఏఆర్– కేంద్రీయ ఆగ్రోఫారెస్ట్రీ పరిశోధనా సంస్థ (సిఎఎఫ్ఆర్ఐ–కాఫ్రి) సంచాలకులు డా. ఎ. అరుణాచలం వెల్లడించారు. అయితే, క్రిమిసంహారక స్వభావం కలిగిన వేపను టిఎంబి గతమెన్నడూ లేనంతగా ఇంత పెద్ద ఎత్తున ఎందుకు ఆశిస్తోందన్న అంశంపై లోతైన అధ్యయనం జరగాల్సి ఉందన్నారు.

ఇలా అరికట్టవచ్చు

పొటాషియం లోపించిన నేలల్లో పెరుగుతున్న వేప చెట్లకు టీఎంబీ ఎక్కువగా సోకుతున్నట్లు కొన్ని ప్రాంతాల్లో గుర్తించారు. పొటాషియం పుష్కలంగాఉన్న నేలల్లో చెట్లకు పెద్దగా సోకలేదు. పశువుల ఎరువులో ట్రైకోడెర్మా విరిడి కలిపి వేపచెట్లకు వేస్తే కొమ్మెండు సమస్యను సమర్థవంతంగా అరికట్టవచ్చని డా. అరుణాచలం వివరించారు.

గాలిలో అధిక తేమ వల్లనే పురుగు ఉధృతి

ఆగ్రోఫారెస్ట్రీపై జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు ఇటీవల హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆయన 'సాక్షి సాగుబడి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. మే నుంచి అకాల వర్షాలు, వర్షపాతంలో అసాధారణ మార్పుల వల్ల ఆయా రాష్ట్రాల్లో గాలిలో తేమ అధికంగా ఉండటం మూలంగా ట్రీ మస్కిటో పురుగు ఉధృతి పెరుగుతోందన్నారు.

తెలంగాణలో కూడా కనిపించడం విచిత్రమే

సముద్ర తీర రాష్ట్రాల్లో ఇది ప్రధాన సమస్యగా ఎదురవుతున్నదని, కానీ తెలంగాణలో కూడా ఇది తీవ్రంగా కనిపిస్తుండటం పట్ల ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారాయన. 96 దేశాల్లో వేప చెట్లు పెరుగుతున్నాయని, అయితే, టీ మస్కిటో పురుగు సోకుతున్నట్లు చైనా తప్ప మరే దేశమూ వెల్లడించలేదన్నారు. గాలి ద్వారానే టిఎంబి విస్తరిస్తోందని, ఒక ప్రదేశంలో దగ్గర దగ్గరగా ఉన్న చెట్లకు ఎక్కువగా సోకుతోందని, ఇది మనుషులకు హానికరం కాదని డా. అరుణాచలం అన్నారు.



పుంగనూరు పొట్టిరకం దూడ

పొట్టి దూడ.. గట్టి మేలు!

- పుంగనూరు రకానికి డిమాండ్ అధికం
- ఆసక్తి చూపుతున్న పక్క రాష్ట్రాలు
- జల్లెడ పడుతున్న దళారులు
- ఇంట్లో ఉంటే ఆరోగ్యానికి మేలని నమ్మకం

పలమనేరు(చిత్తూరు జిల్లా): పుంగనూరు పొట్టిరకం దూడలకు దేశవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. పుట్టినప్పుడు కేవలం అడుగు మాత్రమే ఎత్తు ఉండి, తన జీవితకాలంలో మూడు అడుగులు మాత్రమే పెరుగుతుంది. అయితే ఈ దూడలకు ఉండే తోక నేలకు తాకేట్లు ఉంటే... ఆ రకానికి విపరీతమైన డిమాండ్ ఉన్నట్టే. వీటిలో మొదటి రకం రూ.2 నుంచి రూ.4 లక్షలు పలుకుతుండగా, రెండో రకం రూ. 50వేల నుంచి రూ.4 లక్షల ధర పలుకుతోంది. ఇంత ఖరీదైనా, ప్రస్తుతం ఇవి అందుబాటులో ఉండడం లేదు. ఈ దూడల్లో తోక నేలకు తాకడం, గోపురం కింద గంగడోలు కిందికి ఉండే రకాలు ఇళ్లల్లో ఉంటే ఆరోగ్యంతోపాటు అదృష్టం వరిస్తుందనే నమ్మకం చాలామందిలో ఉంది. సాంకేతికంగా ఈ జాతి దూడలు తక్కువ మేత తింటూ, ఎక్కువ రోగ నిరోధకశక్తి కలిగి ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇలాంటి లక్షణాలున్న దూడల కొనుగోలుకు ఏపీలోని ఉమ్మడి చిత్తూరు, కడప, అనంతపురము, ఉభయ గోదావరి జిల్లాలు సహా దేశంలోని ఇతర రాష్ట్రాలకు చెందిన బడాబాబులు సైతం ఆసక్తి చూపుతున్నారు.

ఔషధ గుణాలు మెండు

అరుదైన రకం పశువులుగా ఈ పుంగనూరు పొట్టి దూడలకు పేరుంది. అధిక వ్యాధి నిరోధక శక్తి, తక్కువ మేతతో ఎక్కువ వెన్నశాతం కలిగిన పాలనిస్తాయి. వీటి పాలు, మూత్రంలలో ఔషధ గుణములు మెండుగా ఉన్నాయి. అయితే వీటి ఉనికి ప్రశార్థకమవుతున్న తరుణంలో మరిన్ని దూడల ఉత్పత్తికి రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఇందుకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) ద్వారా కృషి చేస్తోంది. దేశంలో ఇలాంటి పశువులు 700 దాకా ఉండగా, దీన్లో 277 చిత్తూరు జిల్లా పలమనేరులోనే ఉన్నాయి. వీటిలో కుర్ర దూడలు 33, పెయ్య దూడలు 17 ఉండగా, మిగిలినవి ఎద్దులు, ఆవులు.

పలమనేరు పరిశోధనా సంస్థలో ఉత్పత్తి...

1953లో పలమనేరు కెటిల్‌ఫామ్ వద్ద 'సంకర జాతి ఆవుల ఉత్పత్తి, పరిశోధన కేంద్రం' ప్రారంభమైంది. అనంతరం ఇన్‌సైటీవ్ కన్సర్వేషన్ (స్థానికంగా పొట్టి దూడల సంఖ్యను ఉత్పత్తి చేయడం) అనే లక్ష్యంతో 1995లో పుంగనూరు పొట్టి రకం పశువుల ఉత్పత్తి కేంద్రంగా మారింది. స్థానిక అధికారులు మేలైన పుంగనూరు రకం ఎద్దుల వీర్యాన్ని స్థానికంగా ఈరకం ఆవులు కలిగివున్న రైతులకు అందిస్తున్నారు. తద్వారా వారి వద్ద పొట్టి దూడల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందుతోంది. పలమనేరు సహా రాష్ట్రంలోని ఉభయ గోదావరి జిల్లాల్లో ఔత్సాహిక రైతులు ఫామ్స్‌లో ఈ పొట్టిజాతిని ఉత్పత్తి చేస్తూ లక్షల్లో విక్రయిస్తున్నారు.

గణనీయ ఉత్పత్తికి కృషి

ఆంధ్రప్రదేశ్ పశు అభివృద్ధి సంఘం (ఏపీఎల్‌డీఏ) ద్వారా పుంగనూరు రకం ఎద్దుల వీర్యాన్ని ఎదకొచ్చిన, పుంగనూరు ఆవులు కలిగిన ఉన్న రైతులకు స్థానిక పశువైద్యుడి పర్యవేక్షణలో అందిస్తూ, ఈ జాతి అభివృద్ధి అయ్యేలా కృషి చేస్తున్నాం. అవసరమైన రైతులు కెటిల్‌ఫామ్‌లో సెమన్ పొందవచ్చు.– **డా.వేణు, సైంటిస్ట్, పశు పరిశోధన కేంద్రం, పలమనేరు**

మెడికల్ కాలేజీల్లో ఆగని ర్యాగింగ్!

ఫస్టియర్ విద్యార్థులను వేధిస్తున్న సీనియర్లు

- గాంధీలో రెండు ఘటనల్లో పలువురి సస్పెన్షన్
- అయినా ర్యాగింగ్ ఆగడం లేదనే ఫిర్యాదులు
- పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లోనూ ఘటనలు
- అధికారుల హెచ్చరికలు బేఖాతరు!




సాక్షి, హైదరాబాద్:మెడికల్ కాలేజీల్లో జూనియర్లపై సీనియర్ల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. ఫస్టియర్ ఎంబీబీఎస్ విద్యార్థులను ర్యాగింగ్ పేరిట సీనియర్లు వేధిస్తున్నారు. మొదటి ఏడాది తరగతులు ప్రారంభమైన వారం పది రోజుల్లోనే గాంధీ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ ఘటనలు చోటు చేసుకున్నాయి. కొందరు సీనియర్లు ఫస్టియర్ ఎంబీబీఎస్ విద్యార్థులను అర్ధరాత్రి 2 గంటల సమయంలో తమ హాస్టల్ గదులకు రప్పించి బలవంతంగా మద్యం, సిగరెట్ తాగించినట్లు తేలింది. దీంతో మానసిక వేదనకు గురైన బాధిత విద్యార్థులు అధికారులకు తాము పడిన హింసను వివరించారు. కొందరితో దుస్తులు విప్పించి డ్యాన్స్‌లు చేయించారని జూనియర్లు వాపోయారు. కొందరు విద్యార్థినులపై కూడా ర్యాగింగ్ జరిగినట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో 10 మంది సీనియర్ ఎంబీబీఎస్ విద్యార్థులపై వేటు పడింది. అయినా అక్కడ ర్యాగింగ్ ఆగడం లేదు. ఇటీవల కూడా మరికొందరు జూనియర్ విద్యార్థులపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. దీంతో మరోసారి సస్పెన్షన్ వేటు పడింది. అధికారులు చర్యలు తీసుకుంటున్నా కొందరు సీనియర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో కూడా ర్యాగింగ్ సంఘటనలు జరుగుతున్నా అవి బయటకు పొక్కడం లేదని, ఇతర ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనూ ర్యాగింగ్ జరుగుతోందని విద్యార్థులు చెబుతున్నారు. కాకతీయ మెడికల్ కాలేజీ, మహబూబాబాద్ మెడికల్ కాలేజీలోనూ ర్యాగింగ్ సంఘటనలు వెలుగుచూశాయి. కొన్నిచోట్ల మందలించి వదిలేయగా, కొన్నిచోట్ల సీనియర్లను సస్పెండ్ చేశారు. అయినా ర్యాగింగ్ ఆగడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి.

నిఘా వ్యవస్థ కరువు

రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుంచి ఎంబీబీఎస్ మొదటి ఏడాది తరగతులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కొద్దిరోజుల నుంచే ర్యాగింగ్ ఘటనలు వెలుగులోకి రావడం ప్రారంభమయ్యింది. యూజీసీ ఆధ్వర్యంలోని యాంటీ ర్యాగింగ్ సెల్‌కు కూడా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో యూజీసీ స్పందించింది. ర్యాగింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని వర్సిటీని ఆదేశించింది. మరోవైపు స్థానిక పోలీసులకూ సమాచారం అందింది. ఈ నేపథ్యంలో ర్యాగింగ్‌కు పాల్పడొద్దని అన్ని తరగతుల విద్యార్థులకు అధికారులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కాలేజీ నుంచి తీసేయాలన్న నిబంధనలు ఉన్నాయని, కానీ తాము విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని సస్పెన్షన్ వరకే పరిమితం అవుతున్నామని వైద్య విద్య వర్గాలు హెచ్చరించాయి. కానీ ర్యాగింగ్‌ను నివారించేందుకు, వైద్య కళాశాలల్లో ఏం జరుగుతోందో తెలుసుకునేందుకు వీలుగా సరైన నిఘా వ్యవస్థ లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. దీంతో ర్యాగింగ్ జరుగుతున్నా కొన్ని కాలేజీలు డీఎంఈ కార్యాలయానికి సమాచారం ఇవ్వడంలేదని తెలిసింది. గాంధీ, కాకతీయ సహా పలు కాలేజీల్లో సీసీ కెమెరాలు లేవన్న విమర్శలు విన్పిస్తున్నాయి. యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఉన్నా అవి అంతంత మాత్రంగానే పనిచేస్తున్నాయని అంటున్నారు. కాగా డీఎంఈ కార్యాలయం మాత్రం ర్యాగింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కాలేజీలను ఆదేశించింది. ర్యాగింగ్ నిరోధక కమిటీలను పటిష్టం చేయాలని, ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని స్పష్టం చేసింది.


లక్కీ డ్రాలు లేవు | స్క్రాచ్ కార్డులు లేవు | ఖచ్చితమైన బహుమతులు
ఆసియాలోనే అతిపెద్ద
ఫర్నీచర్ అమ్మకం
63% వరకు తగ్గింపు
ఉచితం
42" టివి
with
₹39,999
ఫర్నీచరు కొనుగోలుతో
ఉచితం
2 క్యారెట్ల డైమండ్ లేదా మాడ్యులర్ కిచెన్ + స్టవ్ + చిమ్నీ
2 carat DIAMOND CERTIFIED
with
₹69,999
ఫర్నీచరు కొనుగోలుతో
ఉచితం
యాక్టివా 6G
with
₹99,999
ఫర్నీచరు కొనుగోలుతో
ఇప్పుడే కొనండి, మీ 1వ ఇఎంఐ 120 రోజులు - మరుసటి సంవత్సరం 2024 తరువాత ప్రారంభమవుతుంది 36 నెలల వరకు ఇఎంఐ ఆప్షన్లు కలవు (కేవలం బాంటియాలోనే)
ఈ దశాబ్దపు డీల్
రూ. 20,000 విలువ గల స్టోరేజ్‌తో కూడిన L టైప్ సోఫా సెట్ + ఉచిత కప్ హోల్డర్ + ఉచిత సెంటర్ టేబుల్
MRP ₹ 98,999 ₹ 49,999 EMI ₹ 1,639
2 రిక్లైనర్లు మరియు 2 కప్ హోల్డర్స్‌తో దుబాయ్ ప్రీమియం క్వాలిటీ రిక్లైనర్ L టైప్ సోఫా
MRP ₹ 2,09,499 ₹ 69,999 EMI ₹ 2,294
అన్ని మోటరైజ్ : 2 ఎలక్ట్రిక్ రిక్లైనర్స్‌తో 3 సీటర్ + 2 ఎలక్ట్రిక్ రిక్లైనర్స్‌తో 2 సీటర్ + 1 ఎలక్ట్రిక్ రిక్లైనర్‌తో 1 సీటర్ ఉచిత యుఎస్‌బి ఛార్జర్లు + ఉచిత కన్సోల్ టేబుల్
MRP ₹ 2,91,499 ₹ 99,999 EMI ₹ 3,278
యాక్టివా ప్యాకేజ్ : 3+2 సోఫా సెట్ + మార్బుల్ డైనింగ్ టేబుల్ + హైడ్రాలిక్ కింగ్ సైజ్ బెడ్ + 4 పీసెస్ బెడ్ షీట్ సెట్ + టీవి స్టాండ్ + చిల్డ్రన్ స్టడీ టేబుల్ + డ్రెస్సింగ్ మిర్రర్ + ఉచిత యాక్టివా 6G
MRP ₹ 3,02,999 ₹ 99,999 EMI ₹ 3,278
టీవీ ప్యాకేజ్ : 3+2 సోఫా సెట్ + 4 కుర్చీలతో డైనింగ్ టేబుల్ + హైడ్రాలిక్ స్టోరేజ్‌తో బెడ్ + ఉచిత 42" TV
FREE
MRP ₹ 92,999 ₹ 39,999 EMI ₹ 4,589
ప్రీమియం క్వాలిటీ ఫ్యాబ్రిక్ రిక్లైనర్ సోఫా సెట్ : 2 రిక్లైనర్స్‌తో 3 సీటర్, 2 రిక్లైనర్స్‌తో 2 సీటర్ మరియు రిక్లైనర్‌తో 1 సీటర్
3+2+1 MRP ₹ 1,64,999 ₹ 79,999 EMI ₹ 2,622
బెడ్‌రూం సెట్ : కింగ్‌సైజ్ బెడ్ + 2 బెడ్ సైడ్ టేబుల్స్ + 6 డోర్ వార్డ్‌రోబ్ + 2 డ్రెస్సింగ్ మిర్రర్స్ + రూ. 50,000 విలువ గల 2 సీటర్ రిక్లైనర్ ఉచితం
MRP ₹ 2,14,999 ₹ 99,999 EMI ₹ 3,278
ITALIAN DESIGN
ఉచితం
ఎల్ టైప్ సోఫా సెట్ + రూ. 7000 విలువ గల సెంటర్ టేబుల్ ఉచితం
ఉచితం
MRP ₹ 52,999 ₹ 26,999 EMI ₹ 885
సోఫా సెట్ : 3+2+1 దివాన్ + రూ. 7000 విలువ గల సెంటర్ టేబుల్ ఉచితం
MRP ₹ 63,999 ₹ 32,999 EMI ₹ 1,082
ఉచితం
ప్రీమియం క్వాలిటీ బెడ్ రూం సెట్ : 2 బెడ్ సైడ్ టేబుల్స్‌తో హైడ్రాలిక్ బెడ్ + స్టూల్‌తో డ్రెస్సింగ్ టేబుల్ + 3 డోర్ వార్డ్‌రోబ్
MRP ₹ 2,16,999 ₹ 99,999 EMI ₹ 3,278
ఉచితం రూ. 65,000 విలువ గల రిక్లైనర్ మసాజర్
బాటమ్ డ్రా స్టోరేజ్‌తో బెడ్
ఉచితం రూ. 9,000 విలువ గల డ్రెస్సింగ్ మిర్రర్
కింగ్ సైజ్ MRP ₹ 43,999 ₹ 20,999
క్వీన్ సైజ్ MRP ₹ 42,499 ₹ 19,999 EMI ₹ 655 EMI ₹ 688
డెన్మార్క్ ప్రీమియం క్వాలిటీ సోఫాసెట్ (3+2+1) + రూ. 30,000 విలువ గల 1.4 X 2.1 మీటర్ల సైజు గల ఇంపోర్టెడ్ ప్రీమియం లార్జ్ సైజ్ కార్పెట్ ఉచితం
MRP ₹ 1,47,999 ₹ 59,999 EMI ₹ 1,967
మార్బుల్ డైనింగ్ టేబుల్
4 కుర్చీలతో MRP ₹ 32,999 ₹ 14,999 EMI ₹ 492
6 కుర్చీలతో MRP ₹ 39,499 ₹ 17,999 EMI ₹ 590
ప్రీమియం ఉడెన్ డైనింగ్ టేబుల్ + రూ. 9,000 విలువ గల టీవీ స్టాండ్ ఉచితం
4 కుర్చీలతో MRP ₹ 38,999 ₹ 18,999 EMI ₹ 623
6 కుర్చీలతో MRP ₹ 33,999 ₹ 25999
FREE
ప్రీమియం క్వాలిటీ వార్డ్ రోబ్
చికాగో : 2 డోర్ MRP ₹ 39,799 ₹ 10,999 EMI ₹ 360
చికాగో : 3 డోర్ MRP ₹ 45,499 ₹ 15,999
బనోరా : 4 డోర్ MRP ₹ 58,999 ₹ 21,999
సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్ + స్టడీ టేబుల్ ఉచితం
ఉచితం
4 కుర్చీలతో MRP ₹ 43,999 ₹ 18,999 EMI ₹ 623
6 కుర్చీలతో MRP ₹ 56,999 ₹ 23,999 EMI ₹ 787
ఎక్స్ఛేంజ్ 20% వరకు తగ్గింపు
ఇప్పుడే బుక్ చేయండి - అదే రోజు డెలివరీ తీసుకోండి!
రూ. 10 గం.ల లోపు ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయండి, అదనంగా 5% తగ్గింపు పొందండి కూపన్‌కోడ్ : BantiaDiwali ఉపయోగించండి www.bantia.in
An ISO-9001:2015 Certified Company
BANTIA Furnitures
© 79950 00930 / 040-2784 1562 / 79933 33351 / www.bantia.in
సికింద్రాబాద్ | ఎ.ఎస్.రావు నగర్ | నాగోల్ | హైటెక్ సిటీ | కొంపల్లి | బోడుప్పల్ Affordable Lifestyles Since 1955
దిల్‌సుఖ్‌నగర్ | కర్మన్‌ఘాట్ | కూకట్‌పల్లి | వరంగల్ | అత్తాపూర్ | సిద్దిపేట్ | జగిత్యాల్
10-10:30

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.


'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+8 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 211

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

లైఫ్@360

డయాబెటిస్?

ఈ పండ్లు.. కూరగాయలతో మేలు

మనకు డయాబెటిస్ ఉందన గానే ఆ పండు తినకూడదని, ఈ కూరగాయ తినకూడదనీ రకరకాల సలహాలు చెబుతూ మనల్ని తికమకకు గురి చేసేస్తుంటారు చాలామంది. ఈ సందిగ్ధం లేకుండా దయాబెటిస్ ఉన్న వారు ఏయే పండ్లు, కూరగాయలు తినవచ్చో తెలియజేసే ప్రయత్నంలో భాగమే ఈ కథనం.



కొన్ని పండ్లు సహజ సిద్ధంగా చక్కెర పరిమాణాలను ఎక్కువగా కలిగి ఉంటాయి. కాబట్టి మధుమేహం ఉన్నవారు ఇలాంటి పండ్లను తీసుకోవడం చాలా హానికరం. ముఖ్యంగా మామిడి, శీతాఫలం, సపోటా, అరటి, పైనాపిల్‌ను తీసుకోవడం వల్ల రక్తంలోని చక్కెర పరిమాణాలు పెరిగే ప్రమాదం ఉంది కాబట్టి వీటిని పరిమితంగానే తీసుకోవాలి.

ఎండు ఖర్జూరాలు

రోజూ కొన్ని ఎండు ఖర్జూరాలను తీసుకోవడం మంచిది. వీటిలో ఉండే ఔషధ గుణాలు రక్తంలోని చక్కెర పరిమాణాలను నియంత్రించేందుకు సహాయపడతాయి. అయితే వీటిని పరిమితంగానే తీసుకోవాలి.



నారింజ

సిట్రస్ జాతి ఫలాల్లో నిమ్మకాయ, నారింజ చాలా మంచివి. డయాబెటిస్ రోగుల్లో బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అదుపు చేసేందుకు నారింజ ఎంతగానో ఉపకరిస్తుంది. తేలికగా జీర్ణమయ్యే గుణం కలిగిన ఈ పండును రోజువారీ డైట్‌లో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుంది.



జామ

జీర్ణసంబంధిత సమస్యలకు జామ అద్భుత ఔషధం. ఇందులో ఆరోగ్య ప్రయోజనాలెన్నో ఉన్నాయి. ముఖ్యంగా చలికాలంలో చాలా మంచిది. జామలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అయితే మధుమేహులు జామను దోరగా ఉన్నదే తీసుకోవడం మంచిది.



యాపిల్

మధుమేహం ఉన్న వారికి యాపిల్ పండు మంచిది. ఇందులో పిండిపదార్థాలతోబాటు ఫైబర్ కూడా ఉంటుంది కాబట్టి మధుమేహులు యాపిల్ తీసుకోవడం మంచిది. అయితే తొక్కతోపాటు తీసుకున్నప్పుడే ప్రయోజనం.

తినవలసిన కూరగాయలు

క్యాబేజీ



డయాబెటిస్ డైట్‌లో వాడే కూరగాయల్లో అద్భుతంగా పనిచేసేది క్యాబేజీ ఒకటి. ఎక్కువగా చలికాలంలోనే దొరికే క్యాబేజీని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఇందులోని అధిక ఫైబర్ శరీరంలోని షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతుంది.

చిలగడ దుంప (స్వీట్ పొటాటో)

చిలగడ దుంప అని, గెణుసుగడ్డ అని, రత్నపురి గడ్డ అనీ ఇలా రకరకాలుగా పిలిచే ఈ కూరగాయను నేరుగా తినొచ్చు లేదా కూరలా వండుకొని కూడా తినొచ్చు. యాంటీ డయాబెటిక్ ఫుడ్‌గా దీనికి పేరుంది. ఇందులోని న్యూట్రిషన్లు, ఫైబర్ సహా కెరోటిన్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. బ్లడ్‌షుగర్‌ను అదుపు చేయడంతోపాటు బరువు తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. ఇంకా టమోటా, దొండ, బెండ, కాకర, బీర, సొర, పొట్ల, క్యారట్ మంచిది. బంగాళదుంపను, బీట్‌రూట్‌ను వీలైనంత తక్కువగా తీసుకోవడం మంచిది. ఇంచుమించు ఆకుకూరలన్నీ డయాబెటిస్‌కు మంచిదే.



తలకు షాంపూ.. ఇలా మంచిది



ఆధునిక జీవనశైలి, వాతావరణ కాలుష్యం, అనారోగ్యకరమైన ఆహారాల వల్ల చాలా మందిలో జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తున్నాయి. కొంతమందికి జుట్టు తొందరగా జిడ్డుపట్టే తత్త్వం ఉంటుంది. వీటినుంచి ఉపశమనం పొందడానికి మార్కెట్‌లో లభించే రసాయనాలతో కూడిన షాంపూలను ఎక్కువగా వాడుతున్నారు. వీటిని వాడడం వల్ల మంచి ఫలితాల మాట ఎలా ఉన్నా, కొన్ని రోజుల తర్వాత జుట్టు చెడిపోతుంది. అయితే షాంపూ చేయడానికి ముందు కొన్ని చిట్కాలు పాటించడం మంచిది.

తలకు నూనె పట్టించడం

షాంపూ చేయడానికి ముందు జుట్టుకు తప్పకుండా నూనెను అప్లై చేయాలి. తలకు నూనెను పట్టించిన రెండు గంటల తర్వాత జుట్టును శుభ్రం చేయడం మంచిది.

తల దువ్వుకోవడం

షాంపూ చేయడానికి ముందు జుట్టును బాగా దువ్వాలి. దువ్విన తర్వాత షాంపూను అప్లై చేయడం వల్ల జుట్టు చిట్లకుండా ఉంటుంది. జుట్టు రాలడం వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

సల్ఫేట్ రహిత షాంపూలు సో బెటర్

ప్రస్తుతం చాలా మంది బాగా గాఢంగా ఉండే రసాయనాలతో కూడిన షాంపూలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటికి బదులుగా మైల్డ్‌గా.. సల్ఫేట్ రహితంగా ఉండే షాంపూలను వినియోగించడం మంచిది.



తలకు చన్నీరే మంచిది

జుట్టు సమస్యలతో బాధపడేవారు తలస్నానం చేసే సమయంలో చల్లని లేదా గోరువెచ్చటి నీటితో మాత్రమే చేయడం మంచిది. ఇలా చేయడం వల్ల జుట్టు మొదళ్ల దెబ్బతినకుండా ఉంటాయి. అంతేకాకుండా జుట్టు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

నిమ్మ.. వీటితో కలపొద్దమ్మా!



విటమిన్ సి సమృద్ధిగా లభించే నిమ్మకాయతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. రోజూ నిమ్మరసాన్ని సేవిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అయితే నిమ్మకాయను కొన్ని పదార్థాలతో కలిపి సేవించకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా పనీర్ తయారు చేసేటప్పుడు మరిగే పాలలో నిమ్మరసం పిండుతారు. అయితే ఇందులో ఉండే యాసిడ్ ప్రోటీన్లను దెబ్బతీస్తుంది. ఫలితంగా యాసిడ్ రిఫ్లెక్షన్ ఏర్పడి గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు ఏర్పడతాయి. అందుకే పనీర్‌లో నిమ్మరసం కలపడం మంచిది కాదు.

చాలామంది సలాడ్‌లో ఎక్కువగా నిమ్మరసం ఉపయోగిస్తుంటారు. అయితే కొన్ని రకాల పండ్లతో నిమ్మరసం కలవడం రియాక్షన్ ఇస్తుంది. ముఖ్యంగా బొప్పాయిని నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లతో కలిపితే నష్టం వాటిల్లుతుంది. యాసిడ్ రిఫ్లెక్షన్ ఏర్పడి ఎసిడిటీ వంటి సమస్యలు ఏర్పడవచ్చు.

అదేవిధంగా చాలామంది... ముఖ్యంగా మద్యపాన ప్రియులు కాక్టెయిల్స్, బీర్లతో నిమ్మకాయను ఉపయోగిస్తారు. కానీ నిమ్మ, రెడ్ వైన్ కాంబినేషన్ ఏ మాత్రం మంచిది కాదు. నిమ్మలోని ఎసిడిటీ రెడ్‌వైన్‌లోని టానిన్‌లను ప్రభావితం చేయడం వల్ల వైన్ చేదెక్కడంతోపాటు దుష్ప్రభావాలూ కలుగుతాయి. నిమ్మలో ఉండే ఎసిడిటీ స్వభావం వల్ల స్పైసీ ఫుడ్స్‌తో కలిపి తిన్నప్పుడు శరీరంలో వేడి పెరగడమే కాకుండా జీర్ణక్రియ సమస్యలు ఏర్పడతాయి. అందుకే స్పైసీ ఫుడ్స్‌లో నిమ్మ వినియోగం ఏ మాత్రం మంచిది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. వేడి వేడి ఆహారంలో నిమ్మరసం అసలు కలపకూడదు. అలా కలపడం వల్ల నిమ్మలోని విటమిన్ సి దూరమవుతుంది.

మీకు తెలుసా?



పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ భోజనం చేసిన వెంటనే పండ్లు తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఆరోగ్య నిపుణులు ఏం చెబుతారంటే భోజనం కాగానే పండ్లు తినడం వల్ల అందులోని ఎంజైమ్‌లు విచ్ఛిన్నమై ఆహారంతో కలిసిపోయి పొట్టలో సమస్యలను కలిగిస్తాయి. దీనివల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

చల్లని నీరు



ప్రస్తుతం చాలా మంది ఆహారం తీసుకున్న వెంటనే రిఫ్రిజిరేటర్‌లో.. కొందరైతే మరీ డీప్ ఫ్రీజర్‌లో ఉంచిన చల్లని నీరు తాగుతున్నారు. ఇలా చల్లటి తాగడం వల్ల కడుపులో ఉత్పత్తి అయ్యే డైజెస్టివ్ ఎంజైమ్‌లు పొట్టను చల్లగా చేసి, జీర్ణక్రియ వ్యవస్థను స్తంభింపజేస్తాయి. అంతేకాదు, శరీరం ఆహారంలోని పోషకాలను గ్రహించడం మానుకుంటుంది. దీని కారణంగా పోషకలోపం వంటి సమస్యలు కూడా రావచ్చు. కాబట్టి తిన్న వెంటనే చల్లటి నీటిని తాగడం మానుకుంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు.

వేడి ఆహారం... హెర్బల్ టీ



వేడి ఆహారాలు తీసుకున్న తర్వాత హెర్బల్ టీలు తీసుకోవడం వల్ల తీవ్ర జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దీంతోపాటు పొట్టలో ఉష్ణోగ్రతలు కూడా ఒక్కసారిగా పెరిగిపోతాయి కాబట్టి ఆహారం తీసుకున్న వెంటనే బాగా వేడిగా ఉండే కాఫీ, టీ వంటి పానీయాలు తాగడం మానుకోవాలి.

సినిమా

వాట్ నెక్ట్స్

సినిమా తర్వాత సినిమా... ఒకేసారి రెండు లేక మూడు సినిమాలు చేసే హీరోయిన్లు హఠాత్తుగా కొత్త సినిమా సైన్ చేయకపోతే? 'వాట్ నెక్ట్స్' అనే ప్రశ్న ఎదురవుతుంది. ఆ నాయికలు ఇతర భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ డైరీలో తెలుగు సినిమా లేకపోవడం ఫ్యాన్స్‌ని నిరుత్సాహపరిచే విషయం. ప్రస్తుతం తెలుగులో సినిమా సైన్ చేయని నాయికల గురించి తెలుసుకుందాం.



● అనుష్క ● సమంత ● రకుల్ ● కృతీ శెట్టి

గ్యాప్ లేకుండా...

అటు కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా, ఇటు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో ఆకట్టుకున్న అనుష్క జోరు గతంతో పోలిస్తే ప్రస్తుతం తగ్గిందనే చెప్పాలి. ఏడాదికి ఐదారు తెలుగు సినిమాలు చేసిన ఆమె ప్రస్తుతం ఏడాదికి ఒక్క సినిమాతోనే సరిపెట్టుకుంటున్నారు. 2021, 2022లో అయితే అనుష్క కనీసం ఒక్క తెలుగు సినిమాలోనూ నటించలేదు. ఈ ఏడాది నవీన్ పొలిశెట్టి, అనుష్క జంటగా నటించిన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' సెప్టెంబర్ 7న విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇక నాన్‌స్టాప్‌గా సినిమాలు చేస్తానని, తెలుగులో గ్యాప్ లేకుండా ప్రాజెక్ట్స్ కమిట్ అవుతానని అన్నారు అనుష్క. ప్రస్తుతం 'కథనార్- ది వైల్డ్ సోర్సెరర్' చిత్రంతో మలయాళ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్నారు. అయితే తెలుగులో కొత్త సినిమా ఏదీ సైన్ చేయలేదు.

సంవత్సరం విరామం

దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళుతున్న సమంత సంవత్సరం పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'మయోసైటిస్' వ్యాధి బారిన పడిన ఆమె కొన్నాళ్ల పాటు షూటింగ్స్‌కి దూరంగా ఉంటూ చికిత్స తీసుకుని సినిమాలు చేశారు. ఇక సమంత ఫుల్ స్పీడ్‌తో సినిమాలు చేస్తారని ఆశించిన ఆమె అభిమానుల ఆనందం ఆవిరి అయ్యేట్లు ఏడాది పాటు తాను సినిమాలకు గ్యాప్ ఇస్తున్నట్లు ప్రకటించారు సమంత. మయోసైటిస్ పూర్తి స్థాయి చికిత్స కోసమే సమంత ఈ బ్రేక్ తీసుకున్నారనే వార్తలు వస్తున్నాయి. కాగా విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన 'ఖుషి' చిత్రం సెప్టెంబరు 1న విడుదలై, మంచి హిట్‌గా నిలిచింది. 'ఖుషి' వంటి హిట్ మూవీ తర్వాత సమంత నటించనున్న తెలుగు సినిమా ఏంటి? అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదు. ఇకపోతే హిందీలో సమంత లీడ్ రోల్‌లో నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్, 'చెన్నయ్ స్టోరీస్' (ఇంగ్లీష్-తమిళ్) చిత్రం విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

రెండేళ్ల గ్యాప్

సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారు రకుల్ ప్రీత్‌సింగ్. తెలుగులో వరుస చిత్రాలతో తన సత్తా చాటిన ఈ బ్యూటీ రెండేళ్లుగా ఒక్క తెలుగు సినిమా కూడా చేయకపోవడం విశేషం. క్రిష్ దర్శకత్వం వహించిన 'కొండపొలం' చిత్రంలో నటించారు రకుల్. 2021 అక్టోబర్ 8న ఆ సినిమా విడుదలైంది. ఆ తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు రకుల్. బాలీవుడ్‌కి పరిమితమై వరుసగా హిందీ సినిమాలు చేస్తున్నారామె. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో 'ఐ లవ్ యు', 'మేరీ పత్నీ కా రీమేక్' చిత్రాలతో పాటు తమిళంలో 'అయలాన్, ఇండియన్ 2' చిత్రాలు చేస్తున్నారు. అయితే రెండేళ్లుగా కనీసం ఒక్క తెలుగు సినిమా కూడా చేయకపోవడంతో ఆమె ఫ్యాన్స్ నిరుత్సాహపడుతున్నారు. కనీసం వచ్చే ఏడాది అయినా ఈ బ్యూటీ తెలుగులో తన జోరు చూపిస్తారేమో చూడాలి.

కొత్త సినిమా ఎప్పుడు?

తెలుగు పరిశ్రమలోకి 'ఉప్పెన'లా దూసుకొచ్చారు కృతీ శెట్టి. తొలి సినిమా 'ఉప్పెన '(2021) తో బేబమ్మగా తెలుగు ప్రేక్షకుల మనసులను దోచారీ బ్యూటీ. గత ఏడాది (2022) కృతీ శెట్టి నటించిన 'బంగార్రాజు, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' సినిమాలు రిలీజయ్యాయి. ఈ ఏడాది ఆమె నటించిన తెలుగు చిత్రం 'కస్టడీ' ఒక్కటే రిలీజ్ అయింది. ఆ చిత్రం విడుదలై ఆర్నెల్లు దాటినా మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కృతి. తెలుగులో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం మలయాళంలో 'అజయంతే రందం మోషణం', తమిళంలో 'జెనీ' సినిమాలు చేస్తున్నారు. మరి.. కృతీ డైరీలో కొత్త తెలుగు సినిమా చేరేది ఎప్పుడు?

ఈ ఏడాది 'దసరా, భోళా శంకర్' సినిమాలతో ప్రేక్షకులను అలరించారు కీర్తీ సురేశ్. ఆ చిత్రాల తర్వాత మరో తెలుగు సినిమా అంగీకరించని కీర్తి తమిళంలో నాలుగు సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించనున్న తదుపరి తెలుగు సినిమా ఏంటి? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. అదే విధంగా గత ఏడాది విడుదలైన 'ఆచార్య' సినిమా తర్వాత మరో తెలుగు సినిమా ఒప్పుకోలేదు పూజా హెగ్డే. మహేశ్‌బాబు 'గుంటూరు కారం'లో హీరోయిన్‌గా ఎంపికైనా ఎందుకనో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారీ బ్యూటీ. అలాగే 'నన్ను దోచుకుందువటే' (2018) సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన నభా నటేశ్ ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాలు చేశారు. అయితే 'మాస్ట్రో' (2021) తర్వాత ఇప్పటివరకూ ఆమె మరో తెలుగు సినిమాపై ఎలాంటి సమాచారం లేదు. అదే విధంగా మెహరీన్, నిధీ అగర్వాల్, అనూ ఇమ్మాన్యుయేల్ వంటి హీరోయిన్ల జోరు కూడా తెలుగులో తగ్గింది. మెహరీన్ ఈ ఏడాది 'స్పార్క్' (తెలుగు-తమిళ్) లో నటిస్తున్నారు. ఆ తర్వాత ఆమె నటించే తెలుగు సినిమాపై క్లారిటీ లేదు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్‌లో రిలీజైన 'రావణాసుర' చిత్రం తర్వాత అనూ ఇమ్మాన్యుయేల్ ఏ తెలుగు సినిమాలోనూ నటించడం లేదు. అలాగే నిధీ అగర్వాల్ చేతిలోనూ 'హరిహర వీరమల్లు' మినహా మరో తెలుగు సినిమా లేదు. ఈ సినిమా ఎప్పుడో ఒప్పుకున్నారామె. అయితే షూటింగ్ ఆలస్యం అవుతోంది. ఈ చిత్రం తర్వాత వేరే ఏ తెలుగు సినిమా కూడా ఆమె కమిట్ కాలేదు.



● కీర్తీ సురేష్ ● పూజా హెగ్డే ● నభా నటేష్ ● నిధీ అగర్వాల్ ● మెహరీన్ ● అనూ ఇమ్మాన్యుయేల్



● అశోక్ వర్ధన్, సునీల్ బలుసు, విజయశాంతి, కల్యాణ్ రామ్, సయీ మంజ్రేకర్, ప్రదీప్ చిలుకూరి

కొత్త సినిమా షురూ

కల్యాణ్ రామ్ హీరోగా కొత్త సినిమాకి కొబ్బరికాయ కొట్టారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. నటి విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శుక్రవారం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి మురళీ మోహన్ కెమెరా స్విచ్చాన్ చేయగా, విజయశాంతి క్లాప్ కొట్టారు. ముప్పా వెంకయ్య చౌదరి స్క్రిప్ట్‌ని దర్శకునికి అందించారు. ''భారీ బడ్జెట్, అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందుతున్న చిత్రమిది. కల్యాణ్ రామ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. ఆయన కెరీర్‌లో ఈ సినిమా ఓ మైలురాయిగా నిలిచిపోతుంది. త్వరలోనే ఇతర నటీనటులు, పూర్తి వివరాలను తెలియజేస్తాం'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: బి. అజనీష్ లోక్‌నాథ్, కెమెరా: సి. రామ్ ప్రసాద్.

అనుకున్నవన్నీ జరగవు



● 'అల్లరి' నరేశ్, శ్రీరామ్

శ్రీరామ్ నిమ్మల, కలపాల మౌనిక జంటగా నటించిన చిత్రం 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని'. జి. సందీప్ దర్శకత్వంలో శ్రీ భరత్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 3న రిలీజ్ కానుంది. ఈ చిత్రం పోస్టర్‌ను హీరో 'అల్లరి' నరేశ్ విడుదల చేసి, మాట్లాడుతూ– ''పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. నేను నటించిన 'సిల్లీ ఫెలోస్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసిన సందీప్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవడం ఆనందంగా ఉంది'' అన్నారు. జి. సందీప్ మాట్లాడుతూ– ''క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. కామెడీని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు'' అన్నారు. ''నరేశ్‌గారు క్రైమ్, కామెడీ జానర్ చిత్రాలు ఎన్నో చేశారు. మా టైటిల్ లాంచ్ చేయడానికి ఆయనే కరెక్ట్ అనిపించింది'' అన్నారు శ్రీరామ్ నిమ్మల. ఈ చిత్రానికి కెమెరా: చిన్నా రామ్, జీవీ అజయ్, సంగీతం: గిడియన్ కట్ట, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బీవీ నవీన్.

బేబి కాంబో రిపీట్



● ఆనంద్, వైష్ణవీ చైతన్య

'బేబి' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవీ చైతన్య కాంబినేషన్‌లో మరో సినిమా రూపొందనుంది. 'బేబి' చిత్ర దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా రవి నంబూరి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్‌పై ఎస్‌కేఎన్, సాయి రాజేశ్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ''ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే షూటింగ్ మొదలవుతుంది. వచ్చే వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్, కెమెరా: బాల్ రెడ్డి, సహనిర్మాత: ధీరజ్ మొగిలినేని.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 20+8 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 211

శనివారం 21-10-2023



'ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి గొంతు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి '



వ్యూహ చతురత, వృత్తి నిబద్ధత


ఎన్నో కార్పొరేట్ కంపెనీలలో పనిచేసిన ఇప్సితా దాస్‌గుప్తాపై కథనం -5లో



నేను జయించాను

పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యమందిస్తున్న డాక్టర్ మురళీకృష్ణపై కథనం -5లో

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



టీఆర్టీ దరఖాస్తు గడువు పెంపు

ఉపాధ్యాయ నియామక పరీక్ష దరఖాస్తు గడువును ఈ నెల 28 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది.

- వివరాలు 2లో



ఆ ప్రాంతాల్లో 'గృహలక్ష్మి'పై స్టే

గృహలక్ష్మి పథకం అమలును షెడ్యూల్డ్ ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

- వివరాలు 2లో

105 సీట్లు మనవే..

గజ్వేల్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల భేటీలో కేసీఆర్

- రాష్ట్రంలో కరెంటు కష్టాలు తీర్చాం.. వ్యవసాయాన్ని స్థిరీకరించాం
- కోదండరాం, కాంగ్రెస్ నేతలు అడ్డుపడ్డా ప్రాజెక్టులు పూర్తి చేశాం
- గజ్వేల్‌కు ఇంకా ఎంతో చేయాల్సి ఉంది... ఇన్నాళ్లూ బరువు బాధ్యతలతో తగిన సమయం ఇవ్వలేకపోయా..
- ఇక నుంచి నియోజకవర్గానికి నెలకోరోజు కేటాయిస్తా..
- మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ నిర్వాసితుల సమస్యలన్నీ తీరుస్తానని హామీ... 'గజ్వేల్‌లోనే ఉంటా.. ఈసారి నాకు మెజార్టీ ఎంత ఇస్తారో మీ దయ' అంటూ వ్యాఖ్య



సమావేశంలో మాట్లాడుతున్న కేసీఆర్. చిత్రంలో హరీశ్, వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో 95 నుంచి 105 సీట్లు గెలుస్తామని.. ఈ విషయంలో తనకుఎలాంటి అనుమానం లేదని బీఆర్ఎస్ అధినేత, ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. కరెంటు కష్టాలు తీర్చామని, వ్యవసాయాన్ని స్థిరీకరించగలి గామని చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌కు చేయాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి గోదావరి జలాలను అందిస్తానని.. కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరి స్తానని ప్రకటించారు. ఇన్నాళ్లూ బరువు బాధ్యతల వల్ల నియోజకవర్గ కేడర్‌కు తగిన సమయం ఇవ్వలే కపోయానని, ఇకపై నెలకోరోజు గజ్వేల్‌కు కేటాయి స్తానని హామీ ఇచ్చారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా అంతాయిపల్లిలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలతో మంత్రి హరీశ్‌రావుతో కలసి కేసీఆర్ సమావేశమయ్యారు. సుమారు

మిగతా 2వ పేజీలో ▶



పోస్టల్ ఓటు.. రూటే సెపరేటు

- ఈ ఓట్లు ఎక్కువొచ్చాయా... అయితే తేడానే... 2018 ఎన్నికల్లో చాలా చోట్ల జరిగిందిదే..
- అరగంట ముందే లెక్కించనుండటంతో ప్రతిసారీ పోస్టల్ ఓట్లకు క్రేజ్

తెలంగాణ మోడల్!

- 'పదేళ్ల ప్రగతి ప్రస్థానం' ఎజెండాతో ఎన్నికల ప్రచారంలోకి బీఆర్ఎస్
- సొంత పార్టీతో పాటు విపక్షాల బలాబలాలపై పోస్టుమార్టమ్ పూర్తి
- పార్టీ బలం, పాజిటివ్ ఓటింగ్ భారీగా కలిసి వస్తుందని అంచనా

- వివరాలు 3, 4 పేజీల్లో

క్లుప్తంగా...

'బీసీ ఎజెండా'తోనే ఎన్నికల బరిలోకి బీజేపీ

ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్



సాక్షి, న్యూఢిల్లీ: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకంటే బీసీలకు అత్యధిక సీట్లు ఇచ్చి 'బీసీ ఎజెండా'గా బీజేపీ ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ తెలిపారు. దేశంలోని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు యంత్రాలుగా చూస్తున్నాయని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీసీలకు రాజ్యాధికారాన్ని కట్టబెట్టే విధంగా బీజేపీ అధిష్టానం ప్రయత్నాలు చేస్తోందన్నారు. శుక్రవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల్లో బీజేపీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పదేపదే విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు మోదీని ఎదుర్కొనేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చడమే లక్ష్యంగా ఈ మూడు పార్టీలు పనిచేస్తున్నాయని లక్ష్మణ్ విమర్శించారు. అధికార బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఆక్రోశంగా ఉన్నారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ తొమ్మిదేళ్లలో రూ.9 లక్షల కోట్లు ఇచ్చారని గుర్తుచేశారు.


రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేస్తాం

నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ చైర్మన్ నారగోని

హిమాయత్‌నగర్ (హైదరాబాద్): రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనున్నట్లు నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్‌లోని ఫ్రంట్ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారగోని మాట్లాడుతూ కుటుంబ, కులతత్వ, మతతత్వ రాజకీయాలు పేట్రేగిపోయాయని, వాటికి అడ్డుకట్ట వేయాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని ఏకగ్రీవంగా తీర్మానించామని పేర్కొన్నారు. డబ్బు, మద్యం లాంటి ప్రలోభాలకు గురికావద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. 90 శాతం టికెట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించాలని తీర్మానించామని, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని నారగోని వెల్లడించారు. ఫ్రంట్ తరఫున పోటీ చేసే ఆసక్తి ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 25వ తేదీ లోపల ఫ్రంట్ కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి

సీపీఐ (మావోయిస్టు) పేరిట పోస్టర్లు



మావోయిస్టుల పేరిట వెలసిన వాల్‌పోస్టర్

పాలకుర్తి (రామగుండం): పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం వేంనూర్ గ్రామంలో మావోయిస్టుల పేరిట వెలసిన వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. 'బూటకపు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించండి. బ్రాహ్మణీయ, హిందుత్వ ఫాసిస్టు బీజేపీ నాయకులను తరమండి. ఆ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశవాద బీఆర్ఎస్‌ను కూడా తరిమికొట్టండి. మిగతా రాజకీయ పార్టీలను నిలదీయండి. ప్రజాస్వామిక తెలంగాణ సాధిద్దాం'అనే నినాదాలతో సీపీఐ (మావోయిస్టు) ఏఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ పేరిట గ్రామంలోని నాలుగైదుచోట్ల శుక్రవారం పోస్టర్లు అంటించారు. మరికొన్ని పోస్టర్లను స్థానికంగా ఓ ఇంటివద్ద వదిలేసి వెళ్లారు. వేంనూర్ గ్రామంలో మావోయిస్టుల పేరిట వాల్‌పోస్టర్లు వెలుగులోకి రావడంతో మండలంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆరుగురు మావోయిస్టు మిలీషియా సభ్యుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె): ములుగు జిల్లా వెంకటాపురం(కె) మండల కేంద్రంలో ఆరుగురు మావోయిస్టు మిలీషియా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం సీఐ బండారి కుమార్ ఈ వివరాలు వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం సాయంత్రం వెంకటాపురం ఎస్సై అశోక్, సివిల్ పోలీసులు, స్పెషల్ పార్టీలతో కలసి వాహన తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమయంలో ఆరుగురు వ్యక్తులు చేతిలో సంచులు పట్టుకుని అనుమానాస్పదంగా నడుచుకుంటూ వెళుతుండగా పోలీసులను చూసి పారిపోతుండటంతో వెంబడించి పట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ వ్యక్తులను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాకు చెందిన వారీగా గుర్తించామన్నారు. వీరి వద్ద 12 జిలిటెన్ స్టిక్స్, 2డిటోనేటర్లు, 4 బ్యాటరీలు, 60 మీటర్ల వైరు, 2 టిఫిన్ బాక్సులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

విజయలక్ష్మిగా శ్రీ లక్ష్మీతాయారు



భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీతాయారు అమ్మవారిని శుక్రవారం విజయలక్ష్మిగా అలంకరించారు. - భద్రాచలం

కాత్యాయనిగా సరస్వతి



నిర్మల్ జిల్లా బాసర సరస్వతి అమ్మవారు కాత్యాయని రూపంలో దర్శనమిచ్చారు. మూలా నక్షత్ర పూజలు ఘనంగా జరిగాయి. చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు జరిపించారు. - భైంసా

సరస్వతిదేవీగా భద్రకాళి



వరంగల్ శ్రీభద్రకాళి ఆలయంలో శుక్రవారం భద్రకాళి అమ్మవారిని సరస్వతిదేవీగా అలంకరించి పూజలు నిర్వహించారు. - హనుమకొండ కల్చరల్

శ్రీవిద్యాసరస్వతిగా వర్గల్ అమ్మవారు



వర్గల్ సరస్వతి అమ్మవారు శుక్రవారం నవరత్న మణిమయ స్వర్ణకిరీటంతో శ్రీవిద్యా సరస్వతి మాతగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా 1600కు పైగా అక్షరాభ్యాసాలు జరిగాయి. - వర్గల్ (గజ్వేల్)

కాత్యాయనిదేవిగా జోగులాంబ



జోగులాంబదేవి కాత్యాయనిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాలబ్రహ్మేశ్వరస్వామి కల్యాణోత్సవానికి ఏపీ తరఫున కర్నూలు జిల్లా కలెక్టర్ సృజన దంపతులు పట్టువస్త్రాలను తెచ్చి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేరిట పూజలు చేయించారు. - జోగులాంబ శక్తిపీఠం

---

105 సీట్లు మనవే..



పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

▶ మొదటి పేజీ తరువాయి

గంటన్నరకుపైగా వివిధ అంశాలపై మాట్లాడారు.

తెలంగాణ అన్నపూర్ణగా మారింది..

''24 ఏండ్ల కింద తెలంగాణ కోసం ఒంటరిగా బయలుదేరిన.. తెలంగాణ అంటేనే నిరాశ, నిస్సహాయత ఉండేది. ఎటు చూసినా చిమ్మని చీకటే. విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని, స్లాబ్ రేట్లను తగ్గించాలని అప్పట్లో 27 మంది ఎమ్మెల్యేలను వెంటబెట్టుకొని ఎన్టీఆర్ దగ్గరికి వెళ్లిన. స్లాబ్ రేటు పెంచకుండా చూసిన. చంద్రబాబు సీఎంగా పనిచేసిన కాలంలో నాకు ఇచ్చిన మాట తప్పి కరెంటు బిల్లులు పెంచి, బషీర్‌బాగ్‌లో రైతులపై కాల్పులు జరిపిన తర్వాత ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. గట్టిగా ఎదిరించి కొట్లాడిన. తెలంగాణ ఏర్పడిన నాటికి ఆయా జిల్లాల్లో ప్రజలు గుట్టకొకరు, పుట్టకొకరు తీరుగా ఉన్నరు. వలసలతో గ్రామాలన్నీ ఖాళీ అయినయ్. అలాంటి దుస్థితిలో తెలంగాణలో కరెంటు కష్టాలను తీర్చి వ్యవసాయాన్ని స్థిరీకరించగలిగాం. ఈ రోజు తెలంగాణ అన్నపూర్ణగా మారింది..''అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రొఫెసర్ కోదండరాం, కాంగ్రెస్ వాళ్లు అడ్డంపడినా ప్రాజెక్టుల నిర్మాణాన్ని ఆపకుండా పూర్తి చేశామన్నారు. కాళేశ్వరంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేయగలిగామని చెప్పారు.

పనులపై కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం

> **గజ్వేల్‌లోనే ఉంటా..**
>
> ఈసారి కేసీఆర్ కామారెడ్డిలోనూ పోటీ చేస్తున్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ చెప్పిన మాటలపై కేసీఆర్ స్పందించారు. ''మా జహంగీర్ తరచూ... సార్.. గజ్వేల్‌లో గెలిచే పార్టీయే అధికారంలోకి వస్తది. ఇది ఎన్నో ఏండ్ల నుంచి వస్తున్న సెంటిమెంట్. మీరు ఇప్పుడు విడిచిపెట్టి పోతే ఎట్లా? అంటడు. అంటే నవ్వుకున్నా. నా ఇల్లు, వ్యవసాయం.. అన్నీ ఈడనే కదా ఉన్నది. నేనెట్ల పోత? గెలిచినంక కూడా ఈడనే ఉంటా..''అని కేసీఆర్ చెప్పారు.


గజ్వేల్‌కు చేయాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ దశలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు అందేలా చూస్తానని కేసీఆర్ పేర్కొన్నారు. ''ఈసారి నాకు మెజారిటీ ఎంత ఇస్తరో మీ దయ.. మన అభివృద్ధి గురించి మనం మాట్లాడుకుంటే దిష్టి తగులుతుంది. ఇంకా చేయాల్సిన పనులపై కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా నాకున్న బరువు, బాధ్యతల కారణంగా మీకు సమయం ఇవ్వలేకపోయాననే బాధ ఉంది. ఇక నుంచి ఆ పరిస్థితి ఉండదు..''అని చెప్పారు. ఇకపై నెలకోరోజు గజ్వేల్‌కు కచ్చితంగా సమయం కేటాయిస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితుల త్యాగం చాలా గొప్పదని.. వారికి దండం పెట్టి చెప్తన్నానని, వారి త్యాగానికి ఎంత చేసినా తక్కువేనని వ్యాఖ్యానించారు. నిర్వాసితుల సమస్యలు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఒకరోజు నిర్వాసితులతో గడుపుతానని.. సాగునీటి శాఖ కార్యదర్శిని, కలెక్టర్‌ను అక్కడికే పిలిపించి.. అదే రోజున సమస్యలన్నీ పరిష్కరిస్తానని ప్రకటించారు.

అభివృద్ధికి ప్రయోగశాల గజ్వేల్: హరీశ్‌రావు

కేసీఆర్ ప్రాతినిధ్యం వహించడం గజ్వేల్‌కు వరంగా మారిందని, ఈ నియోజకవర్గం అభివృద్ధికి ప్రయోగశాలగా తయారైందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ మిషన్ భగీరథ పథకాన్ని మొదటగా ఇక్కడే ప్రారంభించి, రాష్ట్రవ్యాప్తంగా విస్తరించారని చెప్పారు. ఇక్కడి అభివృద్ధిని చూడటానికి దేశ విదేశాల నుంచి సందర్శకులు వస్తున్నారన్నారు. ఎన్నికల్లో కేసీఆర్‌కు అత్యధిక మెజార్టీని కానుకగా అందించాలని పిలుపునిచ్చారు. అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో.. ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, రఘోత్తంరెడ్డి, మెదక్ జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత, నేతలు భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, జహంగీర్, మాదాసు శ్రీనివాస్, ఎన్‌సీ రాజమౌళితోపాటు నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రాంతాల్లో 'గృహలక్ష్మి'పై స్టే

ఇతర ప్రాంతాల్లో కొనసాగించుకోవచ్చు: హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: సొంత జాగా ఉండి ఇళ్లు లేని నిరుపేదలకు గృహం నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకం అమలును షెడ్యూల్ ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గిరిజనాభివృద్ధి శాఖ కార్యదర్శి, ఆర్అండ్‌బీ శాఖ కార్యదర్శి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ, గిరిజనాభివృద్ధి కమిషనర్, ములుగు, కొత్తగూడెం, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్లు, ప్రాజెక్టు ఆఫీసర్లకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.

తదుపరి విచారణ నవంబర్ 16కి వాయిదా

పిటిషనర్ తరఫున న్యాయవాది సీహెచ్. రవి కుమార్ వాదనలు వినిపిస్తూ.. 5వ షెడ్యూల్ ప్రకారం జీవోలో మార్పులు చేయాలని అధికారులకు పిటిషనర్ వినతిపత్రం సమర్పించినా స్పందించలేదన్నారు. గోవిందరావు పేట మండలంలోని గ్రామాల జాబితాను అందజేస్తూ ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక కూడా జరిగిపోయిందని, ఆ జాబితాను ఆపేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. షెడ్యూల్ ప్రాంతాల్లో పథకం అమలుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో పథకం అమలు చేసుకోవచ్చని చెప్పారు. అనంతరం విచారణను నవంబర్ 16కు వాయిదా వేశారు.

> **5వ షెడ్యూల్‌లోని నిబంధనలన్నీ పాటించాలంటూ పిటిషన్**
>
> రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ ద్వారా నిరుపేదలకు సొంత స్థలంలో ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకాన్ని తీసుకొస్తూ జూన్ 21న జీవో నంబర్ 25ను జారీ చేసిన విషయం తెలిసిందే. సొంత స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకోవడానికి ఈ పథకం కింద రూ.3 లక్షల సాయం అందించనుంది. లబ్ధిదారుల ఎంపిక, అర్హతలు, సాయం మంజూరు.. వివరాలను జీవోలో పేర్కొంది. అయితే 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో పథకం అమలు తీరును ఎక్కడా పేర్కొనలేదు. దీంతో నిబంధనలను ఉల్లంఘించి గిరిజనేతర లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందిస్తున్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామ సభ ద్వారా మాత్రమే లబ్ధిదారులు ఎంపిక జరగాల్సి ఉన్నా.. అలా జరగడం లేదు. మేము ఉన్నతాధికారులకు దీనిపై పలుమార్లు వినతిపత్రం సమర్పించినా స్పందన లేదు. దీంతో తప్పని పరిస్థితిలో కోర్టును ఆశ్రయిస్తున్నాం. 5వ షెడ్యూల్‌లోని నిబంధనలన్నీ పాటించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి' అని కోరుతూ ఆదివాసీ సేన ప్రధాన కార్యదర్శి సాయిబాబు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు.

గంజాయి విక్రేతల ఆస్తులు స్వాధీనం

- హైదరాబాద్‌లో తొలిసారిగా ఈ ప్రక్రియ షురూ
- ఎన్డీపీఎస్‌లోని సెక్షన్లు వినియోగిస్తున్న టీఎస్ నాబ్
- నిందితుల స్థిరాస్తుల గుర్తింపు, అటాచ్
- వీటి విలువ రూ.5.2 కోట్లు ఉంటుందన్న అధికారులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో మాదకద్రవ్యాల క్రయవిక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. వాటిని పూర్తి స్థాయిలో అదుపు చేసేందుకు తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్స్ వింగ్(టీఎస్ నాబ్) పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా పటిష్ట నిఘా, అరెస్టు, పీడీ యాక్ట్‌ల నమోదు వంటి చర్యలు చేపట్టింది. ఈ దిశలో తొలిసారిగా నిందితుల ఆస్తుల్ని స్వాధీనం చేసుకుంది. గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితులకు చెందిన రూ.5.2 కోట్ల ఆస్తుల్ని స్వాధీనం చేసుకున్నట్లు టీఎస్ నాబ్ ఎస్పీ చక్రవర్తి గుమ్మి శుక్రవారం వెల్లడించారు. దీనికోసం ఎన్డీపీఎస్‌తోపాటు సఫేమా(స్మగ్లర్స్ అండ్ ఫారెన్ ఎక్స్ఛేంజ్ మానిపులేటర్స్ యాక్ట్)లోని సెక్షన్లను వినియోగిస్తున్నట్లు వివరించారు. టీఎస్ నాబ్ అధికారులు ఈ ఏడాది ఆగస్టులో గంజాయి విక్రేతలు కె.గౌతమ్‌సింగ్, కె.నీతూబాయ్, మధుబాయ్, సీహెచ్ నేహాబాయ్‌ను అరెస్టు చేశారు. అనంతరం వీరి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలతోపాటు ఇతర మార్గాల్లోనూ సమగ్ర సమాచారం సేకరించారు. నీతూబాయ్‌కి లంగర్‌హౌస్, గచ్చిబౌలిల్లో జీ+2 ఇళ్లు, రెండు ఖరీదైన కార్లు ఉన్నట్లు గుర్తించారు. వీటివిలువ రూ.4 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. వీటిని ఎటాచ్ చేయడంతోపాటు ఏడు బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.78.62 లక్షల నగదు ఫ్రీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసినప్పుడు వారి వద్ద నుంచి రూ.40.3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. దీంతో వీరి నుంచి మొత్తం స్వాధీనం చేసుకున్న స్థిరాస్తులు, నగదు, ఫ్రీజ్ చేసిన సొమ్ము విలువ రూ.5.2 కోట్లు అని పోలీసులు తేల్చారు.

టీఆర్టీ దరఖాస్తు గడువు 28 వరకు పొడిగింపు

ఇప్పటివరకు 1,56,449 మంది ఆన్‌లైన్ రిజిస్టర్




సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పరీక్ష (టీఆర్టీ) దరఖాస్తు గడువును పొడిగించారు. ఈనెల 28 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల విద్య డైరెక్టరేట్ ఒక ప్రకటనలో తెలిపింది. పరీక్ష ఎప్పుడు నిర్వహించేది ఇంకా ఖరారు కాలేదని, ఎన్నికల తర్వాతే ఉండొచ్చని అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 5,089 టీచర్ పోస్టులను డిపార్ట్‌మెంట్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గత నెలలో టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. పూర్తి ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 20 నుంచి 30వ తేదీ వరకు పరీక్ష నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. రోస్టర్ విధానాన్ని కూడా ప్రకటించారు. దరఖాస్తు గడువును ఈనెల 21గా పేర్కొన్నారు. దీంతో 1,56,449 మంది రూ.1,000 పరీక్ష ఫీజును ఆన్‌లైన్ ద్వారా చెల్లించి, రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 1,50,202 మంది దరఖాస్తులు పంపారు. ఈ దశలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. టీఆర్టీ నిర్ణయించిన తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హడావుడి ఉండే వీలుందని, చాలామంది ఓటు వేసేందుకు ఊళ్లకు వెళ్తారని, పరీక్ష వాయిదా వేయాలని వివిధ సంఘాల నుంచి డిమాండ్ వచ్చింది. రాష్ట్రంలో ఎన్నికల వేడి ఉండటం, ప్రభుత్వ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనాల్సి రావడంతో పరీక్ష వాయిదా వేయాల్సిన అవసరముందని విద్యాశాఖ కూడా ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేదించింది. దీంతో నవంబర్‌లో జరగాల్సిన టీఆర్టీని వాయిదా వేశారు. అయితే, అభ్యర్థుల డిమాండ్ మేరకు దరఖాస్తు గడువు పెంచినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

ముందుకెళ్తాం.. అనుమతివ్వండి

ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై ఈసీకి టీఆర్ఈఐఆర్‌బీ విజ్ఞప్తి

- 9,230 పోస్టుల భర్తీకి అర్హత పరీక్షలు నిర్వహించిన బోర్డు
- కేటగిరీల వారీగా 1:2 పద్ధతిలో మెరిట్ జాబితాలు సిద్ధం
- ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో అనుమతి కోరుతూ లేఖ



సాక్షి, హైదరాబాద్: గురుకుల విద్యా సంస్థల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ) సిద్ధమవుతోంది. ఇప్పటికే అర్హత పరీక్షలు నిర్వహించిన టీఆర్ఈఐఆర్‌బీ.. ఒకట్రెండు కేటగిరీలు మినహా తుది కీలు విడుదల చేసింది. కేటగిరీల వారీగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితాలు ప్రకటించడం, ధ్రువపత్రాల పరిశీలన, డెమో పరీక్షల నిర్వహణ ప్రక్రియ చేపట్టాల్సి ఉంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి తీసుకోవాలని టీఆర్ఈఐఆర్‌బీ నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా సీఈసీకి లేఖ రాసింది. ఈసీ అనుమతి వచ్చిన తర్వాత తదుపరి చర్యలకు ఉపక్రమించాలని బోర్డు అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని ఐదు గురుకుల సొసైటీల పరిధిలో 9,230 ఉద్యోగాల భర్తీకి ఈ ఏడాది ఏప్రిల్ 5వ తేదీన టీఆర్ఈఐఆర్‌బీ 9 నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ క్రమంలో దరఖాస్తులు స్వీకరించిన బోర్డు ఈ ఏడాది ఆగస్టులో పరీక్షలు నిర్వహించింది. 2.67 లక్షల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు.

ఫలితాలు సిద్ధం.. అనుమతే తరువాయి

మొత్తం 9 కేటగిరీల్లో దాదాపు 51 రకాల ఉద్యోగాల భర్తీ చేపట్టగా... ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ కేటగిరీ ఉద్యోగాలకు సంబంధించి న్యాయ పరమైన ఇబ్బందులు తలెత్తాయి. దీంతో మిగతా కేటగిరీల్లో ఫలితాలను ఇప్పటికే సిద్ధం చేశారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను అవరోహణ పద్ధతిలో నిర్వహించాలని టీఆర్ఈఐఆర్‌బీ ఇప్పటికే నిర్ణయించింది. అంటే పైస్థాయి పోస్టులను ముందుగా భర్తీ చేయనుంది. తొలుత డిగ్రీ లెక్చరర్, ఆ తర్వాత జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ పోస్టులు భర్తీ చేస్తారు. ప్రస్తుతం డిగ్రీ లెక్చరర్ పోస్టులకు 1:2 నిష్పత్తిలో జాబితాలు విడుదల చేసిన తర్వాత ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేయాలి. డీఎల్, జేఎల్ పోస్టులకు డెమో పరీక్షలుంటాయి. వాటిని నిర్వహించి ఫలితాలు ఇచ్చిన తర్వాతే కిందిస్థాయి పోస్టులు భర్తీ చేస్తారు. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియ ప్రారంభించినా కనీసం నాలుగు నెలల సమయం పడుతుందని అధికారులు భావిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈసీ అనుమతి వచ్చిన వెంటనే చర్యలు వేగవంతం చేయనున్నారు. ఈసీ నుంచి వారం రోజుల్లో జవాబొచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

కోర్టులో లొంగిపోయిన శివరామ్

ప్రవల్లిక ఆత్మహత్య కేసులో నిందితుడిగా చేర్చిన పోలీసులు

సాక్షి, హైదరాబాద్: మర్రి ప్రవల్లిక ఆత్మహత్యకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శివరామ్ రాథోడ్ శుక్రవారం నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. మూడు రోజులుగా చిక్కడపల్లి పోలీసులు ఇతడి కోసం ముమ్మరంగా గాలించారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బిక్కాజిపల్లికి చెందిన ప్రవల్లిక టీఎస్‌పీఎస్సీ గ్రూప్స్ పరీక్షలకు సిద్ధం కావడానికి నగరానికి వచ్చి అశోక్‌నగర్‌లోని బృందావన్ హాస్టల్‌లో ఉంటోంది. గతవారం ఆమె హాస్టల్ గదిలోనే ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఉదంతంపై పోలీసులు తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ప్రవల్లిక రూమ్‌లో సోదా చేసిన అధికారులకు సూసైడ్ నోట్ లభించింది. ఆమె సెల్‌ఫోన్‌ను సీజ్ చేసి అందులోని అంశాలను విశ్లేషించగా ఆత్మహత్యకు గల కారణాలు బయటపడ్డాయి. మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి ప్రాంతానికి చెందిన శివరామ్ రాథోడ్ అనే యువకుడితో వాట్సాప్‌లో చాటింగ్ చేసినట్లు గుర్తించారు. అతడికి ఆమె రాసిన ఉత్తరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని విశ్లేషించిన పోలీసులు శివరామ్ రాథోడ్‌కు మరో యువతితో వివాహం నిశ్చయం కావడంతో ప్రవల్లిక తాను మోసపోయానని కుంగిపోయినట్లు తేల్చారు. ఈ మేరకు ప్రవల్లిక తన సోదరుడు ప్రణయ్‌కి వాట్సాప్ సందేశాల ద్వారా తెలిపింది. సోమవారం నగరానికి వచ్చిన ప్రణయ్ పోలీసులకు వాంగ్మూలం ఇవ్వడమేకాకుండా సందేశాల ప్రింటవుట్స్ సైతం అందించారు. వీటి ఆధారంగా పోలీసులు అనుమానాస్పద మృతిగా నమోదు చేసిన కేసును మార్చారు. ఐపీసీలోని 417, 420, 306 సెక్షన్లు జోడిస్తూ శివరామ్‌ను నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచి గాలిస్తున్న ప్రత్యేక బృందాలకు గురువారం మహారాష్ట్రలో అతడు చిక్కినట్లు వార్తలు కూడా వెలువడ్డాయి. అయితే శివరామ్ శుక్రవారం నాంపల్లి కోర్టులో తన న్యాయవాది ద్వారా సరెండర్ పిటిషన్ దాఖలు చేసుకున్నాడు. కోర్టు అనుమతించడంతో లొంగిపోయాడు.

> **రిమాండ్‌కు కోర్టు నిరాకరణ..**
>
> నాంపల్లి కోర్టులో లొంగిపోయిన శివరామ్ రాథోడ్ జ్యుడీషియల్ రిమాండ్ కోరుతూ పోలీసులు వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు కూడా విన్న న్యాయమూర్తి.. ప్రవల్లిక ఆత్మహత్యకు శివరామ్ కారణమనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని అభిప్రాయపడ్డారు. కేసు ఇంకా దర్యాప్తు దశలోనే ఉన్నందున రిమాండ్ ఇవ్వలేమని చెప్పారు. ప్రస్తుతానికి శివరామ్‌ను అరెస్టు చేయవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జ్యుడీషియల్ రిమాండ్ పిటిషన్ కొట్టివేశారు.

25న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అలయ్ బలయ్

- అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి
- అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెటిస్తే పోటీకి సిద్ధమని వెల్లడి



సాక్షి, హైదరాబాద్: ఈ నెల 25న ఉదయం 10 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'దసరా అలయ్ బలయ్'కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి గవర్నర్లు తమిళిసై సౌందరరాజన్ (తెలంగాణ), బండారు దత్తాత్రేయ (హరియాణా), బన్వర్‌లాల్ పురోహిత్ (పంజాబ్), ఆచార్య దేవవ్రత్ (గుజరాత్), సీపీ రాధాకృష్ణన్ (జార్ఖండ్), కంభంపాటి హరిబాబు (మిజోరాం), కొత్తగా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డి (త్రిపుర), కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, జి.కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతారని ఆమె చెప్పారు. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటేలా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ కార్యక్రమం రావడంతో ఈసీ నిబంధనలకు లోబడే దీనిని నిర్వహిస్తున్నామని వివరించారు. శుక్రవారం అలయ్ బలయ్ కమిటీ సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్, డా.సత్యం, ఎన్.గౌతమ్ రావు, కటా మహేశ్, ఆవుల రామచందర్‌లతో కలసి విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ, రాజకీయాల్లో శత్రువులు ఉండరాదని.. అందరూ ఒకటే అనే భావనను చాటేందుకు తెలంగాణ ఉద్యమ సందర్భంగా దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అందరికీ ఆహ్వానాలు పంపించామని, బీఆర్ఎస్ నుంచి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఇతర నేతలకు ఆహ్వానాలు అందజేశామని తెలిపారు.

టికెటిస్తే పోటీకి సిద్ధం: బండారు విజయలక్ష్మి

బీజేపీ నాయకత్వం టికెట్‌ను ఖరారు చేస్తే ముషీరాబాద్ నుంచి పోటీకి సిద్ధంగా ఉన్నట్టు విజయలక్ష్మి 'సాక్షి'తో మాట్లాడుతూ తెలిపారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పోలిస్తే తనను యువతరానికి ప్రతినిధిగా.. యువత, వివిధ బీసీవర్గాల ప్రజలు తనను ఆదరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు.



ఈ ఓటు సెపరేటు

పోస్టల్ ఓట్లు ఎక్కువొచ్చాయా... అయితే తేడానే..
2018 ఎన్నికల్లో చాలా చోట్ల జరిగిందిదే..

ఆ ఎన్నికల్లో పోస్టల్ ఓట్లు ఎక్కువ పోలైనా మెజార్టీ అభ్యర్థుల ఓటమి

75 చోట్ల ఓడిపోతే.. గెలిచింది 42 నియోజకవర్గాల్లోనే..

ఉద్యోగుల 'మూడ్'ను బట్టి ఫలితం అంచనా వేయడం కష్టమేనని చెబుతున్న ఫలితాలు

కొన్ని నియోజకవర్గాల్లో అయితే మూడోస్థానంలో నిలిచిన అభ్యర్థికి మెజారిటీ పోస్టల్ ఓట్లు

ప్రజల తీర్పు ఓ విధంగా... మరో విధంగా ఎన్నికల విధుల ఉద్యోగుల అభిప్రాయం

అరగంట ముందే లెక్కించనుండడంతో ప్రతిసారీ పోస్టల్ ఓట్లకు క్రేజ్

మేకల కళ్యాణ్ చక్రవర్తి

పోస్టల్ బ్యాలెట్.... ఎన్నికల ప్రక్రియలో చివరి అంకమైన కౌంటింగ్ మొదలు కాగానే వినిపించే ఫలితం ఇదే. రిజల్ట్‌కు సంబంధించిన ఎర్లీ ట్రెండ్స్‌కు అద్దం పడతాయని భావించే ఈ పోస్టల్ ఓట్లంటే ప్రతి ఎన్నికల్లోనూ క్రేజే. ఎందుకంటే ఈవీఎంలలో పోలయిన ఓట్లను లెక్కించేందుకు ఓ అర గంట ముందే ఈ ఓట్లను లెక్కిస్తారు. వీటి లెక్క పూర్తి కాగానే పోస్టల్ బ్యాలెట్‌లో ఫలానా అభ్యర్థి ముందంజ... పోస్టల్ ఓట్లలో వెనుకబడిన ఫలానా అభ్యర్థి... అంటూ వార్తలు వచ్చేస్తాయి. అయ్యో... మనోడు వెనుకబడ్డాడే... మన అభ్యర్థికి పోస్టల్ ఓట్లు బరాబర్ వచ్చినయ్.... కచ్చితంగా గెలుపు మనదే... అంటూ అభిమానులు, ఆయా పార్టీల కార్యకర్తలు కూడా పోస్టల్ ఫలితం రాగానే లెక్కలు వేసుకుంటుంటారు.

గత ఎన్నికల్లో పొంతన లేకుండా

2018 ఎన్నికల్లో మాత్రం పోస్టల్ బ్యాలెట్‌కు, రిజల్ట్ ట్రెండ్స్‌కు అసలు పొంతనే లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లో పోస్టల్ ఓట్లు ఎక్కువగా వచ్చిన 75 మంది ఓడిపోయారు. 42 మంది మాత్రమే గెలిచారు. రెండు చోట్ల మాత్రం గెలిచిన వారికి, ఓడిన వారికి సమానంగా (తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి) ఈ ఓట్లు పోలయ్యాయి. కొన్ని చోట్ల అయితే మూడోస్థానంలో నిలిచిన అభ్యర్థికి తొలి రెండు స్థానాల్లో ఉన్న వారికంటే ఎక్కువగా పోస్టల్ ఓట్లు రావడం గమనార్హం. ఈ ఫలితాలను బట్టి చూస్తే ఉద్యోగుల మూడ్‌ను బట్టి ఎన్నికల ఫలితాలను అంచనా వేయడం కష్టమేనని అర్థమవుతోంది. ప్రజల తీర్పు ఓ విధంగా ఉంటే ఎన్నికల విధుల నిర్వహించిన ఉద్యోగులు, సర్వీస్ ఓటర్లు, ఇతర పోస్టల్ ఓటర్ల అభిప్రాయం మరోవిధంగా ఉందని తేలింది.

2018 ఎన్నికల్లో పోస్టల్ 'సిత్రాలు' జరిగిన నియోజకవర్గాలివే..

- జుక్కల్‌లో రెండో స్థానంలో నిలిచిన సౌదాగర్ గంగారాం (216)కు పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా పోలయ్యాయి. అయితే, ఇక్కడ గెలిచిన అభ్యర్థి హన్మంత్ షిండే (157) పోస్టల్ ఓట్లు వస్తే మూడో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి అరుణతార (178)కు గెలిచిన అభ్యర్థి కంటే ఎక్కువ ఓట్లు రావడం గమనార్హం.
- కామారెడ్డిలో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి గంప గోవర్థన్‌కు 206, రెండో స్థానంలో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీకి 542, మూడో స్థానంలో వచ్చిన బీజేపీ అభ్యర్థి కె.వి.రమణారెడ్డికి 338 పోస్టల్ ఓట్లు వచ్చాయి.
- నిజామాబాద్ అర్బన్‌లో సమీప ప్రత్యర్థి తాహెర్‌బిన్(కాంగ్రెస్)కు ఏకంగా 713 పోస్టల్ ఓట్లు వస్తే మొదటి స్థానంలో వచ్చిన బిగాల గణేశ్ గుప్తా (బీఆర్ఎస్)కు 499, మూడో స్థానంలో వచ్చిన యెండల లక్ష్మీనారాయణ (బీజేపీ)కు పోటాపోటీగా 489 ఓట్లు వచ్చాయి.
- కరీంనగర్‌లో అయితే గెలిచిన అభ్యర్థి కంటే సమీప ప్రత్యర్థికి దాదాపు 600 పోస్టల్‌ఓట్లు ఎక్కువగా వచ్చాయి. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి గంగులకు 844, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కు 1440 ఓట్లు వస్తే, మూడో స్థానం దక్కించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు కూడా గెలిచిన అభ్యర్థితో అటూఇటుగా 826 ఓట్లు వచ్చాయి.
- నారాయణ్‌ఖేడ్‌లో విచిత్రంగా గెలిచిన అభ్యర్థి, మూడో స్థానంలో ఉన్న అభ్యర్థికి చెరిసమానంగా పోస్టల్ ఓట్లు వచ్చాయి. గెలిచిన భూపాల్‌రెడ్డి (బీఆర్ఎస్)కి 306, మూడోస్థానంలో ఉన్న సంజీవరెడ్డికి 306 ఓట్లు వస్తే, రెండో స్థానంలో ఉన్న సురేశ్‌షెట్కార్‌కు కేవలం 244 ఓట్లు మాత్రమే వచ్చాయి.
- పరిగిలో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డికి 530కి పోస్టల్ ఓట్లు రాగా, ఆయన చేతిలో ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి టీఆర్ఆర్‌కు అంతకంటే రెట్టింపు సంఖ్యలో 1090 పోస్టల్ ఓట్లు పోలయ్యాయి.
- కొడంగల్‌లో ఓడిపోయిన రేవంత్‌రెడ్డి (కాంగ్రెస్)కు 526 పోస్టల్ ఓట్లు రాగా, గెలిచిన పట్నం నరేందర్‌రెడ్డి (బీఆర్ఎస్)కు కేవలం 174 ఓట్లు పోలయ్యాయి.

గత ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే మూడో స్థానంలో నిలిచిన అభ్యర్థులకు కొన్ని నియోజకవర్గాల్లో పోస్టల్ ఓట్లు ఎక్కువగా పోలయ్యాయి. కల్వకుర్తిలో మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి చల్లావంశీచందర్‌రెడ్డికి అత్యధికంగా 323 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా మద్దతు తెలిపారు. అక్కడ గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు 142, రెండో స్థానంలో నిలిచిన ఆచారికి 285 వచ్చాయి. ఆదిలాబాద్ నియోజకవర్గంలో గెలుపొందిన జోగురామన్నకు 465 పోస్టల్ ఓట్లు వచ్చాయి. రెండో స్థానంలో వచ్చిన

మూడో స్థానానికి 'మెజారిటీ'

అభ్యర్థి పాయల్‌కు 290 పోస్టల్ ఓట్లు వస్తే మూడో స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి గండ్రత్ సుజాతకు ఏకంగా 578 మంది పోస్టల్ ఓట్లేశారు. బాల్కొండలో బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డికి 124 పోస్టల్ ఓట్లే వచ్చాయి. కానీ, మూడో స్థానంలో వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి ఈరవత్రి అనిల్‌కు ఏకంగా 298 ఓట్లు వస్తే, రెండో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి ముత్యాల సునీల్‌కు 175 పోస్టల్ ఓట్లు పోలయ్యాయి. దుబ్బాకలో అందరికంటే మూడోస్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఉద్యోగుల మెప్పు పొందారు. ఆయనకు 221 పోస్టల్ ఓట్లు వస్తే, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి సోలిపేట రామలింగారెడ్డికి 187, రెండో స్థానంలో ఉన్న మద్దులకు 108 ఓట్లు రావడం గమనార్హం.



రెండు చోట్ల సమానంగా పోస్టల్ బ్యాలెట్

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లోకెల్లా పోస్టల్ బ్యాలెట్‌లో విభిన్న తీర్పు పటాన్‌చెరు, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో వచ్చింది. ఇక్కడ గెలిచిన అభ్యర్థులకు, వారి సమీప ప్రత్యర్థులకు సమానంగా పోస్టల్ బ్యాలెట్ పోలైంది. పటాన్‌చెరులో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డికి 148, కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్‌కు 148 ఓట్లు వస్తే, చాంద్రాయణగుట్టలో గెలిచిన ఎంఐఎం అభ్యర్థి అక్బరుద్దీన్ ఒవైసీకి 30, బీజేపీ అభ్యర్థిని షెహజాదికి 30 పోస్టల్ ఓట్లు వచ్చాయి.

ఎన్నికల విధుల్లో ఉన్న వారితో పాటు సాయుధ దళాల్లో పనిచేస్తున్న వారు (సర్వీస్ ఓటర్లు), విదేశాల్లో నివసించే భారతీయ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశముంటుంది. ఇక, ప్రత్యేక ఓటర్లు... అంటే పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటేసే అవకాశం లేని ఓటర్లు కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవచ్చు. వీటిని ఈవీఎంల లెక్కింపు కంటే ఓ అర గంట ముందు లెక్కిస్తారు.



క్రైమ్ హిస్టరీ చెప్పాల్సిందే

ఫార్మాట్ సీ–1, 2ల్లో డిక్లరేషన్లు సమర్పించాల్సిందే..

ఎన్నికల్లో పోటీచేసే నేరచరితులైన అభ్యర్థులు, నేరచరితులకు టికెట్లిచ్చే రాజకీయ పార్టీలకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

ఓటర్లకు స్పష్టంగా కన్పించేలా బోల్డ్ అక్షరాల్లో వార్తా పత్రికలు, చానళ్లకు ప్రకటనలివ్వాలి.. తమపై ఎలాంటి కేసులు ఉన్నదీ, శిక్ష పడితే ఆ కేసు వివరాలు అభ్యర్థులు తెలియజేయాలి

నేరచరితులనే ఎందుకు ఎంపిక చేశారో రాజకీయ పార్టీలు వెబ్‌సైట్‌లో తెలపాలి.. తద్వారా అభ్యర్థి చరిత్ర, గుణగణాలు తెలుసుకోనున్న ప్రజలు

అందుబాటులోకి మొబైల్ యాప్

ముహమ్మద్ ఫసియొద్దీన్

రాజకీయాల ప్రక్షాళన దిశగా కీలక ముందడుగు పడింది. 135 కోట్లకు పైగా జనాభా కలిగిన సువిశాల దేశంలో సచ్ఛీలురు కరువైనట్టు దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలూ ఎన్నికల్లో నేర చరితులకు సైతం టికెట్లు కేటాయిస్తున్నాయి. దీనిపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఇందుకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. వీటి ప్రకారం.. ఇకపై ఎన్నికల్లో పోటీ చేసే నేర చరిత్ర గల అభ్యర్థులతో పాటు అలాంటి వారిని బరిలోకి దింపే రాజకీయ పార్టీలూ ఆయా అభ్యర్థుల నేరచరిత్రను తప్పనిసరిగా ప్రకటించాల్సిందే. నేరచరిత్రపై వార్తా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించాల్సిందే. కళంకితులకు టికెట్ ఇచ్చినట్లైతే వారికే ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో రాజకీయ పార్టీలూ స్పష్టమైన కారణాలను తెలియజేయాలి. గెలుస్తారనే టికెట్ ఇచ్చామని చెప్తే సరిపోదు. వారికి ఉన్న అర్హతలను విడమరిచి చెప్పాల్సిందే. సుప్రీంకోర్టు జారీ చేసిన ఈ మార్గదర్శకాలు..దేశ భవిష్యత్ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకబోతున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

తూతూ మంత్రంగా కుదరదు..

అభ్యర్థులు తమ నేరచరిత్రపై ఇచ్చే ప్రకటనల్లో నేరాల చిట్టాను 'బోల్డ్' (స్పష్టంగా కన్పించేలా) అక్షరాల్లో ఇవ్వాల్సి ఉంటుంది. కంటికి కనిపించీ కనిపించని చిన్న సైజు అక్షరాలతో ప్రకటన ఇచ్చేసి చేతులు దులుపుకుందామనుకుంటే నడవదు. కనీసం 12 పాయింట్ల ఫాంట్ సైజ్(అక్షరాల సైజ్‌ను పాయింట్లలో కొలుస్తారు)తో ప్రకటన జారీ చేయాలి. న్యూస్‌చానల్‌లో కనీసం 7 క్షణాల పాటు ప్రకటనను ప్రదర్శించాలి. దీంతో అభ్యర్థుల నేరచరిత్రను తెలుసుకునే వెసులుబాటు ఓటర్లకు కలగనుంది. ఆ విధంగా ఓటర్లను చైతన్య పరచడం ద్వారా వారు కళంకితులకు ఓటేయకుండా నివారించేందుకు ప్రయత్నించినట్టవుతుంది. ఇది అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు.

'సుప్రీం' కొరడాతో...

అభ్యర్థుల నేరచరిత్రను వెల్లడించే విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. లోక్‌ప్రహరీ, పబ్లిక్ ఇంటరెస్ట్ ఫౌండేషన్ సంస్థలు వేసిన కేసుల్లో 2018 సెప్టెంబర్ 25న ఈ మేరకు తీర్పునిచ్చింది. అయితే ఈ తీర్పు అమలు కావడం లేదని పిటిషన్‌దారులు మళ్లీ సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు వేయగా, తీవ్రంగా పరిగణించిన సర్వోన్నత న్యాయస్థానం 2020 ఫిబ్రవరి 13న మరింత కఠినమైన మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ఇకపై పార్లమెంట్ ఉభయ సభలు, రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే నేర చరిత్ర గల అభ్యర్థులతో పాటు అలాంటి అభ్యర్థులను బరిలో దింపే రాజకీయ పార్టీలు సైతం ఈ కింద పేర్కొన్న విధంగా డిక్లరేషన్ ప్రచురించాలని పేర్కొంటూ కేంద్ర ఎన్నికల సంఘం తొలుత 2018 అక్టోబర్ 10న, తర్వాత 2020 మార్చి 6న మార్గదర్శకాలు జారీ చేసింది.


నేరచరిత్ర గుట్టు విప్పే ఫార్మాట్-సీ1

కేంద్ర ఎన్నికల సంఘం 2018 అక్టోబర్ 10న జారీ చేసిన మార్గదర్శకాలు...

- తమపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను ఫార్మాట్–సీ1లో పొందుపరిచి డిక్లరేషన్ ప్రచురించాలి. ఆ ఫారంలో అడిగిన వివరాలన్నీ పూరించాలి.
- తమపై పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను బోల్డ్ (స్పష్టంగా కన్పించే) అక్షరాల్లో తెలియజేయాలి.
- అభ్యర్థులు ఏదైనా రాజకీయ పార్టీ టికెట్‌పై పోటీ చేస్తుంటే, తమపై ఉన్న పెండింగ్ కేసుల వివరాలను సదరు పార్టీకి తెలియజేయాలి.
- రాజకీయ పార్టీలు తప్పనిసరిగా తమ అభ్యర్థులపై ఉన్న క్రిమినల్ కేసుల వివరాలను 'ఫార్మాట్–సీ2'లో పొందుపరిచి డిక్లరేషన్ రూపంలో తమ వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలి.
- అభ్యర్థులు తమ నేర చరిత్రపై, రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల నేర చరిత్రపై నిర్దేశిత ఫార్మాట్లలో స్థానికంగా విస్తృత సర్క్యులేషన్ కలిగిన వార్తా పత్రికల్లో ప్రకటనలివ్వాలి. ఎలక్ట్రానిక్ మీడియాలో సైతం విస్తృత ప్రచారం కల్పించాలి. నామినేషన్ల దాఖలు తర్వాత కనీసం మూడు పర్యాయాలు ఈ మేరకు ప్రకటనలివ్వాలి.
- నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు నుంచి పోలింగ్ తేదీకి రెండు రోజుల ముందు వరకు కనీసం మూడు వేర్వేరు తేదీల్లో ఆ డిక్లరేషన్‌ను ప్రచురించాలి.

2020 మార్చి 6న జారీ చేసిన మార్గదర్శకాలు..

- పెండింగ్ క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న తమ పార్టీ అభ్యర్థుల సమగ్ర సమాచారాన్ని అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు తమ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. నేరాల స్వభావం, చార్జిషీట్ దాఖలు అయ్యిందా? లేదా? కోర్టు పేరు, కేసు నంబర్ వంటి వివరాలు అందులో ఉండాలి. నేర చరిత్ర గల సంబంధిత అభ్యర్థులను ఎందుకు ఎంపిక చేశారు ? నేర చరిత్ర లేని ఇతర అభ్యర్థులను ఎందుకు ఎంపిక చేయలేకపోయారు ? అన్న విషయాలను సైతం తమ పార్టీ వెబ్‌సైట్‌లో పొందుపరచాలి.
- గతంలో మాదిరి ఎన్నికల్లో గెలుస్తారనే ఏకైక కారణంతో నేర చరితులను ఎంపిక చేశామని చెబితే ఇకపై నడవదు. అభ్యర్థుల విద్యార్హతలు, సాధించిన ఘనతలు, విజయాలు, ప్రతిభ వంటి అంశాలను స్పష్టంగా తెలపాలి.
- పైన పేర్కొన్న సమాచారాన్ని ఒక ప్రాంతీయ, మరో జాతీయ పత్రికలో ప్రచురించాలి. ఫేస్‌బుక్, ఎక్స్(ట్విటర్)తో సహా రాజకీయ పార్టీకి సంబంధించిన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో సైతం ప్రచురించాలి.
- ఈ వివరాలను అభ్యర్థులను ప్రకటించిన 48 గంటల్లోగా, లేకుంటే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభానికి కనీసం రెండు వారాల ముందుగా ప్రచురించాలి.
- అభ్యర్థుల ఎంపిక పూర్తయి 72 గంటల్లోగా రాజకీయ పార్టీలు ఈ నిబంధనలను పాటించినట్టు ధ్రువీకరిస్తూ ఎన్నికల సంఘానికి ధ్రువీకరణ పత్రం సమర్పించాలి. లేనిపక్షంలో సదరు పార్టీ సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించినట్టు పరిగణిస్తూ సుప్రీంకోర్టు దృష్టికి కేంద్ర ఎన్నికల సంఘం తీసుకెళ్లనుంది.



న్యూస్ చానళ్లలో ప్రచారానికి గడువులు

- నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తర్వాత 4 రోజుల్లోగా తొలి ప్రచారం
- 5వ రోజు నుంచి 8వ రోజు మధ్య రెండో ప్రచారం
- 9వ రోజు నుంచి ప్రచారం ముగిసే వరకు మూడో ప్రచారం

పత్రికల్లో ప్రచారానికి గడువులు..

- నామినేషన్ల ఉపసంహరణ నాటి నుంచి తొలి రెండురోజుల్లో తొలి ప్రకటన
- 3–4 రోజుల మధ్య రెండో ప్రచురణ
- 5–6వ తేదీల మధ్య మూడో ప్రచురణ

నవంబర్ 15 నుంచి తెలంగాణ అభ్యర్థుల నేరచరిత విడుదల

అభ్యర్థుల నేరచరిత వెల్లడిపై నిర్దిష్ట గడువులను కేంద్ర ఎన్నికల సంఘం విధించింది. దీని ప్రకారం చూస్తే..రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న రానుంది. 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు 15 నుంచి పోలింగ్ తేదీ(నవంబర్ 30)కి రెండు రోజుల ముందు అనగా వచ్చే నెల 28 లోపు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు నేర చరితపై ఈ కింద పేర్కొన్న గడువుల్లోగా డిక్లరేషన్‌లను ప్రచురించాలి. ప్రచారం కల్పించాలి.


నేర స్వభావం తెలపాల్సిందే..

పెండింగ్ క్రిమినల్ కేసులకు సంబంధించి కోర్టు పేరు, కేసు నంబర్, ప్రస్తుత స్థితి, ఏ చట్టంలోని ఏఏ సెక్షనో సంక్షిప్త వివరాలు ప్రకటించాలి. నేరం రుజువై శిక్ష పడిన సందర్భంలో కోర్టు పేరు, తీర్పు తేదీలు, నేరానికి సంబంధించిన సంక్షిప్త వివరాలు, విధించిన శిక్షను పట్టికలో పొందుపర్చాలి. నేరానికి సంబంధించిన సంక్షిప్త వివరాల గడిలో నేర స్వభావం అంటే.. ఏ కేసో అది పేర్కొనాలి.

నేర చరితను తెలిపే యాప్ ..

అభ్యర్థుల నేర చరిత్రను ప్రజలు సులువుగా తెలుసుకునేందుకు వీలుగా కేంద్ర ఎన్నికల సంఘం 'నో యువర్ క్యాండిడేట్' అనే మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. దీని ద్వారా తమ నియోజకవర్గ అభ్యర్థుల గురించి ఓటర్లు సులువుగా తెలుసుకోవచ్చు.

తెలంగాణ మోడల్‌తో ముందుకు...



'పదేళ్ల ప్రగతి ప్రస్థానం' ఎజెండాతో ఎన్నికల ప్రచారంలోకి బీఆర్ఎస్

సొంత పార్టీతో పాటు విపక్షాల బలాబలాలపై పోస్టుమార్టమ్ పూర్తి

పార్టీ బలం, పాజిటివ్ ఓటింగ్ భారీగా కలిసి వస్తుందని అంచనా

ప్రధాన విపక్షాల్లోని బలహీనతలను అనువుగా మల్చుకునేలా ప్లాన్

కల్వల మల్లికార్జున్‌రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలై నామినేషన్ల పర్వానికి సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రచార పర్వంలో ఎదురయ్యే సవాళ్లు, ప్రతి సవాళ్లపై లోతుగా పోస్ట్ మార్టం చేస్తోంది. పార్టీతోపాటు అభ్యర్థుల బలాలు, బలహీనతలు, గెలుపు అవకాశాలు, విపక్షాల నుంచి పొంచి ఉన్న ప్రమాదాలపై ఇప్పటికే ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చింది. తెలంగాణ ఉద్యమ పార్టీగా మొదలై అధికార పార్టీగా తొమ్మిదిన్నరేళ్ల ప్రగతి ప్రస్థానం ఓట్లు సాధించి పెడుతుందనే ధీమా బీఆర్ఎస్‌లో కనిపిస్తోంది. పెట్టుబడులు, అభివృద్ధి, సంక్షేమం, శాంతిభద్రతలు తదితర అంశాలు తమను మూడోసారి అధికారంలోకి తెస్తాయని నమ్ముతోంది.

వ్యతిరేకతను ఇలా అధిగమించాలని..

2014లో తొలిసారి ఉద్యమ చైతన్యం, రెండోసారి 2018లో సంక్షేమ సంబురం అధికారంలోకి తీసుకురాగా.. ఇప్పుడు మూడోసారి 'పదేళ్ల సమగ్ర ప్రగతి ప్రస్థానం' తమను అధికారంలోకి తెస్తుందని పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ చెబుతున్నారు. అయితే.. తొమ్మిదిన్నరేళ్లుగా అధికారంలో ఉండటంతో అటు ప్రభుత్వం, ఇటు బీఆర్ఎస్ అభ్యర్థులపై నెలకొన్న కొద్దిపాటి వ్యతిరేకతను 'తెలంగాణ మోడల్'తో అధిగమించాలని పార్టీ నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాలు కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర పార్టీలు వాటి వాస్తవ బలం కంటే ప్రభుత్వ వ్యతిరేకత మీదే ఎక్కువగా ఆశలు పెట్టుకున్నాయన్న అంచనాతో ఇందుకు దీటుగా వ్యూహాలకు పదును పెడుతోంది.

పనితీరుతో మూడోసారి అధికారం

తెలంగాణ సాధనలో, సీఎంగా కేసీఆర్ సాధించిన ఫలితాలు మూడోసారి అధికారాన్ని సాధించి పెడతాయనే ధీమా బీఆర్ఎస్‌లో కనిపిస్తోంది. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా వంటి పథకాలు పార్టీ సానుకూల ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేశాయన్న భావన వ్యక్తమవుతోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో, ప్రత్యేకించి హైదరాబాద్‌లో మౌలిక వసతుల కల్పన, విద్యుత్ సరఫరా మెరుగుదల, వైద్య రంగం బలోపేతం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి అంశాలు సానుకూలత తెస్తాయని బీఆర్ఎస్ నేతలు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, కొత్త ఉపాధి అవకాశాలు, ఐటీ, ఫార్మా, బయోటెక్ రంగాలకు రాష్ట్రం హబ్‌గా మారడం, మెరుగైన శాంతిభద్రతలు వంటివి పార్టీ గెలుపునకు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు సాధించిన బీఆర్ఎస్.. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఇక్కడ పాజిటివ్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకుంది. క్షేత్రస్థాయిలో 65లక్షల మందితో కూడిన పార్టీ యంత్రాంగం, పార్టీ ఖాతాలోని రూ.1,250 కోట్ల నిధులతో అంగ, అర్థ బలం కలసివస్తాయని భావిస్తోంది.

జనంలోకి ఇలా...


ఇప్పటికే తెలంగాణ మోడల్‌ను జాతీయస్థాయిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్.. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ అంశానికి పెద్దపీట వేయాలని భావిస్తోంది. గతంలో కాంగ్రెస్ పాలనలోని లోపాలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందన్న అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని భావిస్తోంది. గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు, ఆసరా పెన్షన్ల పెంపు, పేదలకు జీవిత బీమా, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం వంటి హామీలు ప్రజలను ఆకట్టుకోవడం ఖాయమన్న ధీమాతో ఉంది. ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావు రాష్ట్రంలో సగానికి పైగా నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ఈ నెల 15 నుంచే కేసీఆర్ కూడా పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారంలోకి దిగారు.

ప్రతికూలతలున్న చోట ప్రతివ్యూహాలు

పోలింగ్‌కు వంద రోజులు ముందే సిట్టింగ్ ఎమ్మెల్యేలకు పెద్దపీట వేస్తూ 115 మంది అభ్యర్థుల జాబితాను కేసీఆర్ ప్రకటించారు. మిగతాచోట్ల క్షేత్రస్థాయిలో పనిచేసుకోవాల్సిందిగా ఆశావహులకు సంకేతాలిచ్చారు. ప్రస్తుతం పార్టీ తరఫున బరిలోకి దిగుతున్న వారిలో ఎక్కువ మంది వరుసగా రెండు, మూడుసార్లుగా ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నవారే. వారిలో కొందరు పార్టీలో అంతర్గత అసమ్మతిని, ప్రజాక్షేత్రంలో కొంత మేర ఇబ్బందులు పడుతున్నారని భావిస్తున్న బీఆర్ఎస్ అధినాయకత్వం క్షేత్రస్థాయిలో పరిస్థితిని చక్కదిద్దేందుకు నేరుగా రంగంలోకి దిగింది. కేసీఆర్ సూచనలకు అనుగుణంగా కేటీఆర్, హరీశ్ రావు శరవేగంగా పావులు కదుపుతున్నారు. ఇతర పార్టీల నుంచి చేరికలు, గతంలో ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన నేతలను అక్కున చేర్చుకోవడం తదితరాల ద్వారా ప్రత్యర్థి పక్షాలను అష్ట దిగ్బంధనం చేసే వ్యూహాలను అమలు చేస్తున్నారు.

ప్రతిపక్షాలకు చెక్ పెట్టేలా పావులు

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర, కర్ణాటకలో కాంగ్రెస్ విజయంతో తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్తఊపు వచ్చింది. ఈ క్రమంలో రైతు, మహిళా డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీ హామీలతో ఓటర్ల దృష్టిని ఆకర్షించడంపై ఆ పార్టీ ఫోకస్ చేసింది. మరోవైపు దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో సత్తా చాటిన బీజేపీ కూడా ప్రభావం చూపే ప్రయత్నం చేస్తోంది.వీటన్నింటినీ కేసీఆర్ నిశితంగా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు ఎటువైపు పోలరైజ్ అవుతాయనే లెక్కలు వేస్తూ.. ముక్కోణ పోటీతో జరిగే లాభనష్టాలను విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో రెండు జాతీయ పార్టీల్లోని అంతర్గత విభేదాలను అనువుగా మల్చుకునేలా పావులు కదుపుతున్నారు.



బీఆర్‌ఎస్.. పట్టు బిగించేందుకు..
కాంగ్రెస్.. పాగా వేసేందుకు...

ఉనికి చాటేందుకు కమలనాథుల కసరత్తు

పాత బాలప్రసాద్

మెతుకుసీమ ఉమ్మడి మెదక్ జిల్లాలో మరోసారి పట్టు నిలుపుకునేందుకు అధికార బీఆర్‌ఎస్ పార్టీ దూకుడుగా ముందుకెళుతోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా పాగా వేసేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని ప్రయత్నాలూ చేస్తోంది. ఉనికిని చాటుకునేందుకు బీజేపీ కసరత్తు చేస్తోంది.

బీఆర్‌ఎస్ దూకుడు...

ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటగా పేరుంది. ఈఎన్నికల్లో కూడా జిల్లాను క్లీన్ స్వీప్ చేయాలనే తపనతో బీఆర్‌ఎస్ దూకుడు ప్రదర్శిస్తోంది. 2018 ఎన్నికల్లో ఒక్క సంగారెడ్డి మినహా, మిగిలిన తొమ్మిది స్థానాల్లో విజయం సాధించింది. ఈసారి పదికి పది స్థానాలను గెలుచుకోవాలని పక్కా ప్రణాళికతో ముందుకెళుతోంది. ఒక్క నర్సాపూర్ మినహా ఇప్పటికే అన్ని నియోజకవర్గాలకు పార్టీ అభ్యర్థిత్వాలను ప్రకటించింది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పేరుతో అభ్యర్థులు ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లారు. ఒకటికి రెండుసార్లు నియోజకవర్గాన్ని చుట్టేశారు. ఇతర పార్టీల నుంచి భారీ చేరికలతో బీఆర్‌ఎస్ హవా కొనసాగుతోందనే సంకేతాలను క్షేత్రస్థాయికి పంపారు. ఇప్పుడు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తూ పూర్తి స్థాయిలో ఎన్నికల ప్రచారానికి కూడా శ్రీకారం చుట్టారు.

బలమైన నేతల కోసం బీజేపీ ఎదురుచూపులు..

దుబ్బాక ఉప ఎన్నికల్లో విజయం సాధించిన కమలం పార్టీ ఈ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో తన ఉనికిని చాటుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అయితే నాయకత్వ సమస్యను ఎదుర్కొంటోంది. దీంతో పలుచోట్ల బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఆశించి., భంగపడిన నాయకులకు బీజేపీ గాలం వేస్తోంది. వారిని పార్టీలో చేర్చుకుని అభ్యర్థులుగా బరిలోకి దింపేందుకు వ్యూహాలను రచిస్తోంది.

సీపీఐ హుస్నాబాద్ అడిగినా..

కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తుపై జాతీయ స్థాయిలో చర్చలు కొనసాగుతున్నాయి. పొత్తులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సీపీఐ అడిగింది. ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పోటీ చేయాలని భావించారు. అయితే ఈ అసెంబ్లీ సెగ్మెంట్ సీపీఐకి కేటాయిస్తారా, కాంగ్రెస్ పోటీలో ఉంటుందా చూడాలి.

చేరికలతో పకడ్బందీగా కాంగ్రెస్..

ఉమ్మడి మెదక్‌లో పాగా వేసేందుకు హస్తం పార్టీ పావులు కదుపుతోంది. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా లో సంగారెడ్డిని మాత్రమే కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోగలిగింది. ఇక్కడ జగ్గారెడ్డి విజయం సాధించారు. ఈసారి జిల్లాలో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు పకడ్బందీ ప్రణాళికను అమలు చేస్తోంది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావును పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్, ఆయన కుమారుడు రోహిత్‌కు మెదక్ అభ్యర్థిత్వం ఖరారు చేసింది. అలాగే బీజేపీకి చెందిన మాజీ మంత్రి ఏ.చంద్రశేఖర్‌కు గాలం వేసిన కాంగ్రెస్.. ఆయనకు జహీరాబాద్ టికెట్ ప్రకటించింది. కాంగ్రెస్ ముఖ్యనేతలు దామోదర రాజనర్సింహ ఆందోల్ నుంచి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి నుంచి బరిలోకి దిగారు. మిగిలిన నియోజకవర్గాల అభ్యర్థిత్వాలపై తకరారు కొనసాగుతోంది.

బరిలో అగ్రనేతలు..

గజ్వేల్ నుంచి సీఎం కె.చంద్రశేఖర్‌రావు, సిద్దిపేట నుంచి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి టి.హరీశ్‌రావు, అందోల్ నుంచి సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ తదితర అగ్రనేతలు ఈసారి కూడా బరిలోకి దిగుతున్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తుండగా, ఈసారి ఆయన ఈ స్థానంతో పాటు, కామారెడ్డి నుంచి కూడా బరిలో నిలుస్తున్నారు.

☞ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ సాధిస్తున్న మంత్రి హరీశ్‌రావు ఈసారి కూడా ఇదే హవాను కొనసాగించేలా ముందుకు సాగుతున్నారు. గత ఎన్నికల్లో భారీగా 1.18 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన మంత్రి హరీశ్‌రావు ఈసారి అంతకు మించి మెజారిటీ సాధిస్తామన్న ధీమాతో ఉన్నారు. ఇక వరుసగా రెండు పర్యాయాలు ఓటమిని చవిచూస్తున్న దామోదర్ ఈసారి ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు.

☞ ప్రచార శంఖారావం ఇక్కడి నుంచే.. సెంటిమెంట్ మేరకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ బహిరంగసభతోనే ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించారు.

బీఆర్‌ఎస్‌ది అభివృద్ధి నినాదం..

- సిద్దిపేట సర్వతోముఖాభివృద్ధి
- మెదక్‌కు రైలుమార్గం, మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు.
- సంగారెడ్డి జిల్లాలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం

విపక్షాల ప్రచార అస్త్రాలు

- దళితబంధు అమలులో అవినీతి అక్రమాలు.
- బీసీబంధు, మైనార్టీబంధు అందరికీ అందకపోవడం.
- అందోల్ ప్రాంతంలో అధ్వానంగా రహదారులు.
- బీఆర్‌ఎస్ నేతలపై భూకబ్జాల ఆరోపణలు, అవినీతి అక్రమాలు.
- విచ్చలవిడిగా సాగిన అక్రమ మైనింగ్

సామాజిక సమీకరణాలను పరిశీలిస్తే..

జహీరాబాద్‌లో మైనార్టీల ఓట్లు అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. నారాయణఖేడ్‌లో ఎస్టీలు, మిగతా చోట్ల ఎస్సీలు, బీసీల ప్రభావం కనిపిస్తుంది. ముఖ్యంగా ముదిరాజ్‌లు, లింగాయత్, పద్మశాలి, గౌడ్ వంటి సామాజికవర్గాలు జిల్లాలో అధికంగా ఉన్నారు.

ఎన్నికల్లోని వస్తువులూ.. వాటి స్వగతాలు!

ఎన్నికల వాగ్దానాల్లో తరచూ ప్రస్తావనకు వస్తుండే కొన్ని వస్తువులూ, అంశాలకు ప్రాణమొస్తే వాటి ఆలోచనలూ, మనోభావాలూ ఎలా ఉంటాయో! ఉదాహరణకు...

సిలెండరు...

హాహ్హాహా... నేను లేకుండా ఎన్నికలే జరగవంటే అతిశయోక్తి కాదు. అసలు ఎలక్షన్లు వచ్చాయంటే నాకెంత ప్రాధాన్యమో కదా.

బీజేపీనే చూడండి. నా రేటును దాదాపు మూడు రెట్లు పెంచేసింది ఆ పార్టీ ప్రభుత్వమే కదా. అప్పట్లో..వీళ్ల పార్టీ నాయకురాలే ఒకామె... జస్ట్ వందో, రెండొందలో పెరిగినప్పుడు అప్పటి ప్రధానికి గాజులు పంపింది. కానీ..వీళ్ల పార్టీ ప్రధాని దాదాపు వెయ్యికి దగ్గరగా ధర పెంచినా సైలెంటుగా ఉంది. దాదాపు పన్నెండొందలు చేసేసి, ముష్టేసినట్టు రెండొందలు తగ్గిస్తామంటున్నారు. దానికే జనాలు సంతోషపడిపోతున్నారు.


ఇక కాంగ్రెసువారు నన్ను రూ.500కు తగ్గిస్తామంటున్నారు. వాళ్లే అధికారంలో ఉంటే ఐదొందలకు అమ్మేవారా? కచ్చితంగా అంతకంటే ఎక్కువకే ఇచ్చేవారు.

ఇక ఘనత వహించిన కారు పార్టీవారు, కాంగ్రెస్ రూ. 500 అన్నందుకు వంద తగ్గించి, నాలుగొందలంటున్నారు. జనాలకు రాని సందేహం ఏమిటంటే..దాదాపు పదేళ్లుగా ఏలినవారే కదా ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నది! మరి ప్రజల పట్ల, వారిపై పెరిగిన గ్యాస్ ధర భారం పట్ల అంతే చిత్తశుద్ధే ఉంటే..ఈ తొమ్మిదిన్నరేళ్లలో ఈ ఐడియా ఎందుకు రాలేదో.

నాకేమో కడుపులోనే గ్యాసు. కానీ ఈ పార్టీల, వీళ్ల అధినేతల కబుర్ల నిండా గ్యాసే. మరి ఆయొక్క పిచ్చి జనాల మెదళ్ల నిండా గ్యాసే. ఎంత ఎర్రిజనాలో కదా వీళ్లు?

పెట్రోలు...

నాదీ, గ్యాసుదీ ఒకేమాట... ఒకే అభిప్రాయం. కాకపోతే నన్ను రూ.75 నుంచి రూ.120కి పెంచి, కాస్త తగ్గించి, రూ.110 దగ్గర ఉంచారు.



షుగర్ & పెప్పర్
..:: యాసీన్

ఎన్నికలయ్యేవరకూ పెంచరు. ఆ వెంటనే గ్యాసులా (అంటే వంటగ్యాసులా కాదు..వాయు గ్యాసులా) పైపైకి లేపేస్తారు.

దరిమిలా..నేనూ గ్యాసూ సేమ్ టు సేమ్.. అది సిలెండరులో ఉంటది. నేను ట్యాంకులో ఉంటా. అంతే తేడా.

ఎలక్ట్రిక్ స్కూటరు...

పాపం ఆ కాంగ్రెసువాళ్లు చూడండి..పద్దెనిమిదేళ్లు నిండి..చదువుకుంటున్న స్టూడెంటు అమ్మాయిలందరికీ ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇచ్చేస్తారట. బాగుంది. పెట్రోలు పోయించుకోనక్కర్లేదు. కేవలం ఎలక్ట్రిసిటీతోనే చార్జింగు చేసుకోవచ్చు. కానీ అధికారంలోకి రావాలి కదా. నువ్వేమంటావు స్కూటరును చార్జింగు చేసే కరెంటూ?

కరెంటు...

ఇంతలోపుల కాలిస్తే ఇంటికి ఉచిత కరెంటంటారు. ఇక రైతుకైతే పూర్తిగా ఉచితం అంటారు.

నావల్ల షాక్ మాత్రం తప్పదు.

ఇస్తే పార్టీలకూ... వాగ్దానం తప్పి ఇవ్వకపోతే ఓటరుకు! హహ్హహా...

ఇలా కవర్ చేశారు

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి రావడంతో ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన భారీహోర్డింగ్ పైనున్న ఫ్లెక్సీని అధికారులు చించి వేయకుండా ఇలా కవరుతో కప్పేశారు.



ఏడాదికో ఉపఎన్నిక

మంచిర్యాల డెస్క్: 2018లో జరిగిన సాధారణ ఎన్నికల తర్వాత ఏర్పడిన పరిణామాలతో ఏడాదికో ఉపఎన్నిక అనివార్యమైంది.

2019లో..: హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. దీంతో ఉప ఎన్నిక జరగ్గా, ఆయన భార్య పద్మావతిరెడ్డి కాంగ్రెస్ నుంచి బరిలో ఉండగా, టీఆర్‌ఎస్ తరఫున పోటీ చేసిన శానంపూడి సైదిరెడ్డి గెలిచారు.

2020లో..: దుబ్బాక టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అనారోగ్యంతో మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఆయన భార్య సుజాత పోటీ చేయగా, ఆమెపై బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించారు.

2021లో..: నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య అనారోగ్యంతో మరణించగా, జరిగిన ఉపఎన్నికలో ఆయన కుమారుడు భగత్ టీఆర్‌ఎస్ నుంచే పోటీ చేసి, జానారెడ్డిపై గెలిచారు.

2021లో..: హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక రాగా, టీఆర్‌ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్‌పై బీజేపీ నుంచి పోటీ చేసి ఈటల గెలిచారు.

2022లో..: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఉప ఎన్నికరాగా, ఆయనపై టీఆర్‌ఎస్ తరఫున పోటీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలిచారు.

- ఇక 2023 నవంబర్ 30న సాధారణ ఎన్నికలు జరగనున్నాయి.

పంచతంత్రం

ఎన్నికల్లో గెలుపు కోసం తాంత్రిక పూజలా?

కమల్‌నాథ్ చర్యపై సీఎం చౌహాన్ వ్యాఖ్యలు

భోపాల్: కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ తన గెలుపుకోసం మంత్ర పూజలు చేయిస్తున్నట్లుగా వస్తున్న వార్తలు వైరల్‌గా మారాయి. ఉజ్జయినిలోని ఓ శ్మశానంలో ఓ తాంత్రికుడు కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ చిత్రపటం ఎదురుగా పెట్టుకుని నిమ్మకాయలు, పూలు, క్షుద్రపూజల సామగ్రితో పూజలు చేస్తున్నట్లుగా సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు వైరల్ అవుతున్నాయి. కమల్‌నాథ్ ముఖ్యమంత్రి కావాలనే ఈ పూజలు జరిపిస్తున్నట్లు తాంత్రిక పూజారి భయ్యా మహరాజ్ 'ఇండియా టుడే'టీవీ ప్రతినిధికి చెప్పడం విశేషం. ఈ వ్యవహారంపై సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. 'ఎవరైనా భక్తి మార్గంలో లేదా ఆధ్యాత్మిక సాధనలో నిమగ్నమవ్వాలనుకుంటే, దానిని స్వచ్ఛంగా, ధర్మబద్ధంగా నిర్వహించుకోవాలి. అదికాదని, ఇలా క్షుద్రపూజలు చేయడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది'అని పేర్కొన్నారు. 'మేం చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు చేరువవుతున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవలు చేయాలి. వారి విశ్వాసాన్ని గెలుచుకోవడానికి, వారికి సేవ చేయడానికి ఇదే మార్గం. కొందరు మాత్రం శ్మశానవాటికలో 'తాంత్రిక క్రియ'లు నిర్వహిస్తున్నారు. వీటితో దేశానికి, రాష్ట్రానికి, ప్రజలకు ఏమైనా ఉపయోగముందా?'అని చౌహాన్ ప్రశ్నించారు.

మరో 88 మందితో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ జాబితా

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు గాను కాంగ్రెస్ పార్టీ 88 మందితో కూడిన రెండో జాబితాను గురువారం అర్ధరాత్రి విడుదల చేసింది. తాజా జాబితాతో కలిపితే 230 సీట్లున్న అసెంబ్లీలో ఒక్కటి తప్ప అన్ని స్థానాలకూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. బెతుల్ జిల్లా అమ్లా సీటుకు అభ్యర్థిత్వం పెండింగ్‌లో పడింది. మహిళా డిప్యూటీ కలెక్టర్ నిషా భాంగ్రే కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగాలని భావిస్తున్నారు. అయితే, ప్రభుత్వ సర్వీసు నుంచి రాజీనామా చేస్తూ ఆమె పంపిన లేఖను రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆమోదించలేదు. ఈ విషయం ప్రస్తుతం కోర్టుకు చేరింది. మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

జోరందుకుంటున్న పోరు

ఎన్నికల రాష్ట్రాల్లో పార్టీల పోటాపోటీ ప్రచారంతో హోరెత్తిస్తున్న వైనం • బీజేపీ, కాంగ్రెస్‌లను వేధిస్తున్న ఇంటి పోరు

అస్పష్టత తొలగుతోంది. బరిలో నిలిచేదెవరో తేలుతోంది. దాంతో సెమీఫైనల్స్ రసవత్తరంగా మారుతున్నాయి. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోరు కీలక దశలోకి ప్రవేశిస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరంల్లో పార్టీలన్నీ ముమ్మర ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. నువ్వా నేనా అంటూ దూసుకెళ్తున్నాయి. టికెట్ల పంపిణీ తలనొప్పులు, అసమ్మతులు, అసంతృప్తి రాగాల వంటి సమస్యలు ప్రతి పార్టీనీ పట్టి పీడిస్తున్నాయి...

– సాక్షి, నేషనల్ డెస్క్

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోరు టాప్ గేర్‌లోకి ప్రవేశించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల్లో పోలింగ్ వారాల్లోకి వచ్చేసింది. దాంతో పార్టీలు స్పీడు పెంచాయి. అటు ప్రచారంలో దూసుకుపోతూనే, ఇటు ఇంటి పోరుకు తెర దించి నేతలందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు నానా పాట్లూ పడుతున్నాయి.

రాజస్తాన్‌లో రసవత్తరం



కాంగ్రెస్, బీజేపీల్లో ఒక్కోసారి ఒక్కొక్కరికి అధికారం అప్పజెప్పడం రాజస్తానీల ఆనవాయితీ. ఆ లెక్కన ఈసారి అధికార కాంగ్రెస్ ఆశలు వదులుకోవాల్సిందే. కమలనాథులు ఖుషీగా ఉండాల్సిందే. కానీ అంతర్గత పోరు ఈసారి బీజేపీ పుట్టి ముంచేలా కన్పిస్తోంది. తొలి జాబితాలో ఆ పార్టీ కేవలం 41 పేర్లను మాత్రమే ప్రకటించిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు! ముఖ్యంగా మాజీ సీఎం వసుంధర రాజె సింధియా సన్నిహిత వర్గాల నేతలు పరస్పర విభేదాలతో పరిస్థితిని సంక్లిష్టంగా మారుస్తున్నారు. వారిలో అనితా సింగ్ గుజర్, భవానీ సింగ్ రజావత్ వంటి టికెట్లు దక్కని పలువురు స్వతంత్రులుగానే బరిలో దిగుతామని ప్రకటించి నాయకత్వానికి గుబులు రేపుతున్నారు. ఈ జాబితా నానాటికీ పెరుగుతూనే ఉంది. ఎంపీలకు టికెట్లిచ్చిన స్థానాల్లో కూడా బలమైన ఆశావహులు సహాయ నిరాకరణకు దిగుతుండటం బీజేపీ అధిష్టానానికి మింగుడు పడటం లేదు.

కాంగ్రెస్ ముందుజాగ్రత్త

ఈ పరిస్థితిని ముందే ఊహించిన కాంగ్రెస్ తెలివిడితో వ్యవహరిస్తోంది. అంతర్గత తగాదాలు ఎలా ఉన్నా గెలుపు గుర్రాలకు ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇస్తామని పదేపదే ప్రకటిస్తోంది. తద్వారా సీఎం అశోక్ గహ్లోత్, అసమ్మతి నేత సచిన్ పైలట్ వర్గాలు రెండింటినీ బుజ్జగించే ప్రయత్నం చేస్తోంది. లేదంటే ప్రభుత్వ వ్యతిరేకతకు ఇంటి పోరు తోడై పరిస్థితి కష్టంగా మారుతుందన్నది ఆ పార్టీ అంచనా. అయితే రెండు వర్గాలనూ సంతృప్తి పరచడం కత్తిమీద సామేనని భావిస్తున్నారు.

మధ్యప్రదేశ్ ఆశల పల్లకీలో కాంగ్రెస్

విశ్వాసానికి నిదర్శనమని అంటున్నారు. కాకపోతే బీజేపీ నుంచి కొద్ది నెలల క్రితం వలస వచ్చిన వీరేంద్ర రఘువంశీ వంటి నేతలకు టికెట్లు ఇవ్వకపోవడం చేటు చేయవచ్చని భావిస్తున్నారు. అంతేగాక దిగ్విజయ్ కుటుంబంలో ఏకంగా నలుగురికి టికెట్లివ్వడం కూడా పార్టీలోని ఇతర వర్గాలకు మింగుడు పడటం లేదు. ఇవన్నీ వారి సహాయ నిరాకరణకు దారితీస్తే మొదటికే మోసం రావచ్చన్న భావన కూడా వ్యక్తమవుతోంది.



సమస్యల వలయంలో బీజేపీ

ఇక అధికార బీజేపీని ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు పలు ఇతర సమస్యలు వేధిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించే ప్రయత్నాల్లో భాగంగా ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రాధాన్యాన్ని కూడా అధిష్టానం బాగా తగ్గిస్తూ వస్తోంది. ఆయన్ను తదుపరి సీఎం అభ్యర్థిగా కూడా ఎక్కడా పేర్కొనకుండా జాగ్రత్త పడుతోంది. అంతేగాక కాంగ్రెస్‌కు షాకిచ్చి తమ పార్టీలో చేరడం ద్వారా కమల్‌నాథ్ సర్కారు కూలడానికి కారకుడైన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కూడా అసెంబ్లీ బరిలో దింపే యోచనలో బీజేపీ ఉంది. శివపురి నుంచి ఆయన పోటీ చేయవచ్చంటున్నారు. ఆయన అత్త యశోధరా రాజె ఆరోగ్య కారణాలతో ఈసారి అక్కడ బరిలో దిగడం లేదు.




ఛత్తీస్‌లో 'హస్త'వ్యస్తమే!

- ➤ కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో ఇరు పార్టీలూ హోరాహోరీ తలపడుతున్నాయి.
- ➤ దాదాపుగా అన్ని స్థానాలకూ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి మరీ బరిలో దిగాయి. ప్రచారాన్నీ హోరెత్తిస్తున్నాయి.
- ➤ సీఎం భూపేశ్ భగెల్ అభివృద్ధి మంత్రం జపిస్తుండగా బీజేపీ మాత్రం ఎప్పట్లాగే ప్రధాని మోదీ కరిష్మాను నమ్ముకుంది.
- ➤ దానికి తోడు మౌలిక సదుపాయాల కల్పన హామీలను గుప్పిస్తోంది. వీటికి ప్రభుత్వ వ్యతిరేకత తోడై తమనే గట్టెక్కిస్తుందని ఆశపడుతోంది.
- ➤ ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలు తదితరాలను ప్రధానంగా ప్రచారాస్త్రాలుగా వాడుకుంటోంది. కొంతకాలం క్రితం రాష్ట్రంలో జరిగిన మత కల్లోలాలను కూడా పదేపదే ప్రస్తావిస్తోంది.
- ➤ ఇక కనీసం నాలుగోవంతు ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉండటం కాంగ్రెస్‌ను కలవరపెడుతోంది.
- ➤ ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన భగెల్ దాన్నే ప్రధానాస్త్రం చేసుకునే ప్రయత్నాల్లో పడ్డారు.
- ➤ మళ్లీ గెలిపిస్తే కులగణన చేపడతామని ఇప్పటికే ప్రకటించారు. పలు ఉచిత పథకాల ప్రకటనలతో హోరెత్తిస్తున్నారు.
- ➤ అయితే ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీతో పాటు కాంగ్రెస్ కూడా సీఎం అభ్యర్థిగా ఎవరినీ ప్రకటించకపోవడం ఆసక్తికరం.

రాజస్తాన్‌లో 157 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులు

- కాంగ్రెస్‌లో 88 మంది, బీజేపీలో 54 మంది ఎమ్మెల్యేలు
- రూ.172 కోట్లతో మొదటిస్థానంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే పరశురామ్
- మొత్తం 46 మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు
- అత్యధికంగా 27 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు
- నివేదికలో వివరాలు వెల్లడించిన ఏడీఆర్



సాక్షి, న్యూఢిల్లీ: త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న రాజస్తాన్ రాష్ట్రంలో 157 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులు ఉన్నారు. వీరిలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి ఉన్న మొత్తం 108 ఎమ్మెల్యేల్లో 88 మంది, ప్రతిపక్ష పార్టీ బీజేపీకి ఉన్న 69 మంది ఎమ్మెల్యేల్లో 54 మంది, 14 మంది ఇండిపెండెంట్లలో 12 మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) వెల్లడించింది. ధోడ్ (ఎస్సీ) నియోజకవర్గ సిట్టింగ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పరశురామ్ మోర్దియా రూ.172 కోట్లతో అత్యధిక ఆస్తులు ఉన్న ఎమ్మెల్యేగా నిలిచారు. కాగా, చోరాసి(ఎస్టీ) నియోజకవర్గ భారతీయ ట్రైబల్ పార్టీకి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ రూ.1.22 లక్షలతో రాష్ట్రంలో అతి తక్కువ ఆస్తిపరుడైన ఎమ్మెల్యేగా ఉన్నారు. రాష్ట్రంలోని మొత్తం 200 అసెంబ్లీ స్థానాలు ఉండగా, ప్రస్తుతం ఉదయ్‌పూర్ అసెంబ్లీ నియోజకర్గం ఖాళీగా ఉన్న నేపథ్యంలో 199 నియోజకవర్గాల ప్రస్తుత ఎమ్మెల్యేల ఆస్తులు, నేరచరిత్ర తదితర అంశాలపై సమీక్ష చేపట్టి శుక్రవారం నివేదిక విడుదల చేసింది. ఏడీఆర్ నివేదిక ప్రకారం రాజస్తాన్‌లో 2018 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏడుగురు ఎమ్మెల్యేలు పార్టీలు మారారు. అందులో ఆరుగురు బీఎస్పీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, ధోలాపూర్ ఎమ్మెల్యే శోభారాణి కుష్వాహాను బీజేపీ తమ పార్టీ నుంచి బహిష్కరించింది. కాగా, మొత్తం 199 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలలో 46 (23%) మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు అఫిడవిట్లలో ప్రకటించారు. తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు 28 (14%) సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రకటించారు. పార్టీల పరంగా చూస్తే కాంగ్రెస్ పార్టీకి ఉన్న 108 మంది ఎమ్మెల్యేలలో 27 (25%) మంది, బీజేపీకి చెందిన 69 మంది ఎమ్మెల్యేల్లో 11 (16%) మంది, సీపీఎంలోని ఇద్దరు ఎమ్మెల్యేల్లో 2 (100%), 14 మంది స్వతంత్ర ఎమ్మెల్యేల్లో ఆరుగురు (43%) ఎమ్మెల్యేలు అఫిడవిట్లలో తమపై క్రిమినల్ కేసులను ప్రకటించారు.

మొత్తం 199 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 157 మంది (79%) కోటీశ్వరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 88 (81%) మంది, బీజేపీ నుంచి 54 (78%) మంది, స్వతంత్ర ఎమ్మెల్యేల్లో 12 (86%) మంది కోటీశ్వరులుగా తమ ఆస్తులను ప్రకటించారు. ఒక్కో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆస్తుల సగటు రూ.7.49 కోట్లుగా ఉంది. కాగా, కాంగ్రెస్‌లో ఒక్కో ఎమ్మెల్యే సగటు ఆస్తులు రూ.9.28 కోట్లు, బీజేపీలో ఒక్కో ఎమ్మెల్యే సగటు ఆస్తి రూ.5.45 కోట్లుగా ఉంది. అయితే మొత్తం ఎమ్మెల్యేల్లో 59 (30%) ఎమ్మెల్యేలు తమ విద్యార్హత 5 తరగతి నుంచి 12 తరగతి మధ్య ఉన్నట్లు ప్రకటించారు. 128 మంది (64%) ఎమ్మెల్యేలు గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉన్నట్లు ప్రకటించారు. వయస్సు పరంగా చూస్తే 80 (40%) మంది ఎమ్మెల్యేలు తమ వయస్సు 25 నుంచి 50 సంవత్సరాల మధ్య ఉన్నట్లు, 119 (60%) మంది ఎమ్మెల్యేలు తమ వయస్సు 51 నుంచి 85 సంవత్సరాల మధ్య ఉన్నట్లు ప్రకటించారు. కాగా ఏడీఆర్ విశ్లేషించిన మొత్తం 199 ఎమ్మెల్యేల్లో 27 (14%) మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు.

అఖిలేశ్ ఆరోపణలపై సమాధానం దాటేసిన కమల్‌నాథ్



భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల కోసం కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటూ వదల్లేదంటూ సమాజ్ వాదీ పార్టీ(ఎస్పీ)చీఫ్ అఖిలేశ్ యాదవ్ చేసిన ఆరోపణలపై మీడియా ప్రశ్నలను కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ సమాధానం ఇవ్వకుండా దాటేశారు. 'అరె భాయ్, అఖిలేశ్ వఖిలేశ్ వంటి వారిని వదిలేయండి' అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో వాతావరణం తమ పార్టీకి అనుకూలంగా ఉందని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ధీటుగా ఎదుర్కొనే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఏర్పాటుచేసుకున్న ఇండియా కూటమిలో ఎస్పీ కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ తీరుపై గురువారం అసహనం వ్యక్తం చేసిన అఖిలేశ్.. ఉత్తరప్రదేశ్‌లో ఆ పార్టీకి ఇదేరకమైన అనుభవం చవిచూడాల్సి ఉంటుందంటూ వ్యాఖ్యానించడం గమనార్హం.

సాక్షి
ఫ్యామిలీ
హైదరాబాద్
శనివారం ॥ 21-10-2023

న్యూస్‌మేకర్

కశ్మీర్ పేరు చెప్తే అందమైన ప్రదేశాలే గుర్తొస్తాయి. కాని ఆ లోయలో దాగిన రుచులు అన్వేషిస్తే తప్ప తెలియదు. శాకాహారమైనా మాంసాహారమైనా స్వచ్ఛమైన దినుసులతో గుమ్మెత్తిస్తారు. 'మేము ఎలా వండుతామో నా వంట చూసి తెలుసుకోండి' అని కశ్మీర్ వంట చేసి చూపుతోంది రుక్సార్ సయీద్. కశ్మీర్ మహిళలు పెద్దగా పాల్గొనని 'మాస్టర్ షెఫ్ ఆఫ్ ఇండియా' తాజా సిరీస్‌కు రుక్సార్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. పోటీని తట్టుకుని టాప్ 12లో నిలిచిన ఆమెను చూసి కశ్మీర్‌లో ఆడవాళ్లు గర్విస్తున్నారు.



రుక్సార్ సయీద్

టేస్ట్ ఆఫ్ కశ్మీర్

సోనీ లివ్‌లో ప్రసారమవుతున్న తాజా సీజన్ 'మాస్టర్ షెఫ్ ఆఫ్ ఇండియా' కోసం రుక్సార్ సయీద్ (33) 'షబ్ దేక్' అనే కశ్మీరీ వంట చేసింది. 'ఇది మా అమ్మమ్మ నుంచి మా అమ్మకు, మా అమ్మ నుంచి నాకు అందిన వంట. ముదురు గుమ్మడికాయ, నాటుకోడి, ఆల్‌బకారా ఎండుగుజ్జు వేసి చేస్తాం. చాలా బాగుంటుంది' అంది. జడ్జీలుగా ఉన్న ప్రముఖ షెఫ్‌లు వికాస్ ఖన్నా, రణ్‌వీర్ బ్రార్, పూజా ధింగ్రా... కొద్దిగా రుచి చూసి 'అద్భుతం' అన్నారు. ఆమె ఇంకో ఎపిసోడ్‌లో 'షికారా రైడ్' అనే అల్పాహారం చేసింది. మటన్ కోఫ్తాను, పుదీనా మసాలాతో రంగరించి చేసింది. టేస్ట్ అదిరిందని వేరే చెప్పాలా?

'కశ్మీర్ లోయంతా రకరకాల మసాలా దినుసులు, మేం మాత్రమే తినే ఆకుకూరలు, కాయగూరలు ఉన్నాయి. వాటిని వండే పద్ధతి అందరికీ తెలియదు. మాస్టర్ షెఫ్ ద్వారా దేశమంతటికీ ఆ రుచులను తెలియజేయాలనుకుంటున్నాను' అంటుంది రుక్సార్ సయీద్.

ఆమె సంకల్పం గట్టిదిలాగుంది. తాజా సీజన్‌లో మహా మహా వంటగాళ్లు, వంటగత్తెలు పోటీ పడితే తుది జాబితాలో 22 మంది ఉంటే, వారిలో చాలామందిని అధిగ'మించి' టాప్ 12కు చేరింది రుక్సార్. దాంతో కశ్మీర్‌లో ఇప్పుడు ఈ షోను అక్కడి స్త్రీలు చూస్తున్నారు. రుక్సార్‌ను తమ ప్రతినిధిగా, తమ సామర్థ్యాలకు కొలమానంగా చూస్తున్నారు. 'ఆ సంతోషం చాలు నాకు. నన్ను స్ఫూర్తిగా తీసుకుని స్త్రీలు ముందుకు రావాలి' అంటుంది రుక్సార్.



ఫుడ్ టెక్నాలజీలో డాక్టరేట్

రుక్సార్ సయీద్‌ది పుల్వామా జిల్లాలోని పామ్‌పోర్ అనే ప్రాంతం. నిత్యం మంచు కురిసే ఈ ప్రాంతంలో కవులు ఎక్కువ. 'నేను కవిత్వం రాయను. కాని ప్లేట్‌లో పదార్థమే ఒక కవిత్వమంత అందంగా అమర్చగలను' అంటుంది రుక్సార్. ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్‌డీ చేసిన రుక్సార్ అందరిలా ఏ లెక్చరర్ పోస్ట్‌కో వెళ్లలేదు. 'నాకు ఆహారం మీద సంపూర్ణ అవగాహన ఉంది. ముఖ్యంగా ఫ్రోజెన్ ఫుడ్‌ను సరిగా అమ్మగలిగితే తక్షణం వేడి చేసుకుని తినాలనుకునేవారికి మేలు జరుగుతుంది. కాని ఆహారంలో కల్తీ ఎక్కువ. ఈ కల్తీ విషంతో సమానం. అందుకే నేను ఏ కల్తీ లేని ఫ్రోజెన్ ఫుడ్‌ను అమ్మాలని ఖాలిస్ ఫుడ్స్ పేరుతో చిన్న సంస్థను మొదలుపెట్టాను. చికెన్ ఉత్పత్తులను కశ్మీర్‌లో అమ్ముతున్నాను. కశ్మీర్‌లో ఉద్యోగం చేయడం కన్నా ఉద్యోగాలు కల్పించడమే ఎక్కువ అవసరం అని నేను భావిస్తాను. నిరుద్యోగం పోవాలంటే ఇలాగే చేయాలి. నా సంస్థ బాగా నడుస్తోంది. కాని దేశవ్యాప్తంగా పంపాలంటే కొన్ని చిక్కులు ఉన్నాయి. ఈ లోపు నేను, నా బ్రాండ్ తెలియడానికి మాస్టర్ షెఫ్ ప్రోగ్రామ్‌కు వచ్చాను' అని తెలిపింది రుక్సార్.

అంతే తేడా

'వంట అందరు ఆడవాళ్లు చేస్తారు. కాని ఫుడ్ షోలలో ఆ వంటను శాస్త్రీయంగా చేయాలి. అంతే తేడా. కశ్మీర్‌లో వంట తెలిసిన యువతీ యువకులు బాగానే ఉన్నారు. నేను ఈ షో ద్వారా గడించిన అనుభవంతో వారికి సాయం చేయాలనుకుంటున్నాను. ఆహారం తయారు చేయడంలో మెళకువలు తెలిపి వారు ఫుడ్ జాయింట్‌లు ఏర్పాటు చేసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడేలా చూడాలనుకుంటున్నాను. ఇందుకు కావాల్సిన సామాగ్రి నేనే సమకూరుస్తాను' అంది. ఒక కొడుకు, ఒక కూతురు ఉన్న రుక్సార్ తన భర్త సాదిక్ అహ్మద్ సహకారం వల్లే ఇలా షోకు వచ్చినట్టుగా తెలిపింది. 'ఆడవాళ్లు.. ప్రయత్నించండి. ఓడిపోవద్దు' అనేది రుక్సార్ సందేశం.

బ్యూటిప్స్

కనుబొమలకు కలోంజీ





నల్లజీలకర్ర (కలోంజీ) విత్తనాలను పొడిచేయాలి. ఈ పొడిలో ఆలివ్ ఆయిల్, అలోవెరా జెల్‌ను వేసి చక్కగా కలపాలి. ఇప్పుడు తడి కాటన్ వస్త్రంతో కనుబొమలను శుభ్రంగా తుడిచి.. నల్ల జీలకర్ర మిశ్రమాన్ని ప్యాక్‌లా వేయాలి. ఇరవై నిమిషాలు ఆరాక కడిగేయాలి. కనుబొమ్మలను తడిలేకుండా తుడిచి కొద్దిగా ఆలివ్ ఆయిల్‌ను కనుబొమలపైన రాసి ఐదునిమిషాలపాటు మర్దన చేయాలి.

- ఈ ప్యాక్‌ను వారానికి మూడుసార్లు వేయడం వల్ల రక్తప్రసరణ చక్కగా జరిగి కనుబొమల మీద వెంట్రుకలు పెరుగుతాయి.
- నల్లజీలకర్ర ప్యాక్ పలుచటి కనుబొమలను ఒత్తుగా మారుస్తుంది. కనుబొమలు తీరైన ఆకృతిలో చక్కగా మెరుస్తాయి.
- కలోంజిలోని పోషకాలు కనుబొమల వెంట్రుకలు రాలకుండా చేస్తాయి.
- కనుబొమలు తెల్లబడడం మొదలైన వారు సైతం ఈ ప్యాక్‌ను వాడితే వెంట్రుకలు నల్లగా మారతాయి.

ప్రమాదమా..? టాన్యా ఉందిగా..!



కాస్త ఖాళీ సమయం దొరికినప్పుడు... సెలవుల్లో స్నేహితులతో కలసి ట్రెక్కింగ్‌కు వెళ్తుంటారు చాలామంది యువతీ యువకులు. అయితే అనుకోకుండా ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వారిని ఎవరు కాపాడతారు? అందుకే అలాంటి వారికి అండగా ఉంటోంది టాన్యా. అవును, సరదాగా గడపాల్సిన వయసులో ఇతరుల ప్రాణాలను రక్షిస్తోంది టాన్యా కోలి. ఐదోఏటి నుంచే కొండలు ఎక్కడం నేర్చుకుని, టీనేజ్‌లోకి వచ్చినప్పటినుంచి ఏకంగా రెస్క్యూ టీమ్‌ను నిర్వహిస్తూ ఎంతో మందిని ఆపదల నుంచి బయటపడేసింది. పెద్ద పెద్ద కొండలను అవలీలగా ఎక్కేస్తూ, మరొకరికి సాయంగా నిలబడుతూ.. నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తోంది టాన్యా.

నాసిక్‌కు చెందిన టాన్యా కోలి ఐదేళ్ల వయసు నుంచే పర్వతాలు ఎక్కడం నేర్చుకోవడం మొదలు పెట్టింది. టాన్యా తండ్రి దయానంద్ కోలి నాసిక్ క్లైంబర్స్ అండ్ రెస్క్యూయర్స్ అసోసియేషన్‌లో పని చేస్తుండడంతో తరచూ ట్రెక్కింగ్, రెస్క్యూ అనే పదాలను తండ్రి నోట వెంట వినేది. టాన్యాకూ ట్రెక్కింగ్ పైన ఆసక్తి ఏర్పడడంతో తండ్రి దగ్గర ట్రెక్కింగ్ ఎలా చేయాలో నేర్చుకుంది. అలా ట్రెక్కర్‌గా మారిన టాన్యా, రెస్క్యూ టీమ్ కలిసి ఎంతోమందిని ప్రమాదాల నుంచి బయటపడేస్తోంది. తండ్రి దగ్గర నేర్చుకున్న ట్రెక్కింగ్ మెళకువలతోపాటు, హిమాలయాల్లో ప్రత్యేకమైన శిక్షణ కూడా తీసుకుంది. ప్రమాదంలో ఉన్న వారిని కాపాడడంతోపాటు, పర్వతారోహకులకు ట్రెక్కింగ్‌లో శిక్షణ ఇస్తోంది టాన్యా. పర్వతాన్ని అధిరోహించేటప్పుడు జరిగే ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో కూడా నేర్పిస్తుంది. టాన్యా దగ్గర శిక్షణ తీసుకుంటున్నవారిలో మహారాష్ట్ర పోలీసు అకాడమీ ట్రెనీలు కూడా ఉన్నారు. ప్రతి సారీ తను అందుబాటులో ఉండడం కష్టం కాబట్టి ఇతరులకు నేర్పించడం ద్వారా ప్రమాద సమయంలో వారిని వారే కాపాడుకోవడంతోపాటు, ఇతరులను కూడా కాపాడగలరు. అందుకే మరింతమందికి రెస్క్యూలో శిక్షణ ఇస్తున్నాను అని టాన్యా చెబుతోంది.

''ప్రమాదంలో ఉన్నారు, కాపాడాలి అని సమాచారం తెలిస్తే వెంటనే బయలుదేరతాం. అది అర్ధరాత్రి అయినా ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో సిద్ధంగా ఉంటాం. ట్రెకింగ్ చేసేవారిని, ప్రమాదంలో ఉన్న వ్యక్తుల్ని రక్షించడం థ్రిల్లింగ్ ఇచ్చేదే అయినప్పటికీ చాలా సవాళ్లతో కూడుకున్నది. సమస్యలు ఉన్నప్పటికీ అవతలి వారిని ప్రమాదం నుంచి కాపాడగలిగామన్న సంతృప్తి ముందు ఆ సమస్యలు, సవాళ్లు చిన్నబోవలసిందే'' అని చెబుతోంది తాన్యా.

● సందర్భం

ఆమె సక్సెస్ మంత్రా...

వ్యూహ చతురత వృత్తి నిబద్ధత


ఇప్సితా దాస్‌గుప్తా

అనుభవం నేర్పిన పాఠాలు అద్భుత విజయాలను సొంతం చేస్తాయి. రెండు దశాబ్దాలకు పైగా ఎన్నో కార్పొరేట్ కంపెనీలలో పని చేసిన ఈప్సితా దాస్‌గుప్తా ఎన్నో విలువైన పాఠాలను నేర్చుకుంది. అమెరికాలో యాపిల్ సర్వీసెస్‌లో సీనియర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌గా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకుంది. తాజాగా... అమెరికన్ మల్టీ నేషనల్ ఐటీ కార్పొరేషన్ 'హెచ్‌పీ ఇండియా' సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్‌వీపీ), మేనేజింగ్ డైరెక్టర్‌గా నియామకం అయింది...

పనిలోని కష్టమే ఇష్టమైతే అంతకంటే సుఖం ఏమున్నది?

కొలంబియా యూనివర్శిటీలో మ్యాథ్స్, ఎకనామిక్స్‌లో డిగ్రీ, హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ చేసిన ఈప్సితా ఎన్నో మల్టీ నేషనల్ కంపెనీలలో పనిచేసింది. ముంబై రోడ్లపై ఉరుకులు, పరుగులు, పని భారంతో నిద్ర లేని రాత్రులు ఆమెకు కొత్తేమీ కాదు.

కుటుంబ జీవితాన్ని, వృత్తి జీవితాన్ని సమన్వయం చేసుకోడంలో సమస్యలు తలెత్తాయి.

'నాకు కష్టంగా ఉంది' అని మాత్రం ఎప్పుడూ అనుకోలేదు.

ఎన్నో కంపెనీలలో మార్కెటింగ్, స్ట్రాటజీ విభాగాలకు నేతృత్వం వహించి మన దేశంతో సహా బంగ్లాదేశ్, శ్రీలంకలలో పనిచేసింది ఈప్సితా. ఆఫీస్ గదికే పరిమితం కాకుండా జనాల్లోకి వెళ్లి క్లయింట్స్ అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండేది. వాటికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించుకునేది.

యాపిల్‌కు ముందు స్టార్ ఇండియా ప్రెసిడెంట్ ఆఫ్ కార్పొరేట్ స్ట్రాటజీ, జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ దక్షిణ ఆసియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా పని చేసిన ఈప్సితా వృత్తికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తుంది. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరితో చర్చిస్తుంది.

'తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవచ్చునేమోగానీ, ఆ నిర్ణయం ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను వెనక్కి తీసుకోలేదు. అందుకే ఒక నిర్ణయం తీసుకునే ముందు వంద కోణాల్లో ఆలోచిస్తాను' అంటుంది ఈప్సితా.

ఉద్యోగంలోకి అప్పుడే వచ్చిన రోజుల్లో ఈప్సితాలాంటి కొత్త ఉద్యోగులకు సీనియర్‌ల నుంచి వినిపించిన మాట 'ఇలా ఎవరైనా ఆలోచిస్తారా?'

> 'మీకు ఇన్‌స్పిరేషన్ ఎవరు?' అనే ప్రశ్నకు ఈప్సితా చెప్పే జవాబు... 'వీరు వారు అని కాదు. నేను మాట్లాడే ప్రతి వ్యక్తి నుంచి ఎంతో కొంత ఇన్‌స్పైర్ అవుతుంటాను. సాధారణ ప్రజల నుంచి ఇన్వెస్టర్‌లు, లీడర్‌లు, ఆర్టిస్టుల వరకు నాకు ఎంతోమంది రోల్ మోడల్స్ కనిపిస్తారు'

అందరిలాగే ఈప్సితా ఆలోచించినట్లయితే ఆమెకు ఇంత పేరు వచ్చేది కాదేమో.

'ఇలా కూడా చేయవచ్చు... అంటూ సంప్రదాయ విధానాలకు భిన్నంగా ఆలోచించేదాన్ని. ఇది సీనియర్‌లకు రుచించేది కాదు. అయితే నా ఆలోచనల్లో సత్తా ఉందని ఆ తరువాత నిరూపణ అయింది' అంటుంది ఈప్సితా.

వృత్తిరీత్యా ఈప్సితా దాస్‌గుప్తా ఒక సమస్యకు పరిష్కారం వెదకగానే పని అక్కడితో ఆగిపోదు. 'మేమున్నాం' అంటూ కొత్త సమస్యలు పుట్టుకొస్తుంటాయి. గత సమస్యలతో వీటికి పోలిక ఉండకపోవచ్చు. కొన్నిసార్లు పరిష్కారం దుర్భేద్యంగా అనిపించవచ్చు. ఇలాంటి సమయంలోనే వ్యూహకర్తలు చురుగ్గా ఆలోచించాలి.

వ్యూహకర్తగా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన ఈప్సితా దాస్‌గుప్తా ఎంతోమందికి రోల్ మోడల్‌గా నిలిచింది.


డాక్టర్ మురళీకృష్ణ

నేను జయించాను

వైద్యులు రోగులకు వైద్యం చేస్తారు. పేషెంట్ వ్యాధిని అంచనా వేసి, పరీక్షలతో నిర్ధారణకు వచ్చి, సిలబస్‌లో చదివిన సమాధానాలతో వైద్యం చేస్తారు. మరి... అప్పటివరకు లేని కొత్త రోగం వస్తే? చికిత్స కోసం అప్పటికే చదివిన సిలబస్‌లో సమాధానం ఎలా వెతకాలి? వైద్యవిద్యలో చెప్పని పాఠాల కోసం అన్వేషణ ఎలా మొదలు పెట్టాలి? అందుకే... 'పేషెంట్‌లు, పరిశోధనలే నా గురువులు' అన్నారు డాక్టర్ మురళీకృష్ణ. ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ... నిర్ధారిత ప్రయోగాలు, నిరూపిత సమీకరణలతో వైద్యం చేయడానికే పరిమితం కాకూడదు. రోగికి అవసరమైన కొత్త సమీకరణాలను వైద్యులు సృష్టించగలగాలన్నారు. బ్రాండ్స్ ఇంపాక్ట్ సంస్థ విశేషంగా వైద్యసేవలందించిన వైద్యులను ఇటీవల న్యూఢిల్లీలో గౌరవించింది. పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ 'హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2023' పురస్కారం అందుకున్నారు తెలుగు డాక్టర్ మురళీకృష్ణ.

మైక్రో బయాలజీ నడిపించింది!

''మాది అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రాపురం. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్, అదే కాలేజ్‌లో ఎం.డీ (మైక్రో బయాలజీ) కూడా చేసి, సాంక్రమిక వ్యాధుల నిపుణుడిగా ప్రాక్టీస్ చేస్తున్నాను. మైక్రో బయాలజీలో చేరడం ఇష్టంతో కాదని చెప్పడానికి ఏ మాత్రం మొహమాట పడను. సీటు వచ్చిన కోర్సుతో రాజీపడిపోయాను. కానీ కోర్సు మొదలైన తర్వాత ఏర్పడిన ఆసక్తిని మాటల్లో వర్ణించలేను. నేరుగా వైద్యం చేయడం కంటే వైద్యరంగానికి అవసరమైన తెర వెనుక కృషి చాలా సంతృప్తినిచ్చింది. గర్భిణులు, ఇతర వ్యాధిగ్రస్థులకు పరీక్షల కోసం సేకరించిన రక్త నమూనాలను తీసుకుని ఎయిడ్స్ వైరస్ గురించి ప్రభుత్వం చాలా గోప్యంగా పరీక్షలు నిర్వహించేది. మనదేశంలో వెయ్యిలో 15 మందిలో ఎయిడ్స్ వైరస్ ఉన్నట్లు, అది దక్షిణాది ఆఫ్రికా దేశాల నుంచి మనదేశంలోకి వస్తున్నట్లు తెలుసుకున్నాం. దేశంలో ప్రభుత్వ సంస్థల దగ్గర ఉన్న సమాచారమంతటినీ సేకరించాను. అన్ని సంస్థల దగ్గరున్న సమాచారం కంటే ఎక్కువ డాటా నా దగ్గరుంది. అప్పట్లో మనదగ్గర ఎయిడ్స్‌కి వైద్యం చేసే డాక్టర్‌లు లేరు. అనుబంధ సమస్యలకు వైద్యం చేసే నిపుణులే హెచ్ఐవీకి కూడా మందులిచ్చేవారు. ఆ ఖాళీని భర్తీ చేయాలనుకున్నాను. రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలి హెచ్ఐవీ ఫిజీషియన్‌ని నేనే.

వారానికి ఇద్దరు పేషెంట్‌లు!

సొంత ప్రాక్టీస్ మొదలుపెట్టింది 2000లో. మొదట్లో వారానికి ఇద్దరు లేదా ముగ్గురు పేషెంట్‌లు వచ్చేవారు. దాంతో నా సమయాన్ని ఎయిడ్స్ అధ్యయనానికి ఉపయోగించాను. ప్రముఖ పరిశోధకులందరూ శాస్త్రం ఆధారంగా ఎయిడ్స్‌కు వైద్య శోధన మొదలు పెట్టారు. నా అధ్యయనం, పరిశోధనలను పేషెంట్ వైపు నుంచి మొదలు పెట్టాను. ఎయిడ్స్‌కి మాంటూక్స్ టెస్ట్ అలాంటిదే. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు వ్యాధి నిరోధక శక్తిని కోల్పోయి టీబీ సోకడం సర్వసాధారణంగా జరిగేది. ఎయిడ్స్ మరణాల్లో ఎక్కువ టీబీ మరణాలే ఉండేవి. '13వ ఇంటర్నేషనల్ ఎయిడ్స్ కాన్ఫరెన్స్' సౌత్ ఆఫ్రికాలోని దర్బన్‌లో జరిగింది. ఆ సదస్సులో నేను 'మాంటూక్స్ టెస్ట్' ఎయిడ్స్ తీవ్రత పట్ల ఒక అంచనాకు రావచ్చని చెప్తూ నా పరిశోధన పత్రాన్ని సమర్పించాను. అది ఎయిడ్స్ చికిత్సలో కొత్త దృక్పథానికి దారి తీసింది. ఎయిడ్స్ చికిత్సలో వైద్యం మొదలు పెట్టిన వారం రోజుల నుంచి రికవరీ స్పష్టంగా తెలుస్తుంది. అయితే జీవిత కాలం మందులు వాడాల్సిందే. పేషెంట్ తిరిగి తన పనులకు వెళ్లగలిగేటట్లు చేయడం నా వైద్యం ఉద్దేశం. ఈ వ్యాధి పేదవాళ్లలోనే ఎక్కువ. వారికి వైద్యం చేయడంలో టెస్ట్‌ల మీద ఆధారపడకుండా వ్యాధి లక్షణాలు, చిహ్నాలను బట్టి తీవ్రతను అంచనా వేసి చికిత్స చేస్తాను. అలాగే రెండంచెల ఔషధాలతో వైద్యం చేయడం కూడా నేను చేసిన మరో ప్రయోగం. ఫ్రాన్స్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ సింపోజియమ్ హెచ్ఐవీ ఎమర్జింగ్ మెడిసిన్' సదస్సులో పేపర్ సమర్పించాను. నేను ప్రతిపాదించిన పదేళ్ల తర్వాత 2019 నుంచి ఇప్పుడు అంతర్జాతీయంగా టూ డ్రగ్స్ చికిత్సనే అనుసరిస్తున్నారు.



'హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డ్ 2023' అందుకుంటున్న డాక్టర్ మురళీకృష్ణ

కోవిడ్‌కి ఇంట్లోనే వైద్యం

కోవిడ్ వైద్యరంగానికి పెద్ద సవాల్ అనే చెప్పాలి. ఒక వ్యాధికి మందులు రావాలంటే దశాబ్దాల పరిశోధన తర్వాత మాత్రమే సాధ్యం. కొత్త వ్యాధి, పైగా ఒక్కసారిగా విజృంభించినప్పుడు రోగులందరికీ ఒకేసారి నాణ్యమైన వైద్యం అందించడం ఎవరికీ సాధ్యం కాదు. వ్యాధి విస్తరించినంత వేగంగా ప్రత్యామ్నాయాల అన్వేషణ కూడా జరగాలన్న ఆలోచనతో సులభంగా, చవగ్గా దొరికే మందులతో హోమ్ కేర్ కిట్ రూపొందించాను. కోవిడ్ మీద అవగాహన కోసం వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాను. ఒక్కో పోస్ట్ వేలసార్లు షేర్ అయింది. వైద్యం కోసం పేషెంట్‌లు అప్పుల పాలు కాకూడదనేది నా పాలసీ. అందుకోసమే నా తాపత్రయమంతా. కోవిడ్ మీద కూడా అవగాహన పుస్తకం తెచ్చాను. కోవిడ్ తర్వాత వస్తున్న సమస్యల మీద అధ్యయనం ఇంకా కొనసాగుతోంది. నాలుగు ఇంటర్నేషనల్ సెమినార్‌లలో పేపర్‌లు ప్రెజెంట్ చేశాను. ఇంకా చేస్తాను కూడా. ఒక డాక్టర్‌గా వైద్యరంగం నేర్పించిన జ్ఞానంతో పేషెంట్‌లను ఆరోగ్యవంతులను చేయడానికి కృషి చేయడం అనేది నూటికి తొంబై తొమ్మిది మంది చేసే పని. నా కృషితో వైద్యరంగానికి తోడ్పాటు అందించడం నా విజయం. మొదట ఆరోగ్యపరంగా నన్ను నేను జయించాను. ఆ తర్వాత జీవితాన్ని జయించాను. మా ఇంట్లో తొలి వైద్యుడిని నేనే. నా పిల్లలిద్దరిలో ఎవరూ వైద్యరంగం పట్ల ఆసక్తి చూపకపోవడమే మనసుకు బాధ కలిగించే విషయం'' అన్నారు ప్రజారోగ్య పరిరక్షణలో జీవన సాఫల్య పురస్కారం అందుకున్న డాక్టర్ మురళీకృష్ణ.

– వాకా మంజులారెడ్డి,
సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

> **ఎయిడ్స్ అవగాహన వ్యాసాలు**
>
> హెచ్ఐవీ గురించి మన సమాజంలో విపరీతమైన భయం రాజ్యమేలుతున్న రోజులవి. ఆ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం కోసం నగరాలు, పట్టణాలు, చిన్న కాలనీలు, గ్రామాల్లో ఐదు వందలకు పైగా సమావేశాల్లో ప్రసంగించాను. వయోజనుల్లో అవగాహన కోసం 'అక్షర గోదావరి' పేరుతో క్లుప్తంగా, సరళంగా సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రాశాను. మొదట మా జిల్లాలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టును తర్వాత అన్ని జిల్లాలకూ విస్తరించారు. ఆశ వర్కర్స్, రీసోర్స్ పర్సన్స్‌కి ప్రామాణిక గ్రంథంగా నా రచననే తీసుకున్నారు. హెచ్ఐవీ గురించిన అవగాహన వ్యాసాలతో 'ఎయిడ్స్' పేరుతో పుస్తకాన్ని ప్రచురించాను. ఆ పుస్తకం పునర్ముద్రణలతో పదేళ్లలో ఎనిమిది వేల కాపీలు అమ్ముడవుతుందని నేను కూడా ఊహించలేదు. ఎంబీబీఎస్‌లో కాలేజ్ మ్యాగజైన్‌కి ఎడిటర్‌గా పని చేసిన అనుభవమే ఇప్పటికీ నా అధ్యయనాలన్నింటినీ అక్షరబద్ధం చేయిస్తోంది.
>
> – డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ఎం.డి.
> కాకినాడ, ఆంధ్రప్రదేశ్

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.



Reliance
SMART BAZAAR
SMART SUPERSTORE
పండగ కొనుగోలు పూర్తి చేసుకోవటానికి స్మార్ట్ బజార్ కి విచ్చేయండి
దసరా రెడీ సేల్
SMART BAZAAR NOW ON JioMart
బిగ్ కొకొనట్ 1 యూనిట్
స్మార్ట్ ప్రైస్ ₹19
మార్కెట్ ధర ₹24
బనానా కర్పూరవల్లి 1 kg
స్మార్ట్ ప్రైస్ ₹49
మార్కెట్ ధర ₹80
బికజి / GRB / లాల్ / కరాచీ / స్నాక్టాక్ సెలబ్రేషన్స్ (సోన్ పాప్డి / బేసన్ లడ్డూ / కాజు కట్లీ / మైసూర్ పాక్) 200 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 1 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹150 మొదలుకుని
బికాజి / స్నాక్టాక్ సెలబ్రేషన్స్ రసగుల్లా / గులాబ్ జామున్ 1 kg (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 1 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹289 మొదలుకుని
అమూల్ కాజు కత్రి 200 g / 500 g
స్మార్ట్ ప్రైస్ ₹170/ ₹385
ఎమ్ఆర్‌పి ₹190 / ₹435
ఆదా చేసుకోండి ₹20 /₹50
డ్రైఫ్రూట్స్ గిఫ్ట్ ప్యాక్ 225 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్) (గుడ్ లైఫ్ / తులసి / నట్రాజ్ / పండరాల్కండ / నటురోజ్)
BUY 1 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹399 మొదలుకుని
గుడ్ లైఫ్ ఆల్మండ్ వెల్యూ ప్యాక్ / జీడిపప్పు (W320) 500 g
స్మార్ట్ ప్రైస్ ₹309/ ₹399
ఎమ్ఆర్‌పి ₹525 / ₹499
ఆదా చేసుకోండి ₹216 /₹100
ప్యారీస్ వైట్ లేబల్ సల్ఫర్ ఫ్రీ చక్కెర 5 kg
స్మార్ట్ ప్రైస్ ₹217 (₹43.4/kg)
ఎమ్ఆర్‌పి ₹300
ఆదా చేసుకోండి ₹83
గుడ్ లైఫ్ డైలీ రైస్ 30 kg
స్మార్ట్ ప్రైస్ ₹1485 (₹49.50/kg)
ఎమ్ఆర్‌పి ₹1650
ఆదా చేసుకోండి ₹165
హలో లైఫ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 1 ℓ
స్మార్ట్ ప్రైస్ ₹99
ఎమ్ఆర్‌పి ₹189
ఆదా చేసుకోండి ₹90
విజయా ఘీ 1 ℓ
స్మార్ట్ ప్రైస్ ₹610
ఎమ్ఆర్‌పి ₹690
ఆదా చేసుకోండి ₹80
బిస్కెట్స్ 300 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 2 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹130 మొదలుకుని / యూనిట్
కోకో కోలా / స్ప్రైట్ / థమ్స్అప్ 600 ml మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 3 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹38 మొదలుకుని / యూనిట్
చాకొలెట్ హోమ్ ప్యాక్ (డైరీ మిల్క్ / 5 స్టార్ / నెస్లే కిట్‌కాట్ / మంచ్) 126 g మొదలుకుని లాటె / ఓరియన్ చోకొ పై 12 ప్యాక్స్ 336 g (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 2 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹100 మొదలుకుని / యూనిట్
పియర్స్ / డవ్ / లక్స్ / గోద్రెజ్ నం.1/ సింథాల్ / సంతూర్ సోప్ 125 g మొదలుకుని (మల్టీ ప్యాక్) (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 2 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹175 మొదలుకుని / యూనిట్
మెన్స్ అండ్ వుమెన్స్ డియో 135 ml మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY 1 GET 1 FREE
ఎమ్ఆర్‌పి ₹275 మొదలుకుని
బ్యూటీ ఎసెన్షియల్స్ 0.35 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
50% తగ్గింపు
ఎమ్ఆర్‌పి ₹99 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹50 మొదలుకుని
డవ్ / హెడ్ అండ్ షోల్డర్ / ట్రెసెమె / సన్‌సిల్క్ / లోరియల్ షాంపు 580 ml మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
50% తగ్గింపు
ఎమ్ఆర్‌పి ₹645 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹323 మొదలుకుని
సైకిల్ ఓం శాంతి చందనం పూజ ఆయిల్ 1 ℓ
స్మార్ట్ ప్రైస్ ₹149
ఎమ్ఆర్‌పి ₹230 మొదలుకుని
ఆదా చేసుకోండి ₹81 మొదలుకుని
Surya Flame
2 బర్నర్ గ్లాస్ టాప్ గ్యాస్ స్టవ్
స్మార్ట్ ప్రైస్ ₹1599
ఎమ్ఆర్‌పి ₹5695
PARAS
3 పీసెస్ క్యాసరోల్ సెట్
స్మార్ట్ ప్రైస్ ₹349
ఎమ్ఆర్‌పి ₹1170
TRIDENT HAPPY LIVING Ulhoas
డబల్ బెడ్‌షీట్ విత్ పిల్లో కవర్ (ఎంపిక శ్రేణి)
BUY 1 GET 2 FREE
ఎమ్ఆర్‌పి ₹1199 మొదలుకుని
WONDERCHEF SINGER LYF
స్టెయిన్ లెస్ స్టీల్ ఎలక్ట్రిక్ కెటిల్ 1.5 ℓ
స్మార్ట్ ప్రైస్ ₹499 మొదలుకుని
ఎమ్ఆర్‌పి ₹1299 మొదలుకుని
పండుగ అవసరాలు (దీపాలు / రంగోలి / తోరణం అండ్ టీ లైట్)
స్మార్ట్ ప్రైస్ ₹49 మొదలుకుని
ఎమ్ఆర్‌పి ₹149 మొదలుకుని
దసరాకి స్టైల్ తో స్వాగతం పలకండి, స్మార్ట్ బజార్ కు విచ్చేయండి
దసరా
₹299 ₹299 ₹199 ₹599 ₹299 ₹699 ₹199 ₹599 ₹749 ₹599 ₹129
వద్ద కూడా లభ్యం
fresh Signature
ICICI Bank
10% Instant Discount* On Credit & Debit Cards
On Min. Transaction of ₹3,000/- Max Discount up to ₹500/- Valid From 18th to 24th Oct 2023 I Valid Once per Card
Paytm Cashback
Paytm Postpaid
Paytm Wallet
UP TO ₹300
Min. payment of ₹1000
Get ₹50 Minimum Cashback. Offer Valid Once per user from 18th Oct to 24th Oct 2023. Paytm Postpaid facility provided by NBFC partners.
మీకు సమీపంలో ఉన్న స్టోర్ లోకేట్ చేయడానికి స్కాన్ చేయండి